శ్రీనమ్మాళ్వారుల తిరువాయ్‌మొళ్ళి

రచయిత

మాడభూషి - రామానుజాచార్యులు



తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి

శ్రీ నమ్మాళ్వారుల

తిరువాయ్‌మొళి

(ఆంధ్ర టీకాతాత్పర్య సహితము)

అర్థ, తాత్పర్య వివరణ

మాడభూషి రామానుజాచార్యులు

ప్రచురణ

కార్యనిర్వహణాధికారి

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

2008

TIRUVAIMOLI (Telugu)

(Summary and Meaning of Nammalvar's Pasurams)

By

Maadabhushi Ramanujacharyulu

Edited by

T.A.Krishnamacharyulu

T.T.D.Religious Publications Series No. 770

© All Rights Reserved

T.T.D. First Edition : 1950

Re-print : 2008

Copies : 1,000

Published by

K.V.Ramanachary, I.A.S.,
Executive Officer,
Tirumala Tirupati Devasthanams,
Tirupati.

Printed at
Tirumala Tirupati Devasthanams Press,
Tirupati.

మున్నుడి

భారతావని ఎందరో మహనీయులను కనిన దివ్యభూమి. అపార విజ్ఞానఖని అయిన వేదాలను అందించిన మహర్షులు, అద్వైత-విశిష్టాద్వైత-ద్వైతాది వేదాంత మార్గాలను ప్రవచించిన ఆచార్యులు ఇలా ఎందరో ఈ పుణ్యభూమిలో అవతరించారు. ఇలాగ లోకకల్యాణం కోసం, సమాజ శ్రేయస్సుకోసం పాటుపడుతూ ఈ భరతఖండంలో నడయాడిన పరమవైష్ణవ భక్తాగ్రేసరులైన వారే ఈ ఆళ్వార్లు. వీరు పన్నెండుమంది. తమ మధుర భక్తి వాఙ్మయమైన తమిళభాషలో జనాన్ని జాగృతం చేసి, తమిళభాషా వాఙ్మయాన్ని సుసంపన్నం చేశారు. వీరి భక్తి ప్రభావం తరువాతి కాలంలో కబీరు, మీరాబాయి, సూరదాసు, అన్నమయ్య, క్షేత్రయ్య వంటి ఎంతో మందికి మార్గదర్శకమై వెలుగొందింది.

ఈ ఆళ్వార్లలో అగ్రగణ్యులైనవారు శఠగోపసూరిగా పేరొందినవారు నమ్మాళ్వార్లు. వీరు గానం చేసిన నాల్గు దివ్యప్రబంధాలలో తిరువాయ్‌మొళి అనబడే సహస్రగీతి అత్యంత ప్రధానమైంది. ఇది ద్రావిడ వేదసారంగా కీర్తించబడింది. దీనికి తమిళంలో ఎన్నో వ్యాఖ్యానాలు ఉన్నా, అవి ఆంధ్ర పాఠకులకు అందుబాటులో లేనందున, ఆ కొఱతను తీర్చడం కోసం శ్రీమాన్ మాడభూషి రామానుజాచార్యులవారిచే వ్రాయబడిన ప్రతిపద అర్థ తాత్పర్యాలతో తిరువాయ్‌మొళి ప్రబంధాన్ని తి.తి.దేవస్థానం వారు 1950లో ప్రచురించారు.

ఈ గ్రంథప్రతులు చాలాకాలంగా లభించడంలేదు.పాఠకుల హృదయాన్ని గమనించిన తి.తి.దేవస్థానం వారు ఈ గ్రంథాన్ని తిరిగి ఇపుడు పునర్ముద్రించారు. సహృదయ పాఠకులు ఈ గ్రంథాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఆశిస్తున్నాం.

భూమన కరుణాకరరెడ్డి

(భూమన కరుణాకరరెడ్డి)

అధ్యక్షులు

తి.తి.దే.పాలకమండలి, తిరుపతి.

ఆముఖం

ఆళ్వార్లు అనగా పరమభక్తులు అని అర్థం. శ్రీవైష్ణవ వాఙ్మయంలో అత్యంత ఉన్నతమైన శ్రీవైష్ణవ భక్తాగ్రేసరులుగా కీర్తింపబడిన పన్నెండుమంది ఆళ్వార్లు చిరస్థాయినందినారు. ఈ ఆళ్వార్లు అందరూ తమిళ వాఙ్మయంలో భక్తి తన్మయత్వంతో ఆలాపించిన పాటలు సుమారు నాలుగువేలుగా వున్నాయి. ఈ పాటలను పాశురాలనీ, ద్రావిడ వేదాలనీ, దివ్యప్రబంధమనీ వివిధ పేర్లతో కీర్తించడం కద్దు.

ఈ ఆళ్వార్లు అందరిలో కూడా ప్రసిద్ధి పొందినవారు నమ్మాళ్వారు. వీరికే శఠకోపులని, మాఱన్ అని, పరాంకుశులని, దీర్ఘచింతయతి అని అనేక నామాలు వున్నాయి. శ్రీమన్నారాయణుని పరమభక్తుడైన నమ్మాళ్వారు భగవానుని గూర్చి స్తుతిస్తూ తిరువిరుత్తం, తిరువాశిరియం, పెరియ తిరువన్దాది, తిరువాయ్‌మొళి అనే దివ్యప్రబంధాలను గానం చేశారు. తమిళ వైష్ణవ వాఙ్మయంలో పవిత్రమైన ఈ నాలుగు ద్రావిడ ప్రబంధాలు చతుర్వేదాలకు సమానమైనవిగా వాటికి సారభూతంగా అందింపబడినవని పరిగణింపబడ్డాయి. పరమగంభీరమైన దురవగాహమైన వేదాంతార్థాలను దివ్యప్రబంధాల్లో మధురమైన శైలిలో అన్యాపదేశ ప్రక్రియలో స్త్రీ భావనతో అందించిన లోకకల్యాణకారకులు శ్రీనమ్మాళ్వారులు.

అందులో సామవేదతుల్యంగా పరిగణింపడిన 'తిరువాయ్‌మొళి' ప్రబంధంలో మొత్తం 100 దశకాలు, 1102 పాశురాలు ఉన్నాయి. తమిళంలో వున్న ఈ దివ్యప్రబంధానికి శ్రీమాన్ మాడభూషి రామానుజాచార్యులవారు తెలుగులో అర్థతాత్పర్యాలు సంతరించారు. దానిని సుమారు 50 ఏళ్లక్రితం తి.తి.దేవస్థానం ప్రచురించింది. ఆ ప్రతులన్నీ పూర్తిగా చెల్లిపోయిన కారణంగా ఇన్నేళ్లకు మళ్లీ పునర్ముద్రితమవుతున్న ఈ తిరువాయ్‌మొళి తెలుగు గ్రంథాన్ని పాఠకులు సద్వినియోగం చేసుకోగలరని ఆశిస్తున్నాం.

(కె.వి.రమణాచారి)
కార్యనిర్వహణాధికారి
తి.తి.దేవస్థానములు, తిరుపతి.

శ్రీమతే రామానుజాయనమః.

భగవద్విషయ క్షేత్రమున జనియించిన నమ్మాళ్వారుల దివ్యప్రబంధములకు

నమ్మాళ్వార్లు ప్రసాదించిన

తిరువాయ్‌మొళి

అపారకరుణాసాగరులైన మొదటి వాచ్యాచార్యులకు మొదలగు

పూర్వాచార్యులు ప్రసాదించిన వ్యాఖ్యానాదుల ననుసరించి

తర్క-తీర్థులైన శ్రీమాన్, శిడ్డైయూర్ కోవిల్

కూడఖూసి - రామానుజాచార్యులవారిచే

రచింపబడిన

ప్రతిపద టీకా తాత్పర్య సహితము.

శ్రీతిరుమల-తిరుపతి దేవస్థానముల కనిటీ అధ్యక్షులగు

శ్రీమాన్ కె. వేంకటస్వామినాయుడు బి.ఏ., బి.ఎల్., ఎం.యల్.ఏ.

గారి ప్రోత్సహముచేత

శ్రీవేంకటేశ్వర ప్రాచ్యపరిశోధనాలయములో పండితులుగానుండు

శ్రీమాన్ టి. ఏ. కృష్ణమాచార్యులు శిరోమణిగారిచే

పరిశోధింపబడి

శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానములకొరకు వనరు

శ్రీమాన్ సి. అన్నారావు బి. ఏ. గారిచే

ప్రకటింపబడినది.

తిరుపతియందలి

శ్రీ తిరుమల తిరుపతి దేవస్థాన ముద్రాలయందు ముద్రింపబడినది

1950

సూచన

‡‡ ఈ సఙ్కేతము, ౨ - వ, ఆవృత్తిసేవింపందగిన పాఠురములను చూపించును.

* ఈ సఙ్కేతము, అధ్యాపకులు సేవాకాలమందు నిలుపతగిన స్థానమును చూపించును.

( ) ఈ సఙ్కేతముయొక్క మధ్యయందు వ్రాసినయర్థము కొన్ని చోట్ల ముందుచెప్పినయర్థమునకు వివరణముగా నుండును; కొన్నిచోట్ల వ్యాఖ్యేతర పదార్థసన్దర్భపూరణార్థమై యుండును.

ఈ గ్రన్థము కావలసినవారు, తిరుమల-తిరుపతి దేవస్థానం కచ్చేరివద్దను, దేవస్థాన ధర్మ నత్రమునందు, దేవాలయములందు నిర్మింపబడిన బుక్‌స్టాలు యందును క్రయమునకు పొందవచ్చును.

పయనన్జాగిలుచు పాఙ్గిలరాగిలుమ్,
శేయల్ నన్నాగ తిరు తిప్పనిన్నొళ్వాక్,
కుయిల్ నిన్దార్ పొళిల్ శూళ్ కురుగూర్ నమ్బి,
ముయల్ గినే నున్నొయ్ క్కళఞ్జైన్దు యే.

శ్రీ:

శ్రీమద్భావతీసమేత శ్రీనివాస పరబ్రహ్మణే నమః

శ్రీమతే శఠగోపాయ నమః

శ్రీమతే రామానుజాయ నమః

"ఉపోద్ఘాతము"

శ్రీవేంకటాద్రినిలయః కమలాకాముకః పుమాన్ ।
అభంగురవిభూతిర్నః తరంగయతు మంగళమ్॥
యస్య సారస్వతం స్రోతో వకుళామోదవాసితం ।
శ్రుతీనాం విశ్రమాయాలం శఠారిం తముపాస్మహే ॥

"తొండర్కముతు" "భక్తామృతమ్" అని ప్రసిద్ధిచెందిన శ్రీమచ్ఛఠగోప దివ్యసూరీశ్వరుల వాఙ్మయ మగు నీ "తిరువాయ్‌మొళి" (శ్రీసూక్తిసుధ) భగవన్నిష్ఠితుక దివ్యకృపాకటాక్ష మథితంబగు శ్రీ జగదాభరణుల దివ్యహృదయమను దుర్గార్ణవమునుండి భగవదనుభవ పరీవాహరూపముగ నావిర్భవించినది. ఈ దివ్యప్రబన్ధము ద్రావిడభాషయందేగాక సమస్తవాఙ్మయప్రపంచమునందును నిస్సమాభ్యధికమగు గ్రంథరాజము.

ప్రపన్నజనకూటస్థులగు శ్రీనమ్మాళ్వారులు ప్రసాదించిన నాలుగుదివ్యప్రబంధములును నిత్యనిర్దుష్టములై, అపౌరుషేయములై, స్వతఃప్రమాణభూతములగు ఋగ్యజుస్సామాథర్వణములను సంస్కృతవేదములవలె సర్వోత్కృష్టములై విరాజిల్లుచున్నవి. అందు నూరు పాశురములతో నొప్పారు 'తిరువిరుత్తము' ఋగ్వేదసమమనియు, ఏడుపాశురములతో నలంకృతమగు 'తిరువాశిరియము' యజుర్వేదసమమనియు, ఎనుబదిరెండు పాశురములతోసమ్పన్నంబగు 'పెరియ తిరువన్దాది' అథర్వణవేదసమమనియు, వెయ్యిన్నూటరెండుపాశురములతో విశిష్టమై సకలప్రబన్ధమూర్ధన్యంబై విరాజిల్లు 'తిరువాయ్‌మొళి' సామవేదసదృశంబనియును బాహ్యాభ్యన్తరనిమిత్తములఁబరామర్శించి సహృదయతల్లజులగు నాచార్యవర్యులు ఉపపాదించియున్నారు.

"వేదానాం సామవేదోఽస్మి" అనునట్లు సంస్కృతవేదములలో భగవత్తా దాత్మ్యపన్నమైన సామవేద మెటుల భగవన్ముఖోల్లాసకరమై సర్వలక్షణసము పేతమై సర్వశ్రేష్ఠమై యలరారుచున్నదో; అట్లే ద్రావిడవేదచతుష్టయమున నీ తిరువాయ్‌మొళి భగవదవ్యక్తముఖోల్లాసకరమై విగతసమానాధిక నిరుపాధిక నైభవోపేతమై విలసిల్లుచున్నది.

సంస్కృతవేదములకు శిక్షా వ్యాకరణాదులవలె నీ ద్రావిడవేదములకును అఱ్ఱియతీయతిరుమంగై యాళ్వార్లు సాదించిన "(౧) పెరియతిరుమొళి (౨) తిరుక్కురున్తాణ్డకము (3) తిరునెడున్తాణ్డకము (౪) తిరువెళుక్కూత్తిరుక్కై (౫) సిఱియతిరుమడల్ (౬) పెరియతిరుమడల్" అను ఆఱంగములును సమరి యున్నవి. మఱియు సంస్కృతవేదములకు మీమాంసాన్యాయ పురాణాదులవలె నీ ద్రావిడవేదములకును తక్కిన యెనమండ్రాళ్వారులు గృపజేసిన దివ్యప్రబన్ధములు ఉపాంగములుగానున్నవి. "ఏతత్సామ గాయన్నాస్తే" అని సామవేదమెటుల సంగీతప్రధానమై శ్రవణసుభగమై పరమభోగ్యముగనున్నదో; అటులనే "పణ్ణార్ పాడల్" "పణ్ణొడై వేదమ్" "ఇశై యొడుంపణ్ణిల్ పాడవల్లారవర్ కేశవ తమరే" అని ఈ తిరుమొళియు దివ్యగానప్రధానమై సర్వప్రాణిహృదయంగమమై పరమశ్రావ్యమై పరమభోగ్యముగ భాసిల్లుచున్నది. "ఋచస్సామరసః" అను నట్లు ఋగ్వేదము గానరసవిశేషములచేతను "హావ్ హావ్ హావ్" మొదలగు స్తోభములచేతను సామవేదముగనెట్లు విస్తరింపఁబడినదో; అటులనే తిరువిరుత్తము "ఇశై కూట్టి" అనురీతిగ దివ్యగానరసవిశేషక్రమములఁజేర్చగా "అమర్శువై యాయిరమ్" అనునట్లు వేయి పాశురములుగల తిరువాయ్‌మొళి దివ్యప్రబన్ధ ముగా విస్తృతమయ్యెను.

"వేదరూపమిదం కృతమ్" "ద్రామిడీం బ్రహ్మసంహితామ్" "ద్రావిడవేదసూక్తైః" "వేతమ్ తమిళ్ శెయ్‌త మాఱన్" అనునట్లు ఆళ్వారుల ద్రావిడ దివ్యప్రబన్ధములు సంస్కృతవేదములతోడను తదుపబృంహణములతోడను సమా నములై యుండుటచే నావేదములకు ఉదాత్తానుదాత్త స్వరితప్రచయ స్వరములు, పదక్రమజటాఘనాదులు, ప్రశ్నోష్టకములును, తదుపబృంహణములకు అంశ పర్వస్కంధాదిభేదములు పదవాక్యపాదవృత్తకాండాధ్యాయాదులును నుండు నట్లు; వీనిని ఎఱుత్తు (హ్రస్వదీర్ఘాద్యక్షరములు) అసై (అవ్యయములు) శీర్

(గణములు) పన్నెండ్ (బంధములు) అడి (పాఠవిశేషములు) లొడై (పాఠ సంచర్య విశేషములు) నిత్తై (వేర్‌నిత్తై మొదలగునవి) ఓశై (శెప్పలోశై మొదలగునవి) తశై (వేరొన్జాశిరియ తళిశై మొదలగునవి) ఇనమ్ (తాళిశై మొదలగుచదస్సులు) యాప్పు (ప్రబంధరూపముగనుండుట) పా (వెణ్బా ఆశిరియప్పామొదలగు వృత్తవిశేషములు) పణ్ (నాటమొదలగు రాగములు) ఇశై (నిషాదాదిస ప్తస్వరములు) తొళిమ్ (జంపె గజకర్ణము మొదలగు తాళములు) పత్తు (దశకము) నూఱు (శతకము) ఆయిరమ్ (సహస్రకము) మొదలగు సర్వాలంకారములును గలవు.

ఈతిరువాయ్‌మొళి జీవపరభేదములను, జీవులకు పరస్పరభేదములను, జీవ ప్రకృతిభేదమును, ప్రకృతీశ్వరభేదమును, ఆత్మ నిత్యత్వాదులను, దేహానిత్యత్వ మును, సర్వేశ్వరుని సర్వశరీరిత్వ – సర్వాన్తర్యామిత్వ – సర్వనియన్తృత్వాదులను సౌలభ్య – సౌశీల్య – స్వామిత్వ – వాత్సల్య – కారుణ్య – ఔదార్యాదులను, సర్వసమత్వ – సర్వ సిద్ధాతి యోగాదులను విశదీకరించుటయేగాక కర్మజ్ఞాన భక్తిప్రపత్త్యాది యోగములను గూడ నిరూపించుటచే శ్రీమద్భగవద్గీతతో సమానమైయున్నది. "అమ్బుకవ్ వణక్కు డైత్తిరునెఱివళిన్ఱు" "పడ్డై పరమ్ పణిత్త పణివరై యే" ఇత్యాద్యనేక శ్రీసూక్తులయందు ఆళ్వార్లు భగవద్గీతను ప్రశంసించియున్నారు.

మఱియు నీతిరువాయ్‌మొళియందు తిరుమన్త్రార్థము, చరమశ్లోకార్థము, తత్త్రితయము, అర్థపంచకము, మొదలగు సకలార్థములును విశదీకరింపఁబడి యున్నవి. ఐనను 'ద్వయ' మను మన్త్రరత్నార్థమును ప్రధానముగ వినరించుట చేత నీ ప్రబంధమునకు 'ద్రావిళశరణాగతి' అని పేరుప్రతిష్ఠలు గలిగినవి.

"వేదవేద్యే పరే పుంసి" అనుసట్లు పరాత్పరుఁడగు శ్రీమన్నారాయణుఁడు శ్రీదశరథచక్రవర్తికి కుమారుఁడై యవతరించినప్పుడు తద్వైభవప్రతిపాదకము ప్రౌఢగమ్భీర వేదశాస్త్రము లలితలలిత రమణీయ మధుమయ వచన రచనాత్మకంబగు శ్రీమద్రామాయణ రూపముగా నవతరించినట్లు; ఆసర్వేశ్వరుఁడు సర్వదేశ సర్వకాలసర్వావస్థలయందును సకల ప్రాణులకును నందుబాటులో నుండి సంరక్షించుటకై అర్చారూప దివ్యమంగళవిగ్రహ విష్ణుఁడై యవతరించఁ

గనే, ఆ వేదముగూడ భక్తామృతమగు నీ తిరువాయ్‌మొళి స్వరూపమున నవతరించెనని సమ్ప్రదాయనిష్ణాతులు అభివర్ణించుచున్నారు.

ఈ దివ్యప్రబన్ధము నిఖలవేదాన్తార్థముల నెటుల కరబదరీసమ మొనరించుచున్నదో; అటులనే సకల శృంగారరస విలాసములను గూడ నిరూపించుచున్నది. వేదాన్తగ్రన్థములలో నెటుల నియ్యది తలమానికమై వెలయుచున్నదో; అటులనే సకల శృంగార కావ్యములయందును నత్యున్నతస్థానమును బొందియున్నది. ఆక్రమమును శ్రీమాన్ ప్రపన్నవిద్వాన్ T. D. రామస్వామినాయుడుగారు తమ "అకస్పెరుళం – అరుళిచ్చెయలుం" అను గ్రన్థమున బాగుగా నిరూపించియున్నారు.

ఇట్టి అతివిలక్షణ దివ్యప్రబన్ధమును ప్రసాదించిన శ్రీశఠగోపదివ్యసూరీశ్వరుల వైభవము వర్ణనాతీతము. వీరి వాచామగోచరమగు దివ్యమహిమను బరికించి యనేకవిధములుగ ప్రామాణికులు ఉల్లేఖించుచున్నారు. సంస్కృత వేదోద్ధరణమునకై సాక్షాత్తుగ శ్రీమన్నారాయణుడే శ్రీవ్యాసమహర్షి స్వరూపమున నవతరించినట్లు; ద్రావిడవేదోద్ధరణమునకై ఆ సర్వేశ్వరుడే ఈ ఆళ్వార్ల రూపమున నవతరించెనని కొందఱు వర్ణించుచున్నారు. "సేనేశోఽవతరిష్యతి" అని ప్రమాణవచనమున్నందున శ్రీమద్విష్వక్సేనులే వీరని మఱికొందఱు అభిప్రాయపడుచున్నారు. ఇట్లే లోకోజ్జీవనార్థమవతరించిన నిత్యసూరులలో నొకరనియు, "కరైకణ్ణర్" అనునటుల భగవన్నియమనానుసారము లోకోజ్జీవిష్ణులై యవతరించిన ముక్తులలో నొకరనియు, శ్వేతద్వీపవాసులలో నొకరై యుందురనియు, జన్మాన్తరసహస్రసంచిత సకలసుకృతపరిపాకఫలముగ బద్ధులలోనే యొకరిట్లవతరించి రనియును బహుసుఖముల వితరించుచున్నారు. భగవన్నిష్ప్రతికజ్ఞాయమాన దివ్యకటాక్ష పరీవాహపరిపూరితులగుటచే దివ్యజ్ఞాన వైరాగ్య భక్తియుక్తులగు మహానుభావులు వీరనుట నిర్వివాదాంశము.

వీరి జన్మదేశకాలాది చరిత్రాంశములును, సకలేతరవిలక్షణమై భవాదులును, వీరి దివ్యప్రబంధముల ప్రకర్షాదులును సమ్ప్రదాయానుసారముగ శ్రీమద్రామానుజులనమకాలికులగు శ్రీగరుడవాహనపండితులచే విరచితమగు శ్రీదివ్యసూరిచరిత్రమునందును, శ్రీ "నమ్బిళ్ళై" స్వామివారిశిష్యరత్నమగు శ్రీపిన్భగీయ పెరుమాళ్ జీయరు సాదించిన గురుపరంపరాప్రభావమునందును "ఆఱ్ఱిళ్ళై కరిదాసై యప్పన్" సాదించిన "పెరియతిరుముడియడైవు" నందును, శ్రీమణవాళ

మహామునులు ప్రసాదించిన "ఉపదేశరత్నమాల" యందును, శ్రీమదవన్తాచార్య కృతమగు ప్రపన్నామృతమునందును, ఇంకను అనేక విధములగు గురుపరమ్పరా ప్రభన్థముల యందును విశిష్టక్రమముతో నిరూపింపఁబడియున్నది.

శ్రీ పిళ్ళైలోకాచార్యులవారి యనుజవర్యులగు శ్రీమదళగియమణవాళ పెరుమాళ్ నాయనార్లు "ఆచార్యహృదయ" మను గ్రంథరత్నమునందు శ్రీ ఆళ్వార్లవై భవమును వారిదివ్యప్రబంధవై భవమును నత్యద్భుతముగ బహు భంగుల నభివర్ణించి యున్నారు. అది యొక అపూర్వగ్రంథరత్నము. దానికిదియే సాటి. అది యట్లుండనిండు.

ఆళ్వారులు అనుగ్రహించిన దివ్యప్రబంధములలో నీ తిరువాయ్మొళి పరమోత్కృష్టమైయున్నది. ఇందు (శ్రీఆళ్వార్లి కిరుణార్ద్ర) దివ్యహృదయము ప్రత్యక్షరమునను ప్రతిఫలించుచున్నది. శ్రీవైష్ణవలోకము ఈప్రబంధమును పరమపావనముగను సర్వగుహ్యోత్తమముగను నాదరించుచున్నది. నాలాయిర దివ్యప్రబన్ధములలో నితరప్రబంధములు తిరుమీఁదులయం దుత్సవసమయములలో పారాయణము జేయబడుచున్నవి. ఈ తిరువాయ్మొళి మాత్రము అట్లుగాక దేవాలయముల యందు భగవత్సన్నిధానమున ప్రతినియతదేశకాలములయందే సేవింపఁబడుచున్నది. దీనిచే నీగ్రంథప్రాశస్త్యము ప్రస్ఫుటమగుచున్నది.

ఆళ్వారులీ ప్రబంధమున తమ భగవదనుభవప్రకారముల ననేకభంగుల ప్రకటించియున్నారు. కర్మజ్ఞానసాధ్యమై భగవత్ప్రాప్తికి సాధనమైన ఉపాసకుల భక్తికంటెను, సర్వేశ్వరుని యాచించి కైంకర్యార్థము ప్రపన్నులు పొందెడు భక్తి కంటెను, వీరిభక్తి పరమవిలక్షణమై యున్నది. సర్వేశ్వరుఁడు తన నిర్హేతుక కృపా కటాక్ష సర్వస్వమును వీరిపై ప్రసరింపఁజేసి, తన సంశ్లేషవిశ్లేషములచే వీరి పరభక్తి పరజ్ఞానాదులను వృద్ధి నొందించుచుండెను. ఆ యనుభవానందరసపరీవాహమే ఈ కమనీయ దివ్యమంగళప్రబంధము. సంశ్లేషమనఁగా-ప్రత్యక్షసమానాకారము మానసానుభవము. విశ్లేషమనఁగా-బాహ్యానుభవము లభింపనందునఁ గలతఁ బెందిన యంతఃకరణమునకు కైథిల్యావస్థ.

ఇట్లు కలతఁబెందు నవస్థలలో నాళ్వార్లు నాయికావస్థను బొందుచున్నారు. నాయికావస్థయందు వీరికి మూఁడవస్థలుగలవు. (౧) తోఁటిమాట (పఱి) అవస్థ

(అ) తాయ్‌మార్ (జనని) అవన (3) మకళ్ (నాయిక) అవన - అని. ఇచ్చట ప్రణవమునందలి అకారవాచ్యుఁడైన యీశ్వరునకును మకారవాచ్యుఁడైన చేతనుసకును నుండు అనన్యార్హసంబంధజ్ఞానమే, వానితో వీనిని జేర్చుచున్న దిగాన సఖగాఁజెప్పబడుచున్నది. ఇట్లే " స్వతంత్రింపుట స్వరూపవిరుద్ధ " మని యుపదేశించెడి "నమఃపద" ప్రతిపాద్యమైన ఉపాయాధ్యవసాయజ్ఞానమే తల్లిగా నిరూపింపఁబడుచున్నది. "పుంసాం దృష్టిచిత్తాపహారిణం" అనునట్లు పురుషులదృష్టిచిత్తాదుల నపహరించు పురుషోత్తముని దివ్యమంగళకిమనీయప్రభా దివ్యసౌందర్యము ఆళ్వార్లకు స్త్రీత్వభావననుగలుగఁజేయుటచేతను, "అనన్యార్హత్వ-అనన్యభోగ్యత్వ అనన్య శరణ్యత్వము" లను పతివ్రతకుండు ఆకారత్రయమును వీరికి స్వభావసిద్ధముగ నుండుటచేతను, వీరికి నాయికావస్థ సంప్రతిపన్నమే. ఇక్ర నిచ్చట సందేహకారకములగు పఱుపులెన్వి యనఁగా ఆకర్మజ్ఞానములను పఱిద్వయీయముచేబరికర్మితులగు నాచార్యవర్యులే. ఇట్టి స్వాపదేశార్థము లన్నియు భగవద్విషయవ్యాఖ్యానాదులయందు దెలిసికొనఁగను. ఇట్లీ గ్రంథము నవరసభరితమై భక్తశృంగారవైచిత్ర్యముల విధవిధములుగ నిరూపించుచు పరమభోగ్యముగానున్నది.

" వీడుమిన్ ముఱ్ఱవుం " అను తిరువాయ్‌మొళిలో సంసారుల యాతనలఁజూచి వారల గరుణించి వారికుపదేశమును జేయుచున్నారు. " కిళరొళి యిళమై " " ఒళివిల్ కాలం " మొదలగు తిరువాయ్‌మొళులలో సర్వేశ్వరుని సర్వభూతహితతమత్వమును నిరూపించి, అతని దివ్యపాదారవిందములయందుఁ నిరంతరకైంకర్యమే యుజ్జీవనహేతువని పరమప్రీతితో నుపదేశించుచున్నారు. "సోపాధికబంధువుల సందఱిని సవాసనముఁబరిత్యజించి, నిరుపాధికబంధువగు శ్రీయఃపతినే భజింపుఁడు" అని యందఱిని ప్రార్థించుచున్నారు.

వీరిలోకానుభవము, వీరిదివ్యజ్ఞానము, వీరిబోధనాశక్తి, వీరివర్ణనాపుణ్యము, వీరియార్తి, భగవద్భక్తి మొదలగు వీనినెల్లగనునించితిమేని వీరు నిస్సమాభ్యధికకవితల్ల జాలనుటలో సందిగ్ధమావంతయునులేదు. వీరిశిష్యతల్లజులగు శ్రీ మధురకవులు "కణ్ణినుణ్ శిఱుత్తాంబు" అను దివ్యప్రబంధమున వీరి వైభవముల సభివర్ణించుచు సదాచార్యనిష్ఠను నిర్వహించిరి. ద్రావిడకవిసమ్రాట్ అగు శ్రీకంబనాట్టాళ్వాన్లుసూడ వీరి ప్రభావమునకు ముగ్ధులై వీరికి శిష్యులగుటమాత్రమే గాక "శ్రీశఠగోపనందాది" అను గ్రంథమును రచించి గురుదక్షిణగా వీరికి

సమర్పించిరి. వారొక పాశురమున "అళ్వారులపాశురములలో నొకపాదమునకు సరిగాదు నిఖిలసాహిత్యవాఙ్మయము" అని యభినుతించియున్నారు.

భగవంతుని యవతారవిశేషములగు పర, వ్యూహ, విభవ, అన్తర్యామి స్వరూపములు, కాలదోషప్రకర్షాదులవలన పరమదుర్లభములై యుండుటచే, ఆశ్రయణసౌకర్యాపాదకములగు సౌలభ్యాదికల్యాణగుణగణములతో సంపన్నం బగు సర్వావతారమే ప్రపత్తికాలంబనమై విలసిల్లుచున్నది. కనుకనే ప్రపన్నజన మార్గదర్శకులగు శ్రీశఠగోపమునివుంగవులును దివ్యదేశములయందు విరాజిల్లు సర్వావతారములయందే ప్రపత్తినొనరించిరి. అందునను శ్రీవేంకటాచలము నందు వేంచేసియుండు మన "తిరువేంగడముడైయాన్" యందే వీరికి నిరవధికభక్తి ప్రకర్షమున్నది. ఏలననగా: దీర్ఘశరణాగతిరూపమగు నీ తిరునాయ్మొழியందు తిరువేంగడముడైయాన్ విషయమున రెండుదశకములను సాదించుటయేగాక "ఉలకముణ్డపెరువాయా" అనుదశకమున "ఆకలకిల్లేన్" అనుపాశురమున సాంగోపాంగముగ శరణాగతినొనర్చి, "బ్రహ్మవిల్కాలమెల్లాం" అనుదశకమున సర్వదేశ సర్వకాల సర్వావస్థలయందును నిరవధిక కైంకర్యరూపమగు పరమపురుషార్థమునుప్రార్థించిరి. వీరికినత్యన్తాన్తరంగభక్తులగు శ్రీభగవద్రామానుజాచార్యులును మన తిరువేంగడముడైయాన్ల దివ్యసన్నిధియందే వేదార్థసంగ్రహమును ఉపన్యసించుటయేగాక శ్రీభాష్యమంగళశ్లోకమునను "బ్రహ్మణిశ్రీనివాసే" అని వీరి పరతత్వమును నిష్కర్షించి, వీరిదివ్యపాదారవిన్దములయందే శరణాగతిని జేసిరి. కాబట్టి మన తిరువేంగడముడైయాన్ల వైభవప్రతిపాదకమగు నీ "తిరువాయ్మొழி" దివ్యప్రబంధమును ప్రచురింపవలసిన బాధ్యత ఈ దేవస్థాన నిర్వాహకులపైనున్నది.

ఇట్టి పరమభోగ్యమగు నీ దివ్యమహాప్రబంధము సకలశ్రీవైష్ణవులకును అవశ్యానుసంధేయమైయుండుటచే నాసేతుహిమాచలము నిఖిలభక్తజనులును తమతమ లిపులలో నీ గ్రంథరత్నమును పదిలపఱుచుకొని సేవించుచు అమన్దానన్దము ననుభవించుచు తరించుచున్నారు. తెలుఁగువారికిని తెనుఁగులిపిలో నీ గ్రంథము లభించుచున్నది. జగద్విఖ్యాతులును అగర్భశ్రీమంతులునగు "శ్రీచెంగల్వ నాయకరు" మహాశయులు భగవద్విషయము నంతటిని తెలుఁగులిపియందు అతివిలక్షణముగ ముద్రింపించి భక్తలోకమునకు మహోపకారమొనరించిరి. ఇట్లే

"శ్రీకరాళపాటి ఆళవందారయ్యా" మొదలగునారును నీ తిరువాయ్‌మొ ఴి మూలగ్రంథమును, భగద్విషయమును గూడ తెనుఁగులిపిలో నచ్చొత్తించి తెలుఁగు వారికందఱికిని మహోపకారకులై రి.

కాని అవి యన్నియును ద్రావిడభాషలోనున్నవి. ఆంధ్ర టీకాతాత్పర్య ములతో నున్నచో నీగ్రంథము అందఱికినిసందుబొందులలో నుండి పరమోత్తారక మగునుగదా ! వీనినెల్ల యోచించి తత్కాలమున దుర్లభమైయుండు ఒకానొక ప్రాచీన శ్రీకోశప్రతిని ఆధారముగ బెట్టుకొని శ్రీ శ్రీనివాసవిద్యాస్థానపండితుల సాహాయ్యమున నీ గ్రంథమును సర్వాంగసుందరముగ ముద్రింపగలిగితిమి.

శ్రీసూక్తిసుధాసారసంగ్రహము శ్రీవేంకటేశ్వర సంస్కృతకలాశాలలో న్యాయోపాధ్యాయులగు శ్రీ. ఉ. వే. మహావిద్వాన్—దర్శనసార్వభౌమ—శ్రీ సుదర్శనాచార్యస్వామివారిచే "ఈడుముప్పత్తాఱాయిఅప్పడి" వ్యాఖ్యానము నుండి సంకలితమైనది.

ఈ గ్రంథరత్నము ఆంధ్రదేశమున కొక అమూల్యాభరణము. కలియుగ ప్రత్యక్షదైవతమగు శ్రీ శ్రీనివాసభగవానుని దివ్యకృపాకటాక్షతరంగిత మీ దివ్య ప్రబంధము. కనుక భాగవతోత్తము లెల్లఱును ఈ గ్రంథమును స్వీకరించి, సేవించి, అధిగతపరమార్థులై, శ్రీసమ్మార్గ్గర్ల యనుగ్రహమునకును, వారి కుసాన్నిధ్యమైవతమును, శ్రీమత్కులాండకోటి బ్రహ్మాండ నాయకుఁడును, ఆశ్రితజన కల్పమహీరుహ తల్లజుఁడును, "శ్రీ అలర్‌మేల్‌మంగై" దివ్యమహిషీసమలం కృత దివ్యవక్షఃస్థలుఁడును నగు శ్రీ తిరువేంగడముడైయాన్ల నిరవద్యహృద్య దివ్య కృపాకటాక్షమునకును పాత్రులగుదురు గాక.

ఈ గ్రంథముద్రణమున సహకరించిన వారలెల్లఱకును కమిటీవారి ధన్య వాదములు.

ఆళ్వార్, ఎమ్బెరుమానార్, జీయర్, తిరువడిగళే శరణమ్.

భక్తులు

తిరుపతి.
16—10—50.

కె. వెంకటస్వామినాయుఁడు.
తిరుమల తిరుపతి దేవస్థానముల కమిటీ ప్రెసిడెంటు.

శ్రీ

శ్రీ శ్రీశాసవరబ్రహ్మణే నమః

శ్రీమతే వకుళభూషణభాస్కరాయ నమః

శ్రీమతే రామానుజాయ నమః

శ్రీమతే రమ్యజామాతృమునీంద్రాయ నమః

"శ్రీసూక్తిసుధా (తిరువాయ్ మొళి) సారసంగ్రహము"

("తిరుముప్పత్తాయిరప్పడి" అను వ్యాఖ్యానమునుండి సంకలితము)

యద్ధ్యానహవ్య మపహస్తి తమాంసి పుంసామ్
నారాయణో వసతి యత్ర నళింగచక్రః।
యన్నామలం శ్రుతిగతం ప్రణమన్తి విప్రాః
తస్మై నమో వకుళభూషణభాస్కరాయ।
వకుళాభరణం వన్దే జగదాభరణం మునిమ్।
యః శ్రుతేర్య తరం భాగం చక్రే ద్రావిడభాషయా।

ప్రపన్న జన కూటస్థులగు శ్రీనమ్మాళ్వారులు నిరన్తరనిరవధిక దుఃఖ సందాయకమగు నీ లీలావిభూతిలో ననంఖ్యాకములగు వివిధజన్మముల నెత్తి దురత్యయ దుర్భర నిస్సీమ సాంసారిక యాతనావివశులై యుండిరి. పరమకారుణికుడగు శ్రీమన్నారాయణుడు దీనిని జూచి తన నిర్హేతుక నిరవద్యహృద్య కృపాకటాక్షమును వీరిపై ప్రసరింపఁజేసెను. అంత తత్ప్రసాదప్రవృద్ధ నిరవద్య విశదతమ జ్ఞానభక్తి సమ్పన్నులై, ఆశాపాశాదులన్నిల్ల సవాసనముగ విసర్జించి, పరమపదమునకు విచ్చేసి, అచ్చట శ్రీవైకుంఠనికేతనుని దివ్యవైభవములను దివ్యమంగళగుణ విగ్రహాదులను గండ్లార నేవించి, తదనుభవజనిత ప్రీతికారితా శేషశేషోచిత నిత్యనిరవద్య సర్వవిధ కైంకర్యధురంధరులై యుజ్జీవించిరి. ఈ క్రమముజూడ నెల్లున్నది యనఁగా:— గాఢాంధకారబంధురమై నిబిడకంటక తరుగుల్మలతాకీర్ణమైయుండు గహనారణ్యమునఁ ద్రోవదప్పి దిగ్భ్రమం జెందియుండు నొకానొక పురుషుఁడు, పరమకారుణికుఁడగు నొక ధార్మికునివలన దేదీప్యమానంబగు కరదీపిక నొకదానినిఁ బడసి, నత్పథమును గుర్తెఱింగి, అగహనారణ్యనీమును దాటి, సుఖముగ తన గృహమునకు వచ్చి నిర్భరానంద కలితుఁడై జీవయాత్రను గడుపునట్లున్నది.

అవతరణిక

శ్రీయఃపతియును శ్రీవైకుంఠనికేతనుఁడును నిత్యముక్తానుభావ్యుఁడును నిరతిశయానందయుక్తుఁడును సమస్తకల్యాణ గుణాత్మకుఁడునైన సర్వేశ్వరుఁడు, "పునరపి జననం పునరపి మరణం పునరపి జననీజఠరే శయనమ్" అనునట్లు చక్రనేమివలె పరివర్తమానంబగు సాంసారిక మాయాచక్రమున బంధ్యమ్యమానులై, దుర్భరాగాధదుఃఖసాగరమున మునింగియున్న శ్రీమన్మాధ్వారులను తన సంశ్లేషకు దివ్యకటాక్షపాత్రులంజేసిరి. అంత నీయాళ్వార్లు భగవన్సంశ్లేషకు నిరవధికకృపానైకప్రభావమున సమధిగత నిత్యనిరవద్యహృద్యవిశేషతయు విజ్ఞాన సంపన్నులై భగవదనుభవపరీవాహరూపముగ ద్రావిడవేదసాగరమగు నీ 'తిరువాయ్‌మొళి' దివ్యప్రబంధమును ప్రసాదించిరి.

ఈ ప్రబంధము సహస్రశాఖాత్మకమగు సామవేదసారమగులచే సహస్ర గాథాత్మకమై, దశశతకములను (పదిపత్తులను) శతదశకములను (నూరు తిరువాయ్‌మొళులను) గలిగియున్నది.

ప్రథమశతకము (1-పత్తు)

(౧) ఇందు మొదటి "ఉయర్వఱ" అను తిరువాయ్‌మొళిలో భగవంతుని కల్యాణగుణ విగ్రహనిత్యవిభూతి యోగములను విగ్రహవైలక్షణ్యమును బ్రతిపాదించి, వీని కాశ్రయమగు దివ్యాత్మస్వరూపము నిఖలచేతనాచేతన విలక్షణమని వ్యక్తీకరించి, నిత్యనిభూతివలె లీలావిభూతియును తదీయతాత్కారమునే నతని కన్తరంగమైన దని యనుభవించి, ఆ లీలావిభూతియొక్క సకల స్వరూప స్థితిప్రవృత్తులను అతని యధీనము లనియును, శరీరశరీరులకుండు లక్షణము జగత్తునకు నీశ్వరునకు నుండుటచే నీ శరీరాత్మభావమే జగద్బ్రహ్మైక్యమునకు నిజాన్తర మనియును సోపపత్తికముగ నిరూపించి, కుదృష్టులను శూన్యవాదులను నిరసించి, వ్యాప్తిసౌకర్యమును స్ఫుటీకరించిరి. ఇట్లు నిరుపాధిక పరత్వమును నిష్కర్షించి యాసర్వేశ్వరుని పదసరసిజముల యందుఁ దమ మనోభ్రమరమును నెలకొల్పిరి.

(౨) ఇఁక "వీడుమిన్ ముఱ్ఱవుమ్" అను రెండవ తిరువాయ్‌మొళిలోఁ గ్రిందఁ దా మనుభవించిన యమన్దానన్దము ననుభవించుటకు సహాయ

భూతు లెవ్వరైనను గలరా? అని యాళ్వారులు సంసారిచేతనులను గటాక్షించి, తాము భగవద్విషయప్రవణులై యుండునట్లు, వారలు శబ్దాదివిషయప్రవణులై వడియుండుటను జూచి, వారల యనర్థములను పరిహరింపనిది సహింపలేని వారలై వారలకు "ఇతరవైరాగ్యపూర్వకముగ నేకాన్తికాత్యన్తిక భాగవతనిష్ఠులై భగవంతుని భజింపుడు" అని యుపదేశించిరి.

(3) "పత్తుడైయడియవర్" అను మూడవదశకమున—ఈ యుపదేశమును వినిన సంసారిచేతనులు "భజింపుడు" అని బహుకాలముగ నానతిచ్చుచున్నారే! మొండిచేతులవానిని మదపుటేనుఁగు నెక్కమనిన అది యతనికి సాధ్యమా? అట్లే యీక్షుద్రసంసారిచేతనునకు నిరంకుశస్వతంత్రుని భజింపశక్యమా? అని ప్రశ్నింపగా, ఈ సంసారిచేతనుఁడు భజింపదగినట్లు ఆ సర్వేశ్వరుఁడు తనను సులభునిగాఁ జేసికొని రామకృష్ణాద్యవతారముల స్వీకరించు నని యుపదేశింపుచు, సౌలభ్యసౌశీల్యములకు సీమాభూమియగు శ్రీకృష్ణుని సివసీతచౌర్య నగరక్షోభాదుల నభివర్ణింప సమకట్టి ఆ సౌలభ్యగుణమునకు ముగ్ధులై ఆళ్వార్లు "ఎత్తిరం" అని యాఱుమానసులు మోహమూర్ఛితులైరి.

(4) ఈ తిరువాయ్‌మొళిలో సకలలోకములను గొలిచిన త్రివిక్రమస్వామియొక్క శ్రీపాదపద్మములను సేనింపఁ బ్రయత్నించి, అదియొక కాలవిశేషమునం దగుటచే ఖిన్నులై తమస్వరూపమునే విడిచి, యొక నాయికావస్థను బొందినవారలై "ఇరంగుమిడంనెయ్యేల్" అని కరుణామృతతరంగితమగు సముద్రతీరమునకు నిచ్చేసిరి. అచ్చట తమ పరిసరమునసుండు పక్షుల నభివీక్షించి, కామవివశులగుటచేఁ బ్రకృతికృపణులై యాళ్వార్లు "ఈశ్వరుఁడు తన పరత్వమును నాసైన్యమును పరిశీలింపక నాతోడవచ్చి వంచ్లేషించెను. పమీపించినంతనే నాదోషముల సందర్శించి వైముఖ్యమును జూపెను. తనకు 'అపరాధసహత్వ' మను వొక దివ్యకల్యాణగుణప్రకర్షమున్నదను నిశయము సతఁడు మఱచెను. దాని సతనికి జ్ఞాపకపఱచినచో వెంటనే తప్పక విచ్చేయును" అను ప్రత్యాశచే "అన్నైమీరుమడనారా" అను నాల్గవ తిరువాయ్‌మొళిలో నాపక్షులను దూతలనుగాఁ బంపిరి.

(5) ఈ దూతప్రేషణమువలన నాయకుఁడు తన నాయకీయందుఁ

జాలిగొని గజేంద్రరక్షణ సమయమునందువలె మిక్కిలి సంభ్రమముతో వచ్చి సాహిత్యకరించెను. అంత వాని వైలక్షణ్యమును తమ స్వభావమును మాని "ధార్మికు లీర్ష్యఁజిన పానీయశాలను చెఱుచువారివలె నిత్యసూరుల కనుభావ్యమగు పరవస్తువును మనము ప్రవేశించి దూషింపఁజేయుట కూడ దని" ఆళ్వార్లు పరమపురుష చరణారవింద పరిచరణమునుండి నివృత్తులై దూరముగఁ జను చెంచిరి. అంత నీశ్వరుఁడు తనను దూషించుకొనుచు నతిసంభ్రమమున సంశ్లే షోన్ముఖుఁడై వచ్చిచేరెను. ఈక్రమమును "వళ నేళ్గులకు" అను నైదవ తిరువాయ్ మొళిలో నభివర్ణించిరి. దీనిచే "భగవత్సమాశ్రయణము దుర్లభ ముగా నుండక సులభముగ నుండుటయే గాకభోగోపయోగమును నుండును" అని వాని సౌలభ్యమును దెలిసికొన నవకాశ మేర్పడినది.

(౬) అటుపై "పరివదిలీళైనై" అను నాఱవ తిరువాయ్ మొళిలో "క్షుద్రదేవతారాధనము దుష్కరము, మిక్కిలి దుర్లభము" అనియు,

(౭) "పిఱవిత్తుయరఱు" అను నేడవ తిరువాయ్ మొళిలో కైవల్యా నుభవము దుష్ప్రాప మనియును వ్యక్తీకరించిరి.

(౮) "ఓడుంపుళ్ళిరి" అను నెనిమిదవ తిరువాయ్ మొళిలో వాని దుర్లభగుణమునం దత్యాసక్తప్రవణు లగుచున్నారు.

(౯) "ఇవై యుం మవై యుమ్" అను తొమ్మిదవ తిరువాయ్ మొళిలో వీరి భక్తికిఁ బరమప్రీతుఁడై నాయకుఁడు వీరితో నేకరసుఁడై యథామనోరథము సర్వేంద్రియములచేతను సర్వగాత్రములచేతను వీరిని సంశ్లేషించి యనుభవింపఁగ ననుభవించి యా యనుభవజనితప్రీతిప్రకర్షము నభివర్ణించిరి.

(౧౦) క్రింద "ఉచ్చియుళ్ళే నిఱ్ఱుమ్" (నాయుత్తమాంగమున నిత్య నన్నిధిఁ జేయుచున్నాఁడు) అని వాని కల్యాణగుణము ననుసంధించిరి. అచ్చట ఫలము చాలా గొప్పదిగ నున్నది. ఇది లభించినందులకు కారణమెయ్యది? అని పరిశీలించిరి. అట్టి నిరవధికఫలావాప్తికిఁ దగిన పుణ్యమీదియను తమవద్ద లేకుండినది. అద్వేషము మొదలుకొని పరమభక్తి పర్యంతము కాని కలుగఁజేసి పరమకారుణికుఁడగుటచే నిత్యసూరులకు భోగ్యమైన పరమపదమును అనాది కాలముగ సంసారమునఁబడియుండు మనకనుగ్రహించెను. అహా! ఈ సర్వేశ్వ

రుని విషయాకారక్రమ మెట్టిది ? అని తమకుఁ గలిగిన సఖ్యాంగసంశ్లేషణమును "పాహిమాసీశ్వరా" అను పదియవ తిరువాయ్‌మొళిలో ననుసంధించి ముగ్ధులై రి.

ద్వితీయశతకము (2-వ వత్తు)

(౧) క్రింద "మణియై నానవర్ కణ్ణనై తన్నలోరణియై" అని యతని సౌలభ్య, సౌందర్య, సౌభాగ్య, ఔన్నత్యాదులఁ బరమప్రీతితో ననుభవించిరి. అట్టుపై బాహ్యసంశ్లేషాపేక్ష గలిగి, అయ్యది తత్క్షణమే సిద్ధింపనందున మిక్కిలి యవసాదావిష్టులై, సర్వేశ్వరునిత్తోఁ గలసిమెలసి దీర్ఘాగ్న్యతిరేకమున నతని నెడబాసి విరహవేదన ననుభవింప నేరక దుఃఖించుచున్న నాయికియొక్క అవే దనకుఁ గుఱియైనవారలై, కొంత ఆప్యాయనము గలుగునేమో యని లీలోద్యానముసకు బయలుదేఱిరి. అచ్చటకుఁ జని యచ్చటవర్తియు పదార్థములన్నిఁ బరికించి, అవియన్నియును తమవలె భగవదలాభముచే విషాదము ననుభవించుచున్న వని యెంచి, వానికై తామే శ్రమపడిరి. ఆప్రకారమును "వాయుంతిరై యుగధుమ్" అను మొదటి తిరువాయ్‌మొళిలో నభివర్ణించుచున్నాఁడు.

(౨) క్రింద "మూవాముదల్వా" అని ప్రస్తుతమైన కారణవస్తువును అవతారదశావిశిష్ట మొనరించి "తిణ్ణీడు" అను రెండవదశకమున పరోక్షదోషవ్యాజమున ననుభవించిరి.

(3) ఇఁక "ఊనిల్ వాళ్" అను మూడవతిరువాయ్‌మొళిలో "వాయుం తిరై యుగధుం". అను దశకమున నాళితీరునట్లు వచ్చి సంశ్లేషించిన సర్వేశ్వరుని సంశ్లేషమును గీర్తించిరి.

(౪) ఈ తిరువాయ్‌మొళిలో "పరుక్ కళిత్తేనే" అనినట్లు అర్చిరాదిమార్గము కాఁగ, భాగవతులతో "బోధయన్తఃపరస్పరమ్" అను ప్రక్రియచేఁ గలసిమెలసి ధరింపవలయునని కుతూహలపడి, అది లభ్యముకానందున మిక్కిలి యవసన్నులై తమస్వరూపస్వభావములన్ వెడనాడి నాయికావస్థను బొంది, తమ దశను తామే చెప్పుకొనలేక తమ జననిచేఁ జెప్పింపవలసినట్లు "అడియాడి" అను నాల్గవ తిరువాయ్‌మొళిలో విషణ్ణులై రి.

(౫) ఈ తిరువాయ్‌మొళ్ళిలో ఆళ్వార్లు మొరపెట్టుకొను ఆర్తనాదము తన శ్రోత్రపథమునకు గోచరముగాఁగ నీశ్వరుఁడు "మనము జగత్సరిపాలన మతి సుందరముగ నిర్వహించుచున్నారమే! చాలు చాలు" అని నాయికావస్థను దలంచుకొని, దుఃఖలజ్జాభయాదులచే సంభ్రాన్తుఁడై వేవేగ తన దివ్యాయుధాదులతోడనే విచ్చేసి నన్నాశ్లేషించెను. తత్సంశ్లేష జనితహర్షప్రకర్షమునే "అన్దామత్తన్బుశెయ్దు" అను నైదవ దశకమున ననుభవించిరి.

(౬) "వైకున్దా మణివణ్ణా!" అను నాఱవ దశకమున—సర్వేశ్వరుఁడు తత్సంశ్లేషము తనకే పరమపురుషార్థమని తోఁచునట్లుగ సత్యాన్న సంహ్లాన్న రంగుఁడై, "అనాదికాలముగ విషయాన్తరప్రవణులై సంభ్రమించుచున్న వీరి ననుభవింప నేటికి భాగ్యము కలిగినది గదా! మరల వీరు మనలను విడిచిన చేయునదేమి?" అని అతిశంకాకలంకితుఁడై వ్యసనపడుచుండ, అతని వ్యాకుల తను బాపులకై "దేవరవారు వ్యాకులపడవద్దు" అని యాళ్వార్లు సర్వేశ్వరుని అతిశంకను నివృత్తిచేసి వానిని యథావస్థితునిఁ జేసిన క్రమము విభావర్ణింపఁబడుచున్నది.

(౭) (౮) ఆళ్వార్లకు గలిగిన నిరవధికప్రేమప్రకర్షము ఆ యాళ్వార్ల కొక్కఁజీకే గాక, వారి సంబంధిసంబంధులకును వ్యాపించునట్లు ప్రవహించినది. ఈశ్వరుఁడును తత్సమ్బన్ధిసమ్బన్ధుల వఱకును నీ ప్రీతిప్రవాహమును సమభివృద్ధమొనరింపఁగ, తత్ప్రీవాహపరీవాహము కూలంకషముగుటయేగాక ప్రపంచము తనంటిని ముంచివైచెను. అట్టితఱి ఆళ్వార్లు "శ్రీమన్నారాయణుఁడే మోక్షప్రదుఁడు, అతనినే శరణువేడుఁడు" అని "కేశవన్నమర్" అను నేఁడవదశకమునను, "అణైవదరవణైమేల్" అను నెనిమిదవ దశకమునను పంసారులకు నుపదేశించిరి.

(౯) అటుపై "ఎమ్మావీడు" అను తొమ్మిదవ దశకమున—వీరికి మోక్షమునందభిరుచి యధికముగ నున్నదని దోఁచి సర్వేశ్వరుఁడు ఆళ్వార్లకును తత్సమ్బన్ధిసంబంధులకును మోక్షమును ప్రసాదించునట్లు అభిముఖ్యమును జూపఁగ దానిని బరికించి "దేవరవారు నాకు మోక్షమును ప్రసాదింపవలయునని యుద్దేశించుచున్నచో నాప్రయోజనమునకై మీరుమోక్షమును ప్రసాదింపవలదు. 'మాప్రయోజనమునకై నీవు మోక్షమును స్వీకరించితీరవలయును'

అని మీరు దానుని నియమింపవలసియున్న నియమింపుడు "అని సర్వేశ్వరుడు వేదుచు మోక్షస్వరూపమును విశదీకరించిరి.

(౯౦) కడపట "కిళిగొళియిళిమ్" అను పదియవ దశకమున— ఆళ్వార్లను దానులనుగఁ జేసికొనుటకు నత్యంతతిరుమల (తిరుమాలిరుంశోలై)లో నేకాంతముగ వేంచేసి తన స్వరూపమును సాక్షాత్కరింపఁ జేయగ దాని నభివర్ణించిరి.

తృతీయ శతకము (3-వ పత్తు)

(౧) ఈరీతి దక్షిణ శ్రీశైలమున ('తిరుమాలిరుంశోలై' క్షేత్రమున) వేంచేసియుండు సుందరబాహు (అళగర్) స్వామియొక్క నిస్సీమసౌందర్యాతిశయముల ననుభవించి, అగుణాధికగుణమయమున నొక యజ్ఞాన మనువర్తించుచున్నదని "ముడిచ్చోదియాయ్" అను ప్రథమదశకమున దత్ప్రకారము నభివర్ణించిరి.

(౨) అంత "మున్నీర్ ఞాలమ్" అను రెండవ తిరువాయ్‌మొళిలో— ఆ యజ్ఞానము తమ కరణసంకోచనిబంధనమని విశదీకరించిరి.

(3) అటుపై "ఒడ్డినిల్ కాలమ్" అను తిరువాయ్‌మొళిలో "నిలై పెఱ్ఱ నెఞ్చం పెఱ్ఱతు నీయుయిర్" అని వానిని సమీపించి స్వరూపానురూపముగ దాస్యమును సర్వదేశ సర్వకాల సర్వావస్థలయందును నిర్వర్తింపవలయునని చాలఁ గుతూహలపడిరి.

(౪) ఈ తిరువాయ్‌మొళిలో శాస్త్రాసూత్రపడిన క్రమము లన్నింటికిని దగినట్లు ఈశ్వరుఁడు తన సర్వాత్మభావమును ప్రదర్శింపఁగ దాని ననుసంధించి "పుగళ్ ఒన్ఱుమిల్లాదవన్నై" అను దానిలో వాచికకైంకర్యము సమర్పించిరి.

(౫) దానిచే గలిగిన మైమఱపుచే, "జన్మవృత్తవిద్యాసములలో నేవిధమైన న్యూనతయు లేకున్నను భగవద్గుణగణములలోఁ బ్రవణులై విశ్వసించు గాని వారలు అవదార్థములు" అని అట్టివారల నిందించి "జన్మవృత్తాదులచే నిహీనులైనను భగవద్గుణగణములయందే ప్రవణులై అత్యన్నద్రవీభూతాంతఃకరణులగు మహాత్ములందుఁజేని వారలకు నేను దాసుఁడను" అని భాగవతోత్తములను "సెయ్యమామ్ పొయ్ తుళాయ్" అను నైదవ దశకమున శ్లాఘించిరి.

(౬) "శైయ్యకామరై" అను నాఱవతిరువాయ్ మొళిలో—భగవద్గుణములయందుఁ బ్రీతిలేనివాఁడలు మొదటనే యజ్ఞానాంధకారముచే దిఙ్మూఢులై మార్గమును దప్పి యనర్థపడుచున్నారు. అధఃపతితులగువారల దండించుట తగదని తమ పరమకృపాతిశేకమున "ఓ మనుజులారా! ఆశ్రేయణీయుఁడు, శ్రేయఃపతియగు శ్రీమన్నారాయణుఁడే, వే రెవ్వరును కారు" అని వారలకు హితమును ప్రబోధించిరి.

(౭) "తళ్ళమాకీయ తన్దై" అని అర్చావతారసౌలభ్యమును నుపదేశించినను దానిని పెడచెవినిపెట్టి విషయప్రవణులగు సంసారుల స్వభావము ననుసంధించియు "తేక్కడవియ పెరుమాళ్ కిన్ఱ కుఱళ్ కాణ్బ తెన్నుమొళ్ కణ్ణా" అని సర్వేశ్వరుని శ్రీపాదపద్మముల సందర్శింపలేకయు నార్తులు అతిమాత్రదుఃఖాక్రాన్తులైరి. అదుఃఖమును దీర్చుటకై వీరికిఁ దన శ్రీపాదసేవాస్వరూపులగు శ్రీవైష్ణవుల సాహాత్కరింపఁజేసిరి. ఉపదేశనిరపేక్షముగ, "భగవద్విషయము" అనినచో నత్యన్తప్రావణ్యముగలిగియుండు భాగవతోత్తములగు శ్రీ వైష్ణవులను గండ్లార నేనించి, అహో! ఇట్టి మహానుభావులును గొందఱు గలరే! అని సంభ్రమాశ్చర్యచకితులై "నేను సర్వేశ్వరునకు దాసుఁడనుగాను, ఈ శ్రీవైష్ణవులకే దాసుఁడను; అందును తద్భక్తభక్త చరమావధిభక్తభక్తుఁడను" అని యధ్యవసించి భాగవతశేషత్వము పరమోద్దేశ్యము కాఁగ వారల నాదరించి "వయలుంతుడర్కొళి" అను నేడవదశకమున వారలతో సంశ్లేషించిరి.

(౮) "ముడియానే" అను నెనిమిదవ దశకమున—క్రింద ప్రవృత్తమైన భాగవతసంశ్లేషము "బోధయన్తఃపరస్పరం" అను క్రమములో నిలువక భగవద్గుణగణములకు స్మారకమై క్రింద గలిగిన విరహతాపమునకును నుద్బోధకమయ్యెను. దానిచే నభినివేశ మత్యుత్కటమై, సకలేన్ద్రియములతోఁగూడ శ్రీమును సకలేన్ద్రియజన్యరసాస్వాదము ననుభవింపవలయునని యాశపడి, తొమ్మిదవకాలమున బహుసంతతికుఁడగువాఁడెట్లు తన యాఁకలికిని, తన ప్రజల యాఁకలికిని ఓర్వలేక ప్రజల నోటిలోని యాహారమును తననోటిలో వైచికొనియు, తన నోటిలోని యాహారమును వారినోటిలో వైచియు, ఏమియునుదోచక "నాయాఁకలికై యేమి చేయుదును? నాప్రజల యాఁకలికై యేమి చేయుదును?"

అని యత్యాసన్నవిషణ్ణుఁడై, యమయాతన ననుభవించునో, అట్లే తామును తమ కరణగ్రామములో శ్రమపడుచు నుచ్చ్వాస్వరమున నార్తనాదము జేసిరి.

(౯) ఇట్లు అత్యసహ్యవ్యసనావిష్టులై సంసారులకై తామార్తనాదము జేసి, ఇందులకుసహాయభూతు లెవ్వరేనిఁ గలరా? అని సంసారులను గటాక్షించిరి. వారలు పరమపురుషార్థమునకు సహాయభూతులుగానట్లే ఈవ్యసనానుభవము నకును సహాయభూతులుగాక శబ్దాదివిషయప్రవణులై వానినే యభివృద్ధి నొందించుచు "పారిలోక్యపథ్యమై పరైశ్చపథం బొయిగళ్ పేళవే" అనునట్లు పరమ కల్యాణగుణాకరుఁడై, సకలపురుషార్థప్రదుఁడై, ఉల్లోక కమనీయ దివ్యమంగళ విగ్రహవిశిష్టుఁడై, అభివర్ణనీయుఁడై విరాజిల్లుచుండు సర్వేశ్వరుని విడిచి, గుణ హీనుఁడును, కురూపియును, అజ్ఞుడును, అశక్తుఁడునగు క్షుద్రుని గుణపూర్ణుని గను, దివ్యసుందర విగ్రహ విశిష్టునిగను, సర్వజ్ఞునిగను, సర్వశక్తియుక్తునిగను నభివర్ణించుచు, అదియే పరమప్రయోజనమని తిరుగుచుండిరి. అంత వారల యనర్థమును జూచి, ఖడ్గాహతుని యవస్థ జూడ వృశ్చికదంశవ్యథ పోవునట్లు, తమ వ్యసనమును మఱచి వారల యనర్థమును నివారించుటకై హితోపదేశము జేయగ వారలు నత్యల్పవిద్యాలాభజన్య దురహంకార వివశులై దానిని సరకుఁజేయక యథాపూర్వముగనే యుండగ వారలను సవాసనముగఁ బరి త్యజించి "వాయ్‌కొండు మానిడంపాడవన్ద కవియేనల్లేర్" ఇత్యాదిగఁ దమకుఁ గలిగిన వైలక్షణ్యమును "శొన్నాల్ విరోధం" అను తొమ్మిదవ తిరు వాయ్‌మొళిలో విశదీకరించిరి.

(౧౦) కడపట—"సర్వేశ్వరుఁడు ప్రసాదించిన కరణగ్రామముచే వానినే స్తుతించుచున్న నాకు "నానోర్ కుత్తై విలనే" అనునట్లు ఒక కొఱతయును లేదు" అని "శొన్నం పలపల" అను దశమదశకమున నానతిచ్చిరి.

చతుర్థశతకము (4-వ పత్తు)

(౧) "ఒరునాయకమ్" అను మొదటి తిరువాయ్‌మొళిలో— అళ్వార్లు సంసారులను జూచి "మీరితరుల స్తోత్రముజేయుట కొన్నిప్రయో జనముల నుద్దేశించియే గదా! ఐశ్వర్యకై వల్యాదులు అల్పాస్థిరములు; భగవ దనుభవము అనన్తస్థిరము. కనుక నల్పప్రయోజనముల కాపడక, పరమపదా వాప్తిఁ బ్రయత్నింపుఁడు" అని పరోపదేశమునఁ బ్రవృత్తులై రి.

(౨) ఇంతవఱకును క్రింది మూడు తిరువాయ్‌మొళ్ఱులయందును ఆళ్వార్లు పరోపదేశముచేసినది వారల కుపకరింపకపోయినను, వీరికి భగవద్విషయ ముస నత్యధికమగు నభిరుచి కలుగుటకు హేతువయ్యెను. దానిచే విరహ వేదనము ప్రజ్వలింపగ తమ స్వరూపస్వభావములను విడనాడి పిరాట్టిదశ (నాయికా వస్థ) ను బొంది విరహబాధను సహింపజాలక మోహమూర్ఛితులై రి. ఆ మెదశను జూచుచున్న ఆమెతిరుత్తాయార్లు (జనని) "దేశకాలదశావిప్రకృష్టములగు నతని క్రమముల నేతద్దేశకాలదశావిశిష్టము లొనరించి, ఇప్పుడె యనుభవించి తీరవలయు నని పట్టుబట్టియున్నది. అహో! ఇది యెట్లు సాధ్యమగును?" అని వ్యసనపడెను. ఇట్టి యాళ్వార్లదశావిశేషము "పాలనాయేళ్ఱులకు" అను రెండవ దశకమున నభివర్ణింపఁబడినది.

(3) "కోవై వాయాళ్" అను తృతీయదశకమున సర్వదేశసర్వకాల సర్వావస్థలయందును నతనికిఁ గలిగిన సౌందర్యాదివిశేషములన్నిటిని తత్‌క్షణమే యనుభవింపవలయునని అత్యన్తోత్కణ్ఠాతరంగితస్వాంతులై, కాలక్షేపానర్హ విరహ వేదనమ్ను లై ఆళ్వార్లు వ్యవేనపడుచునుండి "పాపఙ్గోపమాత జన ప్రచురమగు నీ కలికాలమున నిట్టి భక్తాగ్రేసరులు లభించుటయా!" అని అత్యన్తహృష్టుఁడై సర్వేశ్వరుఁడు వీరి త్రివిధకరణములనే తనకు ననుభవయోగ్యములగు దివ్యహారి చందనము (తిరుచ్చాత్తుఁడి), దివ్యపీతాంబరము (తిరుప్పరివట్టము), దివ్య ప్రసూనమాలికామతల్లిక (తిరుమాలై), దివ్యాభరణజాతము (తిరువాభర ణము) మొదలగు భోగ్యోపకరణములుగఁ జేసికొని, వీరి నత్తనే తన కుజ్జీవనముగ నెంచియుండి, తన ప్రణయిత్వగుణమును ప్రదర్శింపగ, సందర్శించి, అత్యన్త సంహృష్టాన్తరంగులై, ఇట్టి ప్రణయిత్వగుణక్రమము నభీవర్ణింప నాకు శక్యమా? లేక సర్వేశ్వరునకు శక్యమా? మఱి యితరులకు శక్యమా? అని అత్యన్తోత్సుకిత మనస్కులై, ప్రావణ్యము మితిమీఱఁగ, సర్వేశ్వరుని సర్వక్రమములను యథే చ్ఛముగ ననుభవించి వ్యాముగ్ధులై రి.

(౪) ఇట్లీ తిరువాయ్‌మొళ్ఱిలోఁ గలిగిన నిరవధికప్రీతిప్రవాహము, ఆళ్వార్లకు స్వాధీనత తప్పునట్లు ఉల్లోలకల్లోలసముజ్జ్వలమై ప్రవహింపఁగ సర్వే శ్వరుఁడు దానిని పరికించి "ఇది శుభావద్యముగ పర్యవసించునేమో?" అని అతి స్నేహమునఁ బొళింకాకలంకితుఁడై, ఆ యుత్తరంగితానందప్రవాహమును

కొంచెము తగ్గించి వీరికి న్యూధీనత చేకూర్చులకై కొంచెము తిరోహితుఁడై నిలిచెను. అంత సర్వేశ్వరసంశ్లేషము లేకపోవుటచే మఱుల విరహావసన్నులై నాయికావస్థను బొంది "కామా స్వశాం పశ్యతి", "కామాంధానా మవివేకిత్వం" అనునట్లు, భగవత్సదృశపదార్థములను, తత్సమ్బన్ధి సంబంధి పదార్థములను జూచి అతఁడే యని భ్రమించి సంశ్లేషప్రవృత్తులై, అధిష్ఠాన యాథాత్మ్య జ్ఞాన ముచే భ్రమము నివృత్తముకాఁగ, నిరుత్సాహోపహతులై. విరహదుఃఖ సాగరాన్తర్నిమగ్నులై, అనిర్వచనీయక్లేశమును ననుభవించుచుండిరి. ఆ దళా విశేషమును జూచి, తజ్జనని (తిరుత్తాయార్లు) నిర్విణ్ణురాలై "మణ్ణెయిరుందు" అను నాల్గవ తిరువాయ్‌మొఴిలో నీమె (శఠగోపనాయకి) దళావిశేషముల నభి వర్ణించుచున్నది.

(౪) "వీఱ్ఱిరుందేఴులకు" అను నైదవ తిరువాయ్‌మొఴిలో - వీరి భ్రమజన్యములగు దుఃఖావసాదములన్నియును దీరునట్లు సర్వేశ్వరుఁడు తన ఉభయవిభూత్యైశ్వర్యమును ఆళ్వార్లకు సాక్షాత్కరింపఁజేయగ వానికి మంగళా శాసనము జేసిరి.

(౬) అటుపై క్రింద తా మనుభవించినది కేవలము మానసానుభవాత్మ కమై, బాహ్యకరణానుభవయోగ్యము గాకుండుటచే మఱుల మోహమున కాస్పదమై ముగిసెను. ఆళ్వార్లు మోహమూర్ఛితులు కాఁగ, ఈ శ్రీశఠ గోపనాయకిదశను జూచి, బంధువర్గము భయపడి "ఈ యవస్థ దేవతాన్తర (క్షుద్రదేవతా) ప్రయుక్తమై యుండునోపు" అని యోచించి, దేవతాన్తరోపా సకుల రావించి, తత్పరిహారము సాధింపఁ బ్రయత్నించిరి. అంత నీమెస్వభావ ములను బాగుగఁ గ్రహించిన సఖీమణులొక యొకతె జోక్యముఁ గలుగఁజేసికొని "మీ రూహించినది ఈమెవ్యాధికి పరిహారసాధకము గాకపోవుట యటులుండ, మీదుమిక్కిలి వినాశహేతువు. కనుక నా ప్రయత్నమునుండి విరమించి భగవ న్నామ సంకీర్తనాదులఁ జేసియు, భాగవత శ్రీపాదరేణ్వాదులఁ బల్లియు పరి హరింపఁ బ్రయత్నింపుఁడు" అని "తీర్వాళై యామిని" అను నాఱవదశకమునఁ బ్రబోధించెను.

(౭) "శీలమిల్లాచ్చియార్" అను నేడవదశకమున శ్రీ శఠగోప నాయకి "వణ్ దువరావది మన్ను నైయేత్తుమిన్" అనుచోట మృతసంజీవిని

యుగు శ్రీ సుందరద్వారకాధిపతి దివ్యమంగళనామధేయమును వినుటచే బ్రబుద్ధయై (మూర్ఛతేఱి) తమ విశ్లేషమునకు నవధి తెలియనందున, కాలవిలమ్బ మును సహింప నేరక, ఓదాసీన్యస్థితిని విడిచి సర్వేశ్వరుఁడు తత్క్షణమే విచ్చేసి ముఖముఁ జూపింపవలసినట్లును, నముద్రము చేతినెత్తి పిలుచునట్లును, వినినవారంద ఱును ద్రవీభూతులగునట్లును, ఉచ్చైస్స్వరమున దీనాతిదీనముగ విలపించిరి.

(౪) ఈరీతి విలపించుచున్నను "సర్వేశ్వరుఁడు మనకు ముఖము నైనను జూపక యుండునది మనయందలి యుపేక్షవలననే నైయుండును" అని యోచించి "వాని కక్కఱలేని నేనును నా సర్వస్వమును నెందులకై యుండ వలయును?" అని ఆత్మాత్మీయములలో నిస్పృహ జనింపఁ దమ నిస్పృహను అన్యాపదేశముగ నానతిచ్చిరి.

(౫) "వానికి మనయందుఁ గొంచెమైనను యుపేక్ష లేనప్పుఁడు మాకీ శరీరము వద్దు, గిరీరము వద్దు, ప్రాణము వద్దు, గీణము వద్దు." అని వానిపై జుగుప్స యుత్పికము కాఁగ వానిని వదలివేయవలయునని ప్రయత్నించిరి. కాని తాము 'వద్దు' అన్నంతమాత్రమున నవి నశించకుండుటను జూచి, ఒక పురుషార్థ మును బొందుట కెట్లు సర్వేశ్వరుని యనుగ్రహము కావలసియున్నదో, అట్లే శరీ రాదులు నశించుటకును అతని దివ్యసంకల్పము గావలసియుండును గదా! అని నిశ్చయించి, సర్వేశ్వరునితో "నా ఆత్మాత్మీయములు నశించునట్లు కృపఁ జేయుమా" అని "నన్ననాథ్ముఁజువలిప్ప" అను తొమ్మిదవ దశకమున మొఱఁ బెట్టిరి.

(౧౦) కడపట సంసారుల దుఃఖములఁజూచి, తమ దుఃఖమును మఱచి, వారిలను సన్మార్గగాములఁ జేసి వారి వ్యసనములఁ బాపుదమని, అత్యుదారతతోఁ బ్రవర్తించి, వారలు భగవద్విముఖులై యుండ "సర్వస్మాత్పరుఁడై సమస్త కల్యాణగుణాత్మకుఁడగు శ్రీమన్నారాయణుఁడే పరదైవతము, అతఁడే మోక్ష ప్రదుఁడు, అతఁడు సర్వస్వులభుఁడు, అతని నాశ్రయించి కృతార్థులు గండు" అని "ఒన్నుందేవు" అను దశమదశకమునఁ బ్రబోధించిరి.

పంచమశతకము (౫-వ పత్తు)

(౧) రెండుకోట్లము లొకటిగఁ జేరఁగ దానిలోనొకటి స్వర్ణమగునట్లు, సంసా రులలో నొకరైన తాము తమ సంబంధముచే వారలను గూడ ముముక్షువులఁ

జేయఁగల తమ పుణ్యమునకుఁ గారణ మెయ్యదియో? అని యోచించి, వేఱెయ్యది యును నగుపడకపోవుటచే "కేవలము భగవన్నిష్ఠాతుకదివ్యకృపయే యుండులకు మూలము" అని "కైయార్ శెక్కరం" అను ప్రథమదశకమున నిరూపించిరి.

(౨) తరువాత "పొలిగ పొలిగ" అను ద్వితీయదశకమున—"ఒన్ను న్దేవు" అను తిరువాయ్‌మొళిలోఁ దమచే సవిూకరింపఁబడిన (దిద్దుపాటుచేయఁ బడిన) శ్రీవైష్ణవుల శ్రీపాదపద్మములకుఁ బ్రణమిల్లి, ఉపదేశమును పెఱచెవిని బెట్టి కొంచెమైనను మారక సత్సథవిదూరులగువారల నుపేక్షించియు, భగవత్ప్రాప్తికి మంగళాశాసనము జేసిరి.

(3) "మాశిఱు శోది" అను మూడవ దశకమున— "మయలుం శుడరొళిమూర్తి మాయప్పిరాన్ కణ్ణనైన్ని" అని నిత్యమంగళ విగ్రహ సౌందర్యమును, అసంఖ్యాక కల్యాణ గుణగణములను బహువిధములుగ ననుసంధించి, అతని బాహ్య సంశ్లేషాపేక్ష గలిగి, గాఢాలింగనముఁ జేసికొనఁ గోరి, అతఁడు చేజిక్కకపోఁగా నత్యన్తవ్యాకులితాన్తరంగులై నాయికావస్థను బొంది "మడలెడుశైక్ర" అను విరహాంగనలు జేయు ప్రతిక్రియ ననుష్ఠించుట కుపక్రమించిరి.

(౪) మడలూరుటకు ముం దభిమతవిషయమును చిత్తమున ధ్యాయ వలసియున్నది. దాని కవకాశము లేకుండునట్లు దైవయోగముచే నస్తమింపఁగ, మఱియును మధ్యరాత్రముకాఁగ, దోషముల నెంచువారును, హితముపదేశించు వారును గూడ నిద్రించుచున్నందున, ఎవరును సహాయమునకు లేకున్నను ప్రళయాపదయందునయితము సర్వరక్షకుఁడై నిత్యసన్నిధానముఁ జేసియుండు సర్వేశ్వరు ననుసంధించి కొంత ఆశ్వాయతను జేకూర్చుకొని "ఉరైక్కుం తుంబి" అను నాల్గవదశకమును గీర్తించిరి.

(౫) ఈ దశలో బంధువులందఱును "నీ విట్టి విషయమున నతిమాత్రప్రవణై యుండుట నీ కులమునకే యమర్యాదానహాము, నీస్త్రీత్వమునకును దగినదికాదు, వాని పరత్వమునకును ననురూపమైనది కాదు." అని హితమును జెప్పి నేదదీర్ఘటకుఁ బ్రయత్నింపఁగ, "శ్రీనమ్బియొక్క దేహసౌందర్య సౌకుమార్య లావణ్యాదులు, అవయవముల పొందికపొంకములు, నగల చక్కదనము మొదలగునవియన్నియు నుల్లోకమనీయములు. వానినెల్ల ననుభవించువఱకు

మీ హితవచనములు నామనస్సున కెక్కవు. కనుక మీ యుపదేశములన్నియును వ్యర్థములు. నేను మిక్కుటమగు బాధ ననుభవించుచున్నాను" అని "ఎట్లనేయో" అను నైదవ తిరువాయ్‌మొళిలో నానతిచ్చిరి.

(౬) "కడల్ ఞానమ్" అను నాఱవ తిరువాయ్‌మొళిలో ___ క్రింది తిరువాయ్‌మొళిలోఁ బ్రీత్యప్రీతులు రెండును సమముగా నుండినవి. రెండును జేరి ప్రవహించినచోఁ బ్రీతియే యున్నస్తకమై యుండును. కాని భాగ్యహానిచే నప్రీత్యంశమే యుత్కటమై ప్రవహించినది. అందుచే వీరికిఁ గ్రింద ప్రత్యేక సమానాకారముగ నతని దివ్యసౌందర్యాదుల ననుభవించి పొందిన యాప్యాయన విషయముగూడ నివృత్తమై, అలాభజన్యవ్యసనమే యధికమైనది. అంత శఠగోపనాయకీ, నందవ్రజకుమారికలవలెను, శ్రీప్రహ్లాదాళ్వాన్ల వలెను, అతని ననుకరించి యుజ్జీవింపఁ బ్రయత్నించెను.

(౭) ఇఁక "నోక్కినోన్బిలేఁ" అను నేడవదశకమున ___ ఇంతటి దుఃఖవ్యాకులత కలిగినను, అతఁడు ముఖమైనను జూపకుండుటను బరికించి "ఈ విరహము స్వరూపానుబంధి యని తెలిసికొనలేక, యతఁ డుపాయమని యెంచి యుండనోపు" అని నిశ్చయించి తమ యాశించన్యమును విశేదపఱచి శిరీవర మంగళనగరిలో వేంచేసియుండు 'వానమామలై' పెరుమాళ్ళ తిరువడిగళ్ళలో (పరాశ్వరుని దివ్యపాదారవిందములయందు) ననన్యగతికులై ఛిన్నమూలమగు మహావృక్షమువలె పడి శరణుజొచ్చిరి.

(౮) శరణుజొచ్చినను అభిముఖ్యమును జూపింపక, ఔదాసీన్యము వహించియుండుటను బరికించి, సముద్రమున మునిఁగినవార లచ్చట నేదేని యొక తెప్పకొయ్య యవలంబనముగఁ దొఱకఁగా దానిని పట్టుకొని యుజ్జీవించునట్లు, ఆళ్వార్లును నీస్థితిచే 'ఉపాయాశ్రయముచేఁ బ్రయోజనముసిద్ధించు' నని యితరుల నడిపించలఁ గాచియుండు నా భ్రమమును బోఁగొట్టె" నని నిర్ణయించుకొని యాశ్వాసమును బొందిరి. ఆ యాశ్వాసజనిత ధైర్యసాహసములు వారిని "తిరుక్కుఱ్ఱన్ది" అను దివ్యదేశమువఱకును నడిపించినవి. కాని అచ్చటకుఁ జని నంతనే ధైర్యము పడలి మరల నవసాదము మిక్కుటముకాఁగ "ఇంకను నే నెన్ని గడపలఁ గాచి యుండఁగలవాఁడను. ఎన్నిచోట్లని తిరుగుచుండఁగలను." అని తమ యాత్రని "అరావముదు" అను నెనిమిదవదశకమునఁ బ్రకటీకరించిరి.

(౯) " మానేయ్‌నోక్కి " అను తొమ్మిదవ తిరువాయ్‌మొళిలో — ఇచ్చటనుగూడ తమ యభీష్టము నెఱవేరనందున " తిరువల్లవాళ్ " అను దివ్య దేశమునకుఁ బోవలయునని ప్రయత్నించిరి. కాని తమ యభిమతము సిద్ధింపక పోవుట యట్లుండ నచ్చటికి వెళ్ళుటకుఁగూడ శక్యముగాకుండెను. అట్లు తమకుఁ గలిగిన యవసాదమును తమ సఖులలామతోఁ జెప్పినట్లు, క్రమమున నన్యావదేశముగ నానతిచ్చు చున్నారు.

(౧౦) కడపట " పిఱవ్వివాఱుమ్ " అను పదియవదశకమున — " తిరువల్లవాళ్ " అను దివ్యదేశమునకు వెళ్ళుటకు శాలినడక సాగనందున మధ్యేమార్గమునఁ బడియుండి బహుళంగుల మొఱలిడిరి. ఇంతలోవల " వాని గుణానుభవముఁ జేసియైనను ఉజ్జీవించెదము " అని ప్రయత్నించి, అదియును మోక్షము వలె పరమదుర్లభమై కనుపట్టగ నత్యంతశిథిలసంకల్పేంద్రియులై, దానిచే క్రమపడి "సర్వావస్థలయందును నిన్నెడఁబాసియున్న ను భవద్కల్యాణగుణానుభవమును జేయుచు నుజ్జీవించునట్లు నన్ననుగ్రహింపుమా స్వామీ!" అని సర్వేశ్వరుని శ్రీపాదారవిందములలో శరణాగతులైరి.

షష్ఠశతకము (౬-వ పత్తు)

(౧) ఇంతవఱకును భగవదత్యంతప్రీత్యాస్పదములగు దివ్యదేశముల యందు శరణుజొచ్చియు ఫలింపనందున సమాశ్లేషయోగ్యములగు నని విభవావతారముల కాశపడిరి. అయినను అవి కాలాంతరనంవృత్తములగుటచే దుర్లభములు కాఁగ, మఱల " నిత్యసన్నిధ్యభ్యాసాదులచేఁ బూర్ణమగు నర్చావతారమే మనకు శరణ్యము " అని 'తిరువణ్‌వణ్ణూ' రిలో వేంచేసియుండు పెరుమాళ్ళయందు భక్తిని నిలిపిరి. అతఁడెంతనేవటికిని సాహాయ్యకరింపనందున " అచ్చట నార్తులు పలువురుండుటచే వారి సంరక్షణవ్యగ్రుఁడై నన్ను విస్మరించినట్లున్నది. మన యార్తిని దెలిపినచోఁ దప్పక విచ్చేయును." అని నిశ్చయించి, "పైగల్‌పూఞ్జోలైవాయ్" అను ప్రథమదశకమున నచ్చటనుండు విహంగముల చరణములకు వందనముల నర్పించి దౌత్యము (రాయబారము) ను నెఱపిరి.

(౨) " మిన్నిమై మడవార్ " అను ద్వితీయదశకమున — క్రిందిదశకమునఁ దాము బంపిన దూతలు (సందేశహారకవిహంగములు) అతని సన్నిధికిఁ జని, యతనికి నాయికాపరిస్థితిని దెలుపఁగ, ఆ సర్వేశ్వరుఁడును దయార్ద్ర

హృదయుఁడగుటచేఁ బరమార్తుఁడై, గజేంద్రుని సంరక్షించుటకుఁ జనుదెంచిన విధమున సత్వసంభ్రమమున విచ్చేయుచుండెను. అంతవఱకును శాళీఁజాలక, అనహ్యవేదనాపరవశురాలై యులమటించి, ప్రణయరోష మున్మత్తకము కాఁగ, "ఇఁక నతఁడు వచ్చినను సంశ్లేషింపము" అని తన సఖీజనులును శౌమును సంకల్పించుకొని, అతనికిఁదెలియని యొకానొక స్థలమునకుఁ బోయి యుండ వలయునని యోచించి, ఒక పూఁదోటలోని నిసుకతిప్ప (దిబ్బ) పై, తన్మధ్య మున సతిమనోహరమగు మంటపమున వీరలందఱును సమూహాముగఁజేరి, అతఁడు వచ్చినను వానితోఁ జను త్తరప్రత్యుత్తరములు జరుగుట కవకాశము లేనట్లు, నల్లకాకి, చిలుక, బంతి మొదలైన చేతనాచేతనాత్మకములగు లీలోపకరణములఁ గావలిపెట్టి, అనాదరమను పాషాణమయ ప్రాకారమును గట్టికొని అతిజాగరూకులై యుండఁగా; ఇతని జీవనాదృష్ట విశేష పరిపాకమున వీరలు మఱచి పడవై చిపోయిన కందుకము (బంతియు), కటకము(అందెయు)ఇతనికాలికిఁ దగులఁగ, వానినెత్తి "మన యదృష్టము పండినది" అని యుప్పొంగుచు సభామానముగఁ దన యుత్తమాంగమున నుంచుకొని, నాయకీవిషయమగు తన వ్యామోహము నంతయును వీనియందే కనఁబఱచి, తన సౌందర్య సౌశీల్య సౌభాగ్యములచేతను తన దుస్సహ విరహ యాతనా ప్రకటనాదులచేతను, అనువర్తన, అనునయ, ప్రణిపతనాదులచేతను నాయకియొక్క ప్రణయరోషమును మాన్పి, ఆమెతో సంశ్లేషించెను. ఆ విధమిందు నభివర్ణింపఁబడినది.

(3) ప్రణయరోషముచే "అతనితోఁ జేరఁగూడదు. మనకు మరణమే శరణ్యము" అని నిశ్చయించుకొని మరణింపఁ బ్రయత్నింపుచున్న తమను తన శక్తి విశేషముచే నుజ్జీవింపఁజేసిన యతని వాత్సల్య స్వామిత్వ సౌశీల్యాది కల్యాణ గుణగణముల "నల్‌కురవ్" అను మూడవదశకమున ననుసంధించి సంభ్రమాశ్చర్య ప్రహర్షపులకిత గాత్రు లగుచున్నారు.

(4) ఆ యనుసంధానము ప్రాసంగికమై "మాళరు శోది" మొదలగు దశకములలోఁ గలిగిన వ్యవసనములన్నియును దీఱునట్లు శ్రీ బృందావనవృత్తాన్తము బ్రదర్శింపఁగ సంవర్ధించి, దానిని వృత్తకథవలెఁగాక సమకాలికోదన్తముగ సాక్షాత్కరించికొని "కురవై యూయ్‌చ్చియర్" అను నాల్గవ తిరువాయ్‌మొళిలో ననుభవించిరి.

(౪) ఆ యనుసంధానమే, పానము సేయఁబడు పానీయమే పొర పోయినచో పారవశ్యమును గలుగఁజేయునట్లు, రసాన్తరమునఁబ్రవేశింపఁజేయఁగ, తమస్వరూపమును మఱచి యొక నాయికావస్థను బొంది, తనకుఁ గలిగిన దశావరి పాకమును సఖీజనులచేఁ దల్లికిఁ దెలుపుచున్నవారలై, అన్యాపదేశముచే "తువ ళిల్ మామణి" అను నైదవదశకమున నభివర్ణించిరి.

(౬) ఈమె తనవిరహదశ నానాఁటికిని వృద్ధిఁజెంది వ్యసన మ్మగ్నలము కాఁగ మోహమూర్ఛితురా లాయెను దానినిఁ జూచి సహింపనేరక ఈమె సఖియను మూర్ఛిల్లెను. అట్టి దురవస్థను జూచియు నీమె నుజ్జీవింపఁజేయు నుపాయమును దోఁచించుటచే జీవించియుండు ఈమెజనని, ఈమెవలయా దులు జూడఁజూడ శిథిలములగుటఁ జూచి వానినిఁ బ్రత్యేకప్రత్యేకముగఁజెప్పి పిలుచునట్టి వాక్యసరణితోడ నీమెదశను "మాలుక్కాయ్" అను నాఱవ తిరువాయ్‌మొళ్ళిలో నభివర్ణించిరి.

(౭) మూర్ఛిల్లిన కొమార్తెయొక్క యవసాదమును జూచిన జనని "అది పోయినది, ఇది పోయినది" అని యతని తిరునామములఁ జెప్పుచు నామె యును మోహమూర్ఛితురా లాయెను. అంతఁదిరునామప్రసంగముచేఁ గుమార్తె మేల్కొని లేచి బయలుదేరి 'తిరుకోళూరు' నకుఁ జనుదెంచెను. జననియు వానినచేఁ బ్రబుద్ధురాలై కుమార్తె శయనమును వీక్షింపఁగా నయ్యది శూన్యమై యుండ, "నా గర్భవాసమున జనించినందుననను తనస్వభావము ననుసరించి యును తిరుకోళూరునకుఁ జనుదెంచియుండును" అని నిశ్చయించుకొని, ఈమె "అయ్యో! తనయనుగూడ పోఁగొట్టుకొంటినే" అని యార్తనాదము చేయుచు స్వదశను "ఉణ్ణుంగోఱు" అను నేడవదశకమున నభివర్ణించెను.

(౮) ఈ తిరువాయ్‌మొళ్ళిలో— జనని "ఎచ్చటఁ బ్రవేశించితివి" అని వ్యసనపడుటయే ఫలించి తనచావల్యముచే బయలుదేరిన యామె చివరి వఱకును పోఁజాలక తన నగరోపవనమునఁ బడియుండి వ్యసనపడుచుండెను. అప్పటికిని అతనిరాకను గుఱించిన సమాచార మెయ్యదియును తెలియనందున అచ్చట నగుపడిన పక్షులను, ఏకదేశవాసిత్వముచే గలిగిన సంబంధమును బుర స్కరించుకొని వాని మైకరన్యమును శ్లాఘించుచు, "పొన్నులగు" అను నెనిమి దవదశకమున వానిని సందేశహారుల (దూతల) నుఁగఁ బంపిరి.

(౯) వీరు "ఎఱుంగొన్నావిలుం కణ్డుం" (నర్వాదికుక్కలకును వెళ్లియైనను చూచి) అనియు, "వానవర్ కోనై కణ్డు" (దేవాదిదేవునిఁ జూచి) అనియును దాత్పర్యమును నెఱుఁగ డని కోరిరి. అవి కదలిపోలేకుండునట్లు తమ యార్త ధ్వనిచేఁ బిలిచిరి. అంతనవి కదలకయున్నందున తమ పరిసరమున కాలినడక నడచిపోవువార లెవ్వరును లేరుగదా! అని యోచించి మన ... నాదముచే "మరంగళుం మిరంగుం" (వృక్షములు సైతము కరుణజూపును) అని యచేతనములుగూడ కరుణార్ద్రములగుచుండఁగ, పరమచేతనునికి చెప్పవలయునా? అని తమ యార్తనాదములచే నతనిని "నీరాయ్ నిలయాయ్" అను తొమ్మిది పదశకమువఁ బిలిపించుకొనఁ జూచిరి.

(౧౦) ఈరీతిగ గొప్పయార్తిచే బరమపదమునకు వినఁబడునట్లు విలపించుచుఁ బిలచుచున్నను, అతఁడు ముఖమునైనను జూపింపకుండెను. అంతట నఖలచేతనోద్ధరణార్థము నకలాభీష్టఫలప్రదుఁడై శ్రీవేంకటాచలమున (తిరుమలలో) వేంచేసియుండు తిరువేంగడముడై యాన్న (శ్రీ శ్రీనివాసుని) తిరువడిగళ్ళలో పెరియపిరాట్టియార్లను (శ్రీ లక్ష్మీదేవిని) పురస్కరించుకొని సాంగోపాంగముగ శరణాగతిఁ జేసిరి. ఈ క్రమమును "ఉలకముండ్ పెరువాయా" అను పదియవదశకమున నత్యాశ్చర్యకరముగ నభివర్ణించిరి.

సప్తమశతకము (7-వ పత్తు)

(౧) క్రింద "ఉన్నడిక్కీళ్ అమర్ న్దు పుగున్దేన్" అని తమయొక్క ఆంకిచన్యమును విశేదపఱచి విజ్ఞాపనముజేసియు నతఁడు తన ముఖమునైనను జూపఁడాయెను. అందుపై "విషయములు నింద్రియములును పరస్పరసంబద్ధములై విరాజిల్లుచుండెడి యీ సంసారమున మనలను బడవై చినప్పుడే, వీనికి మనలను దాసులనుగఁ జేసివై చెను. ఇఁక మనకు వేరుగతి లేదు." అని వినువార లందఱును ద్రవించునట్లు వాపోవుచు "ఉన్నిలావియ" అను ప్రథమదశకమున నార్తనాదముఁ జేసిరి.

(౨) ఇట్లు వాపోయినను వాఁ డాభిముఖ్యమునుఁ జూపనందున, తమ స్వరూపమును వీడి యొక నాయికావస్థను బొంది, మోహావిష్కృతులై రి. అప్పు డిమెతల్లి (తిరుత్తాయార్లు) కల్యాణమంటపమున శ్రీరంగనాథుని దివ్య పాదారవిందములలోఁ దన కుమార్తె నునిచి "ఈమెవిషయమున దేవరవార్లు

ఏమి చేయుఁదలంచి యున్నారు" అని "కర్ణులుం పగలుమ్" అను ద్వితీయ దశకమున విలపించెను.

(3) అంత శతగోపనాయిక మూర్ఛ్చితే "వానిపొందు లభించినగాని జీవించను" అనునట్లుగ నిరహావసాదము మిక్కుటము కాఁగ దక్షిణదేశమందుండు మిగుల రమ్యమైన "తిరుప్పేర్" నగరమునకు వెళ్ళవలయునని బయలుదేరఁగ, ఈమెతల్లియు పతిజనులును దీనిని జూచి ఈమెను బరిష్వంచి నిలచి "నీ కింత యతి మాత్రప్రావణ్యము తగదు" అని మందలించిరి. "మీరు చెప్పి ప్రయోజన మెయ్యదియును లేదు. నామన స్సప్పుడే యచ్చటికి వెళ్లి చేరిపోయినది. కనక లాభములేదు. నేనై వెళ్లుటకుముందు మీరిలే తీసికొనిపోయి అచ్చట జేర్చుటకు సిద్ధపడుఁడు." అని పతిజములగు లజ్జాపంకోచాదులను వీడి ధైర్యముతో నతిస్పష్టముగ వారలతోఁ జెప్పివై చెను. ఈప్రకారమే "వెళ్లెచ్చరిశెఱ్ఱు" అను తృతీయ దశకమున నభివర్ణింపఁబడినది.

(4) ఈ తిరునాయ్‌మొళ్ళలో "పేరెళిల్‌శూళ్ కడల్ నిలత్తై పిరాన్" అని శ్రీరామావతారమందలి విజయము ప్రస్తుతము కాఁగ, ఇదియే సమయమని, తత్ప్రసంగమున నెల్ల యవతారములయందలి తనవిజయపరంపరలను బహుముఖముగ సర్వేశ్వరుఁడు వీరికి సాక్షాత్కరింపఁజేయగ నందర్శించి "ఆళి మొళ్ళచ్చిఱ్ఱుమ్" అను నాల్గవ తిరునాయ్‌మొళ్ళలో ననుభవించి సంతుష్టులైరి.

(5) "అవతారములు స్వాశ్రితభక్తసంతరణోపయికములు. ఇట్లుండునవి కొంచమైనను ప్రయోజనపడనట్లుగ సంసారులు బాహ్యవిషయములలో నత్యంత ప్రవణు లగుచున్నారు. ఆహా! ఇది యేమి దౌర్భాగ్యము?" అని "కణ్ణార్ ఇరామపిరానై" అనునై దవదశకమున నాశ్చర్యచకితులైరి.

(6) "సంసారులు భగవద్విషయమునం దపేక్ష లేమించేసి నశించుచున్నారు; అపేక్షగలిగిన మనము నశింపము. కాన మన మతని యవతారములను దివ్యమంగళవిగ్రహ సౌందర్యమును కేర్చి యనుభవింతము" అని కుతూహలపడిరి. కాని అవి దేశకాలవిప్రకృష్టము లగుటచే దగ్గఱకుఁ జని యనుభవించుటకు దుర్లభములగుటవలన మిక్కిలి విమన్నులై, సర్వేశ్వరునకు పరమపదమునందును నివాసము మిక్కిలి శ్రమావహమగునట్లు దీనాలదీనముగ మొఱ పెట్టుకొనిరి. అట్టి మొఱ నాలకించి యాదాసీన్యమును విడచి యతఁడు సర్వోత్తమమై

దీనిచే దాము పడినక్లేశము తీరినది. అయినను శరీరముతోఁగూడ శత్రు భూయిష్ఠమైన నానంసారమున నుండుటకు జుగుప్సపడి అతని యైశ్వర్యమునకు భంగము వాటిల్లునేమోయని భయపడిరి. అంత సర్వేశ్వరుఁడు " మీరు మాకై భయపడవలదు " అని తన సర్వశక్తినమన్వితత్వమును బ్రదర్శించి, తమ్ము సమాధానపఱిచిన క్రమమును "అజ్ఞు మిజ్ఞమ్" అను తృతీయదశకమున నభివర్ణించిరి.

(ర) ఇచ్చట సమాహితులై యున్న వారు " సముద్రమును మథించినది దేవతలోనిలో బన్మించిగదా ! ఇచ్చట న్లుగాదే " అని మరల వ్యాకులితాన్తఃకరణులు కాఁగ, తన శౌర్యవీర్యాదిగుణగణములఁజూపి, అట్టుపై " తిరుచ్చెన్తూర్ " రిలో 'తిరుచ్చిర్ పల్లి' అనెడి నదీతీరమున మాకు రక్షకులుగానుండు వారలు మూడువేలమంది బ్రాహ్మణశ్రేష్ఠులున్నారు. కనుక భయమునకు నాస్కారమే లేదు, అని వారి సందఱిని సేవింపఁజేయఁగ, వారినందఱిని సేవించి సంతుష్టులైన క్రమము "వార్ కడావరుని" అను చతుర్థదశకమున ననుగ్రహించిరి.

(ఱ) " మాయకూత్తా " అను పంచమదశకమున వానికి రక్షణ యున్నదని భయముతీఱి, యథేష్టముగ దేహసౌందర్యము ననుభవించిరి. ఆ యనుభవప్రకర్షముచే బాహ్యానంశ్లేషాపేక్ష కలిగి అది లభ్యము కానందున దావానలదందహ్యమానులవలె సంతప్తులై, మే మీ క్లేశముతోఁగూడ నశించి పోవలసినదేకదా యని దుఃఖనిర్భరులైరి.

(ఱ) అంతశేశ్వరుఁడు "వీరివ్యసనమును దీర్పలేకున్నామే" అని పతిత హృదయుఁడై వీరిముందఱి పచ్చటను సిగ్గుపడి " ఇఁక మనము ముఖము జూపి నచో ప్రేమప్రవాహమగ్నలమై దేహమును త్యజింతురు. కనుక ప్రేమప్రకర్షమును కొంచెము తగ్గించి కొంచెముకొంచెముగ నానందము ననుభవింపఁజేయుచు మనమును అనందింతము" అని "తిరుక్కట్టిత్తానము" న వేంచేసియుండి వీరియం దధిక వ్యామోహముగలవాఁడై యుండెను. అభ్యర్థిర్లు దీనినంతయు ననుసంధించి, అత్యంతస్నిగ్ధులై, మృదుమధురముగ " ఎల్లియుం కాలై యుం " అను నాఱవ దశకము నానతిచ్చిరి.

(ఱ) ఇఁక "ఇరుత్తువియన్దెన్న" అను నేడవతిరువాయ్మొఴిలో— " మాయకూత్తప్ " అనుదానిలో తమకు గలిగిన విరహక్లేశము వీఱిన్లు

సంశ్లేషింపఁగ, దానిని వీరికి నుపకరించుటమాత్రమేగాక తనకు వరమప్రయోజన ముగ నెంచియుండుటను అనుసంధించి విస్మితుఁడై "అహో! ఇదియేమి అశ్రిత పారతంత్ర్యము! ఇదిఎట్టి సౌలభ్యము!" అని వాని భక్తపరాధీనత ననుసంధించి అత్యంతసంహృష్టాంతరంగుఁ డైరి.

(౮) ఈరీతిగ వీరి విరహతాపము తీరునట్లు సంశ్లేషించి తన విరహ తాప ముపశమింపఁగఁ బ్రీతుఁడై యున్న సర్వేశ్వరుఁడు, "వీరు తమ అయోగ్యత ననుసంధించి మెల్లగ జారిపోవుటకు యోచనఁజేయుదురు. కాఁబట్టి వీరిభ్రమను నిశ్శేషముగఁ బోఁగొట్టవలయును" అని తలంచి "ఓభక్తాగ్రేసరా! రండు. మీ దివ్యమంగళవిగ్రహసౌందర్య ముండువిధమును సేవింపుఁడు. మమ్ము బాగుగ సేవించితిరేని మీ తిరుమేనిలో మిమ్ము గూడ చూడఁగలుగుదురు" అని వారినిఁబిలచి తనకు హారకేయూరనూపురాదులకంటెను నత్యన్తభోగ్యమగు నాత్మవస్తువుయొక్క స్వరూపమును సాక్షాత్కరింపఁజేయఁగ, దానిని "కణ్ణళ్ శివన్దు" అను నష్టమదశకమున ననుభవించిరి.

(౯) ఇట్లు అత్మస్వరూపము ననుభవించిన ప్రీతిప్రకర్షముచేఁ దమ స్వరూ పమును విడిచి నాయికావస్థను బొంది 'తిరుప్పులియూ' రిలో సర్వేశ్వరునితో యాదృచ్ఛికసంశ్లేషమును బొంది వానిచే నపహృతచిత్తులై యుండు క్రమమును ప్రాణసఖి యొక తె చూచి ఈమె శరీరవర్ణవిపరివర్తనముచేతను, సంభాషణ క్రమ వైలక్షణ్యముచేతను 'తిరుప్పులియూర్ నాయనార్ల' తోఁగూడ నీమెకు సంశ్లే షము ప్రవృత్తమైన దని తెలిసికొనెను. ఈవిషయము లేమియును దెలియని మాతాపితృలకు ఈమెకు పతిసంయోగసులభము వయఃపరిపాకము సంప్రాప్తమగునటను పరికించి వివాహమును జేయ సమకట్టి స్వయంవరతూర్యముల నగరమున మ్రోగింపఁజేసిరి. దానిని విని యా ప్రాణసఖి "మీరు స్వయంవరమును చాటిన దీమె చెవికి సోకినచో నీమె బ్రతుకదు. తిరుప్పులియూర్ నాయనార్ల యండే యీమె అత్యన్తప్రవణయైయున్నది. కాన వారితోఁజేర్చుఁడు" అని ప్రబోధించెను. ఇట్లు అన్యాపదేశముగ తమదశను "కరుమాణిక్కమ్మలై" అను తొమ్మిదవదశకమున నభివర్ణించిరి.

(౧౦) క్రింది రెండుదశకములయందును ఆత్మయొక్క అనన్యార్హ శేషత్వస్వరూపము ప్రతిపాదింపఁబడినది గదా! ఆ యనన్యార్హశేషత్వమునకు

పరాశాస్త్ర తదీయ శేషత్వ మగుటచే " త్వదీయ శేషత్వమే శాలతత్వ ముండువలె కును నాకును నానంబంధినంబంధులకును లభ్యమెయుండునటుల కృపజేయుము" అని " నెడుమాఅ్కడిమై " అను వదియవదశకమునఁ బ్రార్థించిరి.

నవమశతకము (9-వ పత్తు)

(౧) " కొండ్రవెర్ " అను ప్రథమదశకమున—" భాగవత శేషత్వమే పురుషార్థము " అను పరమార్థమును దెలియఁబరచిన సర్వేశ్వరుఁడే నిరుపాధిక బన్ధువు, అతఁడే ప్రాప్యము ప్రాపకమును. " అను విషయమును చేతనుల కువదేశించి "సోపాధిక బంధువుల నందటిని విడిచిపెట్టి నిరుపాధిక బంధువను సర్వేశ్వరునే భజింపుఁడు " అని వారలఁ బ్రార్థించిరి.

(౨) ఇట్టి పరమబంధువు పవ్వళించియుండు 'తిరుప్పుళింగుడి'లో నమస్తానుభవములకు నాశపడి యతిత్వరితగతిని సర్వేశ్వరునిన్ని ధిఁ జనిరి. అచ్చట భగవంతుఁడు, కుశలప్రశ్నఁ జేయుట, సుభగశీతలముగఁ గటాక్షించుట, సంభాషించుట మొదలగు సంభావనాక్రమములచే వీరిని గారవింపక ఉదాసీనుఁడై యుండగా వీరు చాల నిర్విణ్ణులై, సర్వేశ్వరుని స్థితిని జూచి తమస్థితిని నుఱచి " ఒడలు తెలియక నాకీరీతిగ నిద్రించుచున్నాఁడే ! ఇతని కేమి యవద్యము వాటిల్లునోగదా!" అని భయపడి, " నాయా ర్ని తనయా ర్నిగూడ తీర్పక యుదాసీనముగ నున్నాఁడు " అని " పన్నెనార్ " అను ద్వితీయ దశకమున నిరుత్సాహపడుచున్నారు.

(3) ఇంతలోపల సీశ్వరుఁడు " మీరు నావద్ద యాచింపవలయు నా ? మా శరీరమునందలి వ్యథను మీరు గమనింపలేదా ? నేను నారాయణుఁడను గదా! మీ సర్వాపేక్షితములను పూ ర్తిజేసెదను. మీరు నిరుత్సాహపడవద్దు" అని సమాధానపఱిచగా ననూహితచిత్తులై, "ఓరాయిరం" అను తృతీయదశకమున నతని సౌశీల్యగుణమున నత్య న్తప్రవణులై, అతని శీలగుణప్రాచుర్యము నభివర్ణించుచున్నారు.

(౪) ఈశ్వరస్వాతన్త్ర్యమునకు మూలము ఈశ్వరుఁడే; శీలాదిగుణములకు మూలము శ్రీదేవియే యైయున్నది. కనుకనే మనయాచార్యులందఱును సర్వేశ్వరనిరూపకధర్మములలో 'శ్రీయఃపతిత్వ' మును ప్రధానముగ గ్రహించు

చున్నాడు. అందుచే నాళ్వార్లు సర్వేశ్వరుని శీలగుణమును శ్రియఃపతిత్వమును గూడ ననుసంధించిరి. అవశ్యలభ్యనీయగుణాధికుఁడగుటచే నతనిని తత్ క్షణమే పొందవలయునని యాశపడిరి. అట్లు లభింపనందున తాము తమ కిరణములతో గూడ విరహక్లేశము ననుభవించిరి. దీనిని పరికించి సర్వేశ్వరుఁడు వెంటనే సాక్షాత్కరించెను. ఇట్టి తమ దశావిశేషమును, తన్నిదానమగు విరహవ్యథను గుర్తెఱిఁగి వెంటనే వచ్చి తన్ను సర్వేశ్వరుఁడు రక్షించిన విధము ననుసంధించి మిగుల సంతోషపులకితగాత్రులై "నేను కృతకృత్యుఁడ నైతిని. దాస్యముజేయ భాగ్యము గలిగినది, తరించితిని; ఇతరులనుగూడ శ్రీవైష్ణవుల నొనరించి తరింపఁ జేసితిని. ఆహా! ఇట్టి యభ్యుదయము నెవరైన పొందగలరా! అని తమకుఁ గలిగిన లాభమును "మైయ్యార్ కరుం కణ్ణి" అను నాల్గవదశకమున నభివర్ణించు చున్నాడు.

(౩) ఈతిరువాయ్‌మొళిలో "దేవతలకందఁటికిని యధిపతియగు 'కణ్ణపిరా' న్లను గనుగొంటిని గదా!" అని హార్ద్రప్రకర్షనై శైథిల్యము కలుగఁగనే బాహ్య సంశ్లేషమున నపేక్ష కలిగినది. "వీరి కింకను విరహతాపమును గలుగఁజేసి సేవ సాదించెదము" అని ఈశ్వరుఁడుదాసీనుఁడై యుండఁగ, ఆళ్వార్లును అత్యన్త శిథిలులై "లౌకికపదార్థముల ననుసంధించుచు మనస్సును అన్యవరముగ జేసికొని యుజ్జీవింతము" అని యితరపదార్థములయందు దృష్టిని నిలుపఁగ, అని యాళా పాశపేతువు లగుటయేగాక ప్రకృతార్థస్మారకములై వీడింప నారంభించెను. వానిచే క్లేశపడుచుండుటచే నాయికావస్థను బొంది యనన్యార్హశేషత్వమును "ఇన్నుయిర్ చ్చేవల్" అను పంచమదశకమున నాసతిచ్చిరి.

(౬) ఈదశకమున "ఏళ్ఞన్ణి నాముం నం వాణ నాడనో డెన్ఱోమ్" అని తన జీవనమున నాశను వదలుకొని మాటలాడిరి. ఈ యవస్థలో వీ రధికరించిన కైంకర్యమును సమర్థముగఁ బూర్తిజేసికొనుటకుఁ దగిన వీరి జీవనాదృష్టము చేతనో, లేక వీరి దీనాలాపములను విని ద్రవీభూతాన్తఃకరణుఁడగు నీశ్వరుని భాగ్యముచేతనో, లేక వీరియవేదేశములను విని భగవద్విషయము దభిరుచి గలిగి యుండు చేతనులయొక్క భాగ్యవిశేషముచేతనో, "ఇఱుత్తుం వియష్టు" అను దశకమునం దనుభవించిన సంశ్లేషము స్మృతివిషయమై వాని శీలగుణానుసంధానముచే "ఉరుకు మాల్" అను నాఱవ దశకమున నత్యన్తశిథిలులైరి.

(౭) "ఎట్లానలగ ఱక్కఁగీవా" అను నేడవ దశకమున - అప్రతిగర్భ గుణానుసంధానమునందలి యప్రత్యంశము భాగ్యహానిచే మిక్కుటముకాఁగ, "సర్వేశ్వరుని బొందినచో జీవించుట, లేకున్న లేకుండుట." అను తమ దళా విశేషమును అన్యాపదేశముచే నానతిచ్చుచున్నారు.

యాదృచ్ఛికసంభోగము ననుభవించి వియుక్తమైన ఓకనాయిక నాయకుని దేహసౌందర్యసౌకుమార్యాదులయం దత్యన్తప్రవణయై, తన విరహా నలోపశమనార్థము ఉద్యానవనమునకుఁజని, అచ్చటనుండు పక్షులను 'తిరుమూ ళిక్కళ' మను నుప్రసిద్ధదివ్యక్షేత్రమున తన భక్తుల విడువఁజాలని పరమ కృపామూర్తి వచ్చి నిలచియున్నాఁడు. మీ రచ్చటకుఁ జని "మి మ్మెడబాసిన వారలు జీవింపఁగలరా? అని ప్రశ్నించి, అతనికి నాస్థితిని దెలిపి రావలయును" అని సవినయముగఁ బ్రార్థించుచున్నట్లు వర్ణించుచున్నారు.

(౮) ఇట్లు తమయార్తిని దెలియఁబఱచినను వెంటనే రానందున అవన న్నులైన ఆళ్వార్లు దూతప్రేషణ గుణానుసంధానాదులచేఁ గలిగిన మనఃప్రసాదముచే "అతఁడు విచ్చేసి మనలను గటాక్షించి, తాము సుఖముగ వేంచేసి యుండు 'తిరునావాయ్' క్షేత్రమునకుఁ దీసికొనిపోవుట నిశ్చితమే" అని అధ్యవసించియున్నను, అంతవఱకును విలమ్బమునకు సహింపనేరక విలపించి "అతఁడు వేంచేసియుండు దివ్యదేశమునకు తామే వెళ్లవలయు"నని "అఱుక్కుం వినైయాయిన" అను నెనిమిదవదశకమున స్థిరీకరించుకొనిరి.

(౯) "మల్లికైకమఝ్ తెన్నల్" అను తొమ్మిదవ దశకమున 'తిరునావాయ్' క్షేత్రమునఁ బ్రవేశించి యనుభవించుచున్నట్లు మనోరథించిన ఆళ్వార్లు, పాతకవర్గములకు భయపడి, క్రీనండుగోకులమునందలివారలు శ్రీకృష్ణు నెడబాసి యొక సంధ్యలో ననుభవించిన క్లేశమునుపీరొక్కరే యనుభవించి మొఱబెట్టిరి.

(౧౦) ఇట్లు దుఃఖసాగర నిమగ్నులగు నాళ్వార్లన్నుఁజూచి సర్వేశ్వరుఁడు "మీరలో యిట్లు మనోరథించుచున్నారు, మిమ్ము పొందవలయునని కుతూహల పడుచు, అది లభ్యముకానందున క్లేశపడుచున్నది మేముగదా! మీరొక్కొఱత యను గలదా? మేము పరమపదమును వదలి 'తిరుక్కణ్ణపుర' మున నిత్యవన్నిధిఁ జేయుచున్నది యది తమకై గదా! శరీరావసానమున మీ యపేక్షితమును బూర్తి

జేయఁగలవారము.” అని సమాధానపఱచఁగ, హృష్టులై, నంసారులను జూచి “మీరలు ప్రవ త్తిని జేయుడు. దానికిఁ దగిన యధ్యవసాయములేనివారలు ఉ ఁ నిష్ఠను మాత్రమునై ననను జేయుఁడు,” అని “మాలై నణి” అను దశమదశకమున నుపదేశించిరి. క్రింది తిరువాయ్‌మొళిలో “నాళేలజీయే నెనక్కుళ్ళన ” అనిరి. “ మరణమానాల్ ” అను దానియందు నా దివసమును నిర్దేశించిరి. ఈశ్వరుఁడు ‘చేసెదము’ అని తలనాడించినచో, దానిని తాము పొందినట్లే భావించి పై రీతిని నడచుచున్నారు. “ కాఁబట్టి అవిద్యాకర్మవాసనారుచిప్రముఖులగు విరోధు లను బోఁగొట్టుచు నన్మార్గమున నడపించువాఁడు కాలమేఘస్వరూపుఁడగు భగవంతుఁడే” అని అధ్యవసించి, కాలమేఘస్వరూపుని నన్నిధిలో నాత్మనివే దనముజేసి మార్గబంధువుగ నతనినే వరించిరి.

దశమశతకము (10వ-పత్తు)

(౧) “తాళతామరై ” అను ప్రథమదశకమున ‘ఇచ్చటనే తిరువనన్తపురము’ నన్నిహితమై యుండఁగ నంతదూరము మనము పోవలసి యుండునా?” అని అధ్యవసించిరి.

(౨) “ అస్మత్సంబంధులగు ననుకూలజనులతోఁగూడ నొకటిగాఁ జేరి యచ్చటికి వెళ్లుదము రిండు” అని “కెడుమిడరాయ” అను ద్వితీయదశకమున నానతిచ్చిరి.

(3) వీరు కుతూహలపడినట్లు దాస్యము జేయుటకు నవకాశము లభింప నందున తమకుఁ గలిగిన యొక దశావిశేషమును ఒక పిరాట్టిపాశురముగ(నాయికా వాక్యనరణితో) “ వేయ్‌మరు తోళినై ” అను తృతీయదశకమున నభివర్ణించిరి.

యాదృచ్ఛికసంభోగము ననుభవించి బహుకాలవిరహావసన్నయగు ఒకనాయిక అవాసనచే, శ్రీకృష్ణుఁడు తనతోఁగూడి యుండునప్పుడుగూడ, ఇది వఱకు నితని నెడబాసిన ప్రభాతసమయము సమీపింప, అసమయపు సుభగశీతల మందమారుతములుగూడ వీచుచున్నందున, ‘ఇట్టిసమయమున నతఁడు వెళ్లుట తప్ప’ దని యతని విరహామును నిశ్చయించుకొని “నీవు పశువుల మేపుటకు పోకుండనుండవలయును. ప్రమాదభూయిష్ఠమైన గహనారణ్యసీమలకు నీవు పోయినచో, నీకచ్చట అసురరాక్షసాదులచే నే యవద్యము వాటిల్లునో? అని

భయపడుచున్నాను." అనుచు శ్రీమహదుమంత, వాడును దీని ననుసంధించి "నేను నిన్ను విడచి పోనేపోను" అని సుస్పష్టముగ ప్రతిజ్ఞ చేసి తన గమనాభావమును ఈమె తెలిసికొనునట్లు శ్లేషగా మనస్సున నాహ్వానమొందియుజ్జీవించెను. ఇట్లు అన్యాపదేశముగ దమదశ నభివర్ణించిరి.

(౪) ఇట్లు అంతరంగమున నాహ్వానమొందిన వీరు "శాశ్వతవైకుంఠమునకు" అను నాల్గవ దశకమున - మోక్షమునకు హేతుభూతమైన భక్తియోగము స్వసాధ్యఫలమున కనురూపమైయుండుటను వ్యక్తీకరించి, తాము తమయొక్క పురుషార్థమునకు నుపాయముగ మొదటి తిరువాయ్‌మొళిలో నానతిచ్చిన ప్రపత్తితో నుపసంహరించుచున్నారు.

(౫) "కణ్ణక్కుళిలిన్నై" అను పంచమదశకమున - ఈశ్వరుడు తమ్ము తీసికొని పోవుటకై త్వరపడుచున్నదానిని జూచి "మనకిక వెళ్ళుట తప్పదు" అని నిశ్చయించి, "ఇక సంసారులకు భక్తిమంతుల యనుభవప్రకారముల నుపదేశించెదము" అని తా మారంభించిన పరోపదేశమును నిర్వహించిరి.

(౬) ఇట్లుపదేశించి విరమించిన తరువాత తనకై వీరి విరహతాప మధివృద్ధియగుటను జూచి, వీరి కంటెముందే తా నభీతప్రుడై, వీరిని దీసికొని వెళ్ళుట యందలి త్వర యతిశయింపగ, "వీరిని దీసికొనిపోవునపుడు వీరు నియమించినట్లు చేసినవారలము కావలయు" నని 'తిరువాట్టాఱు' అను దివ్యదేశమున వర్తించుచున్న సర్వేశ్వరుని జూచి, "ఇతనికి శరణ్యము ఔపాధికము, ఆశ్రితపారతంత్ర్యమే స్వరూపము." అను విషయమును "అరుళ్ పెరువార్" అను నాఱవదశకమున నానతిచ్చిరి.

(౭) "శెన్నిప్పొల్ కవిగాళ్" అను సప్తమదశకమున — తమతో గలసి మెలసి తమకుం బరతన్త్రుడై తమ శరీరసంబంధమును వదలఁజాలకయుండు సర్వేశ్వరుని యభినివేశమును జూచి "ఇతని యభినివేశము చూడ నీదేహముతో గూడ మనలను తీసికొనివెళ్ళుటకు సంకల్పించియున్నట్లున్నది. అట్లయినచో మనకీ మిలనదేహము నిత్యమైపోవును. కనుక దీని నిప్పుడే పరిత్యజింపవలయును" అని నిశ్చయించుకొని "ఈ శరీర మతి హేయమైనది. ఇది నశించిపోవునట్లు కృపజేయవలయును. దీనియందు దేవరవారు ప్రీతిఁజూపకూడదు" అని

శరణుజొచ్చిరి. అంత సర్వేశ్వరుడు "మనకు సీనియం దధికామేష యుండినను గూడ,వీరు విడువుమనిన విడువవలసినదేనా?"అని యోచించి వీరినడిగెను. దానిని జూచి వీరు ముగ్ధులై "అహా! ఇది యొకసౌశీల్యముండు విధమా? ఈవిషయమున నెవ్వరును ప్రీతిని జూపరూడదు. ప్రీతిని జూపి నేను పడిన యగచాట్లు చాలును" అని ప్రీతిప్రకర్షముచే నితరులకును నుపదేశించిరి.

(౯) కేశ్వరుడు త మ్మా లోకమునకుఁ దీసికొనిపోవుటకై ఆవేగపడు టను జూచి, ఇందులకుఁ దమవద్దనుండు విశేష మెయ్యదియో? అని పరికించి చూచిరి. తమయం దందులకుఁ దగిన హేతు వెయ్యదియును లేకుండెను. అద్వేషమును గలుగఁజేసి విశేషకటాక్షప్రసరణముచే నిచ్ఛాశక్తినిగూడ ననుగ్రహించినది పరమకారుణికుడగు పరమాత్ముఁడే యైయుండెను. అంత వీరు "ఇట్లుండగా ఇంతకుముందే న న్నిందులకై తీసికొనిపోవుటకు యుంటిరి?" అని సర్వేశ్వరుని ప్రశ్నించిరి. అందుల కాతఁడు నిరుత్తరుఁడై నిలువఁగ "అహా! ఇది యొక నిర్హేతుకనిమయీకరణ ముండు క్రమమే!" అని "తిరుమాలిరుంశోలై మలై" అను నష్టమదశకమున ననుసంధించి సంహృష్టులైరి.

(౯) తఁగవాత "తూర్ధ్వవిత్తుం పణిముకిల్" అను నవమదశకమున నర్చిరాదిగతి యధివర్ణింపఁబడినది. మొదటి తిరువాయ్మొళ్ళి మొదలుగొని క్రింది తిరువాయ్మొళ్ళివఱకును ఆళ్వార్లకు 'పరభక్తి' కలిగినది. ఈ తిరువాయ్ మొళ్ళిలో 'పరజ్ఞానాపన్న' కలిగినది. "ఇక్కడనుండి భూనసానుభవముచే సాహిత్యంఁ చాలదు, సాహిత్యగ పరమపదమునకే వెళ్ళితీరవలయును." అని సుదృఢమగు నధ్యవసాయముతోఁ గుతూహలపడుచున్న వీరిని, వీరికంటెను త్వరార్తుడగు సర్వేశ్వరుడు మూర్ధన్యులైన అతివాహికపురుషులచేయు నత్కార క్రమమును, ప్రవేశింపవలసిన పరమపదవైభవమును, నిత్యసూరులాదరించు ప్రకారములను, శ్రీదేవి (పెరియపిరాట్టి) యు, శ్రీవైకుంఠనాథుఁడు (పెరియపెరు మాళ్లు) ను ఎదురుగ నేతెంచి యాదరించునరణిని, పరమప్రాప్యులగు నిత్య సూరులనదుమ తా మానందనిర్భరులైయుండు పరిస్థితిని, సర్వమును సాహిత్యం రింపజేయఁగ నత్యుత్సాహితులై దాని నన్యాపదేశముగ నభివర్ణించుచున్నారు.

(౧౦) "అన్దమిల్ పేరిన్బ త్తడియోరోడిరున్దమై" అని నిరతిశయానంద నిర్భరులై ఆ సమూహమున నున్న పరిస్థితి, కేవలము జ్ఞానసాహిత్యాకారమాత్రమై

బాహ్యానుభవమునకు యోగ్యముగానందున మిక్కిలి యవనన్నులై, దావానల ముసఁ దగులుకొన్న మృగశాబకమువలె పరమార్తిఁబొంది, అతిదీనాతిదీనముగ నార్తనాదముజేయుచు శరణువేడిరి. అంత పరమదయార్ణవుఁడగు సర్వేశ్వరుఁడు "వీరి నిట్లు క్లేశము ననుభవింపజేసితిమిగదా!" అని వీరికంటెను తాను నిర్విణ్ణుఁడై దేవేరుల (నాయ్చ్చిమార్ల) తోఁగూడ, శ్రీగరుడవాహ (పెరియతిరువడి) నారూఢుఁడై, వీ రపేక్షించినట్లు విచ్చేసి, సేవసాదించి, వీరి ప్రకృతిసంబంధమును ఛేదించి "అన్న వావఱి చూచ్చూర్ద్దాయే" "అవావఱ్ఱి వీడుపెఱ్ఱి" అని వీరు తామే చెప్పఁదగినట్లుగ వీరివిరహతాప ముపశమింపఁజేసి, వీరి కంటె నధికముగు తనతాపముఁగూడ తీరునట్లు సంశ్లేషించెను. ఆ క్రమమును "మునియే నాన్ముగనే" అను దశమదశకమున శ్రీ 'కురుకూర్' నగరమున కలంకారభూతులగు 'శ్రీమచ్ఛఠకోపదివ్యసూరు' లు తమ పరమపదప్రాప్తిక్రమమును నిఖిల చేతనోజ్జీవనార్థము పరమకారుణికులును పరమోదారులునునై యభివర్ణించి, తాము తరించి, సంసారిచేతనుల నందఱిని తరింపఁజేసిరి.

యుష్మం జాపామహే కృష్ణకృష్ణాతత్వ మివోదితమ్।
నవనారశాఖాం యోఽద్రాక్షీత్ ద్రామిడీం బ్రహ్మసంహితామ్॥
శ్రీనగర్యాం మహావుర్యాం తామ్రపర్ణ్యుత్తరే తటే।
శ్రీధన్విశీమూలధామ్ని శఠకోపాయ మంగళమ్॥

ఆళ్వార్, ఎమ్బెరుమానార్, జీయర్, తిరువడిగళే శరణమ్.

శ్రీసూక్తి సుధా సారసంగ్రహము

సమాప్తము.

శ్రీ:

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్

శ్రీమతే రామానుజాయ నమః

తి రు వా య్ మొ ళి

వకుళాభరణం వన్దే జగదాభరణం మునిమ్ ।
యశ్శ్రీతేరు త్తరం భాగం చక్రే ద్రావిడభాషయా॥

ఈ దివ్యప్రబన్ధము భూలోకమం దవతరించిన కారణము:—

మునుపొకకాలమందు కైలాసగిరిలో పార్వతికి వివాహము తటస్థించినది. అప్పుడావివాహమును జూచుటకై సమస్త దేవతలును ఋషులు నచ్చట వచ్చిరి. ఆసమయమందు దక్షిణదేశము పైకెత్తుకొని ఉత్తరదేశము క్రింద వంగిపోయినది. దానిని జూచి రుద్రుండు దీనికిఁగారణమేమని విశ్వకర్మను బిలిచి యడుగగా విశ్వకర్మ లేచి బద్ధాంజలి పుటుఁడై "ఓస్వామీ! అంగుష్ఠప్రమాణమైన యీయగస్త్యమహాముని యిచ్చట వచ్చియున్నారుగాన ఈభాగమునంగిపోయినది; వీరుదక్షిణదేశమునకు వెళ్ళినయెడల భూమిసమానమగును" అని పరిహాసముగాఁ జెప్పెను. దానికగస్త్యులవారు మిగుల కోపగించి "ఓరి! నన్ను నిష్కారణముగా పరిహసించితివిగాన నీవంశమందు బుట్టినవారు కర్మభ్రష్టులై యధములై స్వర్గమును దొంగిలించి జీవించువారై యగుదురుగాక" యనిశపించిరి. ఈమాటను విశ్వకర్మ విని "మీ మాహాత్మ్యమును జెప్పిన నన్ను నిష్కారణముగా శపించిరిగాన మీభాష నీచభాషయైపోవుగాక" యని శపించెను. దానికగస్త్యులు కోపించి "లోకములనివ్వుడే భస్మముగాఁజేసెద" నని హుంకారముజేయగా నప్పుడు బ్రహ్మాదిదేవతలందఱు భయపడి వారివద్దవచ్చి యెంత వరమిచ్చినప్పటికిన్ని వారువినకపోయిరి. అసమయమందచ్చట శ్రీయఃపతియైన సర్వేశ్వరుండు వేంచేయగా వానినిజూచి యగస్త్యులవారు లేచి సాష్టాంగప్రణామముజేసి బద్ధాంజలిపుటులై నిలుచుచుండగా, వారినిజూచి సర్వేశ్వరుండు "శ్రీవైకుణ్ఠవాసులైన నిత్యసూరులిహలోకమం దవతరించి వేదాన్తప్రతిపాదకములైన దివ్యప్రబంధములను ద్రావిడభాష యందురచియించి యీభాషను శిష్టులుపరిగ్రహించి సర్వభాషలలోను శ్రేష్ఠమగునట్లుచేసెద" ననియనుగ్రహించి యంతర్ధానమాయెను. దానిని విని యగస్త్యులు ప్రసన్నచిత్తులై దక్షిణదిక్కుకు వచ్చిచేరిరి. తరువాత విష్వక్సేనులు సర్వేశ్వరుని నియమనముచే నమ్మాళ్వార్లై యవతరించి యీప్రబంధమునుసాదించిరి.

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్

శ్రీమతే రామానుజాయ నమః

నమ్మాళ్వార్ల ప్రభావము

నమ్మాళ్వార్ల యొక్క తిరువవతార కారణము:—

పాండ్యదేశమందలి తామ్రపర్ణీ తీరమందున్న కురుకాపురియందు కారియార్ అనెడు తిరునామముగల యొక పరమ భాగవతులు వేంచేసి యుండిరి. వారొకప్పుడు తమదేవులైన ఉడైయనఙ్గైయారుతోఁగూడ తమశ్వశురగృహమైన తిరువాళ్ పరిశారమనెడు దివ్యదేశమునకు వేంచేసి యచ్చట కొంతకాలము నివసించి తరువాత కురుకాపురికి వేంచేయునప్పుడు తిరుక్కుఱుఙ్గుడికివచ్చి నమ్బిని డెణ్డమ్‌సమర్పించి "మాకు సన్యాసము కలుగునట్లనుగ్రహింపవలయు" నని ప్రార్థింప నమ్బివిష్వక్సేనులను బిలచి "మీరు వీరికి కుమారుఁడై యవతరించవలయు" ననియాజ్ఞాపించిరి కారియార్ కురుకాపురికి వచ్చిన తరువాత ఒకనంసారి జీవద్వారా నిష్వక్సేనులు ఉడైయనఙ్గైయార్ గర్భమందుప్రవేశించిరి.

నమ్మాళ్వార్ల యొక్క తిరువవతారము:—

కొంతకాలము గడచినవెనుక ఉడైయనఙ్గైయార్ గర్భమందు, కలియుగాది, ౪౮ - వ దినము, ప్రమాదిసంవత్సరము, వైశాఖమాసము, శుక్ల చతుర్దశీ శుక్రవారము నిశాఖానక్షత్రము కటకలగ్నమందు నమ్మాళ్వార్లవతరించిరి. అప్పుడు కారియార్ గోదానాదులనిచ్చి మహోత్సవము జేసిరి. ప్రాకృత శిశువలె రోదనాది వికారములును స్నన్యపానాదులును లేక దినేదినే వర్ధిల్లుచు బాలసూర్యునివలె నెలుగుచున్న యాళ్వార్లను తల్లిదండ్రులుజూచి, వీరు ప్రాకృతులు కారని నిశ్చయించి పాలిన్నునిన్ పిరాన్ సన్నిధికి దీసికొనిపోయి యచ్చటనుంచుకొని తమబిడ్డయని యాదరముతో గాపాడుచుండిరి. అచ్చట తమకుముందుగానే తమరక్షణార్థమై భగవదాజ్ఞచే ననంతరించియున్న తిరువనన్దాళ్వాన్‌యొక్క అపరావతారమైన ఉఱఙ్గాప్పులియను తిరునామముగల తింత్రిణీవృక్షముక్రింద నమ్మాళ్వార్లు ౧౬ - సంవత్సరము లన్నపానాదులులేక భగవద్గుణానుసంధానము జేయుచు నేత్రములను మూసుకొని జ్ఞానముద్రగల వారై వేంచేసియుండిరి.

నమ్మాళ్వార్లను మధురకవు లాశ్రయించినది.

ఒకప్పుడు మధురకవి యాళ్వార్లు దివ్యదేశయాత్రజేయుచు తిరువయో ధ్యయందు వేంచేసియున్నప్పు డొకరాత్రి దక్షిణమందొక తేజస్సును జూచి ఏదోగ్రామమందునిప్పతిగిలి మండుచున్నదని దలంచి తిరిగియు 3-దినము లట్లనేజూచి ఇదిమంటకాదు, దివ్యతేజస్సునలెనున్నది, దీనిని బరిశీలించవల యునని యచ్చటనుంచి బయలుదేరి ప్రతి గ్రామములందును బరిశీలించుచు నాతేజస్సునే జూచుచు తిరునగరినఅకనచ్చి యనతల నాతేజస్సునుజూడగ ఇది యీనగరమందేయుండవలయునని నిశ్చయించి, అచ్చటనున్న వారిని, "ఈనగర మందేమైన విశేషము కలదా" యనియడిగిరి. వారుఆళ్వార్ల ప్రభావమును జెప్పిరి. మధురకవులు ధ్యానయోగమందున్న నమ్మాళ్వార్లను సేవించి వీరికి చెవ్వులు నేత్రములున్నవో లేవోయని సందేహించి పరీక్షార్థమై యొక్క పెద్ద జాతినెత్తి యాళ్వార్ల ముందఱపడవేసిరి. అగొప్ప ధ్వనినివిని యిదియేమని నేత్రములనుదెఱచి యాళ్వార్లుచూచిరి. తిరువాతి మధురకవులు వీరికి వాసిం ద్రియమున్నదోలేదో యని సందేహించి "నెత్తిక్కియి పీల్ శిఱియదుపి అన్దాల్ ఎత్తైతిన్రజ్ఞే కిడక్కుమ్" అనగా - చచ్చినదానిశిరదుపులో చిన్నది పుట్టినయెడల దీనినిభుజించి యొచ్చటనుండును, అని యడిగిరి. నమ్మాళ్వార్లు "అత్తైతిన్రజ్ఞేకిడక్కుమ్" అనగా - దానిని భుజించి యచ్చటనే యుండును అని సాదించిరి. మధురకవులు వీరు మహాప్రాజ్ఞులని నిశ్చయించి వారిని యాశ్రయించి యచ్చటనే క్రైంకర్యముజేయుచు వేంచేసియుండిరి.

తిరువాయ్మొళిని సాదించుటకుఁ గారణము,

అప్పుడు సర్వేశ్వరుఁడు శ్రీభూ నీళానమేతుఁడై సమస్తపరిజనపరినా రముతోఁగూడ గరుడవాహనారూఢుఁడై వచ్చి యాళ్వార్లకు సేవసాదించుగా నాశ్రితపతిని సేవించి వాని యొక్క దివ్యాత్మస్వరూప దివ్యమంగళవిగ్రహ కల్యాణగుణ విభూత్యాది సమస్తవైభవములనున్ను చక్కగా ననుభవించి యాయనుభవము లోచల నణగక శ్రీమూ ర్తిరూపమై బయలుదేరగా నప్పుడు మొదట ఋగ్వేదసారమైన 100 పాశురములుగల తిరువిరుత్తమునున్ను, యజుర్వేదసారమైన 87-పాశురములుగల తిరువాశిరియమునున్ను, అధర్వణ సారమైన 87-పాశురములుగల పెరియతిరువన్దాదినిన్ను ప్రసాదించి, తరు

వాత సామవేదసారమైన ౧౧౦౨-పాశురములుగల తిరువాయ్‌మొళియనెడు ఈచరమ ప్రబంధమును ప్రసాదించి సకలచేతనోజ్జీవనార్థమై వానిని మధుర కవులద్వారా లోకమందు వ్యాపింపఁజేసిరి. ఈప్రబంధమందు స్వస్వరూప పరస్వరూపోపాయ స్వరూపవిరోధి స్వరూపఫల స్వరూపములనెడి యర్థపంచకములనున్ను నిఖల వేదవేదాన్తసారార్థమైన ద్వయ మన్త్రార్థమునున్ను ప్రతిపాదించిరి. అసమయమందు వీరిమాహాత్మ్యమునిని శ్రీవైకుణ్ఠవాసులైన నిత్యసూరులును శ్వేతద్వీపవాసులును బ్రహ్మాదులునువచ్చి వారి మాహాత్మ్యమునుజూచి యాశ్చర్యపడి వారివారి స్థానమునుజేరిరి. ౧౦౮, దివ్యదేశములలో 3౭-దివ్యదేశములందున్న పెరుమాళ్ళు ఆళ్వార్ల శ్రీసూక్తికి పాత్రులమైప్రసిద్ధినిబొందెదమని నిశ్చయించుకొని యాళ్వార్లు వేంచేసియున్న తిరుప్పళియాళ్వార్ వద్దవచ్చి సేవసాదించి వారిచే మంగళాశాసనము జేయబడిన వారై కృతార్థులై వారివారి దివ్యదేశమునకు వేంచేసిరి. ఆళ్వార్లు, ఈవిధంబున యతిమానుషవైభవముగలవారై చేతనులనుజ్జీవింపఁజేయుచు 3౪-సంవత్సరములు ఈలీలావిభూతియందు వేంచేసియుండి యాచన్ద్రార్కస్థాయిగా తమ యశస్సునున్ను తిరువాయ్‌మొళినిన్ని యిహలోకమందుంచి తిరువాత శ్రీవైకుణ్ఠమునకు వేంచేసిరి.

తిరువాత వీరి కన్తరఙ్గ శిష్యులైన మధురకవులు వీరివిషయమై "కణ్ణి సుఱ్ఱుశిఱుత్తామ్బు" అనెడి దివ్యప్రబంధమును సాదించి యాళ్వార్లను అర్చావతారముగా ప్రతిష్ఠజేసి నిత్యోత్సవాదులను జరిపించుకొని వేంచేసియుండిరి.

వీరికి తిరునామములు—నమ్మాళ్వార్లు (మనయాళ్వార్లని పెరుమాళ్ళు యభిమానమునకు విషయభూతులు) వకుళాభరణర్ (పొలిన్దునిన్ఱపిరాన్ పాదించిన బొగడమాలను అలఙ్కారముగా ధరించినవారు) శఠకోపర్ (శఠవాయువును నిరసించినవారు) పరాఙ్కుశర్ (అఙ్కుశమువలె ప్రతివాదుల మదమును బోగొట్టువారు), మారన్ (కుద్మళులను జయించువారు) అని. వీరుయోగాభ్యాసమందు వేంచేసియున్నప్పుడు భగవన్నియమనముచే విష్వక్సేనులువేంచేసి వీరికి పంచసంస్కారములనుజేసి మన్త్రార్థములను సాదించిరి. వీరుమంగళాశాసనము జేసిన దివ్యదేశములు — (౧) తిరుమాలిరుఞ్శోలై (౨) తిరుమలై, (3) సోళసింహపురము, (౪) ఆళ్వార్ తిరునగరి, (తిరుక్కు-

రుకూర్), (౪) తిరుక్కుఱుంగుడి, (౬) వానమామలై (౭) తిరుక్కుడన్దై, (కుంభకోణము), (౮) తిరువల్లవాళ్, (౯) తిరువణ్ వణ్డూర్, (౧౦) తిరు విణ్ణగర్, (౧౧) తొలైవిల్లిమఙ్గలమ్, (మఙ్గళపురమ్), (౧౨) తిరుక్కోళూర్ (౧౩) శ్రీరఙ్గమ్, (౧౪) తిరుప్పేరై, (౧౫) తిరువాఱన్విళై, (౧౬) తిరు క్కుళన్దై (పెరుఙ్గుళమ్), (౧౭) తిరువణ్ పరిశారమ్, (౧౮) తిరుచ్చెఙ్గున్ఱూర్, (౧౯) తిరుక్కడిత్తానమ్, (౨౦) తిరుప్పులియూర్, (౨౧) తిరుప్పుళ్ఱుడి, (౨౨) వరగుణమ , (౨౩) శ్రీవైకుణ్ఠమ్, (౨౪) తిరుక్కాట్కరై, (౨౫) తిరుమూழిక్కళమ్, (౨౬) తిరునావాయ్, (౨౭) తిరుక్కణ్ణపురమ్, (౨౮) తిరు మోగూర్, (౨౯) తిరువనన్త పురమ్, (౩౦) తిరువాట్టాఱు, (౩౧) తిరు ప్పేర్ నగర్, (౩౨) అప్పక్కుడత్తాళ్ ఈ 32లో, పాణ్డ్యదేశమందు (౧౭) కేరళదేశమందు (౧౩), చోళదేశమందు (౪), తుణ్డీరమందు (౧) ఉత్తరదేశ మందు (౧).

వీరి తిరునక్షత్ర తనియన్

వృషభే తు విశాఖాయాం కురుకాపురికారిజమ్।
పాణ్డ్యదేశే కలేరాదా శఠారిం సైన్యపం భజే॥
శ్రీవిష్ణునదినో త్తరేఽహని కలౌ వర్షే ప్రమాథ్యాహ్వయే
మాసే మాధవనామ్ని భార్గవదినే ఋక్షే విశాఖాభిధే।
లగ్నే శుద్ధచతుర్దశీతిథియుతే శ్రీమత్కుళీరేఽపి చ
శ్రీత్యాం ప్రాదురభూత్పరాఙ్కుశకవిర్భాగ్యోదయేఽస్మాదృశామ్॥

తనియన్

మాతా పితా యువతయ స్తనయా విభూతిః
సర్వం యదేవ నియమేన మదన్వయానామ్।
ఆద్యస్య నః కులపతేర్వకుళాభిరామం
శ్రీమత్తదఙ్ఘ్రియుగళం ప్రణమామి మూర్ధ్నా॥

వాళ్ళ తిరునామమ్

అనతిరువిరు త్తెమ్నూఱుమరుళినార్ వాళ్గియే
ఆశిరియమేళ్ పాట్టళి తపిరాళ్ నాళ్గియే
ఈనమిలన్దాదియెణ్బ త్తేళ్గిన్ఱార్ వాళ్గియే
ఇలగుతిరువాయ్ మొళ్గి యూఱుతొరునూ ఱ్ఱన్దణ్బరెళ్ళార్ వాళ్గియే
వానవరియుమ్మామాడక్కుర్గై మన్నార్ వాళ్గియే
వైగాశివిశాక త్తిల్ వన్దిత్తార్ వాళ్గియే
శేనై యర్కోనవతారమ్ శెయ్దవళ్ళల్ వాళ్గియే
తిరుక్కుర్గై చ్చడకోప తిరువడికళ్ వాళ్గియే.

మేదినియిల్ వైగాశివిశాగత్తోన్ వాళ్గియే
వేదత్తై చ్చెన్దమిళ్గాల్ విరిత్తురైత్తార్ వాళ్గియే
ఆదిగురువాయమ్బువియిలవతరిత్తార్ వాళ్గియే
అనవరతమ్ శేనై యర్కోనడిపోఱ్ వోర్ వాళ్గియే
నాదనుక్కు నాలాయిరమురైత్తార్ వాళ్గియే
నన్మదురకవివణబ్గుమ్నావీఱ్ వాళ్గియే
మాదవప్పాత్తానుకై యూయ్యవళ్ న్దరుళ్పెఱ్ వాళ్గియే
మగిళ్మాఱ శేడకోప వైయగ త్తిల్ వాళ్గియే

నమ్మాళ్వార్ తిరువడికళేశరణమ్.

నమ్మాళ్వార్ వైభవము

సంపూర్ణము.



శ్రీనగర్యాం మహాపుర్యాం
తామ్రపర్ణ్యుత్తరే తటే ।
శ్రీతి స్త్రిణీమూలధామ్నే
శఠకోపాయ మంగళం ॥

వాముచేత, తదితరాణి - అంతకంటె వేఱువిషయములను, తృణాయ - గడ్డివలెతుచ్ఛమునై, మేనే - తలంచిరో, అస్మద్గురోః - మనకాచార్యులై, భగవతః - జ్ఞానపూర్తిగలవారై, దయైక సింధోః - (అశ్రితులవిషయమందు) కృపాసముద్రమైన (కృపాపూర్ణులైన), అస్యదాశ్రితజస్య - ఇట్టివై భవములగల ఉడైయవర్లయొక్క, చరణౌ - తిరువడికళ్ళను, శరణమ్ - ఉపాయముగా, ప్రపద్యే - పొందుచున్నాను.

తా॥ అసారములైన దేవతాంతర విషయాసక్తములను వదలి నిరతిశయభోగ్యమైన శ్రియఃపతియొక్క శ్రీపాదముల ననవరతమధ్యానించుచున్న చరమదయాళువైన మహాప్రభావముగల ఉడైయవర్లయొక్క తిరువడికళ్ళనే నేనుసకల పురుషార్థములకు నుపాయముగా నాశ్రయించితినని.

మాతా పితా యువతయ స్తనయా విభూతిః
సర్వం యదేవ నియమేన మదన్వయానామ్ ।
ఆద్యస్య నః కులపతేర్వకుళాభిరామం
శ్రీమత్తదఙ్ఘ్రియుగళం ప్రణమామి మూర్ధ్నా ॥

అ॥ మాతా - తల్లివలెప్రియమునిచ్చునట్టిదియు, పితా - తండ్రివలెహితమునిచ్చునట్టిదియు, యువతయః - స్త్రీలవలెయానన్దజనకమును, తనయాః - పుత్రులవలెరక్షకమును, విభూతిః - ఐశ్వర్యమువలెనై భవజనకమును, సర్వమ్ - తక్కిన పురుషార్థములన్నియు, నియమేన - సర్వకాలములయందును, మదన్వయానామ్ - మనకులమందు బుట్టినవారికి, యదేవ - ఏనమ్మాళ్వార్లయొక్క శ్రీపాదమైయున్నదో, నః - మనకు, ఆద్యస్య - మొదటినుండి పరంపరగావచ్చుచున్న, కుల పతేః - కులగురువై ననమ్మాళ్వార్లయొక్క, వకుళాభిరామమ్ - బొగడపువ్వులచేశోభిల్లుచున్న, శ్రీమత్ - అతిసుందరమై, తత్ - అట్టినిరతిశయభోగ్యమైన, అఙ్ఘ్రియుగళమ్ - శ్రీపాదద్వన్వమును, మూర్ధ్నా - శిరస్సుచేత, ప్రణమామి - సేవించుచున్నాను.

తా॥ వకులము మనసంబంధులకును సకలవిధసుఖములనిచ్చుచున్న నమ్మాళ్వార్లయొక్క పరమప్రాప్యమైన తిరువడినే నాశ్రయించుచున్నానని.

భూతం సరశ్చ మహదాహ్వయభట్టనాథ
శ్రీభక్తిసార కులశేఖరయోగివాహాన్ ।
భక్తాఙ్ఘ్రిరేణుపరకాలయతీన్ద్రమిశ్రాన్
శ్రీమత్పరాఙ్కుశమునిం ప్రణతోఽస్మి నిత్యమ్॥

అ॥ భూతమ్ - పూదత్తాళ్వార్లనున్ను, సరశ్చ - పొయ్గైయాళ్వార్లనున్ను మహదాహ్వయ భట్టనాథ శ్రీభక్తిసార కులశేఖరయోగివాహాన్ పేయాళ్వార్లు పెరియాళ్వార్లు తిరుమళిశైయాళ్వార్లు కులశేఖరాళ్వార్లు తిరుప్పాణాళ్వార్లు (వీరినిన్ను), భక్తాఙ్ఘ్రిరేణుపరకాలయతీన్ద్రమిశ్రాన్, తొణ్డరడిప్పొడియాళ్వార్లు తిరుమళైయాళ్వార్లు పూజ్యులైన ఉడైయవర్లు (వీరినిన్ను), శ్రీమత్పరాఙ్కుశమునిమ్ - కైఙ్కర్యశ్రీగలనమ్మాళ్వార్లనున్ను, నిత్యమ్ - ప్రతిదినమును, ప్రణతోఽస్మి - నమస్కరించినవాఁడనై, అస్మి - అగుచున్నాను.

తా॥ పొయ్గైయార్ పూదత్తార్ పేయార్ తిరుమళిశైప్పిరాన్ కులశేఖరప్పెరుమాళ్ భట్టర్పిరాన్ తొణ్డరడిప్పొడి తిరుప్పాణన్ కలియన్ ఉడైయవర్లు వీరిని తమకవయవములుగాగల నమ్మాళ్వార్ల నాశ్రయించుచున్నానని.

శ్రీ:

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్.

శ్రీమతే రామానుజాయ నమః.

తిరువాయ్ మొళి తనియన్

నాథమునులు సాదించినది.

భక్తామృతం విశ్వజనానుమోదనం
సర్వార్థదం శ్రీశఠగోపవాఙ్మయమ్ ।
సహస్రశాఖోపనిషత్సమాగమం
నమామ్యహం ద్రావిడవేదసాగరమ్ ॥

ఆ॥ భక్తామృతమ్ - భక్తులైన శ్రీవైష్ణవులకు (దేవతలకు), అమృతమువలె భోగ్యమైనదియు (అమృతమునిచ్చునట్టిదియు), విశ్వజనానుమోదనమ్ - సమస్తజనులకును (శ్రవణము చేత) (దర్శనము చేతను) ఆనన్దజనకమైనదియు, సర్వార్థదమ్ - సకలపురుషార్థములను (రహస్యార్థములను) ఇచ్చునట్టిదియు, సహస్రశాఖోపనిషత్సమాగమమ్ - వెయ్యిశాఖలుగలసామవేదమునొక్క - సారమైన ఛాన్దోగ్యోపనిషదర్థమును (ప్రతిపాదించునట్టిదియు (అనేకశాఖలుగలచన్దనవృక్షములయొక్క - ఆగమమును తన సమీపమందుగలదియు) వైన, శ్రీశఠకోపవాఙ్మయమ్ - నమ్మాళ్వార్లయొక్క - శ్రీసూక్తిరూపమై, ద్రావిడవేదసాగరమ్ - ద్రావిడవేదమైన తిరువాయ్‌మొళియనెడి సముద్రమును, అహమ్ - నేను, నమామి - నమస్కరించుచున్నాను.

శా॥ భక్తులకు సకలాభీష్టప్రదమై స్వయంభోగ్యమై, వినువప్పుడానన్దజనకమై సామవేద సారార్థప్రతిపాదకమైన తిరువాయ్‌మొళిని నేను నమస్కరించుచున్నానని.

ఈశ్వరమునులు సాదించినది.

తిరువళుదినాడెన్నుమ్ తేశకురుగూరెన్నుమ్*
మరువినియవణ్ పొరున లెన్నుమ్*__అరుమ్పొరుళ్
శన్దాదిశెయ్దానడియినైయే యెప్పొళుదుమ్*
శిన్దియాయ్ నెన్జే తెళిన్దు ॥

అ॥ తిరువళుదినాడెన్నుమ్ - తిరువళుదియనెడు దేశమనియు, తేశకురుగూరెన్నుమ్ - స్పృహణీయమైన తిరునగరియనియు, మరువినియ - ఆళవడుటల్లుభోగ్యమై, వణ్ - సుందరమైన, పొరున లెన్నుమ్ - తామ్రవర్ణమనియు, (అనుసంధించి), అరుమ్పొరుళ్ - దుర్లభమైన వేదార్థములను, అన్దాదిశెయ్దాన్ - అన్తాదిగా పాదించిన నమ్మాళ్వార్లయొక్క, అడియినైయే - శ్రీపాదద్వన్ద్వములనే, ఎప్పొళుదుమ్ - సర్వకాలమును, నెన్జే - ఓమనసా ! తెళిన్దు - విర్మలమైయుండి, శిన్దియాయ్ - ధ్యానించుము.

తా॥ ఓమనసా! తిరువాయ్‌మొళిని పాడించిన నమ్మళ్వార్లయొక్క తిరువడికళ్ళనున్న వారితో సంబంధించిన దేశగ్రామనదులనున్ననుసంధించుమాయని.

శొట్టెనమ్బులు పాడించినది.

మనత్తాలుమ్‌వాయాలుమ్ వణ్ కురుగూర్ పేణుమ్*
ఇనత్తారై యల్లాదిజైక్కిన్*__తనత్తాలుమ్
ఏదుమ్‌కుజైవిలేనెన్ద్రై కడగోవిన్*
పాదమ్‌నిన్ యామ్‌ఉజైయప్ పుగుమ్॥

అ॥ మనత్తాలుమ్ - మనస్సుచేతను, వాయాలుమ్ - వాక్కుచేతను, వణ్ కురుగూర్ - సుందరమైనతిరునగరిని, పేణుమ్ - ఆశించుచున్న (స్తోత్రముచేయుచున్న) శ్రీవైష్ణవులయొక్క, ఇనత్తారైయల్లాదు - సమూహమందున్న వారినితప్ప, ఇన్‌ఱైక్కిన్ - ఆశ్రయించను తనత్తాలుమ్ - సంపత్తుచేతను, ఏదుమ్‌కుజైవు ఇలేన్ - ఏవిధమైన కొఱతయుంగలవాఁడనుకాను. ఎన్ద్రై - నాస్వామియైన, కడగోవిన్ - నమ్మళ్వార్లయొక్క, పాదమ్ - తిరువడికళ్ళు, యామ్ ఉజైయ - మాయొక్క, పుగుమ్ - ఆశ్రయము,

తా॥ నమ్మళ్వార్లు వేంచేసియున్న తిరువగరిని స్తోత్రముచేయనివారిని నేమ స్తోత్రము చేయము. నమ్మళ్వార్ల తిరువడికళ్ళనాశ్రయించిన మనకేవిధకొఱతయు లేదని.

ఆనన్దాళ్వాను పాడించినది.

ఏయ్న్ద పెరుమ్‌కీర్తి యిరామానుశమునిదన్*
వాయ్న్దమలర్ పాదమ్‌వణఙ్గుకిన్ఱేన్*__ఆయ్న్ద పెరుమ్
శీరార్ కడగోపన్ శెన్దమిళ్ వేదమ్‌తరిక్కుమ్*
పేరాదవుళ్ళమ్ పెఱుమ్॥

అ॥ ఆయ్న్ద - దోషరహితమైన, పెరుమ్‌కీర్ - గొప్పకల్యాణగుణములచే, ఆర్ - పూర్ణులైన, కడగోపన్ - నమ్మళ్వార్లుప్రసాదించిన, తమిళ్ - ద్రావిడరూపమై, శెమ్ - సుందరమైన (నులభమైన), వేదమ్ - తిరువాయ్‌మొళియెడువేదమును, తిరిక్కుమ్ - ధరించుటకొఱకు, శీరార్ - చాంచల్యములేని, ఉళ్ళమ్ - మనస్సును, పెఱు - లభించుటకై, ఏయ్న్ద - అనురూపమైన, పెరుమ్‌కీర్తి - గొప్పకీర్తిగల, ఇరామానుశమునిదన్ - ఉడయవర్లయొక్క, వాయ్న్ద - చేరియున్న, మలర్ - పుష్పమువంటి, పాదమ్ - తిరువడికళ్ళను, వణఙ్గుగిన్ఱేన్ - ఆశ్రయించుచున్నాను

తా॥ హేయప్రత్యనీకసకల కల్యాణగుణాకరులైన నమ్మళ్వార్లు ప్రసాదించిన ద్రావిడవేదమైన తిరువాయ్‌మొళి నాహృదయమందు స్థిరముగాండునట్లు, వారికర్త్యస్వతంత్ర్యులై [illegible]ఖ్యాతవైభవములగల ఉడయవర్లయొక్క శ్రీపాదములనాశ్రయించితినని.

భట్టరు సాదించినది.

వాళ్‌తిగళుమ్‌శోలై మదిళరజర్ వణ్‌పుగళ్‌మేల్*
ఆళ్‌తలమిళ్‌మలైగళాయిరముమ్*—ఈన్న
ముదల్ తాయ్‌శడగోపన్ మొయ్‌మ్బాల్ వళర్ త్త*
ఇదత్తాయిరామానుశన్ ॥

అ॥ వాన్ - ఆకాశమందు, తిగళుమ్ - ప్రకాశించుచున్న, శోలై - తోపులనున్న, మదిళ్ - ప్రాకారములనున్నగల, అరజర్ - శ్రీరంగమందుబవ్వళించినరంగనాథునియొక్క. వణ్‌పుగళ్ మేల్ - సుందరమైనకల్యాణగుణములమీద, ఆళ్ వ్యాపించియున్న, తమిళ్ మలైగళ్ - ద్రావిడవేదములైన, ఆయిరముమ్ - వెయ్యిపాశురములనున్న, ఈన్న - కన్నిన, ముదల్ తాయ్ - మొదటితల్లి, శడగోపన్ - నమ్మాళ్వార్లు, మొయ్‌మ్బాల్ - (తమ) సామర్థ్యముచేత, వళర్ త్త - వృద్ధిజేసిన, ఇదత్తాయ్ - హితమైనతల్లి, ఇరామానుశన్ - ఉడయవర్లు.

తా॥ తిరువాయ్‌మొళిని ప్రసాదించినవారు నమ్మాళ్వార్లు దానిని లోకమందు వ్యాపింపఁ జేసివృద్ధిజేసినవారు ఉడయవర్లని.

మిక్కనిశైనిలైయుమ్ మెయ్యానువినైనిలైయుమ్*
తక్కనెఱియుమ్ తగైయాగి—తొక్కియలుమ్*
ఊళ్‌వినైయుమ్‌వాళ్‌వినైయుమ్ ఓదుమ్‌కురుగైయర్‌కోన్*
యాళ్‌వనిశై వేదత్తియల్॥

అ॥ మిక్క - గొప్పదైన, ఇశై - సర్వేశ్వరునియొక్క, నిలైయుమ్ - స్థితినిన్ని (పర త్వమునున్ను), మెయ్యానుమ్ - నాశములేని (నిత్యమైన), ఉయిర్ - జీవులయొక్క, నిలైయుమ్ - స్థితినిన్ని (పారతన్త్ర్యమునున్ను), తక్క - అనురూపమైన, నెఱియుమ్ - ఉపాయమునున్ను (శ్రీమన్నారాయణచరణమునున్ను), తగైయాగి - ప్రతిబన్ధకమై, తొక్క - చేరి ఇయలుమ్ వర్తించుచున్న, ఊళ్ - ఆనాదియైన, వినైయుమ్ - (అవిద్యాది) కర్మములనున్ను, వాళ్ వినైయుమ్ - పరమపురుషార్థమైన బ్రహ్మానందమునున్ను, కురుగైయర్ - కురుకాపురియందున్న వారికి, కోన్ - స్వామియైన నమ్మాళ్వార్లుసాదించినదై, యాళ్‌వన్ - వీరియొక్క, ఇశై - గానమువంటి గానముగల, వేదత్తు - సామవేదమునొక్క, ఇయల్ - స్వభావముగల (సామవేదార్థప్రతిపాదక మైన) తిరువాయ్‌మొళి, ఓదుమ్ - ప్రతిపాదించుచున్నది.

తా॥ ఈ తిరువాయ్‌మొళిప్రబన్ధమందు, స్వస్వరూపపరస్వరూపోపాయస్వరూపవిరోధి స్వరూపఫలస్వరూపముల నెడియర్థపఞ్చకము ప్రతిపాదింపబడుచున్నదని.

తనియన్ సంపూర్ణము.

పత్న్యశ్శ్రీయఃప్రసాదేన ప్రాప్తసార్వజ్ఞ్యసంపదమ్ ।
ప్రపన్నజనకూటస్థం ప్రపద్యే శ్రీపరాఙ్కుశమ్ ॥

తిరువాయ్‌మొళి సారసఙ్గ్రహము

అఖిలజగద్ధితానుశాసనమైన వేదమందును, తదుపబృంహణములైన స్మృతీతిహాసపురాణములయందును ప్రసిద్ధమై, శ్రీయఃపతియొక్క సర్వస్వమై, చేతనులకాపద్బన్ధమై, ఉపాయోపేయములను ప్రతిపాదించుటచే "ద్వయమ్" అని తిరునామముగలదైన వాక్యద్వయమందుఁ బ్రతిపాదింపఁబడిన పది ౧౦. అర్థములను, ఆపారుషేయోపనిషత్తైన తిరువాయ్‌మొళి-పది ౧౦ పత్తులచేఁ బ్రతిపాదింపఁబడుచున్నవని పూర్వాచార్యులు నిర్ణయించురు—అదెట్లనగా—౧ - వ, పత్తులో, "మలర్మగళ్ విరుమ్బుమ్ నమరుమ్ పెఱుమడిగళ్" "మలరాళ్ మైన్దన్" "తిరుమామగళారాళ్ తనికేళ్వన్" "తిరువిన్ మణాళన్" "పూమగళార్ తనికేళ్వన్" మైన్దనైమలరాళ్ మణవాళనై" ఇత్యాదివాక్యములచే శ్రీయఃపతిత్వమును, ౨ - వ, పత్తులో, "ఎమ్బెరుమాన్నారణఱ్కు" "ఎమ్బిరానెమ్మాన్ నారాయణనాళే" "నారణన్ ముఴువేళ్ములగుమ్ణాదన్" ఇత్యాది వాక్యములచే నారాయణత్వమును, ౩ - వ, పత్తులో, "నాఙ్మలరామరిత్తామరై" "ఆఙ్గదిరడియన్" "ఆవన్ పాలపడియమ్" "తేర్‌కడవియ పెరుమాన్‌కనైకళల్" "మూవుల గుమ్‌లోళుదేత్తుమ్‌కిరడి" ఇత్యాదివాక్యములచే సర్వలోకశరణ్యమైన చరణారవిన్దమును, ౪ - వ, పత్తులో, "వల్వినైతీర్‌క్కుమ్‌కణ్" "తొల్‌వినైతీర" "వెయ్యనోయ్‌గళ్ ముళుదుమ్ వియన్ఞాలత్తువీయ" "వేఱ్ఱైవాయెల్లామ్‌విడుత్తు కూట్టరియతియవడిక్కళ్ కూట్టినై" ఇత్యాదివాక్యములచే అనిష్టనివృత్తిపూర్వకేష్టప్రాప్తి లక్షణమైన ప్రాపకత్వమును, ౫ - వ, పత్తులో, "తమియేనఱ్కరుళాయ్" "ఆరెనక్కు నిన్నాదమే శరణాగ తన్దొళిన్దాయ్" "ఉన్నాలల్లాల్" "నమ్బెరుమానడి మేల్ శేమఙ్గళ్" "నాడొఱుమేగశిన్దైయనాయ్" ఇత్యాదివాక్యములచే ప్రార్థనాగర్భవిస్రమ్భమును, ౬ - వ, పత్తులో, "అడియైశెయ్‌వాన్ తిరుమాలుక్కు" "ఒశివిన్దవొణ్‌మలరాళ్ కొళునన్" "ఎన్ తిరుమార్వఱ్కు" "తొల తిరుమామగళోడు" ఇత్యాదివాక్యములచే నిత్యసంబన్ధమును, ౭ - వ, పత్తులో, "కన్ను లేయముదే" "కొడియేన్ పరుగిన్ను ముదే" "ఇవ్వేళ్ములనైయిన్బమ్పయక్కు" ఇత్యాదివాక్యములచే నిరతిశయభోగ్యత్వమును, ౮ - వ, పత్తులో, "పెరియవమ్మన్" "విణపర్ కోనే" "మూవులగాళి" "మూవులగుమ్‌కుమ్‌నాదన్" ఇత్యాదివాక్యములచే స్వామిత్వమును, ౯ - వ, పత్తులో, "నిన్ తిరువరఙుమ్ పఙ్గయత్తాళ్ తిరువరఙుమ్ కొణ్డునిన్ తోయిల్ శీయత్తు" "నిన్ తీర్ త్తవడిమైక్కుఴ్ శ్రీవల్ శెయ్దు" "ఉన్ అరవిన్ పరియణైమేల్ పళ్ళి" ఇత్యాదివాక్యములచే నిత్యకైఙ్కర్యమును, ౧౦ - వ, పత్తులో, "తుయర్ కెడుమ్‌కడిదు" "కెడుమిడరాయవెల్లామ్" "ఎళుమైయుమేదమ్‌కారా" "ఇప్పిఱప్పఱుక్కుమ్" "అన్దిత్తోళుమ్‌శోల్" "ఆవావెన్ఱు వీడుపెఱ్ఱు" ఇత్యాదివాక్యములచే కైఙ్కర్య ప్రతిబన్ధక నిశ్శేష నిబర్హణములు ప్రతిపాదింపఁబడినవి.

ఈపదియర్థములను శ్రీవైష్ణవులకు నిత్యానుసన్ధేయములై యుండును.

తిరువాయ్‌మొళి సారసఙ్గ్రహము

సమ్పూర్ణము.

శ్రీ:

శ్రీమతే రామానుజాయ నమః

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్.

జీయర్ తిరువడిగళే శరణమ్.

తిరువాయ్ మొళి

ప్రతిపదటీకా తాత్పర్య సహితము



౧-వ పత్తు, ౧-వ తిరువాయ్ మొళి.

‡‡ ఉయర్వఱ ఉయర్ నలముడై యవన్ యవనన్ *
మయర్వఱ మదినలమరుళినన్ యవనవన్ *
అయర్వఱుమమరర్ గళదిపతి యవనవన్ *
తుయరఱుశుడరడి తొళుదెళ్ళనే.

అర్థము—ఉయర్వు *(శ్రమము, అఱ - లేకుండునట్లు. ఉయర్ - సర్వోత్కృష్టమైన, నలమ్ - ఆనందము, ఉడైయవన్ - కలవాడు, యవన్ - ఎవడో? అవన్ - అట్టివాడును, మయర్వు - అజ్ఞానము, అఱ - పోవునట్లు, మదినలమ్ - భక్తిరూపజ్ఞానమును, అరుళినన్ - కృపచేసినవాడు, యవన్ - ఎవడో? అవన్ - అట్టివాడును, అయర్వు - మరుపు, అఱుమ్ - లేని, అమరర్ గళ్ - నిత్యసూరులకు అధిపతి - స్వామి, యవన్ - ఎవడో? అవన్ - అట్టివాడుసైన సర్వేశ్వరునియొక్క, తుయర్ - (ఆశ్రితుల)దుఃఖమును, అఱు - పోగొట్టిడి, శుడర్ - ఉజ్వలమైన, అడి - శ్రీపాదమును, ఎన్ మనత్తే - నామనసా! తొళుము - ఆశ్రయించి, ఎళుము - ఉజ్జీవించుమా.

తాత్పర్యము.—తపస్సు మొదలుగాగలశ్రమలేకయే స్వతస్సిద్ధమై తనతో సాటిలేని మితిలేని ఆనందముగలవాడును, నాయొక్క ఆజ్ఞానాన్యథాజ్ఞానవిపరీతజ్ఞానములు నశించునట్లు, తనయందుభక్తిరూపమైనభక్తిని నాకు నిర్హేతుకముగాగృపచేసినవాడును, మరువులేక నిత్యసిద్ధమైయుండునట్టి పరమాత్మజ్ఞానముగల నిత్యసూరులకు స్వామియుసైన శ్రీయఃపతియొక్క భక్తులదుఃఖములను బోగొట్టిడి తేజోరూపమునైన శ్రీపాదములను ఓ నామనసా! ఆశ్రయించి ఉజ్జీవింపుమా యని.—ఈపాట్టునే ఆళ్వార్లు సర్వేశ్వరుని గుణవిభూత్యాదులననుభవించిరి.

(అర్థాన్తరము)* ఇతరాతిశయము.

మననగమలమఱ మలర్మిశై యెఴ్‌ దరుమ్*
మననుణర్‌వళివిల్ పొఱియుణర్‌వై యిల్*
ఇనమణర్ ముళ్ళుల మెదిర్ నిగళ్ కళ్‌వినుమ్*
ఇనవిల నెనయిర్ మిగునరై యిలనే.

ఆ॥ మననగమ్ - మనస్సునందలి, మలమ్ - రాగద్వేషాదిదోషములు, అఱ - పోగా పోగా, మలర్ - వికసించి. మిశై - పైపైన. ఎళ్‌ - వృద్ధిపొందెడి. మననుణర్వు - మానసజ్ఞానముచేత, వళివిలక్ - పరిచ్ఛేదింపుటకు సాధ్యుడును, పొఱి - చక్షురాదిబాహ్యేంద్రియజన్యంబైన, ఉణర్వు - జ్ఞానముచే, (తెలిసికొనదగిన) అనై - అట్టిభౌతికపదార్థములచే, ఇలక్ - కానివాడును, ఎదిర్ - భవిష్యత్కాలమందును, నిగళ్ - వర్తమానకాలమునందును, కళ్‌వినుమ్ - భూతకాలమందును, ఇనవిలక్ - తనతోసాటిలేనివాడును, మిగునరైయిలక్ - తనకధికుండులేనివాడును, ముళ్ళు - సంపూర్ణంబైన, ఉణర్ - జ్ఞానస్వరూపుండును, నలమ్ - ఆనందస్వరూపుండునైన, ఇనవ - ఇట్టిసర్వేశ్వరుడు, ఎనయిర్ - నాకుప్రాణభూతుడు.

కా॥ విషయాసక్తిచే గలిగిన మనస్సునందలి రాగద్వేషాదులు యోగాభ్యాసముచే నశించినచోఁ క్రమముగా వికసించి నిర్మలమై వృద్ధిపొందెడి జ్ఞానముచే తెలిసికొనదగిన జీవుఁడు వంటివాఁడుకానివాఁడును, పాషాణాదులవలె చక్షురాదీంద్రియములకగోచరుండును, భూతభవిష్యద్వర్తమానకాలములందును తనకసమానుండును అధికుండునులేనివాఁడును, పరిపూర్ణజ్ఞానానందస్వరూపుండునైన అట్టిసర్వేశ్వరుఁడే నాకంతరాత్మయని - ఈపాట్టుచే వెనుక ఆనుసంధించిన గుణాదులకాశ్రయమైన భగవత్స్వరూపమునుభవించిరి.

ఇలనదు పుడై యనిదెన నినై వరియవ్*
నిలనిడై విశుమ్బిడై యురువిన నరువినవ్*
పులనొదు పులనల నొళివిలక్ పరన్ద*
అన్నలనుడై యొరువనై నణుగినమ్ నామే. 3

ఆ॥ అదు - అచూర్ణపదార్థము, ఇలక్ - కలవాడుగాఁడు. ఇదు - ఈపన్నిహితపదార్థము, ఉడైయవక్ - కలవాడు, ఎన - అని, నినైవరియవక్ - తలంపఁటకశక్యుఁడును, నిలనిడై - భూమియందును, విశుమ్బిడై - ఆకసమందును, (ఉన్న), ఉరువినక్ - స్థూలవస్తువుగలవాఁడును, అరువినక్ - సూక్ష్మవస్తువులవాఁడును, పులక్ - ప్రత్యక్షవస్తువులయందు, ఒదు - ప్రవేశించియున్న వాఁడును, పులనలక్ - అప్రత్యక్షవస్తువులందలి దోషములేనివాఁడు, ఒళివిలక్ - ఒకపదార్థమున్ను విడువకుండునట్లు, పరన్ద - వ్యాపించియున్న వాఁడును, అన్నలనుడై - ఆకల్యాణగుణములుగలవాఁడునైన, ఒరువనై అద్వితీయుఁడైన సర్వేశ్వరుని, నామ్ - మనము, నణుగినమ్ - పొందితిమి,

కా॥ ఒకవస్తువును ద్వేషించి ఈవస్తువు గలవాఁడుగాఁడనియన్నను, మరియొకప్రస్తువుగలవాఁడన్నచోఁదదితరవస్తువులుగలవాఁడుగాఁడవి తోఁచుటచేతనున్న సర్వేశ్వరునియొక్క సర్వా

శ్వర్యములలో లోపమే లేచునుగాన ఇట్లు తలఁచగ భూమ్యంతరిక్షములందలి సర్వస్థూల సూక్ష్మవస్తువులుగలవాఁడని చెప్పదగినవాఁడై తనచేసృజింపఁబడిన ప్రత్యేకాదిసర్వవస్తువుల యందుఁబ్రవేశించి అంతటవ్యాపించియున్న వాఁడైనను, అవస్తువులందలి దోషములు అంటని వాఁడై, సమస్తకల్యాణగుణాకరుండై, అద్వితీయుండైన సర్వేశ్వరుని మనము పొందితిమని— ఈపాట్లునందు ఆట్టి భగవంతుని లీలావిభూతియోగమునుగీర్తించిరి. ౩

నామవ నివనువ నవళివ భువళివళ్*
తామవ రివరువ రదువిదు పుదువెదు*
వీమువై యివై యువై యవై నల నీఁజువై*
ఆమువై యీ యవై యీయ్ నిన్ఱ వవరే. ౪

ఆ॥ నామ్ - మనమున్న, అవళ్ - (తమకు) దూరస్థుఁడును, ఇవన్ - సమీపించిన వాఁడును, ఉవళ్ - నడుమనున్న వాఁడును, అవళ్ - దూరమందలి స్త్రీయును. ఇవళ్ -సమీప మందలి స్త్రీయును, ఉవళ్ - మధ్యమందలిస్త్రీయును, ఎవళ్ - ఏదియనిప్రశ్నఁజేయఁదగిన స్త్రీయును, తామ్ - పూజ్యులున్న, అవర్ - (వారిలో) దూరస్థులును, ఇవర్ - సమీపస్థులును, ఉవర్ - మధ్యస్థులును, అదు - నపుంసకమైనదూరస్థవస్తువును, ఇదు-అందలిసమీపస్థవస్తువును, ఉదు - మధ్యస్థవస్తువును, ఎదు - ఏదియనిప్రశ్నఁజేయఁదగినవస్తువును, వీమువై - నశ్వరములై, ఇవై - అందలినన్ని హితవస్తువులును, ఉవై - మధ్యస్థవస్తువును, అవై -దూరస్థవస్తువులను, నలమ్‌తీఁజువై - మంచిచెడ్డవస్తువులను, ఆమువై - పుట్టపోయెడివస్తువులును, ఆయ్‌నిన్ఱ - అయియున్న టుపంటివారు, అవర్ - అట్టిశేషియఃపతియే.

శా॥ భూతభవిష్యద్వర్తమానకాలమందలి మంచిచెడ్డవై నిత్యానిత్యములై దూరసమీప మధ్యనిర్దేశయోగ్యమున్న ఆయావస్తువులకు వాచకములైన స్త్రీపున్న పుంసకాది సర్వశబ్దములచేతను బ్రతిపాద్యుఁడు ఆశ్రితఃపతియే యని— ఈపాట్లున అలీలావిభూతియొక్క స్వరూపము భగవదధీనమని సాయించుచున్నారు. ౪

అవరవర్ తమదమ దతివతి వగై వగై*
అవరవ రిత్తెయవ రెనవడి యడైవర్‌గళ్*
అవరవ రిత్తెయవర్ కుత్తెవిల రిత్తెయవర్*
అవరవర్ విదివళియడై య నిన్ఱవరే. ౫

ఆ॥ ఆవరవర్ - వారువారు, తమనమదు - తమతమయొక్క, అతివతి - జ్ఞానభేదములఁ గలిగిన, నగ్తివగై - ప్రకారభేదములచెల, ఆవరవర్ - ఆయాబ్రహ్మాదులు, ఇత్తెయవర్ -నాథులు, ఎన - అనితలంచి, అడి - (వారి) పాదములను, అడైవర్‌గళ్ - పొందుదురు. అవరవర్ - ఆయా, - ఇత్తెయవర్ - నాథులుగాసెంచఁబడ్డ బ్రహ్మాదులు, కుత్తఁఉలర్ - భక్తులకుక్షిష్టము లిచ్చుటయందు) తక్కువలేనివారైయున్నారు (దానికికారణము) ఇత్తెయవర్ -స్వామియైనశ్రీయఃపతి

పతి ఆదరవర్ - వారివారి, విదివళి - కర్మానుగుణముగాను, ఆడైయ-ఫలములనుపొందుటకును, నిన్ఱనర్ - (ఆయాదేవతలకు) అంతర్యామియైయున్నారు.

తా॥ రాజసతామసాదిగుణ ప్రాబల్యముచేఁ దమతమ బుద్ధికిఁతోచినట్లు బ్రహ్మను గొందఁ గును, రుద్రుని గొందరు ఇంద్రాదిదేవతలను గొందరును బరదేవతలఁగానెంచి వారిపాదముల నాశ్రయించుచున్నారు; ఆయాబ్రహ్మాదిదేవతలును అట్టి తమతమ భక్తులకు సర్వాభీష్టములను బూర్ణముగా నిచ్చుచున్నారు. ఆబ్రహ్మాదులకిట్టిశక్తి కారణము - సర్వాన్తర్యామియైన శ్రియఃపతి ఆయాచేతనులకు వారివారికర్మానుగుణముగా శాస్త్రోక్తంబులైనయభీష్టఫలములనిచ్చుటకై బ్రహ్మాద్యన్తర్యామిగానుండి యిచ్చుటయేయని - ఈపాట్టున జగత్తుయొక్క స్థితిన్ని యీ పర మాశ్చర్యమని సాయించినారు.

నిన్ఱ నిరున్ఱనర్ కిడన్ఱనర్ తిరిన్ఱనర్*
నిన్ఱిల నిరున్ఱిలర్ కిడన్ఱిలర్ తిరిన్ఱిలర్*
ఎన్ఱుమో రియల్వినై నెనన్నైవ రియవర్*
ఎన్ఱుమో రియల్వోదు నిన్ఱవెన్ తిడరే. ౬

ఆ॥ నిన్ఱనర్ - (లోకమందు సకలప్రాణులున్ను) నిలుచుటకుఁ గారణభూతులును, ఇరున్ఱ వర్ - కూర్చుండుటకుఁగారణభూతులును, కిడన్ఱనర్ - పండుకొనుటకాధారభూతులును, తిరిన్ఱనర్ - సంచరించుటకు నిర్వాహకులును, నిన్ఱిలర్ - నిలవకుండుటకాధారభూతులును, ఇరు న్ఱిలర్-కూర్చుకొనకయుండుట కాధారభూతులును, కిడన్ఱిలర్ - పండుకొనకయుండుటకుఁ గారణ భూతులును, తిరిన్ఱిలర్-సంచారములేకుండుటకుఁ గారణభూతులును, ఎన్ఱుమ్-ఎల్లప్పుడును, ఓరియ ల్వినరెన - ఒక్కమాత్రపు స్వభావముగలవారని, నినైవరియవర్, తలఁచుటకశక్యులై యున్న వారును, ఎన్ఱుమ్ - ఎల్లప్పుడును, ఓరియల్వోదు - (ఈలాటివాఁడని నిర్ణయించుట కశక్యమైన) ఒకస్వభావముతో, నిన్ఱ - కూడుకొనియున్న వారునైన శ్రియఃపతియే, ఎన్ - నాయొక్క, తిడర్ - వేదప్రమాణముచే సిద్ధమైనస్వామి.

తా॥ లోకములందలి సమస్తప్రాణులయొక్క స్థితి గతి శయనాది సకలప్రవృత్తులకున్ను స్థితిగతి శయనాద్యభావపరాపమలైన సకలనివృత్తులకున్ను కారణభూతుఁడై, ఈలాటి స్వభావము గలవాఁడని తలంచుట కశక్యుండై, మితిమించిన స్వభావముగలవాఁడైయున్న యాశ్రియఃపతియే- నిత్యనిర్దుష్టమై అపౌరుషేయమైన వేదప్రమాణసిద్ధుండైన నాయొక్క-స్వామియని - ఈపాట్టు యందు జగత్తుయొక్క ప్రవృత్తి నివృత్తులకు సర్వేశ్వరుండే కారణభూతుండని చెప్పబడినది.

తిడవిశుమ్బెరివళినీర్ నిలమిశైమిశై*
పడర్పొరుళ్ ముళ్ వదుమాయనై యవైదొఱుమ్*
ఉడన్మిశై యుయిరెన క్కరన్దిఱు మ్బరన్దుళ్ళ-*
శుడర్ మిగు శురుదియు ళివై యుణ్ణ శొరనే. ౮

అ॥ పాశ్ - ముళువసుమ్ - వస్తువులన్నిటినిన్ని, ఆయ్ - సృజించి, అవైయవైతోఱుమ్ - ఆయావస్తువులన్నిటిలో, ఉడన్మిశై - శరీరమందు, ఉయిరెన - జీవునివలె, కరన్ద - మఱిగినవాడై, ఎఙ్గుమ్ - వస్తువులన్నిటిలో వ్యాపించినవాడై, శుడర్ - ప్రకాశమానమై, మిగు - సకోత్కృష్టమైన, శురుదియుళ్ - వేదమందు, ఉళ్ - ప్రతిపాద్యుడై యున్న క్రియాపతి. ఇనై - ఈవస్తువులను, ఉణ్డ - ప్రళయకాలమందారగించిన, అవన్ - దేవత.

తా॥ పృథ్వ్యాదిపంచభూతములన్నిన్ని, పీనివలనఁబుట్టిన సకలచరాచరములన్నిన్ని సృజించి ఈసమస్తవస్తువులయందును వీనికిగోచరుండై శరీరములలో వ్యాపించిన జీవునివలె వ్యాపించియున్నవాడని నిశ్చయనిర్ణయమై ప్రకాశించుచున్న వేదములచేఁ బ్రతిపాదింపఁబడ్డ క్రియాపతియే ప్రళయకాలమందు సర్వమును దనగర్భమందుంచుకొని రక్షించిన దేవుఁడని — ఈపాట్టుయందు జగత్తుకు కారణాత్మకశరీరమనియు, పరమాత్మ శరీరియనియుఁ జెప్పఁబడినది.

నుదరజీవరునిలై విణ్ముదల్ ముళువదుమ్*
వదర్ముదలాయ్వై ముళుదుణ్ణ పరవరై*
పురమెరుమూన్ఱెరి త్తమరర్క్కు మటియన్ద*
అరనయనిన వులగళి త్తమైత్తళిత్తనే.

అ॥ నుదర్ - బ్రహ్మాదిదేవతలచే, అటివరుమ్ - లెక్కయుంచుటకశక్యమైన, నిలై - స్వభావ ముగల, విణ్ముదల్ - మూలప్రకృతిమొదలైన, ముళువదుమ్ - సమస్తవస్తువులను, వదర్ముదలాయ్ - శ్రేష్ఠకారణమై, అవై - ఆవస్తువులను, ముళుమ - సంపూర్ణముగా, ఉణ్ణ - (ప్రళయకాలమందు) సంహరించిన, పరవరై - పరాత్పరుడైన, (క్రియాపతి), అరనెరిత్తమరర్క్కు - ప్రసిద్ధియగునట్లు, ఒరు - అద్వితీయమైన, మూన్ఱుపురమ్ - త్రిపురములను, ఎరిత్తు - దహించి, ఉలగు - లోకములను, అళిత్తు - సంహరించియు, అయనినన - బ్రహ్మయని ప్రసిద్ధియగునట్లు, అమరర్క్కు - దేవతలకును, అటివు - జ్ఞానమును, ఇయర్ద్తు - ఇచ్చి, ఉలగు - లోకమును, ఆక్కైత్తు - సృష్టించి, ఉళిత్ - (ఆబ్రహ్మరుద్రులకు) అంతర్యామియైయున్నవాడు.

తా॥ సృష్టిసంహారకర్తలను, బ్రహ్మరుద్రాదులుండఁగా శ్రీమన్నారాయణుఁడే పరాత్పరుఁడనుటకుఁ గారణము — ఈబ్రహాదుల కిగోచరమైన మూలప్రకృతిమహదహంకారాది తత్త్వముల నన్నిన్ని, ఈబ్రహ్మాదులనున్ని స్వయముగా సృజించి ప్రళయమందు సంహరించుటయే. సృష్టిసంహారములను బ్రహ్మరుద్రాదులు చేయుచున్నటు ప్రసిద్ధియున్నను, అట్టి సృష్టిసంహారములను, బ్రహ్మకు తర్యామియైన దేవతలకు జ్ఞానోపదేశము చేసినకీర్తి బ్రహ్మాంతర్యామియైయుండియు రుద్రాంతర్యామియై త్రిపురసంహారముచేసినట్లువలె రుద్రాంతర్యామియైయుండుము తానే చేయుటచేత, అట్టి క్రియాపతియే పరాత్పరుఁడనుటయని — ఈపాశురమందు బ్రహ్మరుద్రాదులకుఁ బరత్వమును జెప్పెడి కుదృష్టులను నిరసించిరి.

ఉళనెనిలుళ నవనురువ మివ్వురువుగళ్*
ఉళనలనెని లవనురువ మివ్వురువుగళ్*
ఉళనెన వీలనెన వివై కుణముడై మైయిల్*
ఉళనిరు తగై మైయోడొళివిలర్ పరన్దే.

ఆ॥ ఉళనెనిల్ - ఉన్నాడన్నను, ఉళర్ - ఉన్నాడు, (అప్పుడు) ఇవ్వురువుగళ్ - ఈ చిదచిత్తులు, అవనురువమ్ - వానిస్థూలశరీరములైయుండును. ఉళనలనెనిల్ - లేడన్నను, ఉళర్ - ఉన్నాడు ; (అప్పుడు) ఇవ్వరువుగళ్ - ఈవస్తువులు, అవనరువమ్-వానినూత్మశరీరములైయుండును, ఉళనెన - ఉన్నాడనియు, ఇలనెన - లేడనియు, (అనెడి), ఇవై - భావాభావరూపములైన యీరెండింటిని, కుణముడైమైయిల్-గుణములుగాగలవాడుగనుక, ఇరు తగైమైయెదు - ఈరెండుస్వభావములతోగూడ, ఉళర్-ఉన్నవాడై, పరన్దు విరివిలర్ - అంతటవ్యాపించి, పూర్ణుడైయున్నాడు.

తా॥ ఈ పాట్టుచే "సర్వం శూన్యమ్" అనెడివానికి నుత్తరముచెప్పుచున్నారు. అది యెట్లనిన—లోకములలో సర్వపదార్థములున్న భావరూపములనియు అభావరూపములనియు రెండువిధములైయున్నవి. భావమనగా-కుందుమృత్పరమాణ్వాది సూక్ష్మావస్థను పొంది ఇప్పుడు దానినివిడిచి ఘటాదిస్థూలావస్థను బొందుట. అభావమనగా-ఇట్టిస్థూలావస్థను బొందినఘటాదులు తిరిపరమాణ్వాది సూక్ష్మావస్థను బొందుట. ఆదిగాక, ఒకపదార్థము లేదన్నచో ఇతరదేశకాలములయందున్న పదార్థము ఈదేశకాలములందు లేదనియర్థముగాని ఎప్పుడు లేదనుటయున్న లోకసిద్ధముగాదు. ఇప్పుడు ఈశ్వరుడు లేడన్నచో ఏదోయొక దేశకాలములయందున్న యీశ్వరుడీకాలమందుఁగాని యీదేశమందుఁగాని లేడనియర్థంబగుటచేతనున్ను సర్వశూన్యత్వ మునకుహానిసిద్ధము. మఱియొకహేతువు—అట్టియితరకాలదేశమందలి యీశ్వరుడీకాలదేశము లందు లేడనియన్నను ఈయభావపదార్థము వైఁజెప్పినరీతిగా నీశ్వరపదార్థకదేశమందున్న నియామ్యవస్తువైన జగత్తు సూక్ష్మావస్థను బొందినదనియే యర్థముగాన నీశ్వరుండు లేడన్న నీవు సూక్ష్మచిదచిద్విశిష్టమైన యీశ్వరుడున్నాడని చెప్పినట్లగుచున్నది. ఈశ్వరుడున్నాడని చెప్పెడి మేము వైఁజెప్పినరీతిగా స్థూలచిదచిద్విశిష్టుడైన యీశ్వరుడున్నాడని చెప్పుచున్నారముగాన మనము చెప్పెడు ఈశ్వరుండున్నాడులేడనెడి రెండుమాటలుకలన స్థూలసూక్ష్మచిదచిద్విశిష్ట మైన పరబ్రహ్మయైన శ్రీయఃపతి అంతట యీరెండు రూపములలో వ్యాపించియున్నాడనుట యత్రపతితమగా సిద్ధించినదిగాన నీకు సర్వశూన్యత్వము సిద్ధించదని—ఈపాట్టుచే ఆళ్వార్లు సర్వశూన్యవాదిని నిరసించిరి.

పరన్ద తణ్ణీర్వైయుళ్ నీర్దొఱు మ్పుర్న్దుళర్*
పరన్దవణ్మిదెన నిలవిశు మొళ్ళివఱ*
కరన్ద శిలిడన్దొఱు మిడన్దిగళ్ పొరుదొఱుమ్*
కరన్దిఱు మ్పుర్న్దుళ నివై యుణ్ణ కరనే. ౧౦

అ॥ ఇవై - ఈపదార్థములను, ఉణ్డు - సంహరించిన, కరక్ - దృఢప్రమాణసిద్ధుడైన జగత్పరుడు, పరన్ద-వ్యాపించియున్న, తణ్ - చల్లనైన, పరవైయుళ్ - సముద్రములోనున్న, నీర్‌తోఱుమ్ - జలపరమాణువులన్నిటిలోను, పరన్ద-విశాలమైన, అణ్డమిదెన - అండమందువలె -పరన్దుళ్ళ - వ్యాపించియున్న వాడును, నిలమ్ - భూమియందును, విసుమ్బు - ఆకసమందును, కరన్ద - అతినూత్మమెన, శీలిడన్దొఱుమ్ - అల్పశరీరములన్నిటిలోను, ఇడమ్ - ఆశరీరములందు తిగళ్ ప్రకాశించుచున్న, పొఱుడ్‌తొఱుమ్ - ఆత్మవస్తువులన్నిటిలోను, ఎఙ్గుమ్ - అంతట, ఒళివఱ - సంపూర్ణమై, కరన్ద-ఆదృశ్యుండై, పరన్దుళ్ళ - వ్యాపించియున్న వాడును॥

తా॥ జగత్సంహారకర్తయు, వేదప్రమాణసిద్ధుడైన సర్వేశ్వరుండు, అంతములేని సముద్రమునందలి జలకణము లన్నిటియందును, భూమ్యంతరిక్షాదిలోకములయందును, అందలి యతినూత్మమైన యచిద్వస్తువులయందును, అట్టి యచిద్వస్తువులలో వ్యాపించి ప్రకాశించుచున్న జీవాత్మలయందును విశాలమైన బ్రహ్మాండమందున్నట్టువలె క్రమలేకుండునటుల సంకోచములేకుండునటులను వ్యాప్తించి యితరుల కగోచరుండై వేంచేసియున్నాడని. ౧౦

‡‡ కరవిసుం బెరివళి నీర్‌నిల మివైమిశై *
వరనవిల్ తిఱల్‌వలి యళిశఙ్గెయాయ్ నిన్ఱ*
వరనడిమేల్ కురుగూర్ చ్చడగోపన్‌శొల్ *
నిరనిశై యాయిర త్తివై పత్తుమ్ వీడే. ౧౧

అ॥ కరమ్ - అతినూత్మమైన, విసుమ్బు - ఆకసమును, ఎరి అగ్నియును, వళి-వాయువును, నీర్ - జలమును, నిలమ్ - భూమియును, ఇవైమిశై - వీనిమైనున్న, పరన్-శ్రేష్ఠమైన, నవిల్ - శబ్దము, తిఱల్ - దాహాకశక్తియును, వలి - బలమును, ఆళి - శైత్యమును, పొశై - ఓర్పును, ఆయ్ - తనకుం బ్రకారముగాగలవాడై, నిన్ఱ - వేంచేసియున్న, పరన్-పరాత్పరుడైన శ్రీయఃపతియొక్క, అడిమేల్ - శ్రీపాదములమీద, నిరల్‌నిశై - శబ్దపుష్టియను అర్థపుష్టి రయుగుగల, కురుగూర్ - తిరునగరియే అవతారస్థానముగాగల, శడగోపన్-దుష్టులను జయించిన సమ్మత్‌ర్వార్లు, శొల్ - సాయించిన, ఆయిరత్తు - వెయ్యిపాశురములలో, ఇవైపత్తు - ఈపది పాశురములును, వీడు - సమర్పింపఁబడినవి.

తా॥ పృథివ్యాది పంచభూతములనున్నూ వానిగుణము-న రూపరసాదులనున్నూ శక్తిగాగలవాడైన శ్రీయఃపతియొక్క తిరువడికళయందు సమర్పించిన ఆప్తతములైన ఆళ్వార్ సాయించిన శబ్దార్థ శయ్యాసందర్భాదులతో నమరియున్న వెయ్యిపాశురములయందిలో యీపది పాశురములు ననుసంధించువారికి పరమపదము సిద్ధము అని—ఈపాశురముచే నీతిరువాయ్‌మొళిని యనుసంధించువారికి ఫలము చెప్పఁబడినది. ౧౧

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్.

ఱామానుజ తిరువడిగళే శరణమ్.

౨.౮ తిరువాయ్‌మొళి.

వీడుమిన్ ముఱ్ఱవుమ్* । వీడుశెయ్దు* ఉమ్ముయిర్
వీడుడైయానిడై * । విడుశెయ్ మినే. ౧

ఆ॥ ముఱ్ఱవుమ్ - విరోధివస్తువులన్నిటినిన్ను, వీడుమిన్ - విడువుడి, వీడుశెయ్దు - విడిచి, ఉమ్ముయిర్ - మీయాత్మలను, వీడుడైయానిడై - ఇల్లుగాగలవాడు అందు, వీడుశెయ్ మిన్ - విడువుడి.

తా॥ భగవదితరములైన సమస్తవస్తువులయందును సంగమును విడిచి మీకంతర్యామియైనే సర్వేశ్వరునియందు జీవాత్మను సమర్పించుడు. అనగా శేషియైన సర్వేశ్వరునికిం దనను శేషభూతునిగా నెంచవలయునట యని. ౧

**మిన్ని న్నిలైయిల* । మన్నుయి రాక్కై కళ్*
ఎన్ను మిడత్తు*ఇరైజై । యున్ను మిన్నీ రే.** ౨

ఆ॥ ఉయిర్ - ఆత్మ, మక్ - తనకభిమతముగా నెంచిన, ఆక్కైగళ్ - శరీరములు, మిన్నిక్ - మెరుపుకంటెను, నిలైయిల - స్థిరములైనవి కావు; ఎన్ను మిడత్తు - అనువిషయమును, నీర్ - మీరు, ఇరైజై - కొంచెము, ఉన్ను మిన్ - ఆనుసంధించుడి.

తా॥ చిరకాలవాసనాసిద్ధములైన దేహాదివిషయములను మెరుపుకంటెయస్థిరములనియెంచి తానియందు అభిమానమును విడువుండి యని,

నీర్ నుమ దెన్రివై * । వేర్ముదల్ మాయ్త్తు* ఇరైజై
శేర్మిక్* ఉయిర్క్కుద । నేర్ నిరైయిల్లే. ౩

ఆ॥ నీర్ - మీరు, నుమను - మీది, ఎన్ను - ఆనెడి, ఇవై - అహంకారమమకారములను, వేర్ముదల్ - వేరుతోపుడ, మాయ్త్తు - ఛేదించి, ఇరైజై - సర్వేశ్వరుని, శేర్మిక్ - పొందుడి. ఉయిర్క్కు - ఆత్మకు, అదనేర్ - దానితోసమానమైన, నిరై - ఆధిక్యము, ఇల్లై - లేదు.

తా॥ ఆత్మనాశకరంబులైన యహంకార మమకారములను సమూలముగా విడిచి సర్వేశ్వరుని యారాధియించుడి. ఆత్మకు నాసర్వేరుని యారాధియించుటకంటె నధికమించుతంతయులేదు. ౩

ఇల్లదు ముళ్ళదుమ్ । అల్లదవనురు*
ఎల్లై యిలన్నలమ్*। పుల్గు పఱ్ఱఱ్ఱే. ౪

ఆ॥ ఇల్లదుమ్ - అనిత్యమైన అచేతనమువలెను, ఉళ్ళదుమ్ - నిత్యమైన ఆత్మవలెను, అల్లదు - కానట్టి, ఎల్లయిల్ - అంతములేని, అన్నలమ్ - ఆట్టి యానందముగలవాడైన, ఆవర్ - ఆపర్వేశ్వరునియొక్క, ఉరు - స్వరూపమును, పఱ్ఱు - ఇతరసంగములను, ఆఱ్ఱు - విడిచి, పుల్గు - ఆశ్రయించుమా.

తా॥ చేతనాచేతనములకంటె విలక్షణుండై మితిలేని యానందముగలవాడైన యా పర్వేశ్వరుని యితరసంగములను విడిచి యాశ్రయించుమాయని. ౪

అఱ్ఱదు పఱ్ఱనిల్* । ఉఱ్ఱదు వీడుయిర్*
శెఱ్ఱఱ మన్నుజీల్* । అఱ్ఱిఱై పణి శెయ్. ౪

ఆ॥ పఱ్ఱు - (జీవునికి) ప్రకృతిసంబంధము, అఱ్ఱదు ఎనిల్ - పోయినదన్నచో, ఉయిర్ - ఆత్మ, వీడు - ఆత్మప్రాప్తిరూపమైన మోక్షమును, ఉఱ్ఱదు - పొందినదియే అదు-అయాత్మ ప్రాప్తిరూపమైన మోక్షమును, శెఱ్ఱు-విడిచి, మన్నుజీల్-(నిరతిశయపురుషార్థమును) పొంద తలచినయెడల, అఱ్ఱు - ఇతరములనువిడిచి, ఇఱై - సర్వేశ్వరుని, పణి - ఆశ్రయించు.

తా॥ ప్రకృతిసంబంధముచే తనజ్ఞానానందాదులు ప్రకాశించకుండెడి యాజీవాత్మకు అట్టి ప్రకృతిసంబంధము నివర్తించినచో జ్ఞానానందాది తనస్వరూపము ప్రకాశించినను, అంతమ్మాత్రమునకే తృప్తుడుగాక నిరతిశయంబు సెక్కు-వైన యానందము ననుభవించవలయునన్నచో నాప్రకృతిసంబంధమును విడుచునప్పుడే శ్రీయఃపతియొక్క శ్రీపాదముల నాశ్రయింపవలయువని. ౪

పఱ్ఱిలనీశనుమ్* । ముఱ్ఱవుమ్ నిన్ఱనన్*
పఱ్ఱిలై యాయ్*అవన్ ముఱ్ఱిలడఙ్గే. ౬

ఆ॥ ఈశనుమ్ - సర్వేశ్వరుడును, పఱ్ఱిలన్ - ప్రతియుక్తుడై, ముఱ్ఱవుమ్-సర్వులకును సమానుడై, నిన్ఱనన్ - ఉన్నాడు. పఱ్ఱిలై యాయ్-(నీవును) ప్రతిగలవాడవై, అవన్-ఆసర్వేశ్వరునియొక్క, ముఱ్ఱిల్-సర్వవిధకైంకర్యములయందును, అడఙ్గు-అంతర్భవించియుండుమా

తా॥ సర్వేశ్వరుడట్టి గొప్పవాడైనను భక్తులయందు ప్రీతియుక్తుడయ్యేయుండునుగాన మీరున్ను ఆసర్వేశ్వరునియందు భక్తిగలవారై వానికి సర్వవిధకైంకర్యములను జేయుండని. ౬

అడఙ్గెళిల్ శమ్బత్తు* । అడఙ్గక్కణ్ణు* ఈశ
నుడఙ్గిళి లఱిన్దు । అడఙ్గుగ వుళ్ళే. ౭

ఆ॥ అడఙ్గెళిల్ - అంతటనుశోభనమైన, శమ్బత్తు - సంపత్తును, అడఙ్గు-సంపూర్ణముగా, కణ్ణు - ఆనుసంధించి, అడఙ్గిళి - పూర్ణసుందరమైన, ఈశు-ఈశుడు, ఈశన్-మాస్వామిది, ఎన్ను - అని యనుసంధించి, ఉళ్ళే - దానిలో, అడఙ్గుగ - అంతర్భవించుము

పా॥ ఉభయవిభూతులనియందే మహాసంపత్తులుగల నాసర్వేశ్వరుని మనమెట్లుగాఁజొంచెదమని సంకోచింపక అవిభూతిలోఁజేరిన తనమగుఁడ నాసర్వేశ్వరుని సంపత్తుగా ననుసంధింపమని.౭

ఉళ్ళముఱై శెయల్* । ఉళ్ళవిమ్మూన్ఱైయుమ్*
ఉళ్ళిక్కెడుత్తు*ఇఱై । యుళ్ళిలొడుఙ్గే. ౮

ఆ॥ ఉళ్ళమ్ - మనస్సు, ఉఱై - వాక్కు, శెయల్ - శరీరము, ఉళ్ళ - (జీవునికిగాను) ఏర్పడియున్న, ఇమ్మూన్ఱైయుమ్ - ఈమూడింటిని, ఉళ్ళి-(వీనిప్రయోజనమును) ఆలోచించి, కెడుత్తు - (వీనికివిషయావర్తప్రావణ్యమును) భంగపరచి, ఇఱైయుళ్ళిల్, స్వామివిషయమందు, ఒడుఙ్గే - చేర్చుమా.

తా॥ సర్వేశ్వరుని సేవాసాధనములచేత నాశ్రయించెదమనినచో, ముందు సర్వేశ్వరునిచే నిర్వర్తింపఁబడియున్న పనోవాక్కాయములను, సర్వేశ్వరుని ధ్యానముఁజేయుటకును సుఖానుసం

ధ్యానముచేయుటకును కైంకర్యముచేయుటకు నిచ్చినవానినిగా నెంచి వానిని నితరవ్యాపారముల నుండి మఱలించి వీనినే సాధనములుగాచేసికొని భగవంతుని నాశ్రయించమని. ౯

ఒడుఁజ వవర్గణ్* । ఒడుఁబ్గలు మెల్లామ్*
విడుమ్ పిన్నుమాకైక్కు* । విదుమొబ్బుఁ దెణ్ణీ. ౯

ఆ॥ అవర్గణ్ అసత్యేశ్వరునియందు, ఒడుఁ - ఇంద్రియములమ వేర్పఁగా, ఒడుఁబ్గలు మెల్లామ్-జ్ఞానసంకోచకరంబులైన యవిద్యాదులన్నియు,విడుమ్-విడిచిపోవును. పిన్నుమ్-తరువాత, ఆకైక్కు - శరీరము, విదుమొబ్బుఁదు-ఆత్మనువిడుచుకాలమును, ఎణ్ణ్-ప్రతీక్షించుచుండుమా.

తా॥ పైచెప్పిన ప్రకారము భగవంతునియందుఁదమ మనోవాక్కాయములను జేర్చినయెడల భగవత్సేవైకకైంకర్య విరోధులన్నియు నశించును. తరువాత నీశరీరావసాన కాలమందు భగవత్ప్రాప్తి సిద్ధముగనుక నీశరీరావసానమును నిరీక్షించియుండుమాయని. ౯

ఎన్పెరుక్కున్న లత్తు* । ఒణ్పొరుళీఱిల*
వణ్బుగళ్ నారణ్* । తిణ్కళల్ శేరే. ౧౦

ఆ॥ ఎణ్ - సఖ్యులను, పెరుక్కు - అతిక్రమించియున్నవియు, అన్నలత్తు-అట్టిరూపానంద మూగలవియు, ఒణ్ - తేజోరూపములుసైన, పొరుళ్ - గుణములనున్ను, ఈఱిల - అవధిలేని, వణ్ - సుందరంబులైన, పొరుళ్ - గుణములమన్నుగల, నారణ్ - శ్రీమన్నారాయణుని యొక్క, తిణ్ - దృఢములైన, కళల్ - శ్రీపాదములను, శేర్ - ఆశ్రయించుమా.

తా॥ జ్ఞానానందస్వరూపులైన జీవాత్మలకును, అనంతములైన సకలకల్యాణగుణగణంబులకు నాశ్రయంబైన శ్రీమన్నారాయణుఁడే సమస్తమైన వారికిని నాశ్రయణీయుఁడుగాన, ఆశ్రితులను నెల్లప్పుడు విడువకుండ రక్షించెడి స్వభావముగల యాశ్రీమన్నారాయణునియొక్క శ్రీపాదములు నాశ్రయించుమా యని—ఈపాశురముచే ద్వయమహామంత్రమొక్క అర్థమును సాయించిరి. ౧౦

శేర్ త్తడమ్* తెన్కురు । గూర్ చ్చడగోప్* శొల్*
శీర్ త్తొడై యాయిరత్తు* । ఓర్ త్త విప్పత్తే. ౧౧

ఆ॥ శేర్ - చేరియున్న, తడమ్ - చెరువుగల, తెఱ్ - అందమైన, కురుగూర్ - కురుకాపురిని వాసస్థానముగాఁగల, తడగోప్ఱ-నమ్మాళ్వార్లు, శొల్ - పాయించిన, శీర్-(సర్వేశ్వరుని) కల్యాణగుణములను, తొడై-గుచ్చియున్న, ఆయిరత్తు-పెయ్యిపాశురములలో, ఇప్పత్తు-ఈపది పాశురములు, ఓర్ త్త - ఆలోచించి పాయింపబడినవి.

తా॥ తటాకములచేనిండి సుందరమైయున్న, కురుకాపురియందు వేంచేసియున్న నమ్మాళ్వార్లు, భగవత్కల్యాణగుణ ప్రతిపాదకములైన యీపదిపాశురములను చేతనుల హితార్థమై పాయించిరి యని. ౧౧

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్.

ఈయర్ తిరువడిగళే శరణమ్.

3 - వ తిరువాయ్‌మొళి.

పత్తుడై యడియవర్ క్కెళియవ నిఱైగళుక్కరియ
విత్తగ *మలర్ మగళ్విరుమ్బుమ్ నమరుమ్వెఱలిగళ్*
మత్తుఱు కడై వెణ్ణెయ్ కళవిని లురవిడై యాప్పుణ్ణు*
ఎత్తిఱ మురలినో డిన్నెన్ఱిరున్దేఱియ నెఱివే. ౧

ఆ॥ పత్తుడై - భక్తిగల, అడియవర్‌క్కు - దాసులకు, ఎళియవ - సులభుండును, నిఱైగళుక్కు - భక్తిలేనివారికి, అరియ - (పొందుటకు) దుర్లభుండును, విత్తగ - ఆశ్చర్య భూతుండును, మలర్‌మగళ్ - కమలవాసినియైనశ్రీదేవి, విరుమ్బుమ్ - ఆశ్రబడదగినవాడును, వెఱలిగళ్ - పొందుటకు, అరుమ్ - దుర్లభుండునైన, నమ్‌అడిగళ్ - మనస్వామి, మత్తు - కవ్వము చే, ఉఱు - కష్టపడి, కడై - చిలికిన, వెణ్ణెయ్ - వెన్నయొక్క, కళవినిల్ - దొంగతనము నందు, ఉరవిడై - పశ్చాత్తలముననందు, ఆప్పుణ్ణు - కట్టబడినవాడై, ఉరలినోడు - రోలుతో, ఇన్నెన్ఱిరున్ద - చేరియుండి, ఏఱ్ఱియ - ఎక్కి-క్కిదుఃఖించిన, ఎళివు - సౌలభ్యము, ఎత్తిఱమ్ - ఏ మాశ్చర్యమో ?

తా॥ సర్వేశ్వరుని సేవించపలయునని యాపేక్షగలవారికి సేవించుటకు సులభుండును, అట్టి యాపేక్షలేనివారికి సేవించుటకశక్యుడునై, ఇట్టి యాశ్చర్యభూతుండై శ్రీమహాలక్ష్మీకిగూడ యాశ్రబడందగినస్వభావముగల మనస్వామియైన సర్వేశ్వరుడు, యశోదాదేవి కష్టపడి చిలికి పెట్టిన వెన్నను దొంగతనముచేసెత్తి యారగింపఁగా, అప్పుడాయశోదాదేవి కోపగించి చిన్న త్రాడుతో నొమ్మును రోలుకుచేర్చికట్టఁగా నప్పడెక్కి-క్కిదుఃఖించిన సౌలభ్యమే మాశ్చర్యమో! యని ఆసౌలభ్యగుణమును నమ్మాళ్వారు అనుభవించి పరవశులైరి. ౧

మూ:—ఎళివరు మియల్వినన్ నిఱై వరమ్బుల పలపిఱప్పాయ్*
ఒళివరు ముఴునలమ్ ముదలిల కేడిల వీడామ్*
తెళిదరు నిఱై మెయ దొళ్వినిలన్ముఴువదు మిఱై యోగ్*
అళివరు పురుళినో డగ త్తనన్ పుఱ త్తన నమ్మెన్నై ౨

శా॥ ధనాది యితరప్రయోజనముల నపేక్షించిచ్చి తనపద్దనుండి వారికోరికలను నెర వేర్చుకొనిపొయ్యెడి యభక్తులను వదలి, అవ్యవప్రయోజనులైవచ్చిన భక్తులలోఁగలిసి, అభక్తులకు దుర్లభుండై భక్తులకు నులభుండైయున్న మాస్వామియొక్క కల్యాణగుణములను మిక్కిలి విమర్శించి శ్రాతింబగళ్ళు పాడియు తృప్తినొందనివాడనైతివని. ౧౦

కుడైన్ద వణ్బుణమ్ తుఱ్ఱాయ్ ముడియానై *
అడైన్ద తెయ్వరుగూర్ చ్చడగోపన్*
మిడైన్ద శొల్తోడై యాయిర త్తివ్వత్తు*
ఉడైన్ద నోయ్‌గళై యోడువిక్కుమే. ౧౧.

అ॥ వణ్బు - తుమ్మొదలు, కుడైన్ద - ప్రవేశించి, ఉణ్బుమ్ - మధుపానము జేయుచున్న, తుఱ్ఱాయ్ - తిరుత్తుఱ్ఱాయిమాలను, ముడియానై - శిరస్సునందుగల సర్వేశ్వరుని, అడైన్ద-

అశ్రయించిన. తెళ్ - సుందరమైన, కురుగూర్ - తిరునగరియందు వేంచేసియున్న, శడగోపన్ - నమ్మా ళ్వార్లనెక్కు మిడైన - నిండియున్న, శొల్ తొడై - శ్రీసూక్తిమాలికయైన, ఆయిర త్తిప్పత్తు - వెయ్యిపాశురములలో నీపదిపాశురములు, నోయ్‌గళై - మహావ్యాధులను, ఉడైన్ద - తుపళలను బాపులేపి, ఓడువిక్కుమ్ - పారిపోవునట్లునుచేసును

తా॥ ఆధిరాజ్యసూచకమైన తిరుత్తుళాయిమాలగల సర్వేశ్వరుని యాశ్రయించిన నమ్మా ళ్వార్లుపాయించిన మధురమైన పదములచే నమరియున్న నీపదిపాశురములే సమస్తవ్యాధులను బోగొట్టునని, ౧౧

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్

జీయర్ తిరువడిగళే శరణమ్.

---

౮ - వ తిరువాయ్‌మొళి.

ఆవతారిక - ఈతిరువాయ్ మొళిలో, సర్వేశ్వరుడక్కృతిముండై యాశ్రితులతో సంశ్లేషించువని వానియార్జవగుణమును పాయించుచున్నారు.

ఓడుమ్ పుళ్ ఏఱి* శూడుమ్ తణ్ తుళాయ్*
నీడు నిన్ఱవై * ఆడుమమ్మానే. ౧

ఆ॥ అమ్మాళ్ - స్వామియైనశ్రీయఃపతి, పుళ్ - పక్షియైన గరుత్మంతుని, ఏఱి - ఎక్కి, ఓడుమ్ - వేంచేయును. తెణ్ - చల్లని, తుళాయ్ - తిరుత్తుళాయమాలను, శూడుమ్ - ధరించును. నీడునిన్ఱ - చిరకాలము వసించి, ఆవై - వారితో, ఆడుమ్ - సంశ్లేషించును.

తా॥ గరుత్మంతుడు భగవంతునికిఁ గైంకర్యముజేయవలయునని తలఁచినప్పు డాతోటికను నెరవేర్చుటకును, అచ్చటచ్చటనున్న నిత్యసూరులకు సేవసాయించుటకును తనవామాంశమైన గరుత్మంతునిమీఁద వేంచేసి యచ్చటచ్చట సర్వేశ్వరుడుసంచరించియు, తనఖేదము సహింపక తిరుత్తుళాయి వాడునప్పుడు దానిప్రీతికొఱకై తా వాతిరుత్తుళాయిని ధరించియు, ఇట్లుభక్తులతో నిత్యసంశ్లేషముగలవాఁడై యుండునని. ౧

అమ్మానాయ్ పిన్నుమ్* ఎమ్మాణ్బు మూన్ఱాగి*
వెమ్మా వాయ్‌క్కిణ్ఱ* శెమ్మా కణ్ణనే. ౨

అ॥ అమ్మాళాయ్ - స్వామియైనవాఁడును. వెమ్ - క్రూరమైన, మా - గుఱ్ఱమైవచ్చిన కేశియనెడి రాక్షసునియొక్క, వాయ్ - నోటిని, కీణ్ణ - చీల్చినవాఁడును, శెమ్ - ఎఱ్ఱని, మా - విశాలమైన, కణ్ణ్ - నేత్రములుగలవాఁడునైన సర్వేశ్వరుండు, పిన్నుమ్ - మఱియు, ఎమ్మాణ్బుమ్ - సుందరమునైన సమస్తవతారములుగలవాఁడై, ఆనాగ్ - ఆయెను.

తా॥ ఆస్వామి యాత్రిక రక్షణార్థమై యతిసుందరములైన యనేకాపతారములెత్తెను; అప్పుడు తనమ మ్రింగవచ్చిన కేశియనెడి రాక్షసుని జంపి యాత్రికవిరోధులను బోగొట్టి, ఆప్రీతి చేసెట్టిని వేత్రములుగలవాడై యుండెనని. ౭

కణ్ణావా నెన్నుమ్* మణ్ణోర్ విణ్ణోర్క్కుమ్*
తణ్ణార్ వేఙ్గడ* విణ్ణోర్ వెఱ్ఱనే. ౩

ఆ॥ మణ్ణోర్ - భూమియందు నివసించెడి మనుష్యులకును, విణ్ణోర్క్కు - ఊర్ధ్వలోకములలో వసించెడిదేవతలకును, ఎన్నుమ్ - ఎల్లప్పుడును, కణ్ణావా - శ్రేతముగానుండెడిస్వేశ్వర్యుడు, తణ్ - శైత్యముచే, ఆర్ - పూర్ణమైన, వేఙ్గడమ్ - వేఙ్కటాచలమనెడి, విణ్ణోర్ - నిత్యనూరుల (నిత్యవాసముజేసెడి,) వెఱ్ఱ్ - పర్వతమునందు వేంచేసి యున్నాడు.

తా॥ సర్వజ్ఞులై దేవతలకును ఆజ్ఞాలైన మనుష్యులకును, జ్ఞానప్రదానముజేయుచు పరమపదమందువేంచేసి యుండువాడు, సంసారులకొఱకై నిత్యనూరి సేవ్యంబైన చల్లని వేఙ్కటాద్రియందు వేంచేసియున్నాడని. ౩.

వెఱ్ఱ్వాయ్ నెడుత్తు* ఒఱ్ఱమినియే*
నిఱ్ఱుమమ్మాళ్ శీర్* కఱ్ఱవై గలే. ౪

ఆ॥ ఒన్ఱు - ఒక, వెఱ్ఱ్ - పర్వతమును, ఎడుత్తు - ఎత్తి, ఒఱ్ఱమ్ - ఆయాసము, ఇన్ఱియే - లేకనే, నిఱ్ఱుమ్ - నిలిచెడి, ఆమ్మాన్ - స్వామియొక్క, శీర్ - కల్యాణగుణములను, వైగల్ - ప్రతిదినమును, కఱ్ఱుమ్ - అభ్యసించెదను.

తా॥ దేవేంద్రుండు గోపలమీఁదఁ గోపగించి సప్తరాత్రమును రాళ్లవర్షమునువర్షింపఁగా నప్పు డాగోపలయందుఁగారుణ్యముచే యవాయాసముగా గోవర్ధనపర్వతమునెత్తిరక్షించిన పరమదయాళుడైన స్వామియొక్క కల్యాణగుణములను ప్రతిదినమభ్యసించెదనని. ౪.

వైగలుమ్ వెణ్ణెయ్* కైకలన్దుణ్ణాన్*
పొయ్‌కలవాదు* ఎన్ మెయ్‌కలన్దానే. ౫

ఆ॥ వైగలుమ్ - ఎల్లప్పుడును, వెణ్ణెయ్ - వెన్నను, కైకలన్ద - చేతులతోఁగలిపి, ఉణ్ణాన్ - ఆరగించిన కృష్ణుడు - ఆబద్ధములేక, ఎన్ - నాయొక్క, మెయ్ - శరీరమునందు, కలన్దాన్ - కలిసియుండెను.

తా॥ గోపస్త్రీలు దాచి యుంచిన వెన్నమ్మగనిచెట్టి తనచెండుచేతులతోఁగలిపి యారగించిన సర్వేశ్వరుడు, వెన్న చేఁబూయబడిన నిగ్రహముతోనువచ్చి నాశరీరమునందుఁగలిసి వేంచేసియుండెనని, ౫.

కలన్దెన్నావి* నలజ్గోళ్ నాదన్*
పులన్‌కోళ్ మూన్ఱాయ్* నిలమ్ కొణ్డానే. ౬

అ॥ కలన్ద - కలిసియుండి, ఎన్నావి - నాయాత్మయొక్క, నలమ్ - శేమత్వమునెడి మంచి తవమును, కొళ్ - ఆంగీకరించిన, నాదన్ - స్వామి, పులన్ - ఇంద్రియములను, కొళ్ - ఆకర్షించి, మాణాయ్ - వామనబ్రహ్మచారియై, నిలమ్ - భూమిని, కొణ్డాన్ - స్వాధీనపఱుచుకొనెను.

తా॥ సకలజనమనోహరంబైన వామనావతారంబెత్తి మహాబలివద్దనున్న భూమిని తనకధీనపఱచుకొనిన నాథుఁడు, ఈదివ్యచేష్టితములను నాతుఁగనుపఱచి నాశరీరమందుండి నన్ను దాసుని గాఁజేసుకొనెనని. ౬

కొణ్డానేళ్ వియ్ డై * ఉణ్డా నేళ్ నై యుమ్ *
తణ్డామమ్ శెయ్దు *ఎన్ ఎణ్డానానే. ౭

అ॥ ఏళ్వ్యై - సప్తవృషభములయొక్క (ప్రాణములను), కొణ్డాన్ - తీసినవాఁడును, ఏళ్వ్యై - సప్తలోకములను, ఉణ్డాన్ - ఆరగించినవాఁడునైన శ్రీయఃపతి, తణ్ - చల్లని, తామమ్ - పరమపదమందున్న (ప్రీతిని) శెయ్దు - (నాయందు) చేసి, తాన్ - తాను, ఎన్ - నాయొక్క, ఎణ్ - మనోరథప్రకారము, ఆనాన్ - ఆయెను.

తా॥ ప్రళయకాలమునందు సప్తలోకములనాగించుట, నప్పిన్నప్పి రాట్టివాహోమంబొనర్చియేడువృషభములను జంపుట, ఇటిమొదలగుదివ్యచేష్టితములను జూచి నేనాభగవంతునికిదాస్యముజేయవలయునని యపేక్షించగా, వామనోరథమును నెరవేర్చి నాయందత్రిప్రేమజేసెనని, ౭

ఆనా నానాయిన్ * మీనో డేనుమ్ *
తా నానానిన్నిల్ * తానాయ శ్శబ్దే. ౮

అ॥ ఎన్నిల్ - నాయందు, తానాయ - తానుజేసిన, శబ్దం - సంగమునే, తాన్ - తాను, ఆనాయిన్ - గొల్లవాఁడై, ఆనాన్ - అవతరించెను, మీనోడు - మత్స్యావతారముతోఁగూడ, ఏనముమ్ - వరాహమై, ఆనాన్ - అవతరించెను.

తా॥ నాయందున్నప్రీతిచే భోగ్యమైన తనచేష్టితములను నాకనుభవము జేయించుటకై సర్వేశ్వరుండు కృష్ణమత్స్యవరాహావతారములు మొదల గనేకావతారంబులనెత్తెనని. ౮

శబ్దు శక్కరమ్ * ఆరైయిల్ కొణ్డాన్ *
ఎబ్దుమ్ తానాయ * నబ్దిల్ నాదనే. ౯

అ॥ ఎబ్దుమ్ - దేవమనుష్యాది సమస్తజాతులలోను, తానాయ - తానవతరించినవాఁడై, నబ్దిల్ - మనయొక్క, నాదన్ - స్వామియైన శ్రీయఃపతి, ఆమ్ - సుందరంబులైన, కైయిల్ - శ్రీహస్తములయందు, శబ్దశక్కరమ్ - శబ్దచక్రములను, కొణ్డాన్ - ధరించెను.

తా॥ నన్నుపఱచుకొనుటకై శ్రీయఃపతి యవతరించిన దివ్యావతారము లన్నిటిలోను శబ్దచక్రాది సమస్తదివ్యాయుధములతో నవతరించెనని. ౯

నాదన్ శాలజ్గిల్ * పాద నెన్మ్యాన్ *
ఓదమ్మ్వాల్ కీళిర్ * వేద నీరనే.

ఆ॥ పాదక్ - సమస్తములకు స్వామియు, భూమిని, కోళ్ - ఆక్రమించిన, పాదక్ - తిరువడికళ్లుగలవాడును, ఎన్నుమ్మక్ - నాకుస్వామియైనవాడుకాన, క్రియాపతియొక్క, ఓద మ్మెళ్ - సముద్రమువలె, కిళర్ - పొంగుచున్న, కేదమ్ - కేదములచేబరిపాదింపబడిన, పీరక్ - ఆర్జవగుణముగలవాడు.

తా॥త్రివిక్రమావతారంలెత్తి సమస్తలోకములను గొలిచిన క్రియాపతియొక్క విరవధికమైన కల్యాణగుణములను, సముద్రమువ్వొంగునట్లు పైపైవర్ధిల్లుచున్న కేదములే చెప్పవలెనుగాని మఱి యొకరికిసాధ్యంబని. ೧೦

‡‡ నీర్‌పుర్వై వణ్ణక్* శీర్ శడగోపక్*
నేర్‌దలాయిరత్తు* ఓర్‌దలివై యే. ೧೧

ఆ॥ నీర్‌పుర్వై - జలమువంటి, వణ్ణక్ - స్వభావముగల క్రియాపతియొక్క, శీర్ - కల్యాణగుణములను బ్రతిపాదించెడి, శడగోపక్ - నమ్మళ్వార్లు, నేర్‌దల్ - పాయించిన, ఆయిరత్తు వెయ్యిపాశురములలో, ఇవై - ఈపదివాశురములు, ఓర్‌దల్ - విచారించి సాయించబడినవి.

తా॥ అతిశీతలమై భోగ్యమైన తిరుమేనిగల సర్వేశ్వరునియొక్క వాత్సల్యాది మహాగుణముల ననుసంధించి సంసారు లుజ్జీవింపటకై పరమకారుణికులైన నమ్మళ్వార్లు, ఆ గుణముల నీ తిరువాయ్‌మొళిలో పాయించిరని. ೧೧

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్.

జీయర్ తిరువడిగళే శరణమ్.

---

೯ - వ తిరువాయ్‌మొళి.

అవతారిక:—ఈతిరువాయ్‌మొళిలో, సర్వేశ్వరుడాళ్వార్లను సంశ్లేషించుటకై వారి సమీపమందు వేంచేపినప్పుడా సర్వేశ్వరుని యాళ్వార్లు సేవించి తృప్తులై, ఆయనుభవరసమును పాయించుచున్నారు.

‡‡ ఇవై యుమ్ మవై యుమ్ మువై యుమ్ మివరు మవరు మువరుమ్*
యవై యుమ్ యవరుమ్ తన్ను ళ్ళే యాగియు మాక్కి-యుమ్ కాక్కుమ్*
అవై యుళ్ తనిముదలెమ్మా కణ్ణపిరా నెన్న ముదమ్*
శువై యర్ తిరుని మణాళ నెన్నుడై చూళ్ళులొ నే. ೧

ఆ॥ ఇవైయుమ్ - సమీపమందున్నవియు, ఆవైయుమ్ - దూరమందున్నవియు, ఉవైయుమ్ - మధ్యమమందున్నవియైన ఆచేతనవస్తువులనును, ఇవరుమ్ - సమీపమందుండువారును, అవరుమ్ - దూరమునందుండువారును, ఉవరుమ్ - మధ్యమందుండు వారునైన చేతనవస్తువుల నును, యవైయుమ్‌యవరుమ్ - సమస్త చేతనాచేతనవస్తువులనును, తన్నుళ్ళే - తనలో, ఆగియుమ్ - చేతుకొనియు (అవగా సంహారముజేసియు), ఆక్కియుమ్ - తిరిగిసృష్టించియును, కాక్కుమ్ -

రక్షించువాడును, అవైయత్ - అవస్తువులలో వ్యాపించియుండువాడును - తనిముదల్ - అద్వితీయుండుసైనకారణభూతుండును, ఎమ్మాక్ - నాస్వామియు, కణ్ణపిరాక్ - సులభుండుసైన ఉపకారకుండును, ఎన్నుముదమ్ - నాకు భోగభూతుండును, కువైయక్ - రసికాగ్రగణ్యుండుసైన, తిరువిక్ మజార్భాక్ - శ్రీయఃపతి, ఎన్నుడై - నాయొక్క, కూళ్పులార్భాక్ - ఇరుపార్శ్వముల యందున్నాడు.

తా॥ చేతనాచేత నాత్మకంబులైన సమస్తలోకంబులను ప్రళయకాలమునందు సంహరించి తనలోనుంచుకొనియు, తిరిగి సృష్టికాలమునందు సృజించియు, అంతర్యామియైయుండి యు రక్షించెడి పరమకారణభూతుండును, అతిసులభుండును, నాకుభోగ్యభూతుండును, పరమరసికుండునసైన శ్రీయఃపతి నన్ను వశపఱచుకొనుటకై నాయిరుపార్శ్వముల యందు వాసము జేయుచున్నాడని. ౧.

కూళ్పల్పలపల వల్లాల్ తొల్లైయఱ్కాల త్తులగై *
కేళ్వలొన్ఱాగి యిడన్ద కేళవనెన్నుమై యన్నార్ *
వేళ్వమరుప్పై యొశిత్తార్ విణ్ణవర్ క్కిణ్ణలరియార్ *
ఆళ్వనెడుఙ్గడల్ శేర్న్దా నవనె న్నరుగ లీలానే. ౨

ఆ॥ పలపల - అనేకవిధములైన, కూళ్పల్ - ఆహారములను, వల్లాల్ - ఎత్తుటకుసమర్థుండును, తొల్లై - ప్రాచీనమైన, ఆమ్ - అందమైన, కాలత్తు కాలమందు, (ఆనగానీవరాహకల్పాదియందు) కేళ్వలొన్ఱాగి - ఆసదృశమైన వరాహమై, ఉలగై - లోకములను, ఇడన్ద - ఆణ్మళిత్తిలోనుంచి వేరుపఱచినవాడును, కేళవ - ప్రశస్తమైన కేశములుగలవాడును, ఎన్నుడైయన్నార్ - నాస్వామియు, వేళ్వమ్ - కువలయాపీడమనెడి యేనుఁగుయొక్క, మరుప్పై - కొమ్ములను, ఒశిత్తార్ - విరిచినవాడును, విణ్ణవర్క్కు - దేవతలకుఁగూడ, ఎణ్ణరియార్ - తలంపుటకశక్యుండును, ఆళ్వ - లోతుగల, నెడుమ్ - విశాలమైన, కడల్ - క్షీరాబ్ధియందు, శేర్న్దా - పవ్వళించినవాడుసైన, అవన్ - శ్రీయఃపతి, ఎన్నరుగలీలానే - నాసమీపమునందున్నాడు.

తా॥ ఆసర్వేశ్వరుండు, దేవతలకు సేవపాయింపఁబట్టి శ్రీరాధికి వేంచేసియు, ఆచ్చటపోయి సేవించుట కళకక్తులైన భక్తులకొఱకై రామకృష్ణాద్యవతారంబులై త్తియు, ఆయా యవతారములయందుఁజేసిన కువలయాపీడమునుసంహరించుట్ససముద్రములోమునిగియున్న భూమిని యెత్తుకొనివచ్చుటమొదలగు దివ్యచేష్టితముల నాచరించియు, సర్వజ్ఞులైన దేవతలకుఁగూడ ఇట్టివాడనితలంచుట కళకక్యుండై వేంచేసియున్న మాస్వామి యాదివ్యచేష్టితములను నాకుఁగనుపఱచుచు నాసమీపమునందు వేంచేసియున్నాడని.

అరుగలీలాయ నెరుమ్మో రమరర్గ ళాదిముదల్వర్ *
కరుగియనీల నన్మేనివణ్ణ నెన్దామరైక్కణ్ *

పొరుళిలై ప్పుళ్ళువన్దేఱుమ్ పూమగళార్ తనిక్కేళ్వన్*
ఒరుకదియిల్ శుమ్బై తన్ది ట్రొళిల నెన్నొడుడనే. 3

అ॥ ఆరుగల్ - వినాశము, ఇల్ - లేనిదియు, ఆయ - నిత్యమైనదియు, పెరుమ్ - మిక్కి లేనివియునైన, పీర్ - కల్యాణగుణములుగలవాడై, అమరర్‌గళ్ - దేవతలకు, ఆది - కారణ భూతుండై, ముదల్వన్ - ప్రధానుండై, కరుమియ - సర్వులైన, సీలమ్ - నీలార్ణముఖలి, నల్ - విలక్షణమైన, మేనివణ్ణన్ - తిరుమేనుకాన్తిగలవాడై, శెమ్ - ఎఱ్ఱని, తామరై - తామరపువ్వు వంటి, కణ్ణన్ - నేత్రములుగలవాడై, పార - ఆమరియాన్న, నిఱై - తొక్కలుగల, పుళ్ - గరుత్మంతుని వైన, ఊర్ది - ఆళువాడి, ఏఱుమ్ - ఎక్కువాడై, పూమగళార్ - పుష్పపుత్రికయైన పిరాట్టికి, తనిక్కేళ్వన్ - అద్వితీయనాయకుండైన సర్వేశ్వరుండు, ఎన్నొడుడనే - నాతో గూడనేయుండి, ఒరుకదియిల్ .. ఒకమార్గమునే, శుమై - భోగ్యశరీరమును, తన్దిట్టు - ఇచ్చి, ఒళిలిల్ - విడువకయున్నాడు.

శా॥ దోషరహితంబులై యసంఖ్యేయములైన కల్యాణగుణములుగలవాండును, నిత్యసూరి నిర్వాహకుండును, అతిసుందరవిగ్రహములుగలవాడును, గరుడవాహనుండునైన శ్రీయఃపతి నిత్యసూరులందరియందును జేయసలసిన ప్రీతిని వాయొక్కనియందే జేసి యనవరతము రసానుభవమును జేయించుచున్నాడని. 3.

ఉడనమర్ కాదల్ మగళిర్ తిరుమగళ్ మణ్మగళ్ ఆయర్
మడమగళ్*ఎన్ఱివర్ మూవరాళు ములగముమ్ మూన్ఱై*
ఉడనాయ్ నిన్ఱ విరుడ్డీ యాలిలై చ్చేర్ న్దవనెమ్మాన్*
కడల్వలి మాయప్పెరుమాన్ కణ్ణనెన్నొక్కలైయానే. ౪

అ॥ తిరుమగళ్ - పెరియపిరాట్టియు, మణ్‌మగళ్ - భూమిపిరాట్టియు, ఆయర్‌మడ మగళ్ - నప్పిన్నపిరాట్టియు, ఎన్ఱు - అనిప్రసిద్ధులైన, ఇవర్ మూవర్ - తమముగ్గురును, ఉడన్ - ఎల్లప్పుడును, అమర్ - ఆమరియున్న, కాదల్ - అళగిల, మగిళ్ - (సర్వేశ్వరునికి) పత్నియైయుండురు. ఉలగమమ్మాన్ - మూడులోకములును, ఆళుమ్ - (ఆశ్రీయఃపతికి) పరిపాలింపబడగినవై యుండును. ఆవై - ఆలోకములును, ఉడన్ - ఒకటిన్ని చిదువళి, ఒక్క, ఒక కాలమునందే, విరుడ్డి -అరంగించి, ఆలిలై - పటపత్రమునందు, శేర్ న్దవన్ - పవ్వళించిన, ఎమ్మాన్ - నాస్వామియు, కడల్ - సముద్రమువంటి, వలి - అధికమైన, మాయన్ - ఆశ్చర్యగుణములుగల, పెరుమాన్ - గొప్పవాడుసైన, కణ్ణన్ - శ్రీకృష్ణుడు, ఎన్నొక్కలైయాన్ - నామధ్యభాగమునందు వేంచేసియున్నాడు.

శా॥ ఆసర్వేశ్వరునికి శ్రీభూనీళాదేవులు దివ్యమహిషులు; పృథివ్యాది సకలలోకములు లీలోచ్చకరణములు; సృష్టిస్థితిసంహారాదులు లీలలు; ఇట్టియనంతమై యాశ్చర్యకరగంబులైన కల్యాణగుణంబులుగల శ్రీకృష్ణుడు యశోదాదేవి నడుమునందున్నట్లు నానడుమునందు వేంచేసియున్నాడని. ౪.

ఒక్కలైవైత్తు ములైప్పా లుణ్ణెను తిండివాళ్గి*
కొక్కుమ్‌కొగ వన్నవళ్పా లుయిర్‌కొగ వుణ్ణపెరుమాన్*
సక్కరిరాన్తో డయను మిన్దిరను మ్ముదలాగ*
ఒక్కుమ్ తోన్ఱీయ పీశా మాయనె న్నెఞ్జినుళ్ళానే.

ఆ॥ సక్కరిరానోడు - ఋద్రునితోఁగూడియున్న, ఆయనుమ్ - బ్రహ్మయు, ఇన్దిరనుమ్ - ఇంద్రుఁడును, ముదలాగవుమ్ - వీరు మొదలైన పదార్థములను, ఒక్క - ఒకకాలమువండే, తోన్ఱీయ - సృజించిన, ఈశన్ - సర్వేశ్వరుఁడును, ఒక్కలైవైత్తు - తనడుమువంనుంచుకొని, ములైప్పాల్ - స్తన్యమును, ఉణ్ణెన్ఱు - త్రాగుమని, తిండి - ఇవ్వఁగా, వాఙ్గి - దానినిస్వీకరించి, కొక్కుమ్‌కొగ - మిక్కిలిసొఙ్కైన, (తిరువధరమంగలవాఁడై) ఆన్ప - ఆదరయందు, అవళ్‌పాల్ - దానిపద్దనున్న, ఉయిర్ - ప్రాణము, కొగ - పోవునట్లు, ఉణ్ణ - ఆరగించిన, పెరుమాన్ - సర్వాధికుండును, మాయన్ - ఆశ్చర్యభూతుండుసైన శ్రీయఃపతి, ఎన్నెఞ్జినుళ్ళాన్ - నాహృదయమందున్నాఁడు.

శా॥ తనను వంపుటకైవచ్చిన పూతనయనురాక్షసి యశోదాదేవిచే తనపదమునుండెత్తుకొని స్తన్యమును త్రాగమనియివ్వఁగా, ఆమాటవంగీకరించి సుందరపదమునుండై దానితోడయండండి, దానిప్రాణము పోవునట్లు దానిపాలును పీల్చియారగించిన యద్భుతచేష్టితుండును, బ్రహ్మాదిస్థావరాన్తమైన సకల లోకములను సృజించి వానిని పరిపాలించువాఁడుసైన శ్రీయఃపతి నాహృదయమునందు వాసముజేయుచున్నాఁడని.

మాయనె న్నెఞ్జినుళ్ళాన్ మన్ఱుమ్ యవర్‌క్కుమదువే*
కాయముమ్ శీవనుమ్‌నాన్‌కే కాలుమెరియు మవనే*
శేయనణియన్ యవర్‌క్కుమ్ శిన్దైక్కుమ్‌గోశరమల్లన్*
తూయన్ తుయక్కన్మయక్కు నెన్నుడై తోళినైయానే.

ఆ॥ కాయముమ్ - దేవాదిశరీరములనును, శివనుమ్ - అందులోనున్న యాత్మలనును, కానే - తనకుశరీరముగాఁగలవాఁడును, కాలుమ్ - వాయువునున్ను, ఎరియుమ్ - అగ్నినిన్ని, అవనే - అట్లుతనశరీరముగాఁగలవాఁడును, శేయన్ - (అభక్తులకు) దూరముగానుండువాఁడును, అణియన్ - (భక్తులకు) సమీపించియుండువాఁడును, యవర్‌క్కుమ్ - ఎట్టిజ్ఞానవంతులకును, శిన్దైక్కుమ్ - మనస్సునకును, గోశరమల్లన్ - గోచరముగానివాఁడును, తూయన్ - పరిశుద్ధుండును, తుయక్కన్ - (అనాత్మకులకు) విపరీతజ్ఞానజనకుఁడును, మయక్కన్ - సంశయజనకుండును, ఎన్నెఞ్జినుళ్ళాన్ - నాహృదయమునందు వాసముచేయువాఁడును, మాయన్ - ఆశ్చర్యభూతుండుసైన శ్రీయఃపతి, ఎన్నుడై - నాయొక్కతోళిసైయాన్ - రెండుభుజములమీఁద వేంచేసియున్నాఁడు. మఱ్ఱుమ్ యవర్‌క్కుమ్ - తెక్కిటయందరికిని, అదువే - అట్లుచేయుగా?

శా॥ దేవాదిసకలశరీరములకును సకలజీవాత్మలకును పృథివ్యాదిపంచభూతములకు వస్తురాత్మయై నిర్దుష్టండై యనాకులకళ్యాణగుణపూర్ణుండై యనాకులకు భోగ్యవస్తువుగు లీలావిభూతియుగూడ

పోష్యంబైయుండి వాకీయశాశ్వతము చెలితపట్టు సంశయాదులను బుట్టించువాఁడై, ఇట్టియాశ్చర్య భూతుఁడై నావాఙ్మనమునందు వసించెడి సర్వేశ్వరుఁడు గరుత్మంతునిమీఁద వేంచేసియున్నట్టు ఇప్పుడు వారిందుభుజములమీఁద వేంచేసియున్నాఁడు. ఇట్టియలభ్యలాభము వాకంచెవిఁక నెవరికైనా గలఁగునవా? యని.

తోళిన్గై మేలుమ్ నన్మార్బిన్మేలుమ్ కుడర్ముడిమేలుమ్*
తాళిన్గై మేలు మ్పునైన్ద తిణ్‌తోళాయిడై యమ్మాన్*
కేళిన్గై యొన్రుమిలాదా కిళరుమ్ కుడరోళిమూర్త్తి*
నాళిన్గై నోన్ఱు మగలా నెన్నుడై నావినుళానే. ౭

ఆ॥ తోళిన్గై మేలుమ్ - రెండుభుజములయందును, వల్ - శ్లాఘ్యమైన, మార్బిన్ మేలుమ్, వక్షస్థలమునందును, కుడర్ - ఉజ్వలమైన, ముడిమేలుమ్ - కిరీటమునందును, తాళిన్గై మేలుమ్ - రెండుశ్రీపాదములయందును, పునైన్ద - సమర్పింపఁబడిన, తిణ్ - చల్లని, అమ్ - సుందరమైన, తుళాయిడై - తిరుత్తుళాయిగల, అమ్మాన్ - స్వామియు, కేళిన్గై - తగినఉపమానము, ఒన్ఱుమిలాదా - ఒకటియులేనివాఁడును, కిళరుమ్ - వృద్ధిఁబొందుచున్న, కుడరోళి - మిక్కిలి తేజస్సుగల, మూర్త్తి - విగ్రహంబుగలవాఁడును, నాళ్ - ప్రతిదినమును, ఆనైన్ద - చేరియుండి, ఒన్ఱుమ్ - ఒక్కకాలమునందును, అగలాన్ - విడువనివాఁడునైన సర్వేశ్వరుఁడు, ఎన్నుడైనావినుళాన్ - నానాలికయందున్నాఁడు.

తా॥ నిరవధికమై యత్యుజ్జ్వలమై నిరుపమానంబైన దివ్యసౌందర్యముగల సర్వేశ్వరుఁడు తనదివ్యమంగళవిగ్రహంతోట తిరుత్తుళాయిమాలను సమర్పించుకొని యొకక్షణకాలముగూడ నన్నెడబాయనివాఁడై నానాలికయందు వేంచేసియున్నాడని. ౭

నావినుళ్ నిన్ఱుమలరుమ్ ఞానక్కలై కళ్లామ్*
ఆవియు మూర్క్కయుమ్ తానే అఱిప్పో డళిప్పవ నాన్*
పూవియల్ నాన్ముగన్తోళ్ పొరుపడై యాళ్గళ్దుమ్*
కావినన్మేని కమలక్కణ్ణ నెన్కణ్ణినుళానే. ౮

ఆ॥ నావినుళ్ నిన్ఱు - నాకలిలోనుండి, మలరుమ్ - వికసించుచున్న, ఞానమ్ - జ్ఞానసాధనమైన, కలైగళుంకళ్లామ్ - విద్యలన్నిటికిని, ఆవియుమ్ - ప్రాణమైనయర్థమునును, ఆర్క్కయుమ్ - శరీరమైనశబ్దమునును, తానే - తానేనిర్వాహకుఁడై, అఱిప్పోడు - సంహారముతోఁగూడ, అళిప్పవన్ - పృథించువాఁడై, తానే - తానై, పూవియల్ - పుష్పములచేనలఱ్ఱింపఁబడిన, నాల్ - నాలుగైన, తడమ్ - విశాలమైన, తోళ్గళ్ - భుజములుగలవాఁడై, పొరు - యుద్ధమునకు, పడై - ఆయుధమైన, ఆళి - చక్రమును, శఙ్గు - శఙ్ఖమును, ఏన్దుమ్ - ధరించువాఁడై, కావి - నల్లకలువవలె, వల్ - విలక్షణమైన, మేని - తిరుమేనును, కమలమ్ - తామరపుష్పమువంటి, కణ్ణన్ - నేత్రములమను గలవాఁడైన శ్రీయఃపతి, ఎన్కణ్ణినుళాన్ - నానేత్రములయందున్నాఁడు

తా॥ సాఙ్గపఞ్చకలవేదప్రతిపాద్యుండును, ఆవేదములయొక్క స్వరూపస్థిత్యాదులకును సమస్త జగత్కులయొక్క ఉత్పత్తివినాశాదులకును కారణభూతుఁడును, పుష్పములవలె యతిసుకుమారములైన చతుర్భుజములుగలవాఁడును, శఙ్ఖచక్రాదిసకలాయుధధరుండును, నల్లకలువవంటి తిరుమేనుగల వాఁడును, కమలాత్ముండునైన శ్రీయఃపతి ఇట్టి తనస్వరూపమును వాఙ్మనములకు గోచరింపఁజేసి నాక్షేత్రము లలో వేంచేసియున్నాఁడని.

కమలక్కణ్ణ నెన్‌కణ్ణినెళ్ళాక్ కాణ్బనవక్ కణ్ణాలే*
అమలఙ్గళాగ విళిక్కుమ్ ఐమ్బులను మవర్‌మూర్ త్తి*
కమలత్తయన్ను మిరుద్ధన్నై క్కణ్ణుదలానోడుమ్ తోన్ఱిత్*
అమలత్తైయ్‌పతోడులగమాక్కి యెన్నెన్ శ్రీయుళానే. ౯.

ఆ॥ కమలక్కణ్ణన్ - కమలాత్ముండు, ఎన్‌కణ్ణినెళ్ళాక్ - నాక్షేత్రములకగుపడెనఁ; కాణ్బనవక్ (నేనును) సేవించితిని; అవక్ - ఆశ్రీయఃపతి, కణ్ణాలే - క్షేత్రములచే, ఆమలఙ్గళాగ - నాదోషములుబోవునట్లు, విళిక్కుమ్ - కటాక్షించును; ఐమ్బులనుమ్ - పంచేంద్రియములును, అవర్ మూర్ త్తి - వానికిశరీరములవలె విధేయములైయుండును; కమలత్తు - పద్మమందుఁబుట్టిన, అయన్ అజుఁడనెడిపేరుగల, వమ్బిత్తన్నై - జ్ఞానపూర్ణులబ్రహ్మను, కిణ్ణుదలానోడుమ్ - లలాటక్షేత్రుండైన రుద్రునితోఁగూడ, తోన్ఱిత్తి - సృజించి, ఆమలమ్ - సత్త్వగుణముగల, తెయ్‌వత్తోడు - దేవతలతోఁగూడ, ఉలగమ్ - లోకములను, ఆక్కి - సృజించెడిశ్రీయఃపతి, ఎన్నిన్ శ్రీయుళాన్ - నాముఖమందు వేంచేసియున్నాఁడు.

తా॥ బ్రహ్మరుద్రేన్ద్రాది సకలదేవతలతోఁగూడ లోకములను సృజించిన కమలాత్ముండు నాక్షేత్రములకగుపడి నాయజ్ఞానము మొదలగుదోషములుబోవునట్లు నన్నుకటాక్షించినప్పుడు నేను వానిని సేవించి సకలేన్ద్రియములచే వాననుభవించితిని. అట్టి సర్వేశ్వరుఁడిప్పుడు నాముఖము నందు వేంచేసియున్నాఁడని.

నెన్‌శ్రీయుళ్ నిన్నైన్నెయ్ ళుమ్ నిరై మలర్ ప్పాదఙ్గళ్ శూడి*
కన్‌నైత్తుళాయ్‌ముడిక్కోల కణ్ణపిరానై త్తొళువార్*
ఒన్‌నైప్పిఱై యణిన్దానుమ్ నాన్ముగనుమ్ మిన్దిరనుమ్*
మన్‌నై యమరరుమ్మెల్లామ్ వన్దెనదుచ్చియుళానే. ౧౦.

ఆ॥ నెన్‌శ్రీయుళ్ నిన్ను - నాముఖమునందుండి, ఎన్నై - నన్ను, ఆళుమ్ - పరిపాలించువాఁడును, నిరై - అందమైన, మలర్ - పుష్పములవంటి, పాదఙ్గళ్ - శ్రీపాదములను, శూడి - తమశిరస్సులనుదుంచుకొని, కన్‌నైత్తుళాయ్ - గుచ్ఛబడిన, ముడి - కిరీటమునన్దుగలవాఁడును, కోలమ్ - నుందరమైనవిగ్రహముగల, కణ్ణపిరానై - ఉపకారకుండునైన శ్రీకృష్ణుని, ఒన్‌నైప్పిఱైయై - ఒకచన్ద్రకలను, అణిన్దానుమ్ - శిరస్సు నందుధరించినరుద్రుడును, నాన్ముగనుమ్ - బ్రహ్మయు, ఇన్దిరనుమ్ - ఇన్ద్రుఁడును, మన్‌నై - ఇంకనున్న, అమరరుమ్మెల్లామ్ -

దేవతలందురును, లోకులార్ - ఆశ్రయించుదురు; (అట్టి సర్వేశ్వరుడు) వద్ద - వచ్చి, ఎదుచ్చి యుళ్ళాన్ - నాశిరస్సునందున్నాడు.

తా॥ బ్రహ్మరుద్రాది సమస్తదేవతలును, నాముఖమునందు వేంచేసియుండి నన్ను రక్షింపుమని నీ శ్రీపాదపద్మములను దమతమ శిరస్సులయందుంచుకొనినవారై తిరుత్తుళాయిమాలయధరించిన యతి సుందరవిగ్రహుడైన కృష్ణుని యాశ్రయించుదురు. అట్టి సర్వేశ్వరుడిచ్చోటు నాశిరస్సనందు వేంచేసియున్నాడని. ౧౦

‡‡ ఉచ్చియుళ్ నిత్తుమ్ తేవతేవత్తుక్ కణ్ణపిరాత్తుక్*
ఇచ్చైయుమ్ చెల్లవుణర్ త్తి వణ్కురుగూర్ చ్చడగోపన్*
ఇచ్చొన్న వాయిరత్తు ళివై యుమోర్ప త్తెమ్మిరాత్తుక్*
నిచ్చలుమ్ విణ్ణప్పమ్ శెయ్య నీళ్ కడల్ శెన్ని పొరుమే. ౧౧.

ఆ॥ ఉచ్చియుళ్ నిత్తుమ్ - నాశిరస్సనందు వేంచేసియున్న, తేవతేవత్తుక్ - దేవాధిదేవుండైన, కణ్ణపిరాత్తుక్ - శ్రీకృష్ణునికి, ఇచ్చై - తమకీర్తిని, ఉళ్ - (సర్వేశ్వరునియొక్క) హృదయమందు, శెల్ల - లోనుంటలు, ఉణర్ త్తి - తెలియజేసి, వణ్కురుగూర్ చ్చడగోపన్ - సుందరమైన కురుకాపురియందు వేంచేసియుండెడి నమ్మాళ్వార్లు, శొన్న - పాయించిన, ఇవ్వాయిరత్తుళ్ - ఈవెయ్యిపాశురములలో, ఓర్ - విలక్షణంబులైన, ఇవై పత్తుమ్ - ఈపదిపాశురములను, ఎమ్మిరాత్తుక్ - మాస్వామికి, విణ్ణప్పమ్ శెయ్య - విన్నవించినచో, నీళ్ - దీర్ఘమైన, కడల్ - క్షీరపదములు, శెన్ని - వారిశిరస్సులయందు, నిచ్చలుమ్ - ఎల్లప్పుడును, పొరుమ్ - అనుభవయుండును,

తా॥ తనశిరస్సులయందు వేంచేసియున్న దేవాధిదేవుండైన శ్రీయఃపతియందున్న తమభక్తిని వానికగుపఱచి నమ్మాళ్వార్లుపాయించిన యద్వితీయంబులైన నీపదిపాశురములను శ్రీయఃపతి పద్దవిన్నవించువారి శిరస్సులయందా సర్వేశ్వరుని శ్రీపాదములెల్లప్పుడు నమరియుండునని.

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్.

జీయర్ తిరువడిగళే శరణమ్.

---

౧౦ - వ తిరువాయ్‌మొళి.

అవతారిక:—ఈతిరువాయ్‌మొళిలో సర్వేశ్వరుడిట్లు నాతో సంశ్లేషించుటకుగారణమేమనియాలోచించి, ఏకారణమునుజూడక, ఇది సర్వేశ్వరునియొక్క నిర్హేతుక కటాక్షమనిచెప్పచ్చనదని పాయించుచున్నారు.

‡‡ పొరుమానీళ్ పడై యాళి కొణ్డత్తోళుమ్*
తిరుమానీళ్ కడల్ శేర్‌ందగన్ఱాళుమ్*
ఒరుమానిక్కు ఇరఙ్గి నిమిర్ న్ద*అ
క్కరుమాణిక్క మెన్ కణ్ణుళ్ళదాగుమే. ౧.

అ॥ పాయ - యుద్ధోన్ముఖములును, మా - గొప్పదియు, నీళ్ - వృద్ధిబొందుచున్న దియు, పడై - ఆయుధములైనదియునైన, ఆళ్‌వీశర్‌క్కిన్‌ఱోడు - శఙ్ఖచక్రములతోగూడ, తిరు - సుందరమైనదియు, మా - వూజ్యంబైనదియు, నీళ్ - పాడనైనదియునైన, కళ్‌ల్ - తిరువడిని, ఏళ్‌ఉలగుమ్ - సప్తలోకములలోనున్న వారందరును, తొళ - ఆశ్రయించునటుల, ఒరు - అద్వితీయుండైన, మాణిక్కు-అళిగి - వామనబ్రహ్మచారియై, నిమిర్‌న్ద - (త్రివిక్రముఁడై) వృద్ధిబొందిన, ఆక్కరుమా ణిక్కమ్ - ఆశ్చర్యమైననీలమాణిక్యమువంటి కాన్తిగల శ్రీయఃపతి, ఎన్కణ్ణుఱ్ఱదాగుమే - నాస్వేత మూలయందగుబడును.

తా॥ నముచివెంబడిగొను శత్రువులమీద కోపించి తనవిగ్రహములను గొప్పవిగాఁజేసికొని యుద్ధ సన్నద్ధులైయున్న శఙ్ఖచక్రాది దివ్యాయుధములుగల తిరుమేని సౌందర్యమునను, ఆతిసుందరంబైన శ్రీపాదమునను సర్వజీవాత్మలు నాశ్రయించునటుల వామనావతార మునందు త్రివిక్రమఁడై పెరిగిన ఇన్ద్రనీలశ్యాముడైన శ్రీయఃపతి, ఆసౌందర్యముతో నాకు నేవ సాయించెనని. ౧

కణ్ణుళ్ళే నిఱ్కుమ్ కాదన్మైయాల్ తొళ*
ఎణ్ణిలుమ్ వరు మెన్నిని వేణ్ణువమ్*
మణ్ణుమ్నీరు మెరియుమ్ నల్వాయువుమ్*
నిణ్ణుమాయ్ నిరియు మెమ్మిరాన్ తేయ్. ౨

అ॥ కాదన్మైయాల్ - భక్తితో, తొళ్‌ల్ - ఆశ్రయించినయెడల, మణ్ణుమ్ - భూమికిని, నీరుమ్ - జలమునకును, ఎరియుమ్ - అగ్నికిని, నల్ - శ్రేష్ఠంబైన, వాయువుమ్ - వాయువునకును, విణ్ణుమ్ - ఆకాశమునకును, ఆయ్ - అంతరాత్మయై, విరియుమ్ - వ్యాపించుచున్న, ఎమ్బిరాన్ - నాస్వామి, కణ్ణుళ్ళే - నేత్రములలో, నిఱ్కుమ్ - వసించును, ఎణ్ణిలుమ్ - (ఈశ్వరుఁడొక్కఁడు న్నాఁడని) తలంచినను. వరుమ్ - వచ్చును, ఇని - ఇఁకమీఁద, ఎన్ - దేవిని, వేణ్ణువమ్ - ఆపేక్షించెదమా. (మనకేమివలయుననుట.)

తా॥ సకలజగదీశుఁడైన శ్రీయఃపతి, తనయందుభక్తిశేషయువారికిని, ఈశ్వరుఁడొక్కఁడున్నాఁడని తననొప్పుకొనువారికి నిత్యంతనములుండైయుండును; ఇట్లుండఁగా, ఇఁకమనమపేక్షించవలసినదేమున్నదని,

ఎమ్బిరాన్ యెన్తైతన్తైక్కుమ్
తమ్బిరాన్*తణ్ణమ్మరైక్కణ్ణన్*
కొమ్బరావు నుణ్ణేరిడై మార్వన్*
ఎమ్బిరాన్ తొళాయ్ ముడనెఞ్జమే. ౩.

అ॥ ముడమ్ - విధేయమైన, నెఞ్జమే - ఓమనసా! ఎమ్బిరాన్ - మాస్వామియు, ఎన్తైతన్తైక్కుమ్ - నాతండ్రి నాతముత్తాతయొదలగు వానంశస్థులకందరికిని, తమ్బిరాన్ - స్వామియు,

కణ్ - చల్లని, తామరైక్కణ్ణనై - పద్మములవంటి నేత్రములుగలవాడును, కొమ్బు - ప్రబలిచెట్టువలెనున్న, ఆరావు - సర్పమువలెనున్న, నుణ్ - మూర్ఖమైన, నేర్ - అనురూపంబైన, ఇడై - నడుముగల శ్రీమహాలక్ష్మిని, మార్వనై - వక్షస్థలమందుగలవాడుయైన, ఎమ్బిరానైస్వామిని, తొళుదాయ్ - ఆశ్రయించుమా.

తా॥ ఓమనసా! సామవర్ణమైన నీవు, శ్రీమహాలక్ష్మితోగూడి తనశ్రేష్ఠములతోనున్న చల్లగాగటాక్షించుచున్న సామలదేవతయైన నాస్వామిని యాశ్రయించి యుజ్జీవింపుమాయని. 3

నెఞ్జమే నల్లెనల్లై యునైప్పెఱ్ఱాల్
ఎన్ శెయ్యోమ్*ఇని యెన్నుకుఱైవినమ్*
మైన్దనై మలరాళ్ మణవాళనై *
తుఞ్జుమ్బోదుమ్ విడాదు తొడర్‌కణ్డాయ్. ౪

అ॥ నెఞ్జమే - ఓమనసా! నల్లెనల్లై - (నీవుశ్రేనివని) మంచిదిమంచిది. ఉనైప్పెఱ్ఱాల్ - నిన్ను, పొందినయొడల, ఎన్ శెయ్యోమ్ - ఏపనిచేయము, ఇని - ఇకనను, ఎన్నుకుఱైవినమ్ - ఎట్టికొఱతగలవారమైతిమి, మైన్దనై - భోగ్యుండై, మలరాళ్ - శ్రీమహాలక్ష్మికి, మణవాళనై - నాథుకుండైన సర్వేశ్వరుని, తుఞ్జుమ్బోదుమ్ - నేనెడబాసినను, విడాదు - విడువకుండ, తొడర్‌కణ్డాయ్ - ఆనువర్తింపుమా.

తా॥ ఓమనసా! నీవుమిక్కిలి మంచిపనిచేసితివి. నీవున్నప్పుడు నాకేకార్యము నసాధ్యముగాదు. నాకొకకొఱతయులేదు. ఇకమీదను నొక్కప్పుడు శ్రీయఃపతి నెడబాసియున్నను, నీవెప్పుడును విడువవద్దని. ౪

కణ్డాయేనెఞ్జే కరుమఙ్గళ్ వాయ్క్కిన్ఱ*ఓర్
ఎణ్ణానుమిన్ఱియే వన్దియలుమాఱు*
ఉణ్డానై యులగేళుమోర్ మూవడి
కొణ్డానై *కణ్ణుకొణ్డానై నీయుమే. ౫

అ॥ నెఞ్జే - ఓమనసా! కరుమఙ్గళ్ - కార్యములు, వాయ్క్కిన్ఱ - ఫలించునప్పుడు, ఓర్ - ఒక, ఎణ్ణానుమిన్ - తలంపుగూడ, ఇన్ఱియే - లేకనే, వన్ద - వచ్చి, ఇయలుమాఱు - ఫలించువిధంబును, కణ్డాయే - చూచితివిగదా? ఉలగేళుమ్ - సప్తలోకములను, ఉణ్డానై - ఆగగించినవాడును, ఓర్ - ఒక, మూవడి - మూడడుగులచే, కొణ్డానై - (ఆలోకములను) స్వీకరించినవాడుయైన సర్వేశ్వరుని, నీయుమ్ - నీవును, కణ్ణుకొణ్డానై - చూచితివిగదా?

తా॥ ఓమనసా! ఒకరూపేణ లేకయే సప్తలోకములను ప్రళయకాలమందాగగించి త్రివిక్రమావతారమునందా లోకములను తనమూడడుగులచే నాక్రమించి రక్షించిన శ్రీయఃపతియొక్క దివ్యచేష్టితములను మనమనుభవించితిమిగదా? అట్లునే, మనకర్మములు ఫలించుకాలము వచ్చినప్పుడు మన తలంపులేకయే ఫలించును. ౫

నీయుమ్‌నాను మిన్నేర్ నిత్కిల్*మేల్ మ్ గోర్
నోయుమ్ శార్‌కొడాన్ నెఞ్జమే శొన్నేన్*
తాయుస్తనైయుమా యివ్వులగినిల్*
నాయుమిశైన్ మణివణ్ణనైనైదో. ౬.

ఆ॥ నెఞ్జమే ఓమనసా ! నీయుమ్ - నీవును, నానుమ్ - నేనును, ఇన్నేర్ - ఈ విధముగా, నిత్కిల్ - ఉన్నయెడల, తాయుమ్ - తల్లివలెప్రియుడును, తనైయుమాయ్ - తండ్రివలెహితుడునై, ఇవ్వులగినిల్ - ఈలోకమునందు, వాయుమ్ - అవతరించిన, ఈశన్ - స్వామియు, మణివణ్ణన్ - నీలమణివంటికాన్తిగలవాడునైన, ఎనైనై - నాస్వామి, మేల్ - ఇక మీద, మున్ నిన్ - ఎవ్విధంబునైన, ఓర్‌నోయుయ్ - ఒక యుపద్రవమున్ను, శార్‌కొడాన్ - పొంద నివ్వడు; శొన్నేన్ - (నీకు) చెప్పితిని.

తా॥ ఓమనసా ! మనమిరువరము ఆర్యేశ్వరుని యుల్లెల్లప్పుడును కడుపగుండ నాశ్రయించి యున్నయెడల, సర్వప్రాణులనున్ను తల్లితండ్రివలె పోషించును సర్వస్వామియై యాశ్రితుల భుడైనస్వామి మనకెవ్విధంబులైన భోగములను గలుగఁజేయదు; ఈమాటను నమ్మియుండుమని. ౬.

ఎనైనైయే యెన్ఱు మెమ్బెరుమా నెన్నుమ్*
శినైయుళ్ నైన్ఱ శొల్లువన్ శావియేన్*
ఎనైనై యెమ్బెరుమా నెన్ఱు*మానవర్
శినైయుళ్ నైత్తు శొల్లుమ్ శెల్వనై యే. ౭.

ఆ॥ మానవర్ - నిత్యసూరులు, ఎనైనై - నాస్థితికారణుండు; ఎమ్బెరుమాన్ - నాకుపగమ శేషి; ఎన్ఱు - అని, శినైయుళ్ నైత్తు - ధ్యానించి, శొల్లుమ్ - స్తోత్రముజేయదగిన, శెల్వనై - విశ్వైశ్వర్యముగలశ్రీయఃపతిని, శావియేన్ - పాపినైనేను, ఎనైనైయేయెన్ఱుమ్ - నాకు స్థితిహేతుండ నియు, ఎమ్బెరుమా నెన్ఱుమ్ - నాకుపగమశేషియనియు, శినైయుళ్ - మనస్సువందు, నైప్పన్ - ఉంచె దను; శొల్లువన్ - చెప్పెదను,

తా॥ మాకుసర్వవిధంబైన బంధువని పరిశుద్ధాన్తఃకరణులైన నిత్యసూరులు ధ్యానించి స్తోత్ర ముజేసెడి, పరిశుద్ధుండైన శ్రీయఃపతిని నేను నాకుసర్వవిధ మైనబంధువని వాపాపమనస్సుతో స్మరించి, అంతయేగాక అందరెఱుఁగునట్లు గుప్తవాక్కులలోఁ జెప్పిరూపించిరి నని ౭.

శెల్వనారణనెన్ఱు శొల్కేట్టలుమ్*
మల్గుమ్‌కుణ్ పనినాడువర్ మూయమే*
అల్లనాళ్ పగలు మిడై వీడిన్ఱి
నల్లరి యెనైన్నిదా నమ్మినమ్మియే. ౮.

అ॥ శ్రీవల్వారణ - శ్రీమన్నారాయణుఁడు, ఎన్న - ఆసెడి, శీల్ - తిరునామమును, శీట్టలుమ్ - విన్నప్పుడే, కణ్ - క్షేత్రములలోనుంచి, పని-ఆపద్బాంధవులు, మల్‌గుమ్ - ప్రవించును. వాడువన్ - నేమువానిదాపునకేరుదును. మాయమే - ఏమాశ్చర్యమో? నమ్బి-పూర్ణం డైనశ్రీయఃపతి, నల్ - మించినవియైన, అల్లుమ్ - రాత్రియందును, పగలుమ్ - దినమందును, ఇడై వీడిన్ఱి-ఎడతెగకుండ, నల్‌గి - ప్రీతిజేసి, ఎన్నై - నన్ను, నమ్బి-(డానుగా) నమ్మి, విడాన్ - విడుపడు.

శా॥ శ్రీమన్నారాయణుండ నెడి తిరునామమును విన్నప్పుడే క్షేత్రములమండి యావద్ధనాప్తునొరుగునను; నేను నాశ్రీయఃపతి ఎచ్చటనున్నాడని వెతుకుచు వానివద్దకు వెళ్లెదను. సమస్తైశ్వర్యపూర్ణుండైన యాశ్రీయఃపతియు నన్ను తన దాసునిగా నమ్మి నాయందలి ప్రేమఁజేసి రయింపగల్గు తృణమాత్రంబును విడువకయున్నాఁడు. ఇదేమాశ్చర్యమోయని. ౯.

‡ నమ్బియై తెన్కు-ఱుఙ్గుడి నిన్ఱ*అ
చ్చెమ్బొనే తిగழ్ న్దిరుమార్ తిరువై*
ఉమ్బర్ వానవరాది యఱ్ఱోదియై*
ఎమ్బిరానై యో-శొల్లి మువప్పనో. ౯.

అ॥ తెక్ - దక్షిణమువందున్న, కుఱుమ్‌కుడినిన్ఱ - తిరుక్కు-ఱుఙ్గుడియందు వేంచేసి యున్న, నమ్బియై-సమస్తైశ్వర్యపూర్ణుండును, అచ్చెమ్బొనే తిగழ్ న్దిరుమ్-(శోభనమైనపచ్చనిబంగారము వలె ప్రకాశించుచున్న, తిరుమార్ తిరువై - సుందరమైనదివ్యవిగ్రహముగలవాఁడును, ఉమ్బర్ - మేలైన, వానవర్ - నిత్యసూరులకు, ఆది - కారణభూతుండును, ఆమ్ - ఆందమైన, శోదియై - తేజోరూపుండుసైన, ఎమ్బిరానై - నాస్వామిని, ఎ-శొల్లి - ఏమాటనుజేప్పి, మువప్పనో - మఱిచెదను.

శా॥ నిత్యసూరులతోఁగూడ సమస్తైశ్వర్యపూర్ణుండై తిరుక్కు-ఱుఙ్గుడి యందు వచ్చి వేంచేసియుండి తనదివ్యసౌందర్యమును గమనఁబఱచి నన్ను వశపఱచుకొనిన నాస్వామిని మఱచుట కేమికారణమున్నదని. ౯.

మువప్పుమ్ ఞానముమ్ నా నో-ట్టినర్ న్దిల*
మటిక్కు-మెట్టు శెన్దామరై క్కణ్ణోడు*
మువప్పఱ వెన్ను శ్శై మన్నినాన్ఱ-నై*
మువప్పనోవిని యా నెన్ఱణియైయే. ౧౦

అ॥ మువప్పుమ్ - మఱచిపోవుటయనియు, ఞానముమ్-జ్ఞానమనియు, ఒన్ఱు - ఒకటిన్ని, నాక్ - నేమ, ఉనర్ న్దిలక్ - ఎఱుఁగను. (ఇట్టివాయందుజ్ఞానమునుగలుగఁజేసిదానిని)మువప్పు-మెన్ఱు మఱచెదనని, శెన్దామరైక్కణ్ణోడు-ఎఱ్ఱతామరవంటి నేత్రములతోఁగూడ, మువప్పఱ-మఱచిపో కుండునట్లు, ఎన్ను శ్శై-నామనస్సందు, మున్ని నాన్ఱ-నై -ఆమరియుండువాఁడైన, ఎన్ఱణియై-నీల రత్నమువంటి నాస్వామిని, ఇని - ఇఁకమీఁద, యూఁ - నేను, మువప్పో - మఱిచెదనా?

తా॥ అచేతనమువలె జ్ఞానమిట్టిదనియు దానికిమఱియిట్టిదనియు నెఱుఁగని జ్ఞానశూన్యుఁడనైన నాకు జ్ఞానప్రదానముజేసి, ఆ పచ్చినజ్ఞానము మఱిచిపోకుండ తనదివ్యనుందరవిగ్రహముతోఁ గూడ వాసమన్సునందు నిత్యవాసముజేసిన శ్రీయఃపతిని నేనేవిధముగ మఱిచెదనని. ౧౦.

మణియై వానవర్ కణనై తెన్నిదో
రణియెళ్ తెళ్ కురుగూర్ చ్చడగోపన్ శొల్
పణిశెయ్ యాయిరత్తు ళ్ళివై పత్తుడన్
తణివిలర్ కట్పురేల్ కల్వి వాయుమే. ౧౧.

ఆ॥ మణియై - రత్నమువంటి కాన్తిగలవాఁడును, వానవర్ - నిత్యసూరులకు, కణనై - నిర్వాహకుండును, తన్నిదోరణియై - తనకుశాసే యలంకారభూతుండుసైన శ్రీయఃపతిముద్దోంచి, తెళ్ - సుందరమైన, కురుగూర్ చ్చడగోపన్ - తిరునగరియందు వేంచేసియుండెడి నమ్మాళ్వారు, శొల్ - శ్రీసూక్తులతో, పణిశెయ్ - కైంకర్యముజేసిన, ఆయిరత్తుళ్ - వెయ్యిపాశురములలో, ఇవైపత్తు - ఈపదిపాశురములను, ఉడన్ - ప్రీతోఁగూడినవారై, తణివిలర్ - అశ్రద్ధలేని వారై, కట్పురేల్ - అధ్యయించిరేని, కల్వి - ఆ విద్య, వాయుమ్ - ఫలప్రదమగును.

తా॥ నిత్యసూరినిర్వాహుఁడై యద్వితీయుఁడై వాత్సల్యంతనులభుఁడైన శ్రీయఃపతిని నమ్మాళ్వార్లువాచాకైంకర్యముగా పాయించిన ఈపదిపాశురములనుసంధించువారికి, ఈపాశుర ములే సమస్తఫలములనిచ్చుతవని.

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్.
జీయర్ తిరువడిగళే శరణమ్

---

౧ - వ పది సంపూర్ణము.

ఇదివఱకు తిరువాయ్‌మొళిలు పదింటికి పాశురములు - ౧౧౦.



అవతారిక.—తిరువాయ్‌మొళిలో, "మణియైవానవర్ కణ్ణనై"యనెడి పాశురములలో మూవకీకముగా సనుధవించిన సర్వేశ్వరునియొక్క పరత్వసౌలభ్యసౌందర్యాదులను ప్రత్యక్షముగా ననుభవింప నిచ్ఛయించి, దానిని లభించక, భగవద్విశ్లేషముచే విరహావస్థనొందిన యొకపిరాట్టి యవస్థను నీనమ్మాళ్వార్లుబొంది, తనకంటికగుబడినవస్తువులమజ్జి, వానియన్నిటినిగూడ తనవె భగవద్విశ్లేషముచే భాధపడునట్లుతలంచి, మీరుగూడ మావలెనే భాగబడుచున్నారే యని యావస్తువులనుగురించి చెప్పుచున్నారు.

‡‡ వాయుమ్‌తిరై యుగళుమ్ కానల్ మడనారాయ్*
ఆయుమమరులగుమ్ తుజ్ఞిలుమ్ నీతుజ్ఞాయాల్*
నోయు మ్పయ లై మెయుమ్ మీదూర వెమ్మైపోల్*
నీయుమ్ తిరుమాలాల్ నెఞ్చమ్ కోట్పట్టాయే. ౧.

ఆ॥ వాయుమ్ - సమీపించియున్న, తిరై - అలలు, ఉగళుమ్-పొరలుచున్న, కానల్ - సముద్రతీరమందున్న, మడమ్ - లింకముగల, నారాయ్ - ఓసారసపక్షీ! ఆయుమ్-(నీ)తల్లియు, అమరులగుమ్ - నిత్యసూరివర్గమున్న, తుజ్ఞిలుమ్ - నిద్రించినను, నీ-నీవు, తుజ్ఞాయాల్ - నిద్రించవు. నోయుమ్ - మనోవ్యాధియు, పయలై మెయుమ్ - పారిపోవుటయున్న, మీదూర - మీలుపడునట్లు, ఎమ్మైపోల్ - మావలె, నీయుమ్ - నీవును, తిరుమాలాల్-శ్రీయఃపతియే, నెఞ్చమ్-మనస్సును, కోట్పట్టాయే-అపహరింపబడినావా?

తా॥ అలలుకొట్టుచున్న సముద్రతీరమందు సంచరించుచున్న ఓసారసపక్షీ! నీతల్లియు నిద్రలేని నిత్యసూరులను నిదురబోయినను నీవు నిదురబోకయున్నావు. నీశరీరమున్న పాలి పోయిన. నీవును మావలెనే సర్వేశ్వరునియందాశపడి ఈయవస్థనొందితివాయేమని. ౧.

కోట్పట్ట శిరైయెయాయ్ కూర్వాయ వన్ఱే*
శేట్పట్ట యామర్గళ్ శేరా దిరర్బుదియాల్*
ఆట్పట్ట వెమ్మైపోల్ నీయు మరవైయాయ్*
కాట్పట్ట లణ్ణర్ కాయ్‌త్తామమ్ కామ్ఱాయే. ౨.

ఆ॥ కూర్వాయ-క్రూరముగానాశించుచున్న, అన్ఱే-ఓపెన్నడపక్షీ! కోట్పట్ట - (శ్రీయఃపతిచే) అపహరింపబడిన, శిరైయెయాయ్-మనస్సుగలదానవై, శేట్పట్ట-పాడవైన, యామర్గళ్ - ఝామములయందు, శేరాదు (పడకయందు)చేరక, ఇరర్బుదియాల్-దుఃఖించుచున్నావు. ఆట్పట్ట-దాస్యమునొందిన, ఎమ్మైపోల్ - మావలె, నీయుమ్ - నీవును, అరవైయాయ్ - ఆదిశేషునిపడక గాగల సర్వేశ్వరునియొక్క, కాట్పట్ట-పాదములతోసంబంధించిన, తణ్ తుళాయ్-చల్లనితులాయొకక్క, తామమ్-తులసిమాలను, కామ్ఱాయే - ఆశపడితివా?

తా॥ ఓ గోరవంకపక్షీ! రాత్రియంతయునిద్రించక క్రూరముగా శబ్దించుచు దుఃఖపడుచున్న నీవును వేషాయికి దానులైన మావలెనే వానియొక్క శ్రీపాదమందలి తులసీమాలనాశపడి. దానిని లభించక యీయవస్థనొందితివా యేమని? ౨

కాముఱ్ఱు కైయఱవో డెల్లే యిరాప్పగల్*
నీముఱ్ఱు కణ్ణుఱంగాయ్ నెఞ్జురుగి యేఙ్గుదియాల్*
తీముఱ్ఱు తెన్నిలఙ్గై యూట్టినాఱ్ తాళ్ నయన్దు*
యామురఱ్ఱు దుఱ్ఱాయో వాళి కనై కడలే. ౩

అ॥ కాముఱ్ఱు - ఆశపడిన, కైయఱవోడు - వస్తువుపోవుటచే, ఇరాప్పగల్ - రాత్రింబగళ్లు, ముఱ్ఱు - అంతయు, నీ - నీవు, కణ్ తుయిలాయ్ - నిద్రించవు, నెఞ్జు-మనస్సు, ఉరుగి-కరిగి, ఏఙ్గుదియాల్ - కేకలువేయుచున్నావు, తెన్నిలఙ్గై - దక్షిణమందలి లంకాపట్టణము, ముఱ్ఱు - అంతయు, తీ - అగ్నికి, ఊట్టినాఱ్ - ఆహారముగానిచ్చిన చక్రవర్తితియగన్యార్థి యొక్క, తాళ్ - శ్రీపాదమును, నయన్ద - ఆశపడిన, యామ్ - మేము, ఉఱ్ఱు - పొందినవానిని, ఉఱ్ఱాయో - పొందితివా? ఎల్లే - ఏమాశ్చర్యము, కనైకడలే - ధ్వనించుచున్న సముద్రుడా! వాళి - సుఖముగానుండుమా.

తా॥ ఓసముద్రుడా! రాత్రింబగళ్లు నిద్రలేక వ్యసనముచేనిట్లు కేకలువేయుచున్న నీవు, లంకాపట్టణమును దహించిన శ్రీరామచంద్రునియొక్క శ్రీపాదములను బొందవలయుననియాశపడి, ఆయాళ నెరవేరనందున మావలెనే విరహావస్థనొందితివాయేమి. నీయభీష్టము శీఘ్రముగా నెరవేరగలదని. ౩.

కడలు మ్మలై యుమ్ విశుమ్బుమ్ తుళాయెమ్బోల్*
శుడర్ గొ ళిరాప్పగల్ తుఞ్జాయుల్ తన్ నాడాయ్*
అడల్ గొళ్ పడైయాళి యమ్మానై క్కాణ్బాక్*
కడలమ్ నోయుఱ్ఱాయో ఊళిదో అూళి యే. ౪.

అ॥ తన్ - చల్లని, వాడాయ్ - ఓవాయువా! ఎమ్బోల్ - నావలె, శుడర్ కొళ్-చంద్ర సూర్యులనెడి తేజస్సులగల, ఇరాప్పగల్ - రాత్రింబగళ్లును, తుఞ్జాయుల్ - నిద్రించకయున్నావు. అడల్ కొళ్-బలముగల, పడైయాళి-ఆయుధమైనచక్రముగల, అమ్మానై-స్వామిని, కాణ్బాక్ సేవించుటకై, కడలుమ్ - సముద్రమందును, మలైయుమ్-పర్వతములయందును, విశుమ్బుమ్-ఆకాశమందును, తుళాయ్ - (ఆస్వేశ్వరుని)వెతకి, ఊళిదోఅూళి - కాలమంతయు, ఉడలుమ్-శరీరమున్నంతవఱకును, నీ - నీవు, నోయ్ - వ్యాధిని, ఉఱ్ఱాయే - పొందితివా.

తా॥ ఓచల్లనివాయువా! నావలె ఎల్లప్పుడును నిదురలేక యీయవస్థనుబొందిన నీవు, చక్రధరుని సేవించుట కాళపడి సముద్రము మొదలగున్నస్థలములలోను వెతకి నీమనోరథమును బొందక తీవ్రవ్యాధినొందితివా యేమని. ౪.

ఊళిదోఱూళి యులగుక్కు నీర్‌కొండు*
తోళియరుమ్ యామమ్బోల్ నీరాయ్ నెగిళ్‌కిన్ఱ*
వాళియ వానమే నీయు మ్మదుశూదగ*
పాళ్‌మైయిల్ పట్టవణ్ణమ్ పాశత్తాల్ నైవాయే. ౪.

అ॥ ఊళిదోఱూళి - ప్రతికల్పమందును, ఉలగుక్కు - లోకములన్నిటిని నింపుటకై, నీర్‌కొండు - నీళ్లనుసీకొని, తోళియరుమ్ యామమ్బోల్ - మాసఖులుమేఘావలె, నీరాయ్ - నీరయి, నెగిళ్‌కిన్ఱ - కరుగుచున్న, వానమే - ఓమేఘమా! నీయుమ్ - నీవును, మదుశూదగ - మధువైరిరక్కు-నుని జంపిన సర్వేశ్వరునియొక్క, పాళ్‌మైయిల్ - వీర్యగుణమందు, పట్టు-దొరకుకొని, ఆవణ్ణమ్ - వానియందు, పాశత్తాల్ - ఆశచే, నైవాయే - దుఃఖమునొందితివాయేమి. వాళియ - నీకు మఙ్గళమవుగాక.

తా॥ ఓమేఘమా! లోకమంతయు నిండునట్లు ఒక్కతీరున నీరయి కరుగుచున్న నీ వాసర్వేశ్వరుని దివ్యచేష్టితములలో లోబడి వానియం దభిలాషమజేసి వానిని లభించకపోవుటచే మావలె నిష్టియవస్థను బొందితివాయేమని. ౪.

నైవాయ నెమ్మేపోల్ నాణ్మదియే నీయిన్నాళ్*
నైనానిరు ళగన్ఱాయ్ మాళ్ఞాన్రు తేమ్బుదియాల్*
ఐవాయరవత్తై మే లాళిప్పెరుమానార్*
మెయ్‌వాశగ జ్యోట్టుక్ మెయ్‌నీర్‌మై తోన్ఱాయే. ౫

అ॥ నాణ్మదియే - ఓబాలచంద్రుడా! నీ - నీవు, ఇన్నాళ్ - ఈదినమందు, మై - కాటుకవలె, వాళ్ - ఆకసమందున్న, ఇరుళ్ - చీకటిని, అగన్ఱాయ్ - పోగొట్టినివాడవైతివి. మూఞ్ఞాన్రు - ప్రకాశములేక, తేమ్బుదియాల్ - క్షీణించిపోవుచున్నావు. నైవాయ-నొచ్చియున్న, ఎమ్మేపోల్ - మావలెనే, ఐవాయ్ - ఐదునోర్లుగల, అరవత్తై మేల్ - శేషశయ్యమీదబవ్వళించిన, ఆళి - చక్రాయుధముగల, పెరుమానార్ - గొప్పవాడైన (శ్రీయఃపతియొక్క) మెయ్ - యథార్థమైన, వాశగమ్ - శ్రీసూక్తులను, కేట్టు - విని, ఉళ్ - నీయొక్క, మెయ్ - శరీరమందలి, నీర్‌మై - సౌన్దర్యమును, తోన్ఱాయే - పోగొట్టుకుంటివా,

తా॥ ఓబాలచంద్రుడా! ఇప్పుడాకసమునంటున్న నల్లనిచీకటిని పోగొట్టక కాన్తిహీనుడవై క్షీణదశను బొందితివి. నీవును మావలెనే, *"ఏతిద్వ్రతమ్మమ" అనెడి సర్వేశ్వరునినామమును శేషశాయియైన చక్రపాణిడబద్ధము జెప్పడని నమ్మి నీసౌన్దర్యమును బోగొట్టుకొంటివాయేమని ౬

తోన్ఱ్ తోళ్ మ్మడనెఞ్జే మెమ్బెరుమాళ్ నాగణైక్కు-*ఎమ్
ఆన్ఱ్ తాను శోలై యుళ్ళోమై నీనవుత్తే*
వేన్ఱ్ తోర్వ్వైయిల్ కొడిదా యెనై యూళి*
మాన్ఱ్ తాన్జై నిన్ఱ్ తియో వాళ్‌కిన నైయారుళే. ౭.

---

*సకృదేవ ప్రపన్నాయ తవాస్మీతిచ యాచతే। అభయం సర్వభూతేభ్యో దదామ్యేతద్వ్రతమ్మమ॥ నమ్మళగణముజొచ్చిన వానిని సమస్తాపత్తులను దొలగించి రక్షించెదనని ఈశ్లోకార్థము.

ఆ॥ ఎమ్బెరుమాన్ - మాస్వామియైన, నారణఱ్కు - నారాయణునికి, మడశెన్జొమ్ - (మా) స్వాధీనమందున్న మనస్సును, తోఱ్ఱోమ్ - పోగొట్టుకొనినవారమై, ఎమ్ - మాయొక్క ఆఱ్ఱామై - విరహదుఃఖమును, శొల్లి - చెప్పుకొని, ఆళువోమై - ఏడుచుచున్న మమ్మలనుద్దేశించి, నీ - నీవు, నడువే-వడుమనవచ్చి, వేఱ్ఱోర్వగైయిల్-శత్రువులసేనావిధ్వంసకులకంటె, కొడిదాయ్ - క్రూరవ్యాపారముగలదానవై, ఎనైయూళి - ఎల్లప్పుడును, మాఱ్ఱాన్ఱై - హింసచేయుటయందు, నిఱ్ఱి - నిలిచియుంటివి, ఇరుళే - ఓఅంధకారమా! వాళి - సుఖముగానుండువుగాక.

తా॥ ఓచీకటీ! మేము మామనస్సును సర్వేశ్వరునికి దారపోసుకొని ఒకరికొకరు తమతమ దుఃఖమును చెప్పుచు దుఃఖించుచుండగా, నీవిప్పుడు మాలోబొచ్చి ఒకరిముఖమొకరికి దెలియకుండునట్లుచేసి బాధించుచున్నావు. నీవేసుఖముగానుండుమాయని. ౬.

ఇరుళిన్ తిణివణ్ణ మాగీర్క్కఱియే పోయ్*
మరుళుఱ్ఱీరాప్పగల్ తుఞ్జిలుమ్ నీత్తుఞ్జాయాల్*
ఉరుళుమ్శగడ ముదైత్త పెరుమానార్*
అరుళిన్ పెరునెఞ్జైయా లాఱ్ఱాన్ఱు నొన్దాయే. ౭.

ఆ॥ తిణ్ - దట్టమైయున్న, ఇరుళిన్ - చీకటియొక్క, వణ్ణమ్ - వర్ణముగల, మా - గొప్ప, నీర్ - జలముగల, కఱ్ఱీయే - ఓఉష్ణకాలవా! పోయ్ - మిక్కిలి, మరుళుఱ్ఱీయ్ - ఆజ్ఞానముగలదానవై, ఇరాప్పగల్ - రేయింబగళ్లు, తుఞ్జిలుమ్ - నిద్రించినను, నీ - నీవు, తుఞ్జాయాల్ - నిద్రించవు. ఉరుళుమ్ - దొర్లుచున్న, శగడమ్ - శకటాసురుని, ఉదైత్త - తన్నిన, పెరుమానార్ - స్వామియొక్క, అరుళిన్ - కృపయందు, పెరువెఞ్జైయాల్ - మిక్కిలియాశచే, ఆఱ్ఱాన్ఱు-మగ్నమై, నొన్దాయే - బాధపడుచున్నావాయేమి.

తా॥ గాఢాన్ధకారమువలె నల్లనివర్ణముగల ఓఉష్ణకాలవా! నీవు శకటాసురుని సంహరించిన శ్రీకృష్ణునియొక్కదయనుగోరి అదిలభించకపోవుటచే మతిపోయినదానవై యెల్లప్పుడున్న నిద్రించక బాధనొందుచున్నావా యేమిని. ౭

నొన్దారా క్కాదల్నోయ్ మెల్లావి యుళ్ళులర్ త్త*
నన్దావిళక్కమే నీయు మళియత్తాయ్*
శెన్దామ్మరై త్తడఙ్గణ్ శెఙ్గనివా యెమ్బెరుమాన్*
అన్దామ త్తణ్ణుఱా యాశైయాల్ వేవాయే. ౮.

ఆ॥ నన్దా - ఎడతెగని, విళక్కమే - ఓదీపమా! అళియత్తాయ్ - (ఎల్లరచే)కరుణించదగిన దానవైన, నీయుమ్ - నీవును, నొన్ద - బాధపడి, ఆరా - ఆరని, కాదల్ - ఆశయనెడి, నోయ్ - వ్యాధి, మెల్ - మృదువైన, ఆవి - ప్రాణమును, ఉళ్ళులర్ త్త - లోపలయెండింపఁజేయునట్లు, శెమ్ - ఎఱ్ఱని, తామరై - తామరపుష్పమువలె, తడమ్ - విశాలమైన, కణ్ - నేత్రములుగలవాఁడును, శెమ్ - ఎఱ్ఱని, కని - పండువలెభోగ్యమైయున్న, వాయ్ - (తిరు) అధరముగలవాఁడును,

ఎమ్మెరుమాన్ - నాస్వామియునైనవానియొక్క, అమ్ - అందమైన, తణ్ - చల్లని, తుళాయ్ తామమ్ - తిరుత్తుళాయి మాలలు ధరించు, ఆళ్వార్ - ఆళ్వారుల చేత, వేదాయ్ - మండుచున్నా వాయేమి.

శా॥ ఎల్లప్పుడు నొక్క తీరునవెలుఁగుచున్న ఓదీపమా! ఎంతకాలమనుభవించినను తీరనిదై నీప్రాణమును మిక్కిలిబాధించెడి యాళయనెడివ్యాధిగలదానవైతివి. నీవును, సర్వేశ్వరునియొక్క తామరపూబోలివక్షస్థలక్కతేనమున్న, దొండపండునకెనయగధరసౌందర్యమునున్న, తులసిమాల యొక్క సౌందర్యమునున్న సేవించుటకాశపడి దానినొందకనిట్లు వెలుఁగుచున్నా వాయేమని?.

వేవారా వేళ్కైనోయ్ మెల్లావి యుళ్ళులర్ త్త*
ఓవాదిరాప్పగ లున్నాలే వీఴ్ త్తొళ్ళిన్ఱాయ్*
మావాయ్ పిళన్ద మరుదిడై పోయ్ మణ్ణళన్ద*
మూవా ముదల్వా వినియెమ్మై చ్చోరేలే. ౧౦.

అ॥ వేవారా - మండివల్లారని, వేళ్కైనోయ్ - ఆళయనెడివ్యాధి, మెల్లావి - మృదువైననాపాఁమును, ఉళ్ళులర్ త్త - లోపలయెండింపజేయునట్లు, ఇరాప్పగల్ - రెయింబగళ్లు, ఓవాదు - ఎడతెగక, ఉన్నాలే - నీయందు, వీఴ్ త్తొళ్ళిన్ఱాయ్ - దొరుకొనునట్లుజేసితివి. మా - గుణమైనచ్చిన కేళియనెడి రక్కసునియొక్క, వాయ్ - నోటిని, పిళన్ద - చీల్చినవాడవును, మరుదు - ముద్దిచ్చెలయొక్క, ఇడై - మధ్యయందు, పోయ్ - వేంచేసినవెళుట్టివాఁడవును, మణ్ - భూమిని, ఆళన్ద - కొలిచినవాడవును, మూవా - నపయోపనముగలవాఁడవును, ముదల్వా - కారణభూతుండవునైన ఓశియఃపతీ, ఇని - ఇఁకమీది, ఎమ్మై - మమ్మలను, శోరేల్ - విడువకుండుము.

శా॥ జగత్కారణుండనైన ఓశియఃపతీ! నీవు కృష్ణావతారమునందుజేసిన కేశినిసంహారించుట, మద్దినృత్యములను గూల్చుట మొదలగు దివ్యచేష్టితములనున్న, త్రివిక్రమావతారమునందు నీపాదము చే లోకములను కొలుచుట మొదలగు దివ్యచేష్టితములనున్న, నీదివ్యవిగ్రహసౌందర్యమునున్న నాకునుపఱచి రెయింబగళ్లాశను నీయందు గలుగఁజేసి నీవు లఘించకనన్ను శాశ్వతుఁజేసినావు. ఇకనైనను నన్ను విడువక స్వీకరించుమాయిని ౧౦.

శోరాద వెప్పొరుట్కుమ్ మాదియామ్ శోదిక్కే*
ఆరాద కాదల్ కురుకూర్ చ్చడగోప*
ఓరాయిరమ్ శొన్న వవ్వైన్దు మివైపత్తుమ్*
శోరార్ విడార్కణ్డీర్ వైగుణ్డమ్ తిణ్ణనవే. ౧౧.

అ॥ శోరాద - కొదవలేకుండునటుల, ఎప్పొరుట్కుమ్ - అన్నివస్తువులకును, ఆదియామ్ - కారణభూతుండై, శోదిక్కే - పరంజ్యోతిస్వరూపుండైన సర్వేశ్వరుని చే, ఆరాద - (ఎంతనను భవించినను) తృప్తిలేకుండునటువంటి, కాదల్ - ఆళగల, కురుకూర్ చ్చడగోప - కురుకాపురికధిపతియైననమ్మాళ్వార్లు, ఓరాయిరమ్-ఒకవెయ్యిపాశురములుగా, శొన్న - పాయించిన, అవైన్దుమ్ - ఆ తిరువాయ్‌మొళిలోనుయందరి, ఇవైపత్తుమ్ - ఈపదిపాశురములను, శోరార్ - విడువకుండ

ననుసంధించువారు, వైకుంఠమ్ - పరమపదమును, విడార్‌కట్టిర్ - విడువరు నుమండీ, తిణ్ణిత్ - ఇది యథార్థము.

తా॥ సకలజగత్కారణుండై పరంజ్యోతి స్వయంభువుండైన శ్రీయఃపతియందు మిక్కిలి భక్తి గలవారైన నమ్మళ్వార్లు సాయించిన నీ పరిపాకతరములనెల్లప్పుడు ననుసంధించువారు పరమపదమును తప్పక పొందుదురని. ౧౧.

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్.

జీయర్ తిరువడిగళే శరణమ్.

౩-వ తిరువాయ్‌మొళి.

అవతారిక—ఈతిరువాయ్‌మొళిలో, "శోకాద వెప్పారుట్కుమాదియామ్" అని తాన ననుసంధించిన సర్వేశ్వరత్వము నందరెఱుంగునట్లుపదేశించుచున్నారు.

‡‡ తిణ్ణిత్ వీడుముదల్ ముఱ్ఱుముయిరుమాయ్*
ఎణ్ణిల్ మీదియ నెమ్బెరుమానే*
మణ్ణుమ్ మణ్ణిణు మెల్లా ముడనుణ్డు*న
ఞ్ఞాణత్ కణ్ణల దిల్లైయోర్ కణ్ణే. ౧.

ఆ॥ వీడుముదల్ - మోక్షము మొదలగు, ముఱ్ఱుముయిర్ - సకలపురుషార్థములను, ఆయ్ - ఇచ్చువాడై, ఎణ్ణిల్ మీదియత్ - అసంఖ్యేయకల్యాణగుణంబులుగలవాడై - ఎమ్బెరుమాన్ - మాస్వామియై, మణ్ణుమ్ - భూమినిన్ని, పిణ్ణుమ్ - ఆకాశమునున్ను, ఎల్లామ్ - ఇవన్నిటిని, ఉడన్ - ఒకకాలముండే, ఉణ్ణ - ఆరగించిన, సఙ్కణ్ణన్ - మనశ్శీకృష్ణుడు, కణ్ - రక్షకుడు, అల్లదు - ఆశ్రీకృష్ణుడుగాక, ఓర్‌కణ్ - వేరొకరక్షకుడు, ఇలై - లేడు, తిణ్ణిత్ - ఇదియథార్థము.

తా॥ మోక్షము మొదలగు సకలపురుషార్థములనిచ్చువాడును, వాఙ్మనస్సుల కగోచరంబులైన కల్యాణగుణంబులు గలవాడును, సర్వరక్షకుండును, నాస్వామియైనశ్రీకృష్ణుండే జగదీశ్వరుడు; మఱియొకండుగాడు. ఈమాటయందు సందియంబులేదని. ౧.

ఏపావ మ్వీరమే యేఴ్పులగుమ్*
ఈపావమ్ శెయ్ దరుళా లళిప్పారార్*
మాపావమ్ విడ వరఱుక్కు పిన్నైప్ పెయ్*
గోపాలగోళరి యేట్టిన్నియే. ౨

ఆ॥ మా-గొప్ప, పావమ్-పాపము, (బ్రహ్మహత్య) విడ-విడిచిపోవునట్లు, అరఱుక్కు-ఱుద్రునికి, పిన్నై - విచ్చమును, పెయ్-ఇచ్చిన, గోపాలగోళరియేఱు - గోపాలులకు బలమొగలపింహ

శ్రేష్ఠమైన శ్రీకృష్ణుడు, అన్నిరోం - గాక, ఏళ్ములనుమ్ - సప్తలోకములను, తూపవిత్రశేయ్దు - పవింపచేసినపాపమునలవిగా జేసి, అరుళాల్ - కృపచే, ఆళిప్పార్ - రక్షించువారు, ఆర్ - ఎవరో? ఏపావమ్ - ఏమిపాపమో? పరమే - ఇట్లుచెప్పుట నాకు భారముగానున్నదే.

తా॥ రుద్రుడు తనతండ్రియైన బ్రహ్మదియొక్క కపాలమునుఛేదించి యందువలన మహాపాతకియై, తనచేతులోనంటుకొనిన యాకపాలమునందు విచ్చలవిత్తుచు తిరుగుచుండగానప్పుడు తన చెమటనీళ్లలిందువును ఆకపాలమునందుచిమ్మి యతనికాపాపమును బోగొట్టిన గోవిశ్రేష్ఠుండైన శ్రీకృష్ణుడుతప్ప సప్తలోకములను పాపరహితంబులుగాజేసి తనకృపచే రక్షించువారెవరు; ఈయర్థమును నేనునిరూపించవలెనా యని. ౨.

ఏఱుసై పూవసై పూమగళ్ తనైనోక్కి*
వేఱిన్ఱి విణ్తోయ్ తన్నుళ్ వైత్తు*
మేల్ తనైనోక్కి మీదిడ నిమిర్న్దు మణ్ కొణ్డ*
మాల్ తనిల్ మిక్కుమోర్ తేవుముళరే. ౩.

అ॥ ఏఱుసై - వృషభవాహనుడైనరుద్రునిని, పూవసై - కమలమునందుబుట్టిన బ్రహ్మను, పూమగళ్ తనైనోక్కి - కమలవాసినియైనశ్రీమహాలక్ష్మినిన్ని, వేఱిన్ఱి - భేదములేక, తన్నుళ్ - తనయందు, వైత్తు - ఉంచి, విణ్ - పరమపదవాసులు, తోయ్ - ఆశ్రయించునట్లు, మేల్ తనైనోక్కి - ఊర్ధ్వలోకమును, మీదిడ - అతిక్రమించువటుల, నిమిర్న్దు - పెరిగి, మణ్ - భూమిని, కొణ్డ - కొలిచిన, మాల్ తన్నిల్ - శ్రీయఃపతికంటె, మిక్కుమ్ - మేలైన, ఓర్ తేవుమ్ - ఒక దేవతయు, ఉళరే - కలదా?

తా॥ నిత్యసూరులుతనసౌశీల్యమునుజూచి స్తోత్రముజేయునటుల తనకత్యంతప్రియురాలై లోకేశ్వరియైన పిరాట్టితో సమముగా సత్యంకగుణహీనుడైన బ్రహ్మ రుద్రాదులనున్ను తనశరీరమందుంచుకొనుటంబట్టియు, సర్వలోకములు తనశ్రీపాదమునన్దణుగునటుల కొల్చుటంబట్టియు శ్రీయఃపతియే సర్వేశ్వరుడు. మఱియొకడు గాడని. ౩.

తేవు మెప్పోరుళు మ్మైక్కి*
పూవిల్ నాన్ముగనై పడైత్త*
తేవ నెమ్బెరుమానుక్కల్లాల్*
పూవు మ్పూశనైయుమ్ తగుమే. ౪.

అ॥ తేవుమ్ - దేవతలనున్ను, ఎప్పోరుళుమ్ - తక్కినపదార్థములనున్ను, పడైక్క - సృష్టించుటకై, పూవిల్ - వాళికమలమందు, నాన్ముగనై - చతుర్ముఖుని, పడైత్త - సృజించిన, తేవన్ - పరదేవతయైన, ఎమ్బెరుమానుక్కల్లాల్ - నాస్వామికితప్ప, పూవుమ్ - పుష్పమున్ను, పూశనైయుమ్ - పూజయున్ను, తగుమే - (మఱియొకరికి)తగునా?

తా॥ సకలలోక సృష్టికర్తయైనబ్రహ్మను తనవాళికమలమందు సృజించి దేవాధిదేవుండైన శాస్వామికంటె పుష్పాదులకున్ను తిరువారాధనముకున్ను దగినవాడు మఱియొకడులేడని. ౪.

తగుమ్‌శీర్ త్తన్‌తనిముదలి నుళ్ళే*
మిగుస్తేవు మెప్పొరుళు మ్మైక్క*
తగుమ్‌లోల త్తామరైక్కణ్ణ నెమ్మా*
మిగుమ్‌లోది మేలతివార్ యవరే. ౪.

ఆ॥ తగుమ్ - ఉచితములైన, శీర్ - కల్యాణగుణంబులుగలవాడును, తన్ - తనయొక్క, తని - అద్వితీయంబైన, ముదలినుళ్ళే - సంకల్పమునందు, మిగుమ్ - ఉత్కృష్టులైన, తేవుమ్ - దేవతలనును, ఎప్పొరుళుమ్ - తక్కినసమస్తవస్తువులనును, పడైక్క - సృష్టించుటకు, తగుమ్ - తగిన, లోలమ్ - సుందరమైన, తామరైకణ్ - తామరపుష్పములవంటి నేత్రములుగలవాడునైన, ఎమ్మాన్ - మాస్వామియే, మిగుమ్‌లోది-పరంజ్యోతిస్వరూపుండు, మేల్-వానికంటెనేనైన వాడొకడున్నాడని, అతివార్ - తెలిసికొనదగినవేదార్థవేత్తలు, యవర్ - ఎవరున్నారు.

తా॥ తనస్వరూపమునకుం దగినకల్యాణగుణంబులుగలవాండై, తనసంకల్పముచేతనే దేవాది సమస్తలోకములను సృజించువాండై, ఈశ్వరత్వమునుదెలుపుదు బేరొడి సుందరంబులైన కమల ములవంటి నేత్రంబులుగల మాస్వామియైన శ్రీయఃపతియే సకలవేదములయందుఁ బ్రతిపాదింప బడిన పరంజ్యోతి స్వరూపుండు. వీనికంటెమేలైన యీశ్వరుండొకడున్నాడనే విషయమందు ప్రమాణమేమియు లేదని. ౪.

యవరుమ్ యావైయు మెల్లా ప్పొరుళుమ్*
కవర్విన్ఱి త్తన్ను ళొడుఙ్గినిన్ర*
పవర్‌కొళ్ ఞానవెళ్ళచ్చుడర్ మూర్ త్తి*
అవరెమ్మాళ్ళి యమ్బళ్ళియారే. ౬.

ఆ॥ యవరుమ్ - సమస్తచేతనులన్ను, యావైయుమ్ - సమస్తములైన పచేతనములున్ను, ఎల్లాప్పొరుళుమ్ - ఈసమస్తపదార్థములున్ను, కవర్వినిన్ఱి - ఇఱుకులేక, తన్నుళ్ - తనయందు, ఒడుఙ్గి-అణుగునట్లు, నిన్ఱ - నిలిచియున్న, పవర్‌గొళ్ - విశాలమైన, ఞానవెళ్ళచ్చుడర్ - జ్ఞాన సమృద్ధినిన్ని, శుడర్ - ఉజ్వలమైన, మూర్ త్తి - దివ్యతిరుమేనునుగల, ఆవర్ - ఆశ్రీయఃపతి, ఎమ్-మనకుగతిహేతువైన, ఆళ్ళి - మహాసముద్రమును, అమ్ - నుండగలవాడైన, వళ్ళియార్ - వుడకగాగలవారై వేంచేసియున్నారు.

తా॥ చేతనాచేతనాత్మకంబులైన సకలజగత్తులనున్ను శ్రీనదివ్యతిరుమేనియందుండుకొని ప్రళ యకాలమందలి మహాసముద్రమునందు బవ్వళించిన సర్వజ్ఞుండైనమాస్వామియే సర్వేశ్వరుండని ౬.

వళ్ళియాలిలై యేழ్ulagum కొళ్ళుమ్*
వళ్ళల్ వల్‌వయిఱ్ఱు ప్పెరుమాన్*
ఉళ్ళుళా రజీవా రవన్దన్*
కళ్ళమాయ మనక్కరు త్తే. ౭.

అ॥ ఆలిశై - వటపత్రమును, చుళ్ళి - పడగలుగాగలవాఁడై, ఏళ్ళులగుమ్ - వస్తులోకములును, కొళ్ళుమ్ - ఆణుగునట్లు, వళ్ళల్ - విశాలమై, వల్ - బలిష్ఠమైన, వయిఱు - ఉదరములుగలవాఁడై, పెరుమాన్ - సర్వాధికుండైన, అవన్‌తన్ - ఆశ్చర్యితపతియొక్క, కళ్ళమ్ - కను పడనిదియు, మాయమ్ - ఆశ్చర్యకరమునైన, ఉళ్ళుళ్ - లోలోపలనుండెడి, మనక్కరుత్తు - సంకల్పమును, ఆతేవార్ - తెలిసికొనదగినవారు, ఆర్ - ఎవరు.

తా॥ విశాలమైన తనయుదరమువందు సమస్తలోకములనుంచుకొని వటపత్రమునందు బవ్వళించిన సర్వేశ్వరునియొక్క యాశ్చర్యకరమై యగాధమైన సంకల్పమిట్టిదని యెవ్వనికిఁ దెలియదని ౭.

కరుత్తిల్ తేవు మెల్లాప్పొరుళుమ్*
వరుత్తిత్త మాయప్పిరాన్ తన్ మైయల్*ఆరే
తిరుత్తి త్తిణ్ణిలై మూవులగుమ్*తమ్ముళ్
ఇరుత్తి క్కాక్కుమ్ మియల్వినరే. ౮.

అ॥ కరుత్తిల్ - సంకల్పముచే, తేవుమ్ - దేవతలనున్ను, ఎల్లాప్పొరుళుమ్ - తక్కినసమస్తవస్తువులనున్ను, వరుత్తిత్త - సృజించిన, మాయమ్ - ఆశ్చర్యశక్తిగల, పిరాన్‌తన్ - సర్వేశ్వరునితిప్ప మూవులగుమ్ - మూఁడులోకములనున్ను, తిణ్ - దృఢమైన, నిలై - స్థితిగలదై యుగునట్లు, తిరుత్తి - దిద్ది, తమ్ముళ్ - తమయందు, ఇరుత్తి - ఉంచుకొని, కాక్కుమ్ - రక్షించెడి, ఇయల్వినర్ - స్వభావముగలవారు, ఆర్ - ఎవరు.

తా॥ తనసంకల్పముచే దేవాదిసకల పదార్థములను సృజించి యీవస్తువులన్నిటితో నొకటి కలిసిపోకుండ వ్యవస్థజేసి దనలోనుంచుకొని రక్షించిన విచిత్రశక్తిగల శ్రీమన్నారాయణుండే జగద్రక్షకుండుగాని మఱియొకరుగారని. ౮.

కాక్కుమ్ మియల్వినన్ కణ్ణపెరుమాన్*
శేర్‌క్కై శెయ్దు తన్నున్దియుళ్ళే*
వాయ్‌త్త తిశైముగ నిన్దిరన్ వానవర్*
ఆక్కినాన్ తెయ్వపులగుగళే. ౯.

అ॥ కాక్కుమ్ - రక్షించుటయే, ఇయల్వినన్ - స్వభావముగాగల, కణ్ణన్ - శ్రీకృష్ణుఁడైన పెరుమాన్ - సర్వేశ్వరుండు, శేర్‌క్కై - శెయ్దు-(జగత్తును) సంహరించి, తన్నున్దియుళ్ళే - తనవాఁడియందు, వాయ్‌త్త - సమర్థుండైన, తిశైముగన్ - బ్రహ్మనున్ను, ఇన్దిరన్ - ఇంద్రుణినిన్ని, వానవర్ - దేవతలనున్ను, తెయ్వపులగుగళ్ - దేవతులలోకములనున్ను, ఆక్కినాన్ - సృజించినాడు.

తా॥ జగద్రక్షణార్థమై శ్రీకృష్ణుండై యవతరించి శ్రీమన్నారాయణుండు జగద్రక్షకుఁడైనాక సజగత్తును బ్రళయకాలమునందు సంహరించి, మఱియుం దేవమనుష్యాదిసమస్తప్రాణులనున్ను, వాండ్లకు వాసస్థానంబులైన లోకంబులమున్ను సృజించువాఁడు గనుక వాఁడేసర్వేశ్వరుఁడని. ౯.

కళ్వా వైమ్మైయు మేళ్ళగుమ్*నిన్
ఉళ్ళ తోర్ పీయ విప్పొన వెన్ను*
వెళ్ళిఱ నాన్ముగ నిన్దిరక్ వానవర్*
పూళ్ళార్ది కళ్ల్ పణిన్దేత్తువరే. ౧౦.

అ॥ కళ్వా - తనపుపోమనుదాచుకొన్నకృష్ణుడా! ఎమ్మైయుమ్-మమ్మలనున్ను, ఏళ్ళు లగుమ్ - సప్తలోకములనున్ను, నిన్ను ళ్ళే - నీసంకల్పము చే, తోర్ పీయ - సృజించిన, ఇప్పొన - ఓస్వామీ! ఎన్ను - అనిజెప్పి, వెళ్ - తెల్లని, ఏఱక్ - వృషభమగలరుద్రుడును, నాన్ముగన్ - బ్రహ్మయు, ఇన్దిరక్ - ఇంద్రుడును, వానవర్ - దేవతలున్ను, పూళ్ - గరుత్మంతుని, ఊర్ది - వాహనముగాగలశ్రీయఃపతియొక్క, కళ్ల్ - శ్రీపాదములను, పణిన్దు - ఏత్తువర్ - స్తోత్రము చేసెదరు.

తా॥ శ్రీమన్నారాయణుడే బ్రహ్మరుద్రాదిసకలదేవాధిదేవుడు, సకలజగత్కారణుడు, సర్వేశ్వరుడు అనియిట్లుజెప్పుటకు ప్రమాణమేమనిన, ఆ గరుడవాహనుని శ్రీపాదముల నాశ్రయించి స్తోత్రములుచేయుచున్న ఆయా బ్రహ్మరుద్రాదిదేవతలయొక్క వాక్యములేయని. ౧౦.

ఏత్త వేళ్ళులగు మొళ్ళణోల
కూత్తన్*కురుగూర్ చ్చడగోపన్*శొల్
వాయ్ త్త వాయిరత్తు ళ్ళివై పత్తుడన్*
ఏత్తవల్లవర్ కిల్లై యోరూనమే. ౧౧.

అ॥ ఏత్త - (దేవతలు) స్తోత్రముచేయఁగా, ఏళ్ళులగుమ్ - సప్తలోకములనున్ను, కొణ్డు కొలుచుగొనిన, కోలమ్ - సుందరమైన, కూత్తన్ - వ్యాపారమగలసర్వేశ్వరునియందుద్దేశించి, కురుగూర్ చ్చడగోపన్-తిరునగరియందుపవేంచేసియున్న నమ్మళ్వార్లు-శొల్ - సాయించిసి, వాయ్ త్త - తిన, ఆయిరత్తుళ్ - వెయ్యిపాశురములలోకేరిన, ఇవైపత్తు - ఈపదిపాశురములను, ఉడన్ - ప్రీతితోఁగూడ, ఏత్తవల్లవర్ కు - అనుసంధించువారికి, ఓరూనమ్-ఒకకొరతయు, ఇల్లై - రాదు.

తా॥ సమస్తలోకములను తనశరీరాదిముచే నాక్రమించిన సర్వేశ్వరుని ప్రతిపాదించెడి ఈ తిరువాయ్‌మొళిని శ్రద్ధతో ననుసంధించువారికి దేవతాస్తవములయందు పరత్వబుద్ధి నొకప్పుడున్నగలుగదని. ౧౧.

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్.
జీయర్ తిరువడిగళే శరణమ్.

---

౩ - వ తిరువాయ్‌మొళి.

అవతారిక—ఈ తిరువాయ్‌మొళిలో, "వాయుమ్‌తిరైయుగళుమ్" అనెడి తిరువాయ్‌మొళిలో తామనుభవించిన పరిహారాధ్యమన మనసులు సర్వేశ్వరుడు తమతోవచ్చి సంశ్లేషించిన విధమును పాయించుచున్నారు.

‡‡ ఊనిల్ వా ళుయిరే నల్లై పో వున్నై ప్పెఱ్ఱు*
వానుళార్ పెరుమాన్ మదుసూదన నెన్నమ్మాన్*
తానుమ్ యానుమెల్లామ్ తన్నుళ్ కలన్దొళిన్దోమ్*
తేనుమ్ పాలుమ్ నెయ్యుమ్ కన్నలు మముదుమొ తే ౧.

అ॥ ఊనిల్ - శరీరమందు, వాళ్ - ఉన్న, ఉయిరే - ఓమనసా! నల్లైపో - మంచిదానవు మంచిదానవు. (ఎందువలవనగా) ఉన్నై - నిన్ను, పెఱ్ఱు - పొంది, వానుళార్ - నిత్యసూరులకు, పెరుమాన్ - స్వామియై, మదుసూదన్ - మధువు నెడిరక్కొనుని సంహరించినవాడైన, ఎన్నమ్మాన్ తానుమ్ - మాస్వామియు, యానుమ్ - నేనును, తేనుమ్ - తేనెయు, పాలుమ్ - పాలును, నెయ్యుమ్ - నెయ్యియు, కన్నలుమ్ - శక్కరయు, అముదుమ్ - అమృతమును, ఒత్తు - సమముగాచేరిన, ఎల్లామ్ - ఈయన్నిరసములున్ను, తన్నుళ్ - తనలో(గలుగునట్లు, కలన్దొళిన్దోమ్ - కలిసియుంటిమి.

తా॥ ఓమనసా! నేను నిసహాయముచే నిత్యసూరిసేవ్యుడై నాస్వామియైన మధుసూదనుని నితోడ కలిసిన సత్తరసములననుభవించితిని. అట్టి రసానుభవమునకు సహాయమైన నీవు మిక్కిలిమించిదానవని. ౧.

ఒత్తార్ మిక్కార్ ఇలై యాయ మామాయా*
ఒత్తా యెప్పోరుట్కు ముయిరాయ్* ఎన్నై ప్పెఱ్ఱ
అత్తాయాయ్ తన్దైయా యటియేనదన వడివిత్తి*
అత్తా నీశెయ్దన వడియే నటియేనే. ౨.

అ॥ ఒత్తార్ - తనతో సమానులనున్న, మిక్కార్ - తననుమించినవార్లనున్ను, ఇలై యాయ - లవాడుకానివాడవున్ను, మామాయా - మిక్కిలియాశ్చర్యభూతుండవును, ఎప్పోరుట్కుమ్ - మనుష్యాది సమస్తవస్తువులకున్ను, ఒత్తాయ్ - సజాతీయుండైయవతరించినవాడవును, ఉయిరాయ్ - ప్రాణభూతుండవును, ఎన్నై - నన్ను, పెఱ్ఱ - సృజించిన, అత్తాయాయ్ - ఆట్టిలక్ష్యమైన తల్లివంటివాడవును, తన్దైయాయ్ - తండ్రివంటివాడవును, అటియేనదన - తెలియనివిషయములను, అటివిత్తి - (ఆచార్యునిచే) తెలియఁజేసిన, అత్తా - ఉపకారసంపన్నుడవైన స్వామీ! నీ - నీవు, శెయ్దన - చేసినఉపకారములను, అడియేన్ - దాసుడనైనేను, అటియేన్ - తెలియజాలను

తా॥ తనతో సమానుడును తననతిక్రమించినవాడును లేని గొప్పవాడవు, రామకృష్ణాద్యవతారములనెత్తి నందరిని రక్షించిన సులభుండవు, నాకు తల్లితండ్రులవలె ప్రియహిత పరుండవు, ఆచార్యునివలె జ్ఞానప్రదుండవునైన ఓ స్వామీ! నీవు నాకు జేసినయుపకారములిన్నియని తెలిసికొనుటకలవిగాక యున్నవని. ౨.

అటియా ళ్కాలత్తు ళ్ళే యడిమైక్కణ్బు శెయ్దిత్తు*
అటియా మామాయ త్తడియేనై వైత్తాయాల్*

అతీయా*మై క్కుఅళాయ్ నిలమ్నావలి మూవడియెన్ను*
అతీయా*ను వఞ్చిత్తా యెనదావి యుళ్‌కలన్దే. 3.

అ అతీయా*మై - ఎన్నరికిని తెలిసికొనుట కశక్యుండైన, కుఅళాయ్ - వామనుండవై, నిల మ్నాళి మూవడి - నేలమహాబలీమూడడుగు*, ఎన్ను-అనియెడి*యసంబద్ధమాటను జెప్పి,అతీయా*మై-(శుక్రాచార్యులమాటలనుమహాబలి) వినన్లు, వఞ్చిత్తాయ్ - వంచనజేసినవాఁడవైన ఓస్వామీ! ఎన దావియుళ్ - వామనస్వరూపంబందు, కలన్ద - కలిసి, అతీయా - అజ్ఞానహేతువైన, మా - గొప్ప, మాయత్తు - సంసారమందున్న, అడియేనై - దాసుఁడనైనన్ను, అతీయా - (నాయందునీ శేషత్వ మును) తెలిసికొనుటకయోగ్యమైన, కాల్తుఱ్ఱి - కాలమందు, ఆడిమైక్కణ్ - కైంకర్యమందు, ఆన్ను - ప్రీతిని, వెయ్‌విత్తు వైత్తాయాల్ - చేయించియుంచితివి.

తా॥ ఎప్పరికిని దెలియవట్లు తనస్వరూపమును గప్పుకొని మహాబలిచక్రవర్తిభక్తి తన సౌందర్యముతో వానిని మోహింపఁజేసి వశపఱచుకొని, అచ్చటశుక్రాచార్యులుజెప్పిన మాట లను సాగనివ్వకుండజేసి వానిని మూడడుగులనేలను యాచించిన ఓస్వామీ! మాయామయమయిన సంసారమందున్న అజ్ఞాఁడనైన నాయన్దు బ్రవేశించి నీ కైంకర్యమందు నాకాశను గలుగఁ జేసితివని. 3.

ఎనదావియుళ్ కలన్ద పెరునల్లుదవి క్కైమ్మాఱు*
ఎనదావి తన్నొళ్ళన్నై నినిమిళ్వ్ దెన్బదుణ్డే*
ఎనదావి యావియుమ్ నీ పొళ్ళిలేళ్వుముణ్డ వెన్దాయ్*
ఎనదావియార్ యానార్ తన్దనీ కొణ్డాక్కినై యే. ౪.

ఆ॥ పొళ్ళిలేళ్వుమ్ - సప్తలోకములనున్ను, ఉణ్డ-ఆరగించిన, ఎన్దాయ్-ఓనాస్వామీ, ఎన దావియుళ్ - నాయాత్మయందు, కలన్ద-కలిసియుండడము నెడి, పెరు-గొప్పదైన,నల్-విలక్షణమైన, ఉదవి-ఉపకారమునకు, కైమ్మాఱు-ప్రత్యుపకారముగా, ఎనదావి-నాయాత్మను, తన్నొళ్ళిన్నై - సమర్పించితిని. ఇని - ఇకమీఁద, మిళ్వ్‌దెన్బదు - తిరుగుటకునుట, ఉణ్డే - కలదాఁ నీ - నీవు, ఎనదావియుమ్ - నాయాత్మకును, ఆవి - ఆత్మయైనవాఁడవు. ఎనదావి - నాయాత్మ, యార్ - ఎవరిది! యాఁ - నేను, ఆర్ - ఎవరివాఁడను తన్ద - (నన్ను) సృజించిన, నీయే-నీవే, కొణ్డా క్కినై - స్వీకరించితివి.

తా॥ సర్వలోక సంహారకుండవైన ఓస్వామీ! నీవునాతోఁగలిసియుండడము నెడి మహోప కారమునకు ప్రత్యుపకారముగా నాయాత్మను మతీయురాకుండునటుల నీకుసమర్పించితిని. ఇప్పుడు విచారించఁగా, నాకు నీవే యంతరాత్ముఁడవుగనుక నేమును నాదియని తలంచినవస్తువులున్ను నీదిగానే యున్నవి. గనుక నేనిచ్చుటకెవఁడను. నీవిచ్చినవస్తువులను నీవే స్వీకరించితివని. ౪.

---

*ఒకరిని యాచించునప్పుడు మిక్కిలిప్రాత్రముజేసి మనస్సుకరుగునట్లు చాతుర్యముగమాట లాడవలసియుండగ, అదేమియుఁలేక మహాబలియని వానిచేతఁజెప్పి పిలిచియిట్టిమాటనడిగి నాఁడని.

ఇనియార్ ఞానజ్ఞా లెదుక్క లెయ్దాద నెన్దాయ్*
కనివార్ వీట్టిన్బమే యెన్కడఱ్ఱుడా వముదే*
తనియేఁ వాఴ్ముదలే పొఴ్ లేఴ్ము మేనమొళ్దాయ్*
నునియార్ కోట్టిల్ వైత్తా యునపాదమ్ శేర్ న్దేనే. ౫.

అ॥ యార్ - ఎట్టిజ్ఞానవంతులయొక్కయు, ఞానజ్ఞాల్ - జ్ఞానములచే, ఎదుక్క లెయ్దాద - తెలిసికొనుటకళక్యుండనైన, ఎన్దాయ్ - ఓస్వామీ! కనివార్ - భక్తిగలవారికి, వీట్టిన్బమే - మోక్ష సుఖస్వరూపుడా! ఎఱ్ - నాకు - కడల్ - సముద్రమునంటు, పుడా - జన్మించని, అముదే - అమృతమువలెభోగ్యభూతుడా! తనియేఁ - సహాయములేని నాయొక్క, వాఴ్ - సుఖానుభవమునకు, ముదలే - కారణభూతుడా! పొఴ్ లేఴ్ముమ్ - సప్తలోకములనున్ను, ఒళ్ళ - ఆద్వితీయమైన, వీనమాయ్ - వరాహమైయుండి, నునియార్ - కూరుగల, కోట్టిల్ - దంతమునందు, వైత్తా య్ - ఉంచినవాడా! ఇని - ఇకమీద, ఉనపాదమ్ - నీశ్రీపాదములను, శేర్ న్దేనే - చేరితిని.

తా॥ ఆధక్తు లెట్టి జ్ఞానవంతులైనను వార్లకగోచరుడవై, భక్తులకుపగ సులభుండవై భక్తిహీనుండనైన నాకు స్వతస్సిద్ధమైన భోగ్యభూతుడవై, నాకుసుఖప్రదుండవై, వరాహావతార మందిన తేజోమ్మూమీద సమస్తలోకముల నెత్తుకొనివచ్చిన ఓస్వామీ! నన్ను నీవుద్ధరించినావు గనుక నేను నీశ్రీపాదములను పొందితినియని. ౫.

శేర్ న్దార్ తీవినై కట్కురునఱ్ఱై తిణ్మదియై*
తీర్ న్దార్ దమ్మనత్తు పిరియా దవరుం రై*
శోర్ న్దే పోగల్ కొడా చ్చుడరై యరక్కియై మూ
ళ్కార్ న్దాయై*అడియే నడైన్దే నుమ్మదల్ మున్న మే. ౬.

అ॥ శేర్ న్దార్ - ఆశ్రితులయొక్క, తీ - క్రూరమైన, వినైగట్కు - పాపములకు, ఆరు - అపూర్వమయిన, నఱ్ఱై - విషమువంటివాడవును, తిణ్ - దృఢమైన, మదియై - జ్ఞానమనిచ్చు వాడవును, తీర్ న్దార్దమ్ - నిన్నుబొందినవారియొక్క, మనత్తు-మనస్సును, పిరియాదు-విడువక, అవర్ - వారికి, ఉయిరై - ఆత్మయైయుండువాడవును, శోర్ న్దేపోగల్ కొడా - కరిగిపోవునట్లు విడువనివాడవును, కుడరై - ఉజ్వలుండైనవాడవును, అరక్కియై - రాక్షసియైన శూర్పణఖయొక్క, మూళ్కు - ముక్కును, ఈర్ న్దాయై - ఛేదించినవాడవునైన నిన్ను, అడియేఁ - దాసుండనైన నేను, నుమదల్ మున్న మే - మొట్ట మొదటనే, అడైన్దే ఁ - పొందితిని.

తా॥ ఆశ్రితులపాపములను బోగొట్టి నాకు తా**"ఉపాయము ఉపేయము" అనెడినిశ్చల మయిన తత్వజ్ఞానమునిచ్చి, అట్లు తలఁచిన వారియొక్క మనస్సును విడువకుండయుండి, శూర్పణఖి యనురాక్షసిని పంపచేసినట్లు వార్లసర్వదుఃఖములను బోగొట్టి ప్రకాశించుచున్న ఓస్వామీ! నిన్ను నేను మొదటనే యాశ్రయించితినిగదాయని. ౬.

---

* ఉపాయమట్లగా పలుమునివ్యాఖ్యాతలు, ఉపేయమట్లగా - పలుము.

మున్నల్ యాழ్ పయిల్ నూల్ నరమ్బిన్ ముదిర్ శువై యే*
పన్నలార్ పయిలు మ్వరనే పవిత్తిరనే*
కన్నలే యముదే కార్ముగిలే యెన్ కణ్ణా*
నిన్నలా లిలేన్నా నైన్నైనీ కుటిక్కొళ్వే. ౭.

ఆ॥ మున్ - అనాదియై, నల్ - విలక్షణమై, యాழ్ - వీణసంబంధమైన, నరమ్బిన్ - తంత్రి యందుబుట్టిన, పయిల్ - అభ్యసింపగిన, నూల్ - గానశాస్త్రమందు జెప్పినలక్షణములగల, ముదిర్ - పక్వమయిన, శువైయే - రసమువలెభోగ్యభూతుండా! పల్ - అనేకవిధములైన, పలార్ - జ్ఞానములుగలవారు, పయిలుమ్ - (ఎల్లప్పుడు) అనుభవించినను, పరనే - (అయనుభవ మందగగని) మహిమగలవాడా! పవిత్తిరనే - పావనుండా! కన్నలే - చెరుకురసమువంటి వాడా! అముదే - అమృతమువంటివాడా! కార్ముగిలే - వర్షాకాలమందలి మేఘమువంటి వాడా! ఎన్‌కణ్ణా - నాస్వామియైనశ్రీకృష్ణుండా! నిన్నలాల్ - నిన్నతప్ప, ఇలేన్నాల్ - ఉండనునుమా ; ఎన్నై - ఇట్టినన్ను, నీ - నీవు, కుటిక్కొళ్ - కటాక్షింపుము.

తా॥ సర్వేంద్రియములవల్ల గలిగెడి యాయా యపారనుభములను తన భక్తులకిచ్చెడి పరమ భోగ్యుండనై, వార్ల పాపములను బోగొట్టెడిస్వభావముగల వాడవై, నిరతిశయ సౌందర్యముగల వాడవైన శ్రీకృష్ణుడా! నేను నిన్నెడబాసి యొక్కక్షణమాడలేను గనుక నన్నంగీకరింపుమని. ౭.

కుటిక్కొళ్ ఞానత్తిరళా లెన్నై యూழి శెయ్తవముమ్*
కీటిక్కొ ణ్డిప్పిఱప్పే లనాళి లెయ్దినణ్ యూ*
ఉటిక్కొండ వెణ్ణెయ్ పా లొళిత్తుణ్ణు మమ్మాన్ పిన్*
నెజి కొండ నెఞ్జినాయ్ పిఱవిత్తుయర్ కడిన్దే. ౮.

ఉ॥ ఉటి - ఉట్టియందు, కొండ - ఉంచబడిన వెణ్ణెయ్ - వెన్ననున్ను, పాల్ - పాలనున్ను, ఒళిత్తు - దాగియుండి, ఉణ్ణుమ్ - ఆరగించెడి, అమ్మాన్ - నాస్వామియైనశ్రీకృష్ణుడు, పిన్ - వెనుక సాయించిన*ధర్మమోక్షార్థమైన, నెజి - పవిత్రతయనెడియాపాయమును, కొండ - స్వీకరించిన, నెఞ్జినాయ్ - మనస్సుగలవాడనై, పిఱవిత్తుయర్ - సంసారదుఃఖమును, కడిన్ద - పోగొట్టి, కుటి - ♦ యమనియమాదులచే, కొళ్ - సంపాదింపదగిన, ఞానత్తిరళాల్ - జ్ఞానములచే, ఎనైయూழి - చిరకాలము, శెయ్ - చేయదగిన, తవముమ్ - తపస్సులయొక్కఫలములను, కీటి - భగవదనుగ్రహమును, కొణ్డు - లభించి, ఇప్పిఱప్పే - ఈజన్మమందే, శిలనాళిల్ - స్వల్పకాలములోనే, యాన్ - నేను, ఎయ్దివన్ - పొందితిని.

---

* సర్వధర్మాన్పరిత్యజ్య మామేకం శరణంవ్రజ । అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామిమాశుచః ॥ కర్మజ్ఞానాదుల నుపాయముగానెంచక నీయుపేక్షనొందిన నెన్నేయుపాయముగా నమ్ముము నేనే నీసమస్తపాపములను తొలిగింపజేసెదను. చిన్తపడకుమాయని యర్థము.

♦ చతుష్టయాది శాస్త్రీయేంద్రియములను విషయములయందు సజ్జనసంసర్గంగ నిగ్రహింపుట, మనస్సును నిశ్చలముగాజేయుట, ప్రాణాయామముజేయుట మొదలైనవి.

శా॥ గోకులమందు గోపస్త్రీలు దాచియుంచిన వెన్ననున్ను పాలనున్ను దొంగలించి యారగించిన శ్రీకృష్ణుఁడు, భారతీయుద్ధమం దర్జునుని కుబదేశించిన చరమ శ్లోకార్థమైన ప్రపత్తియే మన కుపాయమని తలంచి సంసారదుఃఖములను వదలి చిరకాలము తపస్సు చేసి పొందదగిన పురుషార్థమును వే నీజన్మమందే యల్పకాలములోనే భగవత్ప్రాప్తముచే లభించితినని. ౮.

కడివార్ తణ్ణ్రుళాయ్ కణ్ణ న్నిణవర్ పెరుమాన్*
పడివాన మిఱన్ద పరమన్ పవిత్తిరన్ శీర్
శెడియార్ నోయ్‌గళ్ కెడ వప్పడ్డు కుడైన్దాడి*
అడియేన్ వాయ్‌మడుత్తు వ్వురుగి క్కళిత్తేనే. ౯.

ఆ॥ కడి - తేనె, వార్ - కారుచున్న, తణ్ - చల్లనైన, ఆమ్ - సుందరమైన, తుళాయ్ - తియత్తులాయిగల వాడును, నిణవర్ - నిత్యసూరులకు, పెరుమాన్ - స్వామియు, వానమ్ - పరమపదమందలియు, పడి - సామ్యము, ఇఱన్ద - లేని, పరమన్ - సర్వోత్కృష్టుడును, పవిత్తిరన్ - పరమపావనుడునైన, కణ్ణన్ - శ్రీకృష్ణునియొక్క, శీర్ - కల్యాణములయందు, శెడియార్ - ఆజ్ఞానాదులచేండిన, నోయ్‌గళ్ - వ్యాధులు, కెడ - వలించునట్లు, పడిన్దు - సమీపించి, కుడైన్దు - ప్రవేశించి, ఆడి - మునిగి, వాయ్‌మడుత్తు - మిక్కిలిదాహముతో, వరుగి - పానముజేసి, ఆడియేన్ - దాసుడనైన నేను, కళిత్తేన్ - సంతోషించితిని.

శా॥ పరమభోగ్యుఁడును, దేవాధిదేవుండును, పరమపదమందు గూడ తనకు పాటిలేని పురాతనుఁడును, పరమపావనుఁడునైన శ్రీకృష్ణుని దివ్యకల్యాణగుణములను ప్రీతితో జక్కగానను భవించి సంతోషించితినని. ౯.

కళిప్పవిక్ వర్వు మప్పు మ్పిఱప్పుమ్ పిణియుమాప్పిఱ వ్వుప్పు మ్*
ఒళిక్కుమ్ శోదియమా యుడనూఁడువ దెన్నిగొలో*
తుళిక్కిన్ఱ వానిన్నిలమ్ శుడరాళి శఙ్గేన్ది*
అళిక్కిన్ఱ మాయప్పిరా నడియార్‌గళ్ కుళాంగళే యే. ౧౦.

ఆ॥ కళిప్పమ్ - (విషయములయందు)పంతోషమునున్ను, కవర్వమ్ - దుఃఖమునున్ను, అఱ్ఱు - విడిచి, పిఱప్పు - జన్మమునున్ను, పిణి - వ్యాధినిన్ని, మూప్పు - ముదిమినిన్ని, ఇఱప్పు - మరణమునున్ను, అఱ్ఱు - వదలి, ఒళిక్కుమ్ - ప్రకాశించుచున్న, శోదియమాయ్ - తేజోరూపమయిన దివ్యశరీరముగలవాడనై, తుళిక్కిన్ఱ - వర్ణించుచున్న, వాన్ - ఆకసమునున్ను, ఇన్నిలమ్ - భూమినిన్ని, ఆళిక్కిన్ఱ - రక్షించుచున్న, శుడర్ - ఉజ్జ్వలమైన, ఆళి - సుదర్శనమునున్ను, శఙ్గు - పాంచజన్యమునున్ను, ఏన్ది - ధరించిన, మాయప్పిరాన్ - ఆశ్చర్యభూతుఁడైన స్వామియొక్క, అడియార్‌గళ్ - దాసులయొక్క, కుళాంగళై - సమూహములను, ఉడన్ - ఒద్దికతో, కూడువదు - చేరుట, ఎన్నిగొలో - ఎప్పుడో ?

తా॥ సంసారమందలి సుఖదుఃఖములనున్ను జన్మజరామరణాదులనున్ను వదలి దివ్యశరీరము గలవాడనై, శంఖచక్రాది దివ్యాయుధములను ధరించిన సకలలోక రక్షకుడైన సర్వేశ్వరుని భక్తులయొక్క భాగవతగోష్ఠిలోఁజేరి పరమానందమును సేసెప్పుడు జొందెదనని. ౧౦.

‡‡ కుళామ్బిళ్ పేరరక్కిక్ కులమ్‌వీయ ముణిన్దవనై *
కుళామ్బిళ్ తెన్కురుగూర్ చ్చడగోప తెరిన్దురైత్త*
కుళామ్బిళ్ వాయిరత్తు ళ్ళివై పత్తు ముడన్వాడి*
కుళామ్బిళా యుడియోరుడ నూళ్‌డిని న్రాడుమినే. ౧౧.

ఆ॥ కుళామ్బిళ్ - పరివారసమూహములఁ, పేర్ - గొప్పపాఁడైన, ఆరక్కిక్ - రావణానురునియొక్క, కులమ్ - వంశము, వీయ - నశింపనటుల, ముణిన్దవనై - కోపగించిన సర్వేశ్వరుని, కుళామ్బిళ్ - శ్రీవైష్ణవసమూహములఁ, తెన్ కురుగూర్ - నుండరమైన తిరునగరికి నిర్వాహకులైన, శడగోపక్ - నమ్మళ్వార్లు, తెరిన్దు - పరిశీలించి, ఉరైత్త - పాయించిన, కుళామ్బిళ్ - తిరువాయ్‌మొళులయొక్కసమూహములఁ, ఆయిరత్తుళ్ - వెయ్యిపాశురములలోఁ బేరిన, ఇవై పత్తుమ్ - ఈపదిపాశురములను, ఉడన్ - భక్తితోఁగూడ, పాడి - గానముజేసి, అడియార్ - ఓభాగవతులారా ! కుళామ్బిళాయ్ - ఏకీభవించినవారై, ఉడన్ - సమరసులై, కూడినిన్ఱు - కలిసియుండి, ఆడుమిన్ - నృత్యముజేయుఁడు

తా॥ ఓ భాగవతులారా ! రావణాసురుని సమూలముగా నాశముజేసిన సర్వేశ్వరుని యొక్క కల్యాణగుణములను బరిశీలించి సమ్మళ్వార్లు సాయించిన యీపదిపాశురములను గానముజేసి నిత్యసూరులయొక్క సమూహములోఁజేరి యానందించుఁడని. ౧౧,

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్.
పిళ్ళై తిరువడిగళే శరణమ్.

౮.వ తిరువాయ్‌మొళి.

అవతారిక.— ఈతిరునాయ్‌మొళిలో, ఆళ్వార్లు, నిత్యసూరులతోఁగూడ కలిసియుండి, శ్రీయఃపతిని యనుభవింప యూళిపడినవారై యది తీర్చఁగమంచే లభించకపోవుటచే మిక్కిలి విషాదమునొంది శ్రీగమాత్రమండలేక తనయవస్థను చెప్పుకొనుటకుఁగూడ సామర్థ్యములేనివారై యుండగానప్పుడు సమీపమందున్న శ్రీవైష్ణవులు వీరియవస్థను సర్వేశ్వరునివద్ద విన్నవించువిధమును †అన్యాపదేశముగ సాయించుచున్నారు.

‡‡ ఆడియాడి యఱక్కైత్తి *ళ్ళై
పాడిప్పాడి క్కణ్ణీర్ మల్గి *ఎబ్బమ్
నాడినాడి నరశీర్ద్రా వెన్ఱు*
వాడి వాడు మివ్వాణుదలే. ౧.

†తన కొకవిధాట్టిగాను, తనయవస్థనుచెప్పు వారిని యాపిరాట్టికి సఖులుగాను తలంచి చెప్పుట.

అ॥ వాణుదల్ - నుందరముఖముగలఈ పె, ఆడియాడి-నృత్యముజేసి నృత్యముజేసి, అగమ్-మనస్సు కరైన్దు-కరిగి, ఇశై-స్వరములో, పాడిప్పాడి-గానముజేసి గానముజేసి, కణ్ - నేత్రములయందు, నీర్ మల్ గి నీళ్లునిండి, ఎఙ్గుమ్ - అన్నిదిక్కులలో, వాడివాడి - చెరకిచెరకి, నరశిఙ్గొవ్వై - నరసింహాయని (చెప్పి), వాడివాడుమ్ - వాడివాడిపోవును.

తా॥ ఓస్వామీ! ఈనుందరముఖి నిన్నెడబాసి యుండజాలక నీగుణచేష్టితముల మనసంధించి నృత్యముజేసియు, తరువాత ఇందుకుళ క్తిలేక దుఃఖించుచు నీగుణములను పాటలుగాపాడియు, ఆశ్రితపరతంత్రుడవైన నీవెక్కడున్నావోయని భావపూర్ణంబులైన నేత్రంబులచే మన్నిదిక్కులనుజూచియు, నీవెక్కడను గనుబడవందున మిక్కిలి వాడిపోవుచున్నదని. ౧.

వాణుద లిమ్మడనరల్ *ఉమ్మై
క్కాణు మాశై యుళ్ నై గిన్ఱాళ్ *పిఱల్
వాణ నాయిరన్దోళ్ తుణి త్తీర్ *ఉమ్మై
క్కాణ నీరిరక్క మిలీరే. ౨.

అ॥ వాళ్ - సుందరమైన, నుదల్ - ముఖముగల, ఇమ్మడపరల్ - ఈమృదుస్వభావము గలబాలిక, ఉమ్మై - మిమ్ములను, కాణుమాశైయుళ్ - నేవింపవలయుననియాశచే, నైగిన్ఱాళ్ - వాడిపోవుచున్నది, పిఱల్ - బలిష్ఠుడైన, వాణన్ - బాణాసురునియొక్క, ఆయిరన్తోళ్ - వెయ్యిభుజములను, తుణి త్తీర్ - ఛేదించినఓస్వామీ! ఉమ్మై - మిమ్ములను, కాణ - నేవించుటకు, నీర్ - మీరు, ఇరక్కమిలీర్ - దయలేనివారై యున్నారు.

తా॥ ఓశ్రీయఃపతీ! మీవిరిహదుఃఖమును సహించని మృదుస్వభావముగలదై, నామాటను వినని బాలికయైన ఈసుందరముఖి, మీ సేవనుగోరి, అది లభించక దుఃఖించుచున్నది. ఇట్టిభక్తురాలయిన యీమెకు నేపసాయించుటకుగూడ బాణారియైన నీకు దయలేక పోయినదని. ౨

ఇరక్కమనత్తో డిరియ్ ఞై *
అరక్కుమెయ్ గు మొరుక్కివళ్ *
ఇరక్క మెమ్మీ రిదఱ్కెన్ శెయ్ గేన్ *
అరక్కనిలఙ్గై శెఱ్ఱ మీరుక్కే. ౩.

అ॥ ఇరక్కమ్ - భేదించుచున్న, మనత్తోడు - మనస్సుతో, ఇవళ్ - ఈపె, ఎరియ్ ఞై - అగ్నిసమానమందున్న, అరుక్కుమ్-లక్కతోను, మెయ్ గుగుమ్ - మంచినముతోను, ఒరుక్కుమ్-సదృశురాలైయున్నది. ఇరక్కమెమ్మీర్ - మీరుదయనుప్రకాశింపజేయనివారై యున్నారు ఇదఱ్కు-ఇందునిమిత్తమై, అరక్కన్ - రావణాసురునియొక్క, ఇలఙ్గై - లంకాపురని, శెఱ్ఱ మీరుక్కు-నశింపజేసినమీకు, ఎన్ శెయ్ గేన్ - ఏమిజేసెదను.

తా॥ లంకను సమూలముగా నశింపజేసిన ఓస్వామీ! మిమ్ములనెడబాసిన యీబాలిక, మీవిరహదుఃఖమును సహించక, అగ్నిసమానమందున్న లక్కవలెనున్న మైనమువలెనున్ను కరిగిపోవుచున్నను, మీకెంతమాత్ర మీమెయందు దయరాలేదు, దీనికి నేనేమిపాపంబు కల్పించెదను? ౩

ఇలఙ్గై శెఱ్ఱ ప్రవనే యెన్నుమ్*పిన్నుమ్
వలఙ్గొళ్ పుళ్ళుయర్ త్తా యెన్నుమ్*ఉళ్ళమ్
మలఙ్క వెవ్వయిర్ క్కుమ్*కణ్ణీర్ మిగ
కలఙ్గి క్కైతొழుమ్ నిన్నివళే. ౮.

ఆ॥ ఇవళ్ - ఈబాలిక, పిన్నుమ్-మఱియు, ఇలఙ్గై - లంకాపురిని, శెఱ్ఱ ప్రవనే - నాళ మడిసినవాడా! ఎన్నుమ్ - అనిజెప్పును. వలఙ్గొళ్ - బలిష్ఠుండైన, పుళ్-గరుత్మంతుని, ఉయర్ త్తాయ్-ధ్వజముగా నెత్తినవాడా! ఎన్నుమ్ - అనిజెప్పును, ఉళ్ళమ్-మనస్సు, మలఙ్క - వ్యాకులమగునట్లు, వెమ్-ఉష్ణమైన, ఉయిర్ క్కుమ్ - నిట్టూర్పునుడుచును. కణ్ణీర్ - నేత్రజలము, మిగ-మిక్కిలియగునట్లు, కలఙ్గినిన్ఱ - వ్యాకులపడియుండి, కైతొழుమ్ - సేవించును

తా॥ ఓస్వామీ! ఈబాలిక, లంకాపురిని నశింపజేసినవాడా! యనియు, గరుడధ్వజుండా! యనియు నిన్ను పిలిచి, అప్పుడు నీవురాకపోవుటచే వేడివేడిగా నిట్టూర్పులువిడుచుచు నీతిరునామములు జెప్పటకుగూడ శక్తిలేక దుఃఖించుచు నీకు వందనంబులిడుచున్నదని. ౮.

ఇవ ళిరాప్పగల్ వాయ్‌వెరీఇ *తన
కువళై యొణ్కణ్‌నీర్ కొణ్డాళ్*వడ్డు
తివళు శణన్దాయ్ కొడీక్*ఎన
తివళవణ్ తగవుగళే. ౯.

ఆ॥ ఇవళ్ - ఈబాలిక, ఇరాప్పగల్ - రాత్రింబగళ్లు, వాయ్‌వెరీఇ-వాగుచు, తన - తనయొక్క, కువళై - వల్లకులువవలె, ఒణ్ - సుందరంబులైన, కణ్ణ - నేత్రములయందు, నీర్ కొణ్డాళ్ - బాష్పములగలదైయైనది, వడ్డు - తుమ్మెదలు, తివళుమ్ - సఞ్చరించుచున్న, తణ్ - చల్లనైన, అమ్ - నుందరమైన, తుళాయ్-తిరుత్తుళాయిమాలను, కొడీక్ - (మీరు) ఇవ్వరు, తవళవణ్ - శుద్ధస్వభావమగలమీయొక్క, తగవుగళ్ - కృపయొందలగుస్వభావములు, ఎన-ఎట్టివి?

తా॥ ఓస్వామీ! ఈబాలిక రాత్రింబగళ్లు మీతిరునామములను జెప్పుచు, మీతిరుమేనియం దున్న తిరుత్తుళాయి మాలయందాశపడి యది లభించక మిక్కిలి దుఃఖించుచున్నను, ఆ తిరుత్తుళాయిమాలను మీరివ్వరు. మీదయాగుణంబును నేనేమని వర్ణించెదనని. ౯.

తగవుడై యవనే యెన్నుమ్*పిన్నుమ్
మిగవిరుమ్బు మ్బిరానెన్నుమ్*ఎన
తగవుయిర్ క్కముదే యెన్నుమ్*ఉళ్ళమ్
ఉగవురుగిసు న్దుళ్ళుళే. ౧౦.

అ॥ ఉళ్ళమ్ - మనస్సు, ఉగ-నశించువటుల, ఊరుగినిన్ఱు-కరిగియుండి, తగవుడైయవనే-దయాగుణముగలవాడా! ఎన్నుమ్ - అనిజెప్పును; పిన్నుమ్ - మఱియు, మిగ-మిక్కిలి, విరుమ్బుమ్ - ఆశపడుచున్న, బిరాన్ - ఉపకారకుండా! ఎన్నుమ్ - అనిజెప్పును, ఎనదు - నాయొ

క్క, అగవుయిర్క్కు - లోపలమండెడిశీవునికి, ఆముదే - అమృతమువంటివాఁడా! ఎన్నుమ్ - అనిచెప్పను. ఉళ్ళుళే - ఇట్టియవస్థ యీమె కపారమైయుండును.

తా॥ ఓస్వామీ! ఈబాలిక మీవిరహముచే మిక్కిలిదుఃఖించును, ఓదయాశీలుఁడా! ఆశీతవ్యామోహముగలవాఁడా! నాకుభోగ్యభూతుఁడా! అని యెల్ల ప్పుడునుచెప్పను. ఇదియునుంగాక ఈమెయొక్కయవస్థ వానామగోచరమైయుండునని. ౭.

ఉళ్ళుళావి యులర్ న్దులర్న్దు*ఎన
వళ్ళలే కణ్ణనే యెన్నుమ్*పిన్నుమ్
వెళ్ళనీర్ క్కిడన్దా యెన్నుమ్*ఎన
కళ్వి తాన్పట్ట వఞ్ఞై యే. ౭.

ఉళ్ళుళ్ - హృదయమలోపలనున్న, ఆవి - ప్రాణము, ఉలర్న్దులర్న్దు - మిక్కిలి వాడిపోయినదై, ఎన - నాకు, వళ్ళలే - మహోపకారకుఁడా! కణ్ణనే-శ్రీకృష్ణుఁడా! ఎన్నుమ్-అనిచెప్పను. పిన్నుమ్ - మఱియు, వెళ్ళనీర్ - సముద్రజలమందు, కిడన్దాయ్ - పవ్వళించినవాఁడా! ఎన్నుమ్ - అనిచెప్పను, ఎనకళ్వి - నాకుతేనస్వభావమునుదాచిన ఈబాలిక, తాన్పట్ట-తాన నుభవించిన, వఞ్ఞై - కపటము, (ఇట్టిది).

తా॥ నాకు తనదుఃఖమును దెలియజేయకదాచిన యీకుమార్తె, నీయొక్కగుణచేష్టితము లచే మోహింపబడి నిన్నులభించక తనలోపలనుండు ప్రాణమెండిపోవునట్లు దుఃఖించును, నాస్వామీ! ఉపకారకుఁడా! కృష్ణా! శ్రీరాఘవా! యని పలుమాఱు నీతిరునామములను జెప్పుచున్నదని. ౭.

వఞ్ఞనే యెన్నుమ్ కై తొళుమ్*గన
నెఞ్చమ్ వేవ నెడీదుయిర్ క్కుమ్*పలుల్
కఞ్ఞనై వఞ్ఞనై శెయ్దీర్*ఉమ్మై
తఞ్జమె నివళ్ పట్టనవే. ౮.

ఆ॥ వఞ్ఞనే - వంచకుఁడా! ఎన్నుమ్ - అనిచెప్పను. కైతొళుమ్ - అఞ్జలిచేయును. తన నెఞ్చమ్-తనమనస్సు, వేవ - దహించునట్లు, నెడీదుయిర్ క్కుమ్ - నిట్టూర్పువిడుచును. విలుల్ - బలిష్ఠుఁడైన, కఞ్ఞనై - కంసుని, వఞ్ఞనై శెయ్దీర్ - కపటముచేసంహరించినస్వామీ! ఉమ్మై-మిమ్ములను, తఞ్జమెన్ఱు-రక్షకులని (నమ్మిన), ఇవళ్ - ఈకుమార్తె, పట్టన-అనుదినించినదుఃఖము, ఏ-ఎట్టిది.

తా॥ కంసుని సంహరించిన ఓస్వామీ! ఈకుమార్తె, నీగుణంబులచే నన్నువంచనజేసిన వాఁడా! యని పిలిచి నీ కఞ్జలిజేసి నిన్ను కళ్ళార చూడకుండ మహాదుఃఖమునొంది నిట్టూర్పువిడుచుచున్నది. ఓస్వామీ! నీవే రక్షకుండవని నమ్మిన ఈమె ఇట్టిదుఃఖము ననుభవించవలసినదే వాయని. ౮.

పట్టపోదిల్ పో దతియాల్*విరై
మట్టలర్ తణ్తుళాయెన్నుమ్*తుడర్

వట్టవాయ్ నుదినేమియార్*నుమ
దిట్టమెన్గొ లివ్వైక్కే.

ఆ॥ వట్టపోదు-అస్తమనకాలమునున్న, ఎழுపోదు-ఉదయకాలమునున్న, ఆతియాళ్ - ఎఱిగినదిగాదు. విరై - పరిమళమున్న, మట్టు - తేనెయు, అలర్ - వ్యాపించియున్న, తణ్ - చల్లని, తుழாయ్-తిరుత్తుழாయి, ఎన్నుమ్-అనిపెట్టును. పుడర్-ఉజ్జ్వలమైన, వట్టమ్-గుండ్రమైన, వాయ్-ముఖమునున్న, నుది - వాడినిన్నిగల, నేమియార్ - సుదర్శనముగలస్వామీ ! ఇవ్వేழைక్కు-ఈచపలకాలువిషయమై, నుమదు - మీయొక్క, ఇట్టమ్ - తలంపు, ఎన్గొల్ - ఏమి

తా॥ చక్రధరుడవైన ఓస్వామీ ! మీసంశ్లేషమునుగోరి యిట్టి విషయములను మఱిచి ఉదయాస్తమయములనుగూడ నెఱుంగక మీతిరుమేనియందున్న భోగ్యమైన తిరుత్తుழாయి మాలనేయనుసంధించుచున్న ఈకుమారై విషయమై మీరుతలంచిన తలంపేమియో? దానిని మాకు తెలుపుడని. ౯.

ఎழைపేదై యిరాప్పగల్*తన
కేழில్ లొణ్కణ్ణీర్ కొండాళ్*కిழర్
వాழ్వై వేన విలఙ్గై శెయ్ దార్*ఇవళ్
మాழ్గొ నోక్కుమ్ వాట్టన్మినే.

ఆ॥ ఏழை - చపలురాలైన, పేదై - ఈబాలిక, ఇరాప్పగల్ - రేయింబగళ్లు, తన-తన యొక్క, కేழిల్ - ఒప్పలేని, ఒణ్ - అందమైన, కణ్ - నేత్రములనుంచి, నీర్ కొండాళ్ - బాష్పంబును(నవింపజేయుచున్నది. కిழర్ - వృద్ధిబొందుచున్న, వాழ్వై - ఐశ్వర్యమును, వేన - నశింపునట్లు, ఇలఙ్గై - లంకను, శెయ్ దార్-నశింపజేసినస్వామీ ! ఇవళ్-ఈమెయొక్క, మాழ్ - జింకనేత్రమువంటి, నోక్కుమ్-దృష్టియొక్కటియున్ను, వాట్టన్మినే-వాడిపోకుండునటులజేయుము.

తా॥ మీకళ్యాణగుణములయందు చాపల్యముబడి నామాటను వినినియాచాలిక, తననేత్ర ములనుంచి దుఃఖముచే నీళ్లను(బవహింపజేయుచున్నది. లంకైశ్వర్యమును నశింపజేసిన ఓస్వామీ! ఈపెనేత్రసౌందర్యమును మాత్రము తెరుపకుండుడుమని. ౧౦.

వాట్టమిల్ పుగழ் వామనై*శ్శెయ్
కూట్టి వణ్ శెడగోవై శోల్*అమై
పాట్టోరాయిర త్తివ్వత్తాల్*అడి
శూట్టలాగు నున్దామమే.

ఆ॥ వాట్టమిల్ - మాలిన్యములేని, పుగழ் - కల్యాణగుణములుగల, వామనై - వామ నుణ్ణియుద్భవించి, వణ్ - ఉదారులైన-శెడగోవై - నామ్మాళ్వార్లు, శ్శెయ్ - గానముతో, కూట్టి చేర్చి, శోల్ - సాయించిన, అమై - లక్షణములలోనమరియున్న, ఓర్ - అద్వితీయంబులైన, పాట్టు - పాశురములయొక్క, ఆయిరత్తు - వెయ్యింటిలో, ఇప్పత్తాల్ - ఈపదిపాశురములచే,

ఆడి - ఆవామనునియొక్క శ్రీపాదములయందు, అమ్ - సుందరమైన, తామమ్ - మాలికను, శూట్టలాగుమ్ - సమర్పించుటకు శక్యమవును.

తా॥ నిర్దుష్టంబులైన కల్యాణగుణంబులుగల శ్రీవామనుని విషయమై సమ్మగ్ధ్వార్థుల సాయించిన సమస్తలక్షణయుక్తంబులైన యీపదిపాశురముల నెనుసంధించువారికి భగవత్కైంకర్యమనెడిమహాపురుషార్థ మతిసులభముగాలభించునని. ౧౧.

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్.

జీయర్ తిరువడిగళే శరణమ్.

---

౪ - ౪, తిరువాయ్‌మొళి.

అవతారిక—ఈతిరువాయ్‌మొళిలో, సర్వేశ్వరునియొక్క విరహమునే దుఃఖాక్రాన్తులైన యాళ్వార్లార్తనాదమునుజేయగా, అప్పుడాభద్దమునుఁని, నేను జగద్రక్షకుండైయుండియు వీరిని యీసమయమందు రక్షించకపోతినేయని పశ్చాత్తాపమునొంది యతిత్వరగాపచ్చి సర్వేశ్వరుఁడు నేవసాయించఁగా, అప్పుడాసర్వేశ్వరునియొక్క స్వరూపరూపగుణములనున్ను, దివ్యాయుధదివ్యభూషణములనున్ననుభవించి తాముబొందిన పురుషార్థమును సాయించుచున్నారు.

‡‡ అన్దామ త్తన్బ శైయ్ దెన్నావిశై రమ్మానుక్కు*
అన్దామవాళ్ ముడిశే ఞ్జాళినూ లారముళ*
శెన్దామరై త్తడఙ్గణ్ శెఙ్గనివాయ్ శెఞ్చిమలమ్*
శెన్దామరై యడిక్కళ్ శెమ్బొన్ తిరువుడమ్బే. ౧.

అ॥ అమ్ - సుందరమైన, తామత్తు - పరమపదవాసులయందుఁజేయఁదగిన, అన్బు - ప్రీతిని, శైయ్‌దు - (నాయందు) చేసి, ఎన్ - నాయొక్క, ఆవి - మహస్సునందు, శేర్ - చేరిన, అమ్మానుక్కు-స్వామికి, అమ్-సుందరమైన, తామమ్-తిరుత్తుళాయిమాల, వాళ్ - ప్రకాశించుచున్న, ముడి - కిరీటమున్ను, శఙ్గు - శ్రీపాఞ్చజన్యమున్ను, ఆళి - సుదర్శనమున్ను, నూల్ - యజ్ఞోపవీతమున్ను, ఆరమ్ - హారమున్ను, ఉళ - ప్రకాశించుచున్నవి. శెడమ్ - విశాలమైన, కణ్ - నేత్రములు, శెన్దామరై - ఎఱ్ఱతామరపువ్వువలెనున్నవి. శెమ్ - ఎఱ్ఱని, కని - ఫలమువలెనున్న, వాయ్-అధరమున్ను, శెఞ్చిమలమ్ - ఎఱ్ఱతామరవలెనున్నది. అడిగళ్ - శ్రీపాదములున్ను, శెన్దామరై - ఎఱ్ఱతామరవలెనున్నవి. తిరువుడమ్బు - దివ్యవిగ్రహము, శెమ్బొన్ - పచ్చనిబంగారమువలెనున్నది.

తా॥ పరిశుద్ధులైన నిత్యసూరులయందుఁ జేసెడి ప్రీతినిగుణించునఁడనైన నాయందుఁజేసి, ఆసర్వేశ్వరుఁడు నాహృదయమందుఁ బ్రవేశించఁగా, వానియొక్కశంఖచక్రాది దివ్యాయుధములున్ను, కిరీటహారములు మొదలగు దివ్యభూషణములున్ను, నేత్రములు మొదలగు దివ్యావయవములున్ను యిప్పుడు మిక్కిలిఁ బ్రకాశించుచున్నవని. ౧.

తిరువుడమ్బు వాళ్‌తుడర్ శెన్దామరై కణ్ కైకమలమ్*
తిరువిడమే మార్వు మయనిడమే కొప్పూళ్‌ది.*
ఒరువిడము మైవైపెరుమా ఱ్ఱరనేయో*
ఒరువిడ మొన్ని యెన్నుళ్ కలన్దానుక్కే. ౨.

అ॥ ఒరువిడమొన్నిన్ని - ఒకయవయవముగూడవప్పుక, ఎన్నుళ్ - నాహృదయమందు, కలన్దానుక్కు - కలిసియున్న, ఎన్దైపెరుమాఱ్కు - నాస్వామికి, తిరువుడమ్బు - దివ్యవిగ్రహము. వాళ్‌తుడర్ - మిక్కిలితేజోరూపముగానున్ను, కణ్ - నేత్రములు, శెన్దామరై - ఎఱ్ఱతామరపలెనున్ను, కై - శ్రీహస్తములు, కమలమ్ - పద్మమువలెనున్ను, మార్వమ్ - వక్షస్థలము, తిరువిడమ్ - లక్ష్మీకివాసస్థానముగానున్ను, కొప్పూళ్‌ది - తిరునాభి, అయనిడమ్ - బ్రహ్మనివాసస్థానముగానున్ను, ఒరువిడమ్ - తక్కినయొకయవయవము, అరశు - రుద్రునికి స్థానముగానున్ను ఉన్నవి.

తా॥ అనన్యప్రయోజనులైన శ్రీమహాలక్ష్మీ మొదలయినవారికిన్ని ప్రయోజనాంతరపరులైన రుద్రులైన బ్రహ్మరుద్రాదులకున్ను వాసస్థానముగానుండెడి సర్వేశ్వరుఁడిప్పుడు నాహృదయమునివాసస్థానముగాస్వీకరించెనని. ౨.

ఎన్నుళ్ కలన్దవళ్ శెఱ్ఱనివాయ్ శెఱ్ఱడిమలమ్*
మిన్నుమ్ శుడర్ ముళైక్కు ళ్ళాణ్ పాదమ్ కైకమలమ్*
మన్ను ముళువేళ్ములగుమ్ వయిఱ్ఱినుళ*
తన్నుళ్ కలవాద దెప్పొరుళుమ్‌తా నిన్రిలైయే. ౩.

అ॥ ఎన్నుళ్ - నాహృదయమందు, కలన్దవళ్ - కలిసినవాఁడై, మిన్నుమ్ - ఉజ్జ్వలుఁడైన. శుడర్ - తేజోరూపమైన, ముళైక్కు - పర్వతమువంటిస్వామికి, శెమ్ - ఎఱ్ఱని, కని-నునువుగల, వాయ్ - అధరము, శెఱ్ఱడిమలమ్ - ఎఱ్ఱతామరపలెనున్నది, కణ్ - నేత్రములున్ను, పాదమ్ - శ్రీపాదములున్ను, కై - శ్రీహస్తములున్ను, కమలమ్ - పద్మములవలెనున్నవి. మన్నుమ్ - ప్రవాహతోస్థిరముకై, ముళు-సంపూర్ణములైన, ఏళ్ములగుమ్-సప్తలోకములున్ను, వయిఱ్ఱినుళ్ - ఉదరములో, ఉళ్ - ఉన్నవి. తన్నుళ్ - తనలో, కలవాదదు - సంబంధించనిది, ఎప్పొరుళుమ్ తా - ఏవస్తువును, ఇల్లై - లేదు.

తా॥ సమస్తలోకములకు నాధారభూతుఁడైన సర్వేశ్వరుఁడు నాహృదయమందుఁ బ్రకాశించి మిక్కిలి దివ్యావయవ సౌందర్యముగలవాఁడై యున్నాఁడని. ౩.

ఎప్పొరుళుమ్ తానాయ్ మరదగక్కున్న మొక్కుమ్*
అప్పొరుళై త్తామరై వ్వా కణ్ పాగమ్ కైకమలమ్*
ఎప్పొరుదుమ్ నాళ్ తిఱ్ఱ ళాణ్డాళ్‌ది యూళ్‌దొఱుమ్*
అప్పొరుళై క్కప్పొరు ళెన్నారా వముదమే. ౪.

అ॥ ఎప్పొరుదుమ్ - సమస్తతృణములయందును, ఎన్నాళ్ - సకలదినములయందును, ఎ త్తిఱ్ఱ ళమ్ - సమస్తసమూహములయందును, ఎవ్వాణ్డు-ఆన్ని సంవత్సరములయందును, ఎప్యూళ్‌ది యూళ్‌దొ

తా॥ సంపూర్ణముగా చెప్పుటకును తలఁచుటకు నశక్యంబులైన దివ్యగుణవిగ్రహస్వరూప ములుగలవాఁడై, అపరిమితదోషయుక్తుండనైన నాహృదయమందుఁ బ్రవేశించియున్న సర్వేశ్వ రునియొక్క శౌశీల్యగుణమును, ఇంతయని సంపూర్ణముగాఁ జెప్పెడివిధము నాకగోచరంబైయు న్నది. ఓచేతనులారా! ఆవిషంబు మీకుఁదెలిసియున్నయెడల చెప్పుఁడని, ౮.

శొల్లై యెన్నమ్మానై యెన్నావి యాపిదనై *
ఎల్లైయిల్ శీ రెన్కరుమాణిక్క మ్చుడరై *
నల్లవముదమ్ పెఱిఱ్కరియ వీడుమాయ్ *
అల్లిమల ర్విరై యొ త్తాణ్ణ ల్పెణ్ణ ల్నే. ౯.

ఆ॥ ఎన్నమ్మానై - నాస్వామియు, ఎన్నావి - నాయాత్మకు, ఆపిదనై - అంతరాత్మయు, ఎల్లైయిల్ - అవధిలేని, శీర్ - కల్యాణగుణములుగలవాఁడును, ఎన్‌కరుమాణిక్కమ్‌చుడరై - నాకు నీలమాణిక్యమువలె ప్రకాశించుచున్న జ్యోతిస్వరూపుఁడునైన శ్రీయఃపతిని, శొల్లీర్ - చెప్పుఁడు. (ఆస శ్నేశ్వరుఁడు) వల్ల - విలక్షణమైన, అముదమ్ - అమృతమువంటివాఁడును, పెఱిఱ్కు - పొందుటకు, అరియ - దుర్లభమైన, వీడుమాయ్ - మోక్షమునిచ్చువాఁడును, అల్లిమలర్ - తామరపుష్పమం దిలి, విరై - పరిమళముతో, ఒత్తు - ఒప్పియున్నివాఁడును, ఆణ్ణల్ - ఇతరపురుషులవలెఁగాని వాఁడును, పెణ్ణల్ - స్త్రీలవలెఁగానివాఁడునైయున్నాఁడు.

తా॥ సర్వేశ్వరుఁడు మోక్షప్రదుఁడై మిక్కిలి భోగ్యభూతుఁడైయున్న వాఁడుఁగనుక వానికేవస్తువును ఉపమానముగాదు. ఓశ్రీవైష్ణవులారా! మాకుస్వామియై నాకంతరాత్మయైనట్టి శ్రీయఃపతియొక్క మితిలేని కల్యాణగుణంబులను మీరందరు నేకీభవించి స్తోత్రముఁజేయుఁడని. ౯.

ఆణ్ణల్ పెణ్ణల్ నల్లావలియమ్మల్ *
కాణలుమాగా నుళ్ళనల్లనిఱైయల్ *
పేణుఙ్గాల్ పేణు మురువాగు మల్లనుమామ్ *
కోణై పెరిదుడై త్తెమ్బెమ్మానై కూఁ్కుమీరే. ౧౦.

ఆ॥ ఆణ్ణల్ - ఇతరపురుషులవలెఁగానివాఁడును, పెణ్ణల్ - స్త్రీకానివాఁడును, అల్లా - ప్రయోజనమునుబట్టిగని, అలియమల్లన్ - నపుంసకుఁడునుగానివాఁడును, కాణలుమ్ - చూచు టకున్ను, ఆగాన్ - కనుపడనివాఁడును, ఉళ్ళనల్ - (శత్రువులకు) ఉన్నవాఁడు గానివాఁడును, ఇఱైయల్లన్ - (భక్తులకు) లేనివాఁడు గానివాఁడును, పేణుఙ్గాల్ - ఆశ్రితులాశబడినయెడల, పేణుమ్ - (వారు) ఆపదించిన, ఉరువాగుమ్ - విగ్రహముగలవాఁడును, అల్లనుమామ్ - ఆభక్తు లకట్టివాఁడుగానివాఁడునునైన, ఎమ్బెమ్మానై - నాస్వామిని, కూఁుమీర్ - చెప్పదలంచినయెడల, పెరిదు - మిక్కిలి, కోణైయుడైత్తు - ప్రయాసముగానుండును.

తా॥ స్త్రీపున్న పుంసకములు మొదలగు సమస్తవస్తువిలక్షణుండును, కాన్యేంద్రియముల కగోచరుఁడును, భక్తులకతిసులభుండును, అభక్తులకు మిక్కిలి దుర్లభుండును, భక్తులుగోరినయవ తారములను బరిగ్రహించువాఁడునైన శ్రీయఃపతియొక్క మహిమను చెప్పుట మిక్కిలిప్రయాసయని.

‡‡ కూఱుదలొన్దాగా క్కుడకూత్తి వమ్మానై *
కూఱుదలే మేవి క్కుఱుగూర్ చ్చడగోప*
కూఱినవన్దాణి యోరాయిరత్తు ళిప్పత్తుమ్*
కూఱుదల్ వల్లా రుళరేల్ కూడువర్ వైకున్దమే. ౧౧.

ఆ॥ ఒన్ఱు - ఒకగుణమును, కూఱుదల్ - చెప్పినను, ఆరా - సమాప్తముగాని, కుడ కూత్తి - కుంభనృత్యము మొదలగు సౌశీల్యాదిగుణములుగలవాడైన, అమ్మానై - స్వామిని, కూఱు దల్ - చెప్పుటకై, మేవి - ఉద్యోగించి, కుఱుగూర్ చ్చడగోప* - కురుకాపురికధిపతియైన నమ్మా ళ్వార్లు, కూఱిన - సాయించిన, ఆన్దాది - పూర్వపాశురమందంతమందున్న పదమునాదిగాఁగల, ఓర్ - విలక్షణమైన, ఆయిరత్తుళ్ - వెయ్యిపాశురములలో, ఇప్పత్తుమ్ - ఈపదిపాశురములనున్న, కూఱుదల్ వల్లార్ - ఆనుసంధించుటకు సమర్థులైనవారు, ఉళరేల్ - ఉన్నయెడల, వైకున్దమ్ - పరమపదమును, కూడువర్ - పొందుదురు.

శా॥ ఎంతకాలమనుసంధించినను సమాప్తముగాని సౌశీల్యాదిగుణములుగల సర్వేశ్వరుని ప్రతిపాదించెడి యీతిరువాయ్‌మొళి ననుసంధించువారు మోక్షముకొంది నిత్యసూరులతో సేకీ భవించియుందురని ౧౧.

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్.
ఈయర్ తిరువడిగళే శరణమ్.

౬.వ తిరువాయ్‌మొళి.

ఉపశాతిక:—ఈతిరువాయ్‌మొళిలో, సర్వేశ్వరుఁడు తనతోసంశ్లేషించి యానందింయు విధమును సాయించుచున్నారు.

‡‡ వైకున్దామణివణ్ణనే యెన్వెల్లా తిరుక్కుఱళా వెన్ఱుళ్ మన్ని *
వైకుమ్‌వైగల్ దోఱు మముదాయవానేత్తే*
శేయ్‌గున్దావరు సీమై యున్నడియార్ క్కు త్తీర్ త్తశురర్ క్కు త్తీమైగళ్
శెయ్‌కున్దా*ఉన్నైనాఁ బిడిత్తేనోళ్ శిక్కెనవే. ౧.

ఆ॥ వైకున్దా - ఓశ్రీవైకుంఠవాసీ! మణివణ్ణనే - మాణిక్యమువంటి చల్లనిస్వభావముగల వాఁడా! ఎన్ - (నాకుసేపసాయించిన) పిల్లా - *అందములేని, తిరుక్కుఱళా - త్రివామనుఁడా! వైకుమ్ - పడుచున్న, వైగల్‌తోఱుమ్ - కాలమంతయు, ఎన్నుళ్ - నాయందు, మన్ని - అమరియుండిన, అముదాయ - అమృతమువంటివాఁడా! వానేఱే - నిత్యసూరినిర్వాహకుఁడా! శెయ్‌గుమ్ - చేయబడినట్టియు, తాపరమ్ - విడువఁబడినట్టియు, పుణ్యపాపకర్మంబులుగల, ఉన్నడియార్ క్కు - నీ

*వామనునియొక్కరూపము అందమైనది అన్నయెడల దృష్టిదోషమువచ్చునని అందము లేనిదని పాయించిరి.

చానులయొక్క, తీమై - పాపములను, తీర్‌త్తు - తీర్చి, తీమైగళ్ - ఆపాపములను, అఱుఱక్కు - అనుయలయందు, శెయ్ - పోవునట్లుచేసిన, కుట్టా - పరిపూర్ణుండా! నాన్ - నేను, ఉన్నై - నిన్ను, శిక్కెన - దృఢముగా, పిడత్తేన్ - ఆశ్రయించితిని, కొళ్ - అంగీకరించుము.

తా॥ పరమసుందరుండవై, మిక్కిలి భోగ్యుండవైన ఓశ్రీయఃపతీ! ఆశ్రితులపాపములను భోగొట్టెడిస్వభావముగల పరమపావనుడా! నిన్నుదృఢముగా నాశ్రయించినానని నమ్మి నన్ను స్వీకరింపుమని. ౧.

శిక్కెన చ్చిఱిదోరిడము మ్పుఱప్పడా త్తన్ను శ్శే*ఉలగుగళ్
ఒక్కవేవిళుంది ప్పుగుందార్ పుగుందదత్పిన్*
మిక్కఞానవెళ్ళచ్చుడర్విళక్కాయ్ త్తుళక్కమిల్ *ముదమాయ్*ఎట్టుమ్
పక్కనోక్కఱియా నెన్*పైన్దామరై క్కణ్ణనే. ౨.

ఆ॥ ఓరిడమున్ - ఒకదోషమునున్న, శిఱిదు - ఆల్పమైన, పుఱప్పడా - విధువకుండ, ఉలగుగళ్ - లోకములను, తన్ను శ్శే-తనలో, ఒక్క-వే-ఒక్క, ప్పుడే, విళుంది-ఆరగించి,(ఉంచి) శిక్కెన - దృఢముగా, పుగుందార్ - (నాలోపల) ప్రవేశించినాడు. పుగుందదత్పిన్ - ప్రవేశించినతరువాత, మిక్క - మిక్కిలి, ఞానవెళ్ళచ్చుడర్ - జ్ఞానపూర్తియనెడి, విళక్కాయ్ - జ్యోతిస్స్వరూపుడై, తుళక్కు*(భయఃన్యంబైన) చదువు, ఆగి ము - లేనివాడై, అముదమాయ్ - అమృతమంటివాడై, ఎన్ - నాయందు, ((ప్రవరించుమన్న) పైమ్ - సుందరమైన, తామరై - తామరపువ్వులవంటి, కణ్ణన్ - నేత్రము లనుసర్వేశ్వరుడు, ఎట్టుమ్ - ఎక్కడనున్న, పక్కమ్ - పార్శ్వమందు, నోక్కు - చూచుటను, ఆటియాన్ - ఎఱుంగనివాడైయున్నాడు.

తా॥ జగద్రక్షణము మొదలగు నితరవ్యాపారములను నొకప్పుడే సరించి పరాకులేక యతిప్రేమచే నాహ్వయగతుండైన సర్వేశ్వరుడు తనపార్శ్వమందుపచారంబులు సల్పుమన్న శ్రీభూనీళాది దివ్యమహిషులనుగూడ కన్నెత్తిచూడడని. ౨.

తామరైక్కణ్ణనై విణ్ణోర్ పరవుమ్*తెయ్వమగనై *తుళాయ్‌విరై
పూమరువుక్కణ్ణి యెమ్బిరానై పొన్నగలై యై*
నామరువి నన్నేర్ తియుళ్ళివణ్డి నామగిళ్ న్దాడ*నావలర్
పామరువినిఱ్ఱ న్దపానై శ్శే వళ్ళలే. 3.

ఆ॥ తామరైక్కణ్ణనై - కమలనేత్రుడును, పరవుమ్ - స్తోత్రముచేసెడి, విణ్ణోర్ - నిత్యసూరులకు, తెయ్వమగనై - నిర్వాహకుడును, విరై - పరిమళముగల, పూ - పుష్పమున్న, మరువు-అవటియున్న, తుళాయ్‌క్కణ్ణి - తిరుతులాత్తుయిమాలగల, ఎమ్బిరానై-మాస్వామియును, పొన్న గలై యై - బంగారుకొండవలె పెరియ ఉజ్జ్వలుండునై (శ్రీయఃపతిని, నామ్ - మనము,

---

*ఆళ్వార్లు తనను విడిచిపోదురో యేమోయని సర్వేశ్వరుడు భయపడియుండును. ఆభయమిప్పుడు లేదనుట.

మురువి - చేరి, నన్ను - చక్కఁగా, ఏత్తి - ప్రోత్సహించి, ఉళ్ళి - ధ్యానించి, వణఙ్గి - సేవించి, నామ్ - మనము, మగిళ్‌న్దు - ఆనందించి, ఆడ - నృత్యముజేయునట్లు, నా - నాలుకయందు, అలర్ - పరవియున్న, పా - పాటలు, మరువి - (మూయందు) చేరి, నిఱ్క - నిలుచునటుల, తన్ద - కృపజేసెడి, పాన్మై - స్వభావముగల (శియఃపతియే, వళ్ళల్ - ఔదార్యగుణముగలవాఁడు.

తా॥ మనోవాక్కాయములచే తనసాశ్రయింపఁజేసుకొని మనసుసంతోషింపఁజేసిన సర్వేశ్వరుఁడే తనమంగళాశాసనమునకుఁ దగిన కవిత్వమును మనకొసంగిన పరమోదారుఁడని. 3.

వళ్ళలే మదుశూదనా వెన్మరదగమ్మలై యే*ఉన్నై నినై
న్దెల్ గల్ తన్ద వెన్దా యున్నై యెఙ్గనమ్ నిడుగే *
వెళ్ళమేపురై నిన్నుగళ్ కుడైన్దాడిప్పాడి కళిత్తుగన్దుగన్దు*
ఉళ్ళనోయ్‌గళెల్లామ్‌తుర న్దుయ్న్దుపోన్దిరున్దే. ౪.

ఆ॥ వళ్ళలే - ఉదారుఁడా! మదుశూదనా - మధువసెడిబిరోధిని సంహరించినవాఁడా! వెన్మరదగమ్మలై యే - మరకతపర్వతమువలె నాకసేవసాయించినవాఁడా! ఉన్నై - నిన్ను, నినైన్ద - అనుసంధించి, ఎల్‌గల్ - ఇతరవిషయములనుత్యజించెడిస్వభావమును, తన్ద - ఇచ్చిన, ఎన్దాయ్ - స్వామీ! వెళ్ళమేపురై - సముద్రమువంటి. నిన్ - నీయొక్క, పుగళ్ - గుణములను, కుడైన్ద - ప్రవేశించి, ఆడి - నృత్యముజేసి, పాడి - గానముజేసి, కళిత్తు - సంతోషించి, ఉగన్దుగన్దు - మిక్కిలిప్రీతిగలవాఁడనైయుండి, ఉళ్ళమ్ - మనస్సునందలి, నోయ్‌గళెల్లామ్ - వ్యాధులన్నిటిని తురన్ద - విడిచి, ఉయ్‌న్ద - ఉజ్జీవించి, పోన్ద - సంసారములనుపదలి, ఇరున్ద - భయములేని వాడనైయుండి, ఉన్నై - నిన్ను, ఎఙ్గనమ్ - ఎటుల, విడువేన్ - విడిచెదను.

తా॥ నాకితరవిషయములయందు వైరాగ్యముగలుగఁజేసినయత్యుదారుఁడవైన ఓస్వామీ! నీయొక్కయసంఖ్యేయకల్యాణగుణంబుల ననుభవించి యహంకారమమకారము మొదలగు దోషములనుబరిత్యజించి నిర్భయుండనైయున్న నేనిప్పుడు నిన్నెటులవిడిచెదనని. ౪.

ఉయ్‌న్దుపోన్దెన్ను లప్పిలాద వెన్నినైగళై నాశమ్‌సెయ్‌దు*ఉన
దన్దమిలడిమై యుడ్‌నిన్ నివిడువేనో*
విన్దుపై న్దలై యాడరవణై మేవి ప్పాఱ్కడల్ యోగనిత్తిరై *
శినైసెయ్‌దవెన్దా యున్నై చ్చినైసెయ్‌దు సెయ్‌దే. ౫.

ఆ॥ పాఱ్కడల్ - పాలసముద్రమందలి, విన్దు - విదుప్రకారంబులై, పై - విశాలములై యున్న, తలై - శిరస్సులుగల, ఆడు - ఆశుచున్న, అరవణై - శేషశయ్యనుఁజాఁది, మేవి - ఆదరికలోఁబ డ్యలించియుండి, యోగనిత్తిరై - నిద్రయనెడిజగద్రక్షణోపాయమును, శినైసెయ్‌ద - ధ్యానించుచున్న, ఎన్దాయ్ - నాస్వామీ! ఉన్నై - నిన్ను, శినైసెయ్‌దుసెయ్‌దు - ఎల్లప్పుడునుధ్యానించి, ఉయ్‌న్ద - ఉజ్జీవించి, పోన్ద - సంసారములనువదలి, ఉలప్పిలాద - అంతమంలేని, వెమ్‌క్రూరమై, తీ - అగ్నివలెజ్వలించుచున్న, ఎన్ - నాయొక్క, వినైగళై - పాపములను, నాశమ్‌సెయ్‌దు -

పఱింపఁజేసి, ఉనదు - నీయొక్క, అన్దమిల్ -అంతములేని, అడిమై - కైంకర్యములను, ఆడ్‌సేర్ పొందినసేను, విడువేనో - విడుచుదునా ?

తా॥ శ్రీరాధియందు శేషశాయియై జగద్రక్షణవిధంబుల శాలోచించుచున్న ఓశ్రీయఃపతీ! నిన్నవరతమున్యానించి నాపాపములను బోఁగొట్టుకొని నీయొక్క సర్వవిధకైంకర్యములను జేయుటకు సిద్ధమైయున్న నేను నిన్నిఁక నెటులు విడిచెదనని. ౫.

ఉన్నై చ్చిన్నై శెయ్‌దు శెయ్‌దు న్నెడుమా మొళి యిన్నై పాడియాడి*ఎన్
మున్నై న్తీవినై గళ్ ముఱు వేరరిన్దనన్ యాన్*
ఉన్నై చ్చిన్నై యినాలిగళ్ న్ద పిరఁకియ నగల్ మార్వినీఁడ్*ఎన్
మున్నై న్కోళరియే ముడియాదదె న్నెన్నకోఁ. ౬.

అ॥ ఉన్నై - నిన్ను, శిన్నైశెయ్‌దు శెయ్‌దు - ఎల్లప్పుఁడును ధ్యానించి, నెడు-గొప్పదై, ఉ - నీవిషయమయిన, మొళి - తిరువాయ్‌మొళిని, మా-శ్లాఘ్యమైన, ఇన్-రాగముతో, పాడి పాటలఁగాపాడి, ఆడి - నృత్యముజేసి, ఎన్ - నాయొక్క, మున్నై-ఆనాదియైన, తీవినైగళ్-పాపములను, ముఱు - సంపూర్ణముగా, యాన్ - నేను, వేరరిన్దనన్ - సమూలముగాపోఁగొట్టితిని. ఉన్నై - నిన్ను, శిన్నైయినాల్ - మనస్సులో, ఇగఴ్‌న్ద - ఆనాదరించిన, ఇరణియన్ - హిరణ్యానురునియొక్క, ఆగల్ - విశాలమైన, మార్వమ్ - వక్షస్థలమును, కీణ్ద-చీల్చినవాఁడై, ఎన్ నాకు (సమానుఁడైనప్రహ్లాదునియొక్క,) మున్నై - ఎదురుగా, (సేవసాయించిన) కోళ్ - లేజన్ను గఁ, అరియే - ఓనరసింహా! ఎనక్కు - నాకు, ముడియాదదు - అసాధ్యమైనది, ఎన్ - ఏది.

తా॥ నిన్ను మనస్సారనించించిన హిరణ్యానుని సంహరించిన ఓనరసింహస్వామీ! ఆది తపత్పాతుఁడవైన నిన్నుధ్యానించి మంగళాశాసనముజేసి నాపాపములను సమూలముగా బోగొట్టుకున్న నాకసాధ్యమైన దేమున్నదని, ౬.

ముడియాదదె న్నెన్నకోఁలిని ముఱువేఁగులగు ముణ్డా*డిగన్దువ
న్దడియేనుళ్ పుగున్దానగల్వానై మల్లనినీ*
శెడియార్ నోయ్‌గళెల్లామ్ తుఱన్దెమర్‌కోఁమే లెఱపిఱప్పుమ్*
విడియా వెన్న రగ త్తెనుమ్ శేర్‌దల్ మాతీనరే. ౭.

అ॥ ఏఱులగుమ్ - సప్తలోకములను, ముఱు - సంపూర్ణముగా, ఉణ్డార్ - ఆరగించిన సర్వేశ్వరుఁడు, ఉగన్ద - ప్రీతిగలవాఁడై, ఆడియేన్ - నాయొక్క, ఉళ్ - మనస్సునందు, వన్ద - వచ్చి, పుగున్దార్ - ప్రవేశించెను, ఇని - ఇకమీఁద, అగల్వానుమల్ల్ - విడిచిపోవువాఁడునుగాఁడు, కీఴ్ - క్రిందనున్న, మేల్ - పైననున్న, ఎఱుపిఱప్పుమ్-వీడుజన్మములయందుండెడి, ఎమర్ - నాసంబంధులు, శెడియార్ - చెట్లువలెనున్న పాపములచేఁగలిగిన, నోయ్‌గళెల్లామ్ - దుఃఖములన్నిటినిన్ని, తుఱన్ద - పోగొట్టి, విడియా - అత్వరులేని, వెమ్-క్రూరమైన, నరగత్తు - నరకమందు, ఎన్దామ్ - ఎల్లప్పుఁడును, శేర్‌దల్ - పొందుటను, మాతీవర్ - తిప్పఁగొనిరి, ఇని-ఇక మీఁద, ఎనక్కోఁల్ - నాకు, ముడియాదదు - అసాధ్యమైనది, ఎన్ - ఏమియున్నది.

తా॥ సర్వేశ్వరుడు నన్ను విడువకుండ నాయందుఁ బ్రవేశించియుండి, నాతోఁజేరిన కారం దరియొక్క యు దుఃఖములను బోగొట్టి వారినుద్ధరించుచుండగా, ఇక నాకు సాధ్యమైన దేమున్నదని

మాఱిమాఱి ప్పలపిఱప్పుమ్బిఱ న్దడియె యడై న్దిళ్ళ నైతీ*
ఈఱిలిన్ఱ త్తిరువెళ్ళమ్ యూనూఁళ్గిన్ఱ*
పాఱిప్పాఱి యశురర్ దమ్ పల్గుఁళాఙ్గళ్ నీఱెళ్ళ*పాయ్‌పఱవై యెు
న్ఱై వీఱుడైత్తిరున్దా యున్నైయెన్నుళ్ నీక్కిలెన్దాయ్. ౮

ఆ॥ పలపిఱప్పుమ్ - (దేవమనుష్యాది) అనేక జన్మములయందు, మఱిన-రిపుట్టుచు, అడియై - నీకింకరులను, అడైన్ద-పొంది, ఈళ్ళమ్ తేతీ-నిర్మలులిత్తుడనై, ఈఱిల్ ఆంతము లేని, ఇన్బమ్ - ఆనందమునెడి, ఇరువెళ్ళమ్ - పెద్దసముద్రమునందు, యూఁ - నేను, మూఴ్గినన్ - మునిగితిని, అశురర్ - అసురులయొక్క, పల్ - అనేకవిధములైన, కుఱుగుఙ్గళ్ - సమూహములను, పాఱిప్పాఱి-తుందుదుందుగాఁజేసి, నీఱెళ్ళ-ధూళియగునట్లు, పాయ్-శత్రుసైన్యమందుఁదొరిబడుచున్న, ఒన్ఱు - వీరత్వగుణంబైన, పఱవై - గరుత్మంతునిమీఁద, వీఱు - తనమహిమఁప్రకాశించునట్లు, ఏఱియిరున్దాయ్ - వేంచేసియున్న, ఎన్దాయ్ - నాస్వామీ! ఉన్నై, నిన్ను, ఎన్నుళ్ - నాహృదయములోనుండి, నీక్కిల్ - లోలగింపఁజేయవలదు,

తా॥ శత్రువులనుసంహరించెడి స్వభావముగల గరుత్మంతునిమీఁద తనపరాక్రమముదోఁచునటుల వేంచేసియున్న ఓశ్రీయఃపతీ! నేను లెక్కలేనిజన్మములనెత్తిన పదుఁ నీమనుష్యజన్మమునెత్తి నీయొక్కనిన్నే తుదకు కటాక్షముచే నీతిరువడికళయందుఁజేరి సకలదుఃఖములను విడిచి పరమానంద భరితుఁడనైనని

ఎన్దాయ్ తణ్ తిరునేఁబెఱుత్తుళ్ నిన్ఱా యిలఙ్గై శెఱ్ఱాయ్*మఁగామరమ్
పైన్దాళ్గురువ వొరువాళినో త్తవిల్లా*
లొన్దార్ తణన్గాయినా యముదే యున్నైయెన్నుళ్ కుఱిత్తవెమ్
మెన్నా*వానేఱే యినియెఙ్గు పోగిన్ఱ దే. ౯

ఆ॥ ఎన్దాయ్ - ఓస్వామీ! తణ్ - చల్లని, తిరునేఁబెడుత్తుళ్ - వేంక టాద్రియందు, నిన్ఱాయ్ వేంచేసియున్న వాడా! ఇలఙ్కై - లంకాపురిని, శెఱ్ఱాయ్ - వశింపఁజేసినవాఁడా! పై - విశాలమైన, తాళ్ - మొదలుగల, మరామరమ్ - సాలవృక్షములయొక్క, ఏழ్ - ఏడింటిని, ఉరువ - రంధ్రములుపడునట్లు, ఒరువాళి - ఒక బాణమును, ఓ త్త - ఎక్కుపెట్టఁబడిన, విల్లా - ధనుస్సుగల ఓదాశరథీ! ఓన్దు - గొప్పులచే, ఆర్ - నిండియున్న, తణ్ - చల్లని, అమ్-సుందరమైన, తుఱైయినాయ్ - తిరుత్తుఱైయగిలక్షేత్రపతీ! అముదే - భోగ్యభూతుండా! ఉన్నై-నిన్ను, ఎన్నుళ్ నాలోపల, కుఱిత్త - ఏకీభవింపఁజేసిన, ఎమ్మైన్దా - పరమసుందరుఁడా! వానేఱే - నిత్యసూరినిర్వాహకుఁడా! ఇని - ఇఁకను, ఎఙ్గు - ఎక్కడికి, పోగిన్ఱదు - పోవోవుచున్నావు.

తా॥ తిరుమలయందువచ్చి వేంచేసియుండియుఁ, అనేకదివ్యావతారంబులెత్తియిచ్చిన దివ్యచేష్టితములను నాకనుభవంబుఁజేయించియుఁ, వన్ను దానునిగాఁజేసికొని నాహృదయమందింత వఱకువచ్చివేంచేసియున్న ఓశ్రీయఃపతీ! ఇక వన్ను విడిచిపోవుట నీకు శక్యంబుఁగాదని.

పోగిన్ట కాలత్తిల్ పోయకాలత్తిల్ పోగుకాలత్తిల్ *తాయ్‌తన్నైయుమ్
రాగిన్ట యున్నై నానడైన్దే నివ్విడువేనో*
వాగిన్ట తోళ్ పుగళ్ మూవులగుక్కుమ్ నాదనే పరమా *తణ్వేంగడ
మేగిన్ట్రాయ్ తణ్డుళాయ్‌విన్నై నాను కణ్ణియనే. ౧౦

ఆ॥ పోగిన్ట కాలత్తిల్ - వర్తమానకాలమందును, పోయకాలత్తిల్ - భూతకాలమందును, పోగుకాలత్తిల్ - భవిష్యత్కాలమందును, తాయ్‌తన్నైయుమ్ రాగిన్ట్రాయ్ - (నాకు) తల్లితండ్రులవలెనున్ను ఆత్మవలెనున్నున్న ఓస్వామీ! పాగిన్ట - వ్యాపించియున్న, తోల్ - ఆనాదియైన, పుగళ్ - కీర్తిగలవాడై, మూవులగుక్కుమ్ - మూడులోకములకును, నాదనే - నాథుడా! పరమా - మిక్కిలిమహిమగలవాడా, తణ్ - చల్లని, తుళాయ్ - తులసియొక్క, విన్నై - పరిమళము, నాను - పరిమళింపుమన్న, కణ్ణియనే - తిరుమాలగల శ్రీయఃపతీ! ఉన్నై - నిన్ను, అడైన్దేన్ - పొందినవాడనైన, నాన్ - నేను, విడువేనో - విడిచెదనా?

తా॥ సర్వకాలములయందును నాకసమ్బన్ధివగా తిరుమలలో వేంకటాచలమునందిప్పుడు వేంచేసియున్న సకలలోకేశ్వరుండనైన ఓశ్రీయఃపతీ! నిన్నాశ్రయించి నీభోగ్యతయందు మగ్నుడనైయున్న నేను నిన్ను వదలి యుండఁజాలనని. ౧౦.

కణ్ణి తిణణ్ణాయ్‌ముడి క్కిణుల ణ్డమ్బెరుమ్
కణ్ణినై *పుగ ణ్ణినై త్తెళ్‌కురుగూర్ చ్చడగోపన్ మూవాయిరత్తోన్న*
ఎణ్ణిల్ శోర్విలన్దాది యాయిరత్తు ళ్ళినై యుమోర్ ణ్ణినై యొడుమ్*
పణ్ణిల్ పాడవల్లారవర్ కేశవ తమరే. ౧౧

ఆ॥ కణ్ణి - మాలగాగబ్బుబడిన, తణ్ - చల్లనైన, ఆయ్‌తుళాయ్ - సుందరమైతిరుత్తులాయిమాలచే నలంకరింపఁబడిన, ముడి - కీటమును నున్ను, కమ్ - పద్మములవలె, తడమ్ - విశాలమై, పెరుమ్ - పొడవైన, కణ్ణినై - నేత్రములను గల సర్వేశ్వరునియొక్క, పుగళ్ - గుణములను నణ్ణి - అనుధ్యానించి, తెళ్ - సుందరమైన, కురుగూర్ - తిరునగరికధిపతియైన, మాఅన్ - శత్రువులనునిరసించెడి, కడగోప - నమ్మళ్వార్లు, ఎణ్ణిల్ - భగవదీక్షాప్రాయమందు, శోర్విల్ - (ఒకటియు) తగ్గక, శొన్న - పాయించిన, అన్దాది - అన్దాదిరూపమైయున్న, ఆయిరత్తుళ్ - వెయ్యిపాశురములలో, ఓర్ - అద్వితీయంబైన, ఇన్ఐ పత్తుమ్ - ఈపదిపాశురములవ, ఇన్ఐయొడుమ్ - స్వరముతోఁగూడ, పణ్ణిల్ - గానమందు, పాడవల్లారవర్ - పాడఁదివారు, కేశవ్ తమర్ - సర్వేశ్వరునికి భక్తులగుదురు.

తా॥ సర్వేశ్వరునియొక్క స్వరూపగుణవిభూత్యాదులనుయథార్థంగా నమ్మళ్వార్లు మధించి, తమరనుభవించినవిధముగ పాయించిన ఈతిరువాయ్‌మొళిని స్వరయుక్తంబుగా గానము చేయువారు శ్రీయఃపతికి భక్తులగుదురని. ౧౧.

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్.

ఏయర్ తిరువడిగళే శరణమ్.

౭ - వ తిరువాయ్‌మొళి.

అవతారిక:—ఈతిరుయ్‌మొళిలో, సర్వేశ్వరుడు తననుద్ధరించినదియేగాక తనతో జేరినవారందిరిన్ని యుద్ధరించగా, వానికి తనయందున్నట్టి ప్రీతినిజూచి సన్తుష్టులైవానియొక్క కేశవాది ద్వాదశనామముల సమసన్ధించుచున్నారు,

కేశవన్‌తమర్ కీళ్‌మేలెమ శేర్‌ప్పిఱప్పుమ్*
మూశదిరిదు పెఱ్‌ఱు సమ్ముడై వాళ్‌వై వాయ్‌క్కిన్ఱవా*
ఈశనెన్ కరుమాణిక్క మెన్‌శొల్‌లక్కణన్ నిణ్ణోన్
నాయగన్*ఎమ్బిరానెమ్మా న్నారాయణనాలే. ౧.

అ॥ ఈశన్ - సర్వేశ్వరుడై, ఎన్ - నాకునేపసాయించిన, కరుమాణిక్కమ్ - నీలమాణిక్యమువంటికా న్తిగలవాడై, ఎన్ - నన్ను, (వశపఱుచుకొనిన,) శెమ్ - ఎఱ్ఱని, శోలమ్ - నుండరమైన, కణ్ణన్ - నేత్రములుగలవాడై, పిఱ్‌ఱోర్ - నిత్యనూరులకు, నాయగన్ - నాథుడై, ఎమ్బిరాన్ నాథుడైనవాడై, ఎమ్మాన్ - నాస్వామియైన, నారాయణనాలే - శ్రీమన్నారాయణునిచే, కీళ్ - క్రిందయు, మేల్ - పైనయు, (ఉన్న) ఏళ్‌ప్పిఱప్పుమ్ - ఏడేడుపుటలయునైన, ఎమక్ - నాతోడిజేరినవారు, కేశవన్‌తమర్ - శ్రీయఃపతికి భిన్నులయిరి. ఇదు - ఈ, మా - గొప్ప, శనిశ్ - అతిశయమును, పెఱ్‌ఱు - పొంది, వమ్మిన్ - మనయొక్క, వాళ్‌వు - శ్రీవైష్ణవసంపత్తు వాయ్‌క్కిన్ఱ - సమ్బన్ధియయ్యెడి ప్రకారము, ఆ - ఆశ్చర్యము.

తా॥ ఏదోయొకవిధముగా నాతోసంబన్ధించినవారందిరును నిత్యోత్సవ భగవత్కైంకర్యాత్మమనోరథ భగవద్భక్తులైరి. వానసంబన్ధులకుగూడ నిట్టిమహదైశ్వర్యమునకుఁగారణభూతమైన వాయొక్క శ్రీవైష్ణవసంపత్తు ఇంతటిదని చెప్పుటకు శక్యంబగునాయని. ౧.

నారణన్ మున్నుళ్ళులగుక్కుమ్ నాదన్ వేదమయన్*
కారణమ్ కరిశై కరుమ మివై ముదల్వి నైవై*
శీరణఙ్గమరర్ పిఱర్ పలరుమ్ తొళుదేత్తినుమ్*
వారణత్తై మరువప్పోశిత్త పిరా నెన్ మాదవనే. ౨.

అ॥ నారణన్ - నారాయణశబ్దవాచ్యుడై, మున్ను - సంపూర్ణములైన, ఏళ్ళులగుక్కుమ్ సప్తలోకములకున్ను, నాదన్ - స్వామియై, వేదమయన్ - వేదమందుఁబ్రధానప్రతిపాద్యుడై, కారణమ్ - క్రియలకుసాధనములును, (ఆనఁగాసెయ్యిమొదలైనవి) కరిశై - క్రియలును. (ఆనఁగాయాగము మొదలైనవి) కరుమమ్ - క్రియలయొక్క ఫలములును, (ఆనఁగాస్వర్గము మొదలైనవి) ఇవై - వీనికి, ముదల్వన్ - కారణభూతుఁడును, శీర్ - దివ్యగుణములుగల, అణఙ్గు - ప్రకృతిసంబన్ధములేని, అమరర్ - నిత్యసూరులును, పిఱర్ - తక్కినముముక్షులు మొదలగు, పలరుమ్ - అందరును, తొళుదు - ఆశ్రయించి, ఏత్త - స్తుతించుచుండ, నిన్ఱు - నిలిచి, వాణత్తై - కులపర్వతమైన పీడమునెడియేనుగుయొక్క, మరుప్పు - దన్తమును, ఒశిత్త - నిజేచిన, పిరాన్ - ఉపకారకుఁడునైన, ఎన్ - నాయొక్క, మాధవన్ - శ్రీయఃపతి, ఎన్నై - నాస్వామి.

తా॥ సకలలోకేశ్వరుడై యాగము మొదలగు కార్యములనుఁజేయించువాఁడై, స్వర్గము మొదలగు సమస్తఫలములనిచ్చువాఁడై, ఇట్టిసకలపదార్థములకును నిర్వాహకుఁడై, జ్ఞానానందము మొదలగు సమస్తగుణములుగల నిత్యసూరులచే వాత్సల్యంబుఁబడినవాఁడై, కృష్ణావతారమెత్తి కువలయాపీడమును సంహరించినవాఁడై, ఇట్లుసకలవేదప్రతిపాద్యుండై, శ్రీయఃపతియైన శ్రీమన్నారాయణుఁడే నన్నేలినవాఁడని ౨.

మాదవనెన్బదో ర్దైనైన్నయిని యిప్పాల్బట్టదు*
యాదవఱ్ఱుమ్ శేర్ కొడునె న్నైన్నుళ్ పుగుందిరున్దు*
తీదవమ్ కెడుక్కుమముదమ్ నెయ్దామరైక్కణ్ కుట్టమ్*
కోదవిలి లెయ్కన్న అక్కట్టియెమ్మా నెక్కోవిన్దనే. ౩

అ॥ ఎవ్ - నానిమిత్తమై, గోవిన్దన్ - కృష్ణుడైయవతరించినవాఁడై, ఎమ్మాన్ - నాకుస్వామియైనవాఁడు, మాధవన్ఱన్బదో - మాధవుఁడుఅన్న నామాటనే, కొణ్డు - స్వీకరించి, ఎన్నైన - నన్ను, ఇని - ఇకను, ఇప్పాల్బట్టదు - రాఁబోయెడికాలమంతియు, ఆవర్గళ్ - దోషములు, యాదుమ్ - దేనితోనున్ను, శేర్ కొడున్ - చేరనివ్వను, ఎన్ఱు - అనిసంకల్పించి, ఎన్నుళ్ - నాయందు, పుగున్దు - ప్రవేశించి, ఇరున్ద - ఉండి. తీదు - బుద్ధిపూర్వకముగాఁజేసిన పాపములనున్న, ఆవమ్ - తొలగిన తానేపచ్చినపాపములనున్న, కెడుక్కుమ్ - పోఁగొట్టెడి, అముదమ్ - భోగ్యభూతుఁడును, నెయ్ - ఎఱ్ఱని, తామరై - పద్మమువంటి, కణ్ - నేత్రములనున్న, కుట్టమ్ - పర్వతమువంటి విగ్రహమునున్నగలవాఁడైన శ్రీయఃపతి, కోదు - బుద్ధిపూర్వకదోషమున్న, ఆవమ్ - ఆబుద్ధిపూర్వకదోషమున్న, ఇల్ - లేనివాఁడై, ఎన్ - నాకు, కన్నల్ కట్టి - పటిగ చెల్లుమువలెభోగ్యభూతుఁడైయున్నాఁడు.

తా॥ కృష్ణావతారంబెత్తిన శ్రీయఃపతియే నాస్వామియని నెప్పినమాత్రముచేతనే యాశ్రీయఃపతి నన్నంగీకరించి నామమ స్తపాపములను భోగొట్టి, ఇకమీఁద నెల్లప్పుఁడును నాకేవిధమైన దుఃఖమురాకుండఁ గాపాడుచున్నాఁడని. ౩.

కోవిన్దన్ కుడకూత్తన్ కోవల నెన్నైనే కుఱిత్తు*
తేవుమ్ తన్నైయుమ్ పాడియాడ త్తిరు త్తి*ఎన్నైక్కొణ్డాన్*
పావన్దన్నైయుమ్ పాఱుక్కైక్కొణ్డమరర్ పిఱప్పుమ్*
మేవుమ్ తన్మైయ మాక్కినా ర్వల్లనెమ్బిరా నిన్బువే. ౪

అ॥ వల్లన్ - సమర్థుండును, పిన్బు - (అంతట) వ్యాపించియుండువాఁడును, ఎమ్బిరాన్ - నాస్వామియుసైన శ్రీయఃపతి, గోవిన్దన్ - ఆవులను రక్షించువాఁడు, కుడకూత్తన్ - కుంభవృష్ట్యాముచేయువాఁడు, గోవలన్ - గొల్లవాఁడు, ఎన్నైనే - అనితఱితిరువామములను(వేరుమేలుగా) నెప్పి కునిత్తు - ప్రీతిచేసృత్యముజేసి, తేవుమ్ - పరత్వమునున్న, తన్నైయుమ్ - సౌలభ్యమమునున్న, పాడి - గానముజేసి, ఆడ - నృత్యముజేయువట్లు, తిరుత్తి - దిద్ది, ఎన్నైక్ - నన్ను, కొణ్డు - అంగీకరించి, ఎన్ - నాయొక్క, పావన్దన్నైయుమ్ - పాపములనున్న, పాఱు - తునకలగునటుల,

క్రైత్తు - పోగొట్టి, ఎమర్ - నాసంబన్ధులు, ఏళ్‌ప్పిఱప్పువ్ - సప్తపురుషులనున్ను, మేపుమ్‌తనమరొండిడి, తన్మైయమ్ - స్వభావముగలవారగునటుల, ఆక్కినాళ్ - చేసెను.

తా॥ అసర్వేశ్వరుడు, తనయొక్కపరత్వసౌలభ్యాది సమస్తగుణముల నసంధించునటుల వన్ను గటాక్షించి నాపాపములను బోగొట్టెను. అంతయేగాక నాసంబంధులను గూడతననా శ్రయించునటుల కటాక్షించెనని.

విట్టిలఙ్గుశెయ్దొది తామరై పాదమ్ కైగళ్ కణ్గళ్*
విట్టిలఙ్గుకరుఙ్గుడిర్ మఱైయే తిరువుడమ్బు*
విట్టిలఙ్గుమదియమ్‌శీర్ శఙ్గుశక్కిరమ్‌పరిది*
విట్టిలఙ్గుముడియమ్మాళ్ మదుశూదనన్‌తనక్కే. ౪

అ॥ విట్టు - వ్యాపించి, ఇలఙ్గు - ప్రకాశించుచున్న, ముడి - కిరీటములగల, అమ్మాళ్ - స్వామియైన, మధుసూదనక్‌తనక్కు - మధునూదునికి, పాదమ్ - తిరువడికళున్ను, కైగళ్ - శ్రీహస్తములున్ను, కణ్గళ్ - నేత్రములున్ను, విట్టు - వికసించి, ఇలఙ్గు - ప్రకాశించుచున్న, తామరై - పద్మమువలెనున్నవి, తిరువుడమ్బు - తిరుమేను, విట్టు - వ్యాపించి, ఇలఙ్గు - ప్రకాశించుచున్న, కరుమ్ - నల్లనైన, ఋడర్ - కాన్తిగల, మఱైయే - పర్వతమునలెనున్నది. శీర్ - అందమైన, శఙ్గు - శ్రీపాఞ్చజన్యము, విట్టు - వ్యాపించి, ఇలఙ్గు - ప్రకాశించుచున్న, మదియమ్ - చన్ద్రునివలెనున్నది. శక్కిరమ్ - శ్రీసుదర్శనము, పరిది - (ప్రకాశించుచున్న) సూర్యునివలెనున్నది.

తా॥ నాస్వామియైనమధుసూదనుఁడు వికసించినపద్మములవంటి దివ్యావయవములనున్న, నీలపర్వతమువలెనున్న గంభీరమైనతిరుమేనినిన్ని, చన్ద్రసూర్యులవలెఁ బ్రకాశించుచున్న శఙ్ఖచక్రములనున్న, తేజోమయమైన దివ్యాభరణములనున్నుగలవాఁడై నాహృదయమందుఁ బ్రవేశించి వేంచేసియున్నాఁడని.

మదుశూదనైయన్ఱి మఱ్ఱిలేనై నైత్తాలుమ్‌కరుమునిన్ఱి*
తీదిలశూళ్ న్ద పాదల్ గళ్ పాడియాడిని న్నూళ్‌యూళ్‌తొరుమ్*
ఎదిర్ శూళ్‌పుక్కెనైత్తోర్ పిఱప్పు మెనక్కే యరుళ్‌గళ్ శెయ్య*
నిదిశూళ్ న్దాలెనక్కెలమ్మాళ్ తిరివిక్కిరమనై యే. ౬

అ॥ మధుసూదనైయన్ఱి - మధుసూదునిదిక్కు, మఱ్ఱు - వేరొకస్వామిని, ఇలేన్ - ఆశ్రయించినవాఁడనుగాను, ఎన్ఱు - అనితలంచి, ఎత్తాలుమ్ - తిక్కినఏపురుషార్థమునున్ను, కరుమమ్ - ప్రయోజనము, ఇన్ఱి - లేక, తుది - స్తోత్రముచే, శూళ్ న్ద - వ్యాపించియున్న, పాడల్‌గళ్ - పాశుర ములను, నిన్ఱు - స్థిరముగానుండి, పాడి - గానముచేసి, ఆడ - ఆడునటుల, ఊళ్‌యూళ్‌తొరుమ్ - ప్రతికల్పములయందును, అనైత్తు - అనేకములై, ఓర్ - అద్వితీయములైన, పిఱప్పువ్ - జన్మములయందును, ఎదిర్ - ఎదురుగా, శూళ్‌పుక్కు - తిరిగివచ్చి, ఎనక్కే - నాకొఱకే, తమ్మిత్తమయ్యే.

ఆరుళ్‌గళ్ - ఉచ్చరించుమని, శెయ్య - చేయుటలు, ఎనక్కు - నాకు, ఆమ్మాఱ్ - స్వామి యైన, తిరివిక్కిరమత్తై - త్రివిక్రముని, విది - భగవత్కృప, కూట్టుగిన్ఱదిలై - కుట్టుకొనివచ్చియే.

తా॥ మధుమూదనుడే పరమప్రాప్యుడని నమ్మి యితరసంగములవు వదలి యాసక్తోత్స యనియొక్క గుణానుభవములుం జేయుటలు నన్నుద్దరించుటకై యాసక్తోత్సుడు నేనుజన్మించినప్పు డెల్లను తానున్ను యవతారములనెత్తి యనేకప్రయత్నములుంజేయఁగా, నిశ్చేతుకమైన భగవ త్కృపచే త్రివిక్రముండే నాకు ప్రాప్యుండని యిప్పుడు జ్ఞానమగలిగెనని. ౯.

తిరివిక్కిరమత్ తెన్దామరైక్కణ్ ణెమ్మాన్ తెళ్ళనివాయ్*
ఉరువిల్ పొలిన్ద వెళ్ళెప్పళ్ళిఞ్జు నిఱత్తన నెన్నెన్ను*ఉళ్ళి
ప్పరవిప్పణిన్దు పల్లూழியూழி నిన్ పాదపఙ్కయమే*
మరువిత్తొழுమ్మనమే తన్దాయ్ వల్లైకాణెన్ వామననే. ౭

ఆ॥ తిరివిక్కిరమత్ - త్రివిక్రముడు, తెమ్ - ఎట్టని, తామరై - కమలమువంటి, కణ్ - నేత్రములచే, ఎమ్మాఱ్ - నన్నుపరిభవించుటలోనిన స్వామి; తెమ్ - ఎట్టని, కని - పండువలెనున్న, వాయ్ - ఆధరమయొక్క, ఉరువిల్ - సౌందర్యమందు, పొలిన్ద - సమృద్ధమై, (చేరియున్న) వెళ్ళై - పరిశుద్ధమైన, పళ్ళిఞ్జు - స్ఫటికమువలెనున్న (దన్తములయొక్క), నిఱత్తన - సౌంద ర్యముగలవాఁడు. ఎట్టెట్ట - అనిచెప్పి, ఉళ్ళి - ధ్యానించి, పరవి-స్తుతించి, పణిన్దు - నమస్క రించి, పల్ - అనేకవిధములైన, ఊழியూழி -యుగములయందును, నిన్ - నీయొక్క, పాద పఙ్కయమే - శ్రీపాదపద్మములనే, మరువి - ఆమరియుండి, తొழுమ్ - ఆశ్రయించెడి,మనమే - మనస్సులో, తన్దాయ్ - ఇచ్చితివి. ఎన్వామననే-ఓవామనుఁడా! వల్లై కాణ్ - సమర్థుండవు.

తా॥ ఓవామనుఁడా! నీ తిరునామములను నేనెల్లప్పుడు ననుసంధించుచు మనోవాక్కా యములచే నీ శ్రీపాదములయందుఁ గైఁకర్యము జేయుటకుఁదగినయాసక్తినిగూడ నాకు నీవే గలుగఁజేసితివని, ౭.

వామనన్ మరదగవణ్ణన్ తామరైక్కణ్ణినన్
కామనై ప్పయన్దాయ్* ఎన్నెనున్ కழல్ పాడియే పణిన్దు*
తూమన తెనాయ్ ప్పిఱవిత్తழுది నీఙ్గి*ఎన్నై
తీమనక్కెడుత్తా యునక్కున్ శెయ్‌గేన్ ఎన్ శిరీధరనే. ౮

ఆ॥ వామన్ - వామనుఁడా! ఎన్ - నాకునులభుఁడైన, మరదగవణ్ణ్ - మరకతము వంటికాన్తిగలవాఁడా! తామరైక్కణ్ణన్ -పద్మమువంటినేత్రములుగలవాఁడా! కామనై - మన్మ థుని, పయన్దాయ్ - పుట్టించినవాఁడా! ఎన్నెన్ను - అని విశేషించిచెప్పి, ఉన్ - నీయొక్క, కழల్ - తిరువడికళను, పాడి - గానముచేసి, పణిన్దు - నమస్కరించి, తూ - పరిశుద్ధమైన, మన త్తనాయ్ - మనస్సుగలవాఁడనై, పిఱవి - సంసారసంబంధములైన, తుழுది - దుఃఖములు నీఙ్గ - పోవునట్లు, ఎన్నై - నన్ను, తీమనమ్ - చెడుమనస్సును, కెడుత్తాయ్ - చెడగొట్టిక, ఎన్ - నాయొక్క, శిరీధరనే - శ్రీధరుఁడా! ఉనక్కు - నీకు, ఎన్ - ఏమి, (ఉచ్చారము) శెయ్‌గేన్ - చెచెదను.

తా॥ చామనుడనియు, మన్మథునికంటె సౌందర్యవంతుడనియు, పద్మనేత్రుండనియు, ఇవి మొదలగు నీతిరునామముల ననుసంధింపటకు విరోధులైన నామనోదోషములను బోగొట్టిన ఓశ్రీధరుఁడా! అందుకు నీకు నేనేమి ప్రత్యుపకారము జేసెదనని. ౪

శిరీఇదరనీ శెయ్యతామరైక్కణ్ణనెన్ఱు నిరైప్పగల్ వాయ్
వెరీఇ*అలమన్దు కణ్గళ్ నీర్ మల్గి వెవ్వుయిర్ త్తుయిర్ త్తుమ్*
మరీఇయటిన్ఱనై మాళ విన్బమ్పవళర్ వనైగల్వైగల్
ఇరీఇ*ఉన్నై న్ను మెన్నుళ్ వైత్తనై యెన్నిరుడీకేశనే. ౫

అ॥ ఎన్నిరుడీకేశనే - నాహృషీకేశుఁడా! శిరీదరక్ - శ్రీధరుఁడు, శెయ్యతామరైక్కణ్ - ఎఱ్ఱతామరవంటి నేత్రములుగలవాఁడు, ఎన్ఱెన్ను - అనియని, ఇరైప్పగల్ - రెయిఁబగళ్లు, వాయ్‌వెరీఇ - బల్పించి, అలమన్దు-నాలుగుదిక్కులలోతిరిగి, కణ్గళ్ - నేత్రములనుండి, నీర్-జలమును, మల్గి - ప్రవహింపఁజేసి, వెవ్వుయిర్ త్తుయిర్ త్తు - మిక్కిలినిట్టూర్పువిడిచి, మరీఇయ్-(ఇట్లు) అమరియున్న, తీవినై - దుఃఖములు, మాళ - పోవునట్లును, ఇన్బమ్ - సుఖము, పళర్-వృద్ధిఁబొందునట్లును, వైగల్‌వైగల్ - సర్వకాలమందును, ఎన్నుళ్ - నాయందు, ఉన్నైన్-నిన్ను, ఇరీఇ - స్థాపించి, వైత్తనై - ఉంచితివి.

తా॥ ఓ హృషీకేశుఁడా! ఇంతకాలమున్ను "ఆడియాడి" అనెడి తిరువాయ్‌మొళీయందు నీ విరహమునఁ జెనమున్ధవించిన నానకలదుఃఖమును బోగొట్టి "అన్నామన్రు" అనెడి తిరువాయ్‌మొళీయం దనుభవించిన మహాసుఖముననుభవించునట్లు నామనస్సున నేంచేసియున్న నీకు నేనేమి ప్రత్యుపకారము జేసెదనని. ౯.

ఇరుడీకేశనెమ్బిరా నిలక్కెయరక్కర్ కులమ్*
మురుడుతీర్ త్తపిరానెమ్మా నమరర్ పెమ్మా నెన్ఱెన్ఱు*
తెరుడియూగిల్ నెఞ్జేవణఙ్గు తిణ్ణమతీ యుట్టి*
మురుడియేలుమ్ విడేల్ కణ్డాయ్ నమ్బి పఱ్వనాబనై యే. ౧౦

అ॥ నెఞ్జే - ఓమనసా! తెరుడియూగిల్-(నీ) జ్ఞానముగలదానవైతే, ఇరుడీకేశక్ - ఇన్ద్రియములకునాథుండు; ఎమ్బిరాక్ - నాకుపకారకుండు. ఇలఙ్కై - లంకయందున్న, అరక్కర్ - రాక్షసులయొక్క, కులమ్ - కులమందలి, మురుడు - క్రూరుఁడైనరావణుని, తీర్ త్త - చంపిన, పిరాక్ - లోకోపకారకుండు, ఎమ్మాక్ - నాస్వామి, అమరర్ పెమ్మాక్ - నిత్యసూరులకు నాథుఁడు, ఎన్ఱెన్ను - అనిపలుమాఱనుసంధించి, వణఙ్గు - ఆశ్రయింపుము, తిణ్ణమ్ - దృఢముగా, అతీ-తెలిసికొనుము. అతీన్ద - తెలిసికొని, మురుడియేలుమ్ - భ్రమముబొందిన దానవైనను-నమ్బి-ఉపకారకుండైన, పఱ్వనాబనైయే - పద్మనాభునియే, విడేల్ - విడువకుము.

తా॥ ఓమనసా; హృషీకేశుఁడు, రావణానురసంహారకుండు, అని ఇవిమొదలగు తిరునామములను జక్కఁగాసెఱిగి, ఈతిరునామముల ననుసంధింపటకు నేనయోగ్యుండనని భ్రమనొందక యనుసంధించుము, ఆపద్మనాభుని వదలకుండుమాయని. ౧౧

పఱ్ఱినాబ నుయర్వఱవుయరుమ్ పెరు న్తిఱలోన్*
ఎఱ్ఱై నిన్నైయాక్కిక్కొ డ్లేక్కేత్తినై న్ఱ న్దై
కిఱ్ఱగమ్*ఎన్ఱముదమ్ కార్ముగిల్ పోలుమ్ వేఙ్గడనల్
వెఱ్ఱన్*ఎన్ఱుమ్బిరా నెన్ఱై తామోదరనే. ౧౧

పఱ్ఱినాబ - నాభియందు పద్మముగలవాడును, ఉయర్వఱ - తెనకంచే నితరవస్తువు లకితిశయము లేకుండునట్లు, ఉయరుమ్ - వృద్ధిఁబొందుచున్న, పెరుమ్ - అధికమైన, తిఱల్ - బలముగలవాడును, ఎఱ్ఱై - నాయందాసక్తిగలవాడును, ఎన్నై - నన్ను, ఆక్కిక్కొణ్ణు - దాసునిగాఁజేసుకొని, ఎనక్కే - నాకే, తన్నై - తెనను, తన్ది - ఇచ్చిన, కిఱ్ఱగమ్ - కల్పవృ క్షమువంటివాఁడును, ఇన్ - సుధురమైన, అముదమ్ - అమృతముంటివాఁడును, కార్ - వర్షా కాలమందున్న, ముగిల్ పోలుమ్ - మేఘమువంటివాఁడును, వేఙ్గడమ్ - వేఙ్కటాద్రియనెడి, నల్ - నిలక్షణమైన, వెఱ్ఱన్ - తిరువేలయందు వేంచేసియున్నవాఁడును - పిఱుమ్బిరా - పరమభదవా సులీక, పిరాన్ - స్వామియైనవాఁడును, తామోదరన్ - దామోదరుఁడు, ఎన్దై - నాస్వామి

తా॥ పరమభోగ్యుఁడై, ఆశ్రితపరతంత్రుఁడైన (శీయఃపతి వేఙ్కటాద్రియందు నిత్యమూరు లతోఁగూడవేంచేసియుండి నన్నువశపఱచుకొని నాపి సకలఫలకైఙ్కర్యములనిచ్చి నాయందు మిక్కిలి వ్యామోహముగలవాఁడై యున్నాఁడని.

తామోదరనై తెనిముదల్వనై శూలముణ్డవనై *
ఆమో తరమఱియ వొరువర్ క్కున్నై తొళుమవర్ గళై *
తామో దరనురువాగియ శీపఱుక్కుమ్ తిన్దై ముగఱుక్కుమ్*
ఆమో తరిమఱియ వమ్మానై యెన్నాళ్వణ్ణనై యే. ౧౨

ఆ॥ తెనిముదల్వనై - అస్వతీయకారణమై, శూలముణ్డవనై - భూమిని (మింగినవాఁడైన, తామోదరనై - దామోదరునియొక్క, తరమ్ - ప్రభావమును, అఱియ - తెలిసికొనుటకు, ఒరు వర్క్కు - ఒకరికైనా, ఆమో - సాధ్యంబగునా? ఎన్ఱు - అని, (నిశ్చయించి) తొళుమవర్ గళ్ - ఆశ్రయించువారైన, తామోదరన్ - దామోదరునికి, తిరువాగియ - శరీరముగానున్న వారైన, శివ ఱుక్కుమ్ - హరుగునకిన్ని, తిన్దై ముగఱుక్కుమ్ - బ్రహ్మకన్ను, ఎన్ - నాకుసేవసాయించిన, ఆళ్వీ వణ్ణన్ - సముద్రమువంటికాన్తిగల, . ఎన్నమ్మానై - నాస్వామియొక్క, తగమ్ - మహిమను, అఱియవామో - తెలిసికొనుటసాధ్యంబగునా?

తా॥ జగత్సృష్టిసంహారకారకుఁడైన (శీయఃపతియొక్క మహిమను మనకంచే దెలిసికొను శాసెవరున్నారని యభీమానముగల బ్రహ్మరుద్రులుగూడ యాశ్చిగవంతుని మహిమనెఱుఁగరని.

†† వణ్ణమామణిచ్చోదియై యమరర్ తొళై మగనై *
కణ్ణనై నెడుమాలై త్తెన్ కురుగూర్ చ్చడగోపన్*
పణ్ణిన్ తమిఴ్ మాలై యాయిరత్తు ళ్ళివై పన్నిరణ్డుమ్*
పణ్ణిల్ పన్నిరునామ్ప్ ఱుణ్ల్ తా ళ్దై విక్కుమే. ౧౩

ఆ॥ పణ్ణై - కాన్తిగల, మా - గొప్పదైన, మణి - నీలమాణిక్యమువంటి, శోదియై - తేజస్సుగలవాడై, అమరర్ - నిత్యసూరులకు, తలైమగనై - నిర్వాహకుడై, కణ్ణనై - ఆశ్రితుల భూడై, నెడుమాలై - (ఆశ్రితులయందు) మిక్కిలి వ్యామోహముగలవాడైయున్న శ్రీయఃపతి విషయమై, తెన్ - సుందరమైన, కురుగూర్ - కురుకాపురికిస్వామిన్నై, శడగోపన్ - నమ్మాళ్వార్లు, పణ్ణియ - చేసిన, తమిళ్‌మాలై - ద్రావిడశిబ్దసంపర్భములైన, ఆయిరత్తుళ్ - వెయ్యిపాశురములలో, పణ్ణిల్ - గానమందుపాడదగిన, పన్నిరునామప్పాట్టు - కేశవాదిద్వాదశనామములనునుసరించిసాయించిన పాశురములైన, ఇవైపన్నిరణ్డుమ్ - ఈపదిరెండును, అణ్ణల్ - సర్వేశ్వరునియొక్క, తాళ్ - శ్రీపాదంబులను, ఆశైయిక్కుక్ - పొందించును

తా॥సర్వేశ్వరునియొక్క కల్యాణగుణములను స్త్రీబాలురుపూడ్చనుసంధించి యుజ్జీవింపనటుల పరమవియోగులైన నమ్మాళ్వార్లు ద్రావిడభాషయందు సాయించిన తిరువాయ్‌మొళిలో కేశవాదిద్వాదశనామములవిషయమై సాయించిన ఈతిరువాయ్‌మొళిని యభ్యసించువారు శ్రీయఃపతియొక్క శ్రీపాదములను దప్పకపొందుదురుగాక. ౧౩.

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్.

జీయర్ తిరువడిగళే శరణమ్.

---

౮ - వ, తిరువాయ్‌మొళి.

ఆవతారిక:—ఈతిరువాయ్‌మొళిలో, సర్వేశ్వరునియొక్క మోక్షప్రదత్వమునుస్థాపించి ప్రీతియుక్తులై, ఓచేతనులారా! మీరుకూడ సంసారదుఃఖమును వదలి మోక్షమును పొందవచ్చును. ఈసర్వేశ్వరుని యాశ్రయించుడని సంసారులకుపదేశించుచున్నారు.

అణ్ణై వదరవణ్ణై మేల్ పూమ్‌పావై యాగమ్
పుణర్వదు*ళరువరవ్ ముగలుమ్ తానే*
ఇణ్ణై వనా మెప్పోరుట్కుమ్ వీడుముదలామ్*
పుణ్ణై వర్ పిఱనిక్కడల్ నీన్దువార్ కే. ౧

ఆ॥ ఆణైవదు - (సర్వేశ్వరుడు) చేయుట, అరవు - ఆదిశేషుడనెడి, ఆణైమేల్ - శయ్యమీద, పుణర్వదు - కూడియుండుకొనుట, పూ - సుందరియైన, పావై - శ్రీమహాలక్ష్మియొక్క, ఆగమ్ - తిరుమేనును, అవర్ - ఆట్టిప్రసిద్ధులైన, ఇరువర్ - బ్రహ్మరుద్రులియవరికిని, తానే - స్వయమే, ముదలుమ్ - కారణమైయుండును, ఎప్పోరుట్కుమ్ - సమస్తవస్తువులకున్ను, ఇణైవనామ్ - సజాతీయుండైయుండును. వీడు - చెడుటమునకు, ముదలామ్ - హేతువైయుండును, పిఱవి - సంసారమనెడి, కడల్ - సముద్రమును నీన్దువార్క్కు - ఈదిదాటువారికి, పుణైవర్ - తెప్పయైయుండును.

తా॥ సకల జగద్రక్షకుండై కేవలాయియైన శ్రీయఃపతియే సంసారదుఃఖములనుబోగొట్టి మోక్షమునిచ్చువాడుగనుక, ఓభక్తులారా! వానినే యాశ్రయింపుడని. ౧.

నీన్దుమ్‌తుయర్ పిఱవి యుట్‌పడ మఱ్‌ఱైవ్వై యుమ్*
నీన్దుమ్ తుయరిల్లా వీడుముదలామ్*
పూన్దణ్ పునల్‌పొయ్‌గై యూనైయిడర్ కడిన్ద*
పూన్దణ్‌తుళాయ్ యెన్‌తనినాయగన్ పుణర్ ప్పే. ౨

ఆ॥ పూ - పుష్పములనున్ను, తణ్ - చల్లని, పునల్ - జలములనున్నగల, పొయ్‌గై - పుష్కరిణీయందలి, ఆనై - గజేన్ద్రాళ్వారులయొక్క, ఇడర్ - దుఃఖమును, కడిన్ద - పోగొట్టి నవాడై, పూ - సుందరమైన, తణ్‌తుళాయ్ - చల్లనితిరుత్తుళాయిమాలగలవాడై, ఎన్ - నాకు, తనినాయగన్ - అవ్వితీయనాయకుడైనశ్రీయఃపతియొక్క, పుణర్ ప్ప - సంబంధము, నీన్దుమ్ తుయర్ - దుఃఖకరమైన, పిఱవియుళ్ళుడ - జన్మము మొదలుగాగల, మఱ్‌ఱు - తక్కినవి, నీన్ద - ఈవఁదగిన, ఎల్లైవై - అనేకవిధములైన, తుయరమ్ - దుఃఖములును, ఇల్లా - లేని, వీడు - మోక్షమునకు, ముదలామ్ - కారణమగును.

తా॥ శ్రీయఃపతిని యాశ్రయించినయెడల గజేన్ద్రాళ్వారులయొక్క దుఃఖమునుఁబోగొట్టినట్లు మనదుఃఖములనున్ను బోగొట్టి ఆశ్రీయఃపతియే మోక్షమునిచ్చునని. ౨

పుణర్‌క్కుమయనా మఱ్‌ఱక్కుమరినామ్*
పుణర్ త్తత్తన్నిడియా డాగత్తుమన్ని*
పుణర్ త్తిరువాగి త్తణ్‌మార్విల్ తాన్ శేర్*
పుణర్ ప్పు పెరుమ్బణర్ పెఱ్‌ఱుమ్‌పులనే. ౩

ఆ॥ తన్ - తనను, పుణర్ త్త - సృజించిన, ఉన్దియొడు - నాభితోఁగూడ, ఆగత్తు-తిరుమేనియందు, మున్ని - ఆమరియుండి, పుణర్‌క్కుమ్-(లోకములను) సృజించెడి, అయనామ్-బ్రహ్మకంతర్యామియై, అఱ్‌ఱక్కుమ్ - సంహరించుచేసెడి, అరనామ్ - రుద్రునికంతర్యామియై, తన్ - తనయొక్క, పుణర్ త్త - చేరియున్న, తిరువాగి - పిరాట్టిగలవాడై, తాన్ శేర్ - తనకుచిత్తమైన, పుణర్‌ప్పన్ - వ్యాపారములుగలనిత్యేశ్వరునియొక్క, పెరుమ్‌పుణర్ ప్పు-మహావ్యాపారములు, ఎణ్ణుమ్ - ఆంతట, పులన్ - ప్రత్యక్షసిద్ధమైయుండును.

తా॥ సృష్టిసంహారకర్తలైన బ్రహ్మరుద్రులకంతర్యామియై శ్రీమహాలక్ష్మికి వల్లభుండైనసర్వేశ్వరుఁడొనర్చిన యతిమానుషచేష్టితంబులంతట ప్రసిద్ధములైయుండునని. ౩.

పులనైన్దు మేయుమ్ పొఱియైన్దు నీర్మై*
నలమన్దమిల్లదోర్ నాదు పుగువీర్*
అలమన్దు వీయ వసురరై చ్చెఱ్‌ఱ బ్రాన్*
పలమున్దుశేరిల్ పడిమినోవా దే. ౪

ఆ॥పులన్ - ప్రత్యక్షవిషయంబులైనశబ్దస్పర్శరూపరసగంధములు, ఐన్ద - ఐదింటిని, మేయుమ్ - గ్రహించుచున్న, పొఱి - ఇన్ద్రియములైన త్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణంబులు, ఐన్ద ఐ -

దింటికి, (స్వాధీనముగాక) నీఙ్గి - లోలంగి, నలమ్ - ఆనందమునకు, ఆన్దమ్ - అంతము, ఇల్లదు - లేని, ఓర్ - అద్వితీయమైన, నాడు - పరమపదమును, పుగువీర్ - ప్రవేశింపదగినవారా! అల మన్ద - వ్యాకులపడి, వీయ - నశించునటుల, అసురిరై - రాక్షసులను, వెన్ఱి - సంహరించినవానియొక్క, మున్దు - ఆరంభములోనే, పలమ్ - ఫలమువలెభోగ్యమైయున్న, శీరిల్ - కల్యాణగుణంబులయం దు, ఓవాదు - ఎడతెగక, పడిమిగ్ - ప్రవేశింపుడు,

తా॥ సంసారమునందలి మోక్షమునిచ్చియించెడి శ్రీవైష్ణవులారా! అసురసంహారకుఁడైన శ్రీయఃపతియొక్క మధురములైన కల్యాణగుణంబులనెల్లప్పుడు మనసంధింపుఁడని. ౮.

ఓవాత్తుయర్ ప్పిఱవి యుట్పడ మఱ్ఱైవ్వై వెయ్*
మూవా తెన్నిముదలాయ్ మూవులగుమ్ కావలోన్*
మూవాగియాయైయాయ్ మీనాగి మానిడమామ్*
తేవాది తేపెరుమా నెన్తీర్ తనే. ౯

